సంపుటము - III
నెం. 4

5 ఏప్రిల్, 1998,
సోమవారము,
(శక సం. 1920,
చైత్రం - 16).

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

## అధికార నివేదిక

### విషయ సూచిక


| | | పేజి నెం. |
|---|---|---|
| 1. | సభా కార్యక్రమము : వాయిదా తీర్మానముల అనుమతి గురించి. .. | 279 |
| 2. | ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు. .. | 281 |
| 3. | జీరో అవర్. .. | 308 |
| 4. | అర్జీల సమర్పణ. .. | 324 |
| 5. | సభా కార్యక్రమము. .. | 328 |
| 6. | 1998-99 నకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక గ్రాంట్లకొరకు అభ్యర్థన - ఐదవరోజు. .. | 329 |
| | అభ్యర్థన నెం. XVIII - సాధారణ విద్య మొదలగునవి. | |


(తరువాయి మూడవ కవరులో)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రించబడినది.

1999.

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ యనమల రామకృష్ణుడు |
| ఉప సభాపతి | : | శ్రీ ఎన్. మహమ్మద్ ఫరూక్ |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ పి. చంద్రశేఖర్ |
| | | శ్రీమతి కె. ప్రతిభాభారతి |
| | | శ్రీ కర్రా సుబ్బారెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | శ్రీ డి. రాజగోపాల్ |
| ప్రత్యేక కార్యదర్శి | : | శ్రీ సి. వెంకటేశన్ |
| కార్యదర్శి | : | శ్రీ ఎస్.డి. కమలాకర్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ టి.వి. శర్మ |
| | | శ్రీ ఎమ్.హెచ్. కేశవరావు |
| ఉపకార్యదర్శులు | : | శ్రీ కె. తుల్జానందసింగ్ |
| | | శ్రీ అహమద్ అతావుల్లా |
| | | శ్రీమతి టి. అంజనీబాయి |
| | | శ్రీ టి.వి. సత్యనారాయణ |
| | | శ్రీ కె.వి. డేవిడ్ జ్ఞానకన్ |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఖాజామొయినుద్దీన్ |
| | | శ్రీ ఆర్.భాస్కరన్ |
| | | శ్రీ లైకూర్ రెహమాన్ అన్వర్ |
| | | శ్రీ ఆర్. అంజయ్య |
| | | శ్రీ సయ్యద్ అహమద్ |
| | | శ్రీ ఎస్.వి. రామిరెడ్డి |
| | | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీమతి ఇందిరాగాంధి |
| | | శ్రీ పి. కాశిరాజు |
| | | శ్రీ కె. హరినారాయణరావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

పదమూడవ సమావేశము : పదహారవ రోజు)

సోమవారం, ఏప్రిల్ 6, 1998.

(సభ ఉదయం 9.00 గంటలకు సమావేశమైనది.)

(శ్రీమతి కె. ప్రతిభాభారతి అధ్యక్షా, స్థానములో వున్నారు)

సభా కార్యక్రమము

వాయిదా తీర్మానముల అనుమతి గురించి.

(సి.పి.ఐ., సి.పి.ఎం. మరియు కాంగ్రెస్ పార్టీలకు చెందిన గౌరవ సభ్యులంతా ఒక్కుమ్మడిగా నిలుచున్నారు.)

శ్రీ పి. నాగేశ్వరరావు (ఖమ్మం): మేడమ్ స్పీకర్, ఏనిమల్ హస్బెండరీ డిపార్ట్మెంట్లో మందుల కొనుగోళ్లలో కోట్లాది రూపాయల కుంభకోణం జరిగింది. ఎ.సి.బి. ఎంక్వయిరీలో ఇది తేలింది. దీని విషయమై మేము ఎడ్జర్న్మెంట్ మోషన్ నోటీసు ఇచ్చాం. . .

శ్రీ ఎం. కోదండరెడ్డి:-కరెంట్ లేక రైతులు ఇబ్బంది పడుతున్నారు, మేము ఎడ్జర్న్మెంట్ నోటీసు ఇచ్చాం. . .

Chair-Person:—Please resume your seats. I have received two Adjournment Motions and both of them are disallowed.

Sri P.Nageswara Rao:—You please read them out.

Chair-Person:—The Adjournment Motion given notice of by Sarvasri Puvvada Nageswara Rao, Ch.Rajeswara Rao, Vanka Satyanarayana, K.Subba Raju, K.Ramakrishna, Ch.Vittal Reddy, D.Chinna Mallaiah, M.Anjaneyulu, V.Narayana Rao, G.Yadagiri Reddy, M.B.Chowhan, V.Abbaiah and G.Demudu with regard to the involvement of 32 Officers in purchase of medicines worth crores of rupees in the Animal Husbandry Department and in as much as the A.C.B has found out the prima facie case and that the Government could not take any action on them has been disallowed.

శ్రీ వి. రామయ్య (నిడుమోలు):—కోట్ల రూపాయల మేరకు లూటీ జరుగుతుంటే చర్చ రాకుండా ఎట్లా చేస్తారు? ఎ.సి.బి. చెప్పినా చేయకపోతే ఎట్లా? . . .

శ్రీ పి. నాగేశ్వరరావు :—ఏమిటండీ ఇది ?

Chair-Person:—Please listen. You please come in another form. I will admit.

శ్రీ ఎం. కోదండరెడ్డి :—మేము ఇచ్చినా వాయిదా తీర్మానం నోటీసు ఏం చేశారు?.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :-ఏనిమల్ హజ్బెండరీ డిపార్ట్మెంట్లో జరిగిన కంభకోణం పై రూల్ 304 క్రింద అవకాశం ఇవ్వండి.

Chair-Person:-Yes.

The second Adjournment Motion given notice of by Sarvasri M.Kodanda Reddy, Gade Venkata Reddy, Kanna Lakshminarayana, D.Nagender, D.S. Redya Naik, N.Varadarajulu Reddy, S.Sambaiah, N.V.Rama Raju, E.Pratapa Reddy, M.Sikhamani, Y.S.Vivekananda Reddy, R.Damodar Reddy, G.Muddukrishnama Naidu, M.Narasimhulu, Kothakota Prakash Reddy with regard to severe power-cut in the State causing hardship to all communities, particularly, the farming community in the State has been disallowed.

You please come in another form and I will allow. Let us to go Question-Hour.

శ్రీ గాదె వెంకటరెడ్డి :- రాష్ట్రంలో కరెంట్కోత తీవ్రంగా ఉందని ఎడ్జార్న్మెంట్ మోషన్ నోటీసు ఇచ్చాం...

శ్రీ ఎం. కోదండ రెడ్డి (ముషీరాబాద్) : ఫార్మర్స్ చాలా ఇబ్బంది పడుతున్నారు..

ఛైర్పర్సన్ :-మీరు ఇంకో ఫామ్లో రండి, ఎలా చేస్తాను. డెఫినెట్గా ఎలౌచేస్తాను.

శ్రీ ఎం. కోదండ రెడ్డి:-ఇప్పుడు వచ్చే 304 అంశాలే చర్చకు రాకుండా పోతున్నాయి. అందువల్ల ఒక గంట చర్చకు అనుమతి ఇవ్వండి.

Chair-Person:—I will look into it. Please resume your seat. Let us go to Question-Hour. Venkata Reddy garu, please resume your seat. You come in another form and I will admit it.

శ్రీ గాదె వెంకటరెడ్డి (పర్చూరు):-వన్ అవర్ డిస్కషన్కు పర్మిషన్ ఇవ్వండి...

చైర్పర్సన్:- మీరు డిమాండ్స్పై మాట్లాడేటప్పుడు ఈ అంశంపై చర్చించవచ్చు. లేదంటే రూల్ 304 క్రింద నోటీసు ఇవ్వండి, డెఫినెట్గా నేను అడ్మిట్ చేయడం జరుగుతుంది. వన్ అవర్ డిస్కషన్ అంటున్నారు. లిస్టులో వున్నవే మనం పూర్తిచేసుకోలేకపోయాం. అందువల్ల 304 రూల్ క్రింద నోటీసు ఇవ్వండి. అడ్మిట్ చేస్తాను.

Sri Gade Venkat Reddy :-We co-operate with the Chair. But, are you going to allow it in another form ?

చైర్పర్సన్ :-నేను పరిశీలిస్తానన్నాను కదా ? You give notice I will admit it.

Sri Gade Venkat Reddy:-What notice you require ?

Chair-Person:—You please come in another form. I will definitely look into it.

ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు

Chair-Person:-Q.No. 151 (6561) is postponed at the request of the Member.

శ్రీ వంకా సత్యనారాయణ (పెనుగొండ) :-ఇది ఇంపార్టెంట్ క్వశ్చన్. మెంబర్స్ అంతా ప్రజెంట్‌గా వున్నారు. ఎందుకు పోస్ట్‌పోన్ చేశారు ?

శ్రీ గాదె వెంకటరెడ్డి :-ఇది వేరే ఇంపార్టెంట్ క్వశ్చన్. వేరే మెంబర్స్‌ము వున్నాం.

Chair-Person:-Please co-operate with the Chair.

హర్యాక్‌పెంట విద్యుత్ దహనవాటిక

152-

4723-(క్యు)- సర్వశ్రీ పి. కృష్ణయాదవ్, జి. విజయరామారావు (గజ్వేలు) : పురపాలక శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) హర్యాక్‌పెంట స్మశానవాటికలో ప్రస్తుతం ఏమైనా విద్యుత్‌దహన పరికరాలున్నాయా;

(ఆ) ఆ పరికరాలు పనిచేయు స్థితిలో ఉన్నాయా;

(ఇ) లేనిచో, అవి ఎంతకాలం నుండి, పని చేయని స్థితిలో ఉన్నాయి, వాటికి మరమ్మత్తులు చేయుటకు తీసుకొన్న చర్యలేవి ?

మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి (శ్రీ బి.సత్యనారాయణమూర్తి):
(అ) అవునండి.
(ఆ) అవునండి.
(ఇ) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ సి. కృష్ణయాదవ్ (హిమాయత్‌నగర్) :-అధ్యక్షా, హర్యాక్‌పెంట స్మశాన వాటికలో ఎలక్ట్రికల్ క్రిమేటరీని కీర్తిశేషులు అంజయ్యగారు ఏర్పాటుచేయడం జరిగింది. అది ఏ సంవత్సరం ప్రారంభించబడింది ? అసలు అక్కడ కనీస సౌకర్యాలు లేకుంటే మీరు తేసుకున్న చర్యలేమిటి ? అక్కడ సిబ్బంది ఎంత మంది వున్నారు ? చుట్టుప్రక్కల ప్రాంతాలలోవారు వుండటానికి సౌకర్యాలు కల్పించడానికి ఏమైనా చర్యలు తీసుకుంటారా ? ఇక స్మశాన వాటికలో తగిన సౌకర్యాలు కల్పించడానికి అడ్వయిజరీ కమిటీ ఏమైనా ఉందా? జంటనగరాలనుంచి అనేక మృతదేహాలను నా నియోజకవర్గంలోని క్రిమేటరీకి ప్రతిరోజు తీసుకురావడం జరుగుతుంది. అక్కడ ఎలక్ట్రికల్ క్రిమేటరీ నడపకపోవడంవల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? వస్తే ఏం చర్యలు తీసుకుంటున్నారని మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ బి.సత్యనారాయణ మూర్తి :-అధ్యక్షా, ఎలక్ట్రికల్ క్రిమేటరీని ఎప్పుడు ప్రారంభించారని వారు అడిగారు. హర్యాక్‌పెంటలో 1981 లో స్టార్ట్ చేశారు, బన్సీలాల్‌పేటలో 1983లో స్టార్ట్ చేసారు. అక్కడ ఎంతమంది సిబ్బంది వున్నారని కృష్ణా యాదవ్‌గారు

అడిగారు. హరాజ్‌పెంటలో ముగ్గురు హెల్పర్స్ పనిచేస్తున్నారు. బన్సిలాల్‌పేటలో ఒక ఎలక్ట్రిషియన్, ఇద్దరు హెల్పర్స్ పని చేస్తున్నారు. అంటే మొత్తం అక్కడ ముగ్గురు, ఇక్కడ ముగ్గురు పని చేస్తున్నారు. ఇకపోతే అక్కడ ఇబ్బంది కలుగుతున్నదని వారు చెప్పారు. ప్రస్తుతానికి అసౌకర్యం ఏమీలేదు. అయితే 1996–97 లో ఎక్విప్‌మెంటుకు రిపేర్ వస్తే అందుకోసం సంబంధిత కంపెనీ బరోడాలోని ఏషియన్ బ్రిన్ కంపెనీకి వ్రాయడం

9.00 ఉ. | జరిగింది. వారు రిపేరు చేయడంలో చాలా కాలం డిలే చేశారు. తరువాత, లోకల్‌గా శ్రీనివాస కంపెనిచేత రిపేరు చేసి అందుబాటులో ఉంచాము. వాస్తవంగా, ఓపెన్ బరియల్ గ్రౌండుకే ఎక్కువగా వస్తారు. ఎలక్ట్రికల్ క్రిమేషన్‌కు తక్కువగావస్తారు. సంవత్సరానికి 12 కంటే కూడా ఎక్కువ రావడం లేదు. గౌరవసభ్యులు ఇచ్చిన సలహామేరకు లోటు పాట్లు వుంటే, సవరించి మెరుగుపర్చి, పరిశుభ్రమైన వాతావరణాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుంది.

Dr. G.Vijaya Rama Rao (Gajwel) : Madam, this is important question. It is concerned to everybody from the Twin Cities. Though the electrical equipment was installed long ago they have not been functioning ever since. it is not only with the case of Harrajpenta but any other grave-yard in the State. Though we got invested lakhs of rupees in the electrical equipment we are not able to utilise them properly. Basic facilities like water is not there. After cremation everybody goes for bathing but there is no water supply. There are no shelters to protect from Sun or rain. Will the Minister come forward and take steps to create proper infrastructure facilities at every burial ground in the Twin Cities ? Will the Minister also lookafter proper functioning of the electrical equipment in the cremation yards in the Twin Cities ?

శ్రీ పి. సత్యనారాయణమూర్తి :– గౌరవ సభ్యులు శ్రీ విజయరామారావు గారు అక్కడ వాటర్ ఫెసిలిటీ, ఇతర సౌకర్యాలు లేవన్నారు. వాస్తవంగా, అక్కడ టు టైప్స్ ఆఫ్ క్రిమేషన్ ఫెసిలిటీస్ వున్నాయి. ఎక్కువ వరకు ఓపెన్ బరియల్ గ్రౌండులో జరుగుతాయి. ఎలక్ట్రికల్ క్రిమేషన్‌కు ఎక్కువగా ఓపెన్ ప్రదేశం వుండదు. అయినా విజయరామారావు గారు చెప్పినవి పరిశీలన చేసి సౌకర్యాలు మెరుగు పరచడం జరుగుతుంది. ఎలక్ట్రికల్ ఛార్జెస్ నెలకు క్రిమేషన్‌కు 60 వేల నుంచి 80 వేలవరకు వుంది.

శ్రీ ఎం. కోదండ రెడ్డి : మేడమ్ స్పీకర్ :– హైదరాబాదు సిటీలో వున్న శ్మశాన వాటిక హిందువులకు సంబంధించిగాని, ముస్లింలకు సంబంధించిగాని, నిర్వహణ విషయంలో మునిసిపల్ కార్పొరేషన్ వారు కొన్ని సంవత్సరాలుగా ఒక నయాపైస ఖర్చు చేయడంలేదు. అధ్యక్షా, యిది, సటీకా దవా జిందాతిలిస్మాత్' అన్నట్లు, హైదరాబాదులో ప్రతి దానికి కాన్‌స్టిట్యూయెన్సీ డెవలెప్‌మెంటు ఫండ్సు ఖర్చుచేయాలి. ఇంకో రకంగా ప్రభుత్వం ఖర్చు చేయడం లేదు. వాటి నిర్వహణ విషయంలో ఇందాక విజయరామారావు గారు అడిగారు. స్త్రీలు స్నానాలు చేసుకోవడానికి నీరు లేదు. దోమలగూడలోగాని, శ్రీ కృష్ణయాదవ్ గారి కాన్‌స్టిట్యూయెన్సీలో వారే చేస్తున్నారు తప్ప, కార్పొరేషన్ వారు ఏమీ చేయడం లేదు. గతంలో మునిసిపల్ కార్పొరేషన్‌వారు ఏమతానికి సంబంధించిన వారిది

అయినా నిర్వహణ సక్రమంగా చేసేవారు. నిర్వహణ సక్రమంగా జరగడం లేదు. ఎలక్ట్రికల్ క్రిమేషన్‌ను ఎవరు కూడా వాడటంలేదు. ప్రజలకు కరెంటుది వుందో లేదో తెలియదు. నిర్వహణ విషయం ప్రజలకు ఎక్కువగా తెలియదు. ప్రజలు నానా యాతనలు పడుతున్నారు. ప్రతి వస్తువు కొంటున్నారు. మొదలు వున్నట్లుగా చట్టప్రకారంగా మునిసిపల్ కార్పొరేషన్ వారు నిర్వహిస్తే బాగుంటుంది. నిర్వహణా బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందా ?

శ్రీ టి. సత్యనారాయణ మూర్తి:- మేడమ్ స్పీకర్, గౌరవ సభ్యులు శ్రీ కోదండ రెడ్డిగారు అడిగారు. ఎలక్ట్రికల్ క్రిమేషన్ జరగడం లేదన్నారు. అది 1995 నుంచి 97 వరకు మాత్రమే రిపేరు చేయడంలో కంపెనీ డిలే చేయడం వల్ల పనిచేయలేదు. రెండు సంవత్సరాలు మాత్రమే అది అందుబాటులో లేదు. ఇప్పుడు అందుబాటులో వుంచాము. ఓపెన్ బరియల్ గ్రౌండుకు 164 డెడ్ బాడీస్ వస్తే, ఎలక్ట్రిక్ క్రిమేషన్‌కు 12 బాడీస్ మాత్రమే వస్తున్నాయి. తక్కువగా వున్నప్పటికి కూడా ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచడానికి ప్రయత్నం చేస్తున్నాము. అలాగే ఓపెన్ బరియల్ గ్రౌండులో వాటర్ ఫెసిలిటీస్, ఇతర సౌకర్యాలు మునిసిపల్ కార్పొరేషన్ కల్పిస్తున్నది. ఓపెన్ బాత్‌రూమ్స్ కల్పించడం జరిగింది. హైదరాబాదు మొత్తంలో సుమారు 376 బరియల్ గ్రౌండ్స్ వున్నాయి. వాస్తవంగా ఆక్రమణలు జరగకుండా కార్పొరేషన్ కాంపౌండ్‌వాల్ కట్టడం జరుగుతోంది. కార్పొరేషన్ నిధులతో సిబ్బంది పర్యవేక్షణ ద్వారా సక్రమంగా నిర్వహిస్తున్నాం.

శ్రీ బద్దం బాల్ రెడ్డి (కార్వాన్) :-మేడమ్ స్పీకర్, శ్మశాన వాటికలకు కాంపౌండు వాల్స్ లేకపోవడంవల్ల ఆక్రమణదారులు ఆక్రమించుకుంటున్నారు. కొన్ని రోజులు అయితే శ్మశాన వాటికలు వుండవు అనే నమ్మకం కలుగుతున్నది. కాబట్టి స్మశాన వాటికలను కాపాడడానికి కాంపౌండు వాల్సును కట్టించడానికి ప్రభుత్వం పూర్తిగ బాధ్యత తీసుకోవాలి. అది వార్‌పుటింగులో జరిగితేగాని కట్టలేము. అదేరకంగా, అన్ని వసతులు ఏర్పాటు చేస్తామంటున్నారు. అక్కడ బోర్‌వెల్స్, బావులు, షెడ్సు లేవు. వీటిని ఏర్పాటు చేయాలి. వీటిని ఎప్పటిలోగా కార్పొరేషన్ పూర్తిచేయగలుగుతుంది. హార్టికల్చరంటలో వున్న విద్యుత్ దహన యంత్రం పనిచేయడంలేదు. ఎవరూ వాడుతున్నట్లు తెలియదు. మంత్రివర్యులు ఏరకంగా చెప్పుతున్నారు ? నాకు అర్థం కావడంలేదు. ఎలక్ట్రిక్ క్రిమేషన్ ఇప్పటికైనా వాడుతున్నారా ? లేదా ? నిజంగా చెప్పమనండి. సత్యదూరంగా చెప్పవద్దు.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ (డోర్నకల్) :- అధ్యక్షా, విద్యుత్ దహన పరికరము పని చేయడం లేదు - ఇది వాస్తవం. అందువల్ల, ఓపెన్‌గా కర్రలతో దహనం చేయడం జరుగుతోంది. దానివల్ల బంధువులు శవం కాలేవరకు గంటల కొద్ది వుండాల్సి వస్తున్నది. శవాలను అక్కడ పెట్టుకొని, ఒకటి తరువాత ఒకటి దహనం చేయాల్సి వస్తున్నది. ఎంతో ఇబ్బంది జరుగుతున్నది. తరువాత, శవం కాలడం ద్వారా ఎంతో పొగ రావడం, మొత్తం దుర్గంధం వ్యాపిస్తున్నది. వెంటనే, విద్యుత్ పరికరాన్ని రిపేర్ చేయడానికి చర్యలు

తీసుకుంటారా? రెండవది, రోజురోజుకూ హైదరాబాదు ట్విన్ సిటీస్‌లో జనాభా పెరుగుతున్నది. 60 లక్షల జనాభా వుందంటున్నారు. అందుకు సరిపడ స్మశాన వాటికలున్నాయా లేకపోతే ఏమి చర్యలు తీసుకుంటున్నారు? దుర్గంధం వ్యాపిస్తున్నది కాబట్టి, వాటర్‌గాని, ఇతర వసతులు కల్పిస్తారా? మంత్రిగారు వెంటనే చర్య తీసుకుంటారా?

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి (పాతపట్నం):- అధ్యక్షా, ప్రభుత్వం దీని నిర్వహణకు ఎంత శాతం నిధులు ఖర్చు చేస్తున్నది. ముఖ్యంగా, స్మశాన భూములలో దహనానికి సంబంధించి, ఎలక్ట్రిసిటీకి సంబంధించి, కాంపౌండువాల్స్ గాని, నిర్వహణ సరిగాలేదు. ఆ రిపోర్టు వస్తున్నది. దాని కోసం ప్రభుత్వం ఏమి జాగ్రత్త చర్యలు తీసుకుంటోంది? స్మశానభూములు చాలా వరకు దురాక్రమణ అయిపోతున్నాయి. దాంట్లో చాలా భాగం ఆక్రమించుకుని ఇళ్ళు కట్టుకోవడంవల్ల ఇబ్బందిగా వుంది. కాబట్టి, ప్రభుత్వం దీనిమీద ఏ విధమైన చర్యలు తీసుకుంటుంది?

9.20 | శ్రీ ఆర్. చంద్రశేఖర రెడ్డి (వనపర్తి):- మేడమ్ స్పీకర్, స్మశాన వాటికలలో
ఉ. | జనరేటర్ ఫెసిలిటీ గురించి ఆలోచన చేయమని అన్నాము. తక్కువగా వస్తున్నాయి గనుక ఫెసిలిటీస్ సరిగ్గా లేవని అన్నారు. కృష్ణయాదవ్‌గారి నియోజక వర్గంలోని స్మశాన వాటికలో ఫెసిలిటీస్ వున్నట్లయితే అక్కడికి ఎక్కువగా పంపేటట్లు చర్యలు తీసుకోవలసిన అవసరం వున్నది. వాటర్ మరియు జనరేటర్ ఫెసిలిటీ విషయంలో ఆలోచన చేయమని గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ టి. సత్యనారాయణమూర్తి:- మేడం స్పీకర్, గౌరవ సభ్యులు బద్దం బాల్‌రెడ్డి గారు మాట్లాడుతూ ఒక విషయం చెప్పారు. నేను మొదటే చెప్పాను. చాలా వరకు అనాధరైజ్డ్‌గా ఎన్‌క్రోచ్‌మెంట్స్ వుంటే వాటిని రిమూవ్ చేస్తూ, కాంపౌండ్‌వాల్స్‌ను పక్కాగా వుంచడానికి ప్రయత్నం చేస్తాము. ఇంకా ఎక్కువ సౌకర్యాలతో ఈ స్మశాన వాటికలు వుండేటట్లు ప్రయత్నం చేస్తాము.

శ్రీ పి. రామస్వామి (మహారాజ్‌గంజ్):- మంత్రిగారు ఎప్పుడయినా స్మశాన వాటికలను దర్శించారా? దర్శించి వున్నట్లయితే వాటి విషయంలో తెలియనట్లు మాట్లాడుతున్నారు.

శ్రీ టి. సత్యనారాయణ మూర్తి:- రెడ్యానాయక్‌గారు చెప్పిన విషయంలో వాస్తవంగా రెపేర్స్ గురించి ఇందాకే చెప్పాను. 1995 నుంచి 1997వ సంవత్సరం వరకు ఒరిజినల్ కంపెనీసప్లయ్ చెసినది రావడం డిలే అయినది. అందుచేత ప్రయివేట్ కంపెనీ శ్రీనివాస ఏజెన్సీ వారి చేత చేయించాము. రెండు క్రిమినేషన్స్ కూడా ప్రజలకు అందుబాటులో వున్నాయి. బద్దం బాల్‌రెడ్డిగారు డ్రింకింగ్ వాటర్, తరువాత షెడ్స్ అన్నీ కూడా కావాలని చెప్పారు. ప్రతి సంవత్సరం కొంత బడ్జెట్‌లో బరియల్ గ్రౌండ్స్ కోసం నిధి కేటాయించి ప్రభుత్వం పని చేస్తుందని మనవిచేస్తున్నాను. రెండు స్మశాన వాటికలకు జనరేటర్స్ పెడితే బాగుంటుందని చంద్రశేఖరరెడ్డిగారు చెప్పారు. కాబట్టి వారి సలహా కూడా పరిగణనలోకి తీసుకొని ఆలోచన చేసి పరిష్కరించడం కోసం ప్రయత్నం చేస్తానని మనవిచేస్తున్నాను.

## బాలానగర్‌లోని చిన్నతరహా పరిశ్రమల భూముల అమ్మకం

153-

*6649- సర్వశ్రీ పి.జనార్ధన్‌రెడ్డి, (ఖైరతాబాదు):- డి.ఎల్.రవీంద్రారెడ్డి, (మైదుకూరు ఎం.కోదండరెడ్డి, (ముషీరాబాద్), కన్నా లక్ష్మీనారాయణ (పెదకూరపాడు), జె.పి.దివాకర్‌రెడ్డి (తాడిపత్రి) కె.ఆర్.సురేష్ రెడ్డి (బాలకొండ), గాదెవెంకటరెడ్డి, ఇ. ప్రతాపరెడ్డి (ఆత్మకూరు), ఎస్.వరదరాజులు రెడ్డి (ప్రొద్దుటూర్), డి.యస్.రెడ్యానాయక్, యస్. వెంకటరామరాజు, చింతల రామచంద్రారెడ్డి, (వాయల్పాడు), శితంశెట్టి వెంకటేశ్వరరావు (ఎల్లవరం), శ్రీమతి కె.ప్రతిభా భారతి, (ఎచ్చెర్ల), శ్రీ జి. వీరశివారెడ్డి (కమలాపురం), శ్రీమతి వై. సీతాదేవి (ముదినేపల్లి), :- సి.ఎం.ఇ.వై. మరియు చిన్నతరహా పరిశ్రమల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) బాలానగర్‌లో ప్రభుత్వ పరిశ్రమల స్థాపన్కీటలవారు వివిధ చిన్నతరహా పరిశ్రమల వారికి లీజుకిచ్చిన భూములు రియల్ ఎస్టేటు డీలర్లకు అమ్మబడుచున్న విషయం, వారు తిరిగి వాటిని ప్లాట్లుగా చేసి అమ్ముతున్న విషయం, ఈ భూములలో వారు వాణిజ్య భవన సముదాయములను కూడా నిర్మించుచున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, ప్రభుత్వం ఈ విషయమై తీసుకొన్న చర్య ఏది?

చిన్నతరహా లఘుపరిశ్రమల శాఖ మంత్రి(శ్రీ ఎస్. చంద్రమోహన్‌రెడ్డి):- (అ) లేదండీ. అయితే, భూములను కేటాయింపు పొందిన ముగ్గురు వ్యక్తులు వాణిజ్య ఉపయోగం నిమిత్తం దుకాణాలను నిర్మించినట్లు తెలిసింది.

(ఆ) కేటాయింపు పొందిన వ్యక్తులకు ఇచ్చిన భూమిని అమ్మేవిషయం గురించి ప్రభుత్వం పరిశీలిస్తున్నది. భూమి వాడకానికి, సంబంధించి పారిశ్రామిక సంస్థకు ప్రభుత్వం విధించిన షరతులను కేటాయింపు పొందినవ్యక్తులకు ఉల్లంఘించిన విషయంలో త్వరలోనే ఒక నిర్ణయం తీసుకోవడమవుతుంది.

Sri Gade Venkat Reddy:- Madam Speaker, the question put is; "Whether it is a fact that the lands leased out by the Government Industrial Society at Balanagar, to various small scale Industries are being sold out to Real Estate dealers? whether it is a fact or not?" He said 'No' He also said that three people constructed commercial complexes. What are the conditions laid down at the time of leasing out of the lands? when was the society registered? How many plots are there? What is the total extent? what is the action taken so far? There are number of questions in this. Lot of information has to be given by the Government. That is why, we would like the Government to give answers to all these questions.

శ్రీ ఎస్. చంద్రమోహన్‌రెడ్డి:- అధ్యక్షా, గౌరవ సభ్యులు వెంకటరెడ్డిగారు మాట్లాడుతూ మంత్రిగారి సమాధానంలో మొదట లేదండీ అంటూ మరల వారు వయలేట్ చేశారని సమాధానం చెప్పారని అన్నారు. ప్రశ్నలో బాలానగర్‌లోని ప్రభుత్వ పారిశ్రామిక సంస్థ వివిధ చిన్నతరహా పరిశ్రమల వారికి లీజుకు యిచ్చిన భూములను రియల్ ఎస్టేటు డీలర్లకు అమ్ముతున్న విషయం, వారు తిరిగి వాటిని ప్లాట్లుగా చేసి విక్రయిస్తున్న విషయం అన్నప్పుడు లేదన్నాము. అయితే కండిషన్స్ అడిగారు. ఈ విషయంలో మొదట 1963వ సంవత్సరంలో గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను, స్మాల్ ఇండస్ట్రీస్‌ను డెవలప్ చేయడం కోసం కో ఆపరేటివ్ ఇండస్ట్రియల్ ఎస్టేట్స్‌ను ఎంకరేజ్ చేయమని డైరక్షన్ ఇచ్చింది. అదే సంవత్సరం ఈ బాలానగర్ కో ఆపరేటివ్ ఇండస్ట్రీని స్థాపించడం జరిగింది. మొత్తం 51 సంవత్సరాలకు లీజుతో 30 ఎకరాల భూమిని కో ఆపరేటివ్ ఇండస్ట్రియల్ ఎస్టేట్‌కు నామినల్ లీజుకు యివ్వడం జరిగింది. మరల 1964వ సంవత్సరంలో 17 ఎకరాల భూమిని కూడా అదనంగా యివ్వడం జరిగింది. 47 ఎకరాలను వాళ్లకు కేటాయిస్తే అందులో ప్రస్తుతం కలెక్టర్‌గారు ఇచ్చిన రిపోర్టు ప్రకారం 45 ఎకరాల 25 కుంటలు మాత్రం వాళ్ల స్వాధీనంలో వుంది. అయితే దీని కండిషన్స్ ఏమిటంటే వాళ్లు ఎవ్వరికీ అమ్మకూడదు. 10 సంవత్సరాల వరకు ఎవరికయితే లీజుకు కేటాయించామో వాళ్ల స్వాధీనంలోనే భూమి వుండాలి. 10 సంవత్సరాల తరువాత

రోజుకు కేటాయించామో వాళ్ళ స్వాధీనంలోనే భూమి ఉండాలి. సంవత్సరం తర్వాత గవర్నమెంట్ పర్మిషన్‌తో ఎవరికి అయినా సబ్ లీజుకు ఇచ్చే అవకాశం ఆ రోజు కల్పించడం జరిగింది. అయితే ఈ రోజు అందులో 34 యూనిట్స్ ఫంక్షన్ అవుతున్నాయి. 27 యూనిట్స్ ఫంక్షన్ కావడం లేదు. మొత్తం 61 పరిశ్రమలు అక్కడ స్థాపించి 61 మందికి లీజుకు యివ్వడం జరిగింది. అయితే 61 మందిలో 29 మంది 87 మందికి సబ్ లీజుకు యివ్వడం జరిగింది. మొత్తం కలిసి 148 ఇండస్ట్రీస్‌ను అక్కడ స్థాపించడం జరిగింది. అందులో 27 ఫంక్షన్ కావడం లేదు. మొత్తం 121 యూనిట్లు ఫంక్షన్ అవుతున్నాయి. అయితే ప్రశ్నలో వాళ్ళు వయలేట్ చేసారా? వేరే వాళ్ళు కమర్షియల్ కాంప్లెక్స్ కట్టడం జరిగిందా? అది వున్నది అయితే భారత కెమికల్ మరియు ఫెర్‌ఫ్యూమ్స్ అనే సంస్థ 1978వ సంవత్సరంలో 12 షాపులు కట్టడం జరిగింది. అదే విధంగా పాసన్ ప్రయివేట్ లిమిటెడ్ సంస్థ 1985-1986వ సంవత్సరంలో నాలుగు షాపులు కట్టి 1985వ సంవత్సరంలో రెంట్‌కు యివ్వడం జరిగింది. వీటన్నిటికి కూడా హుడా మరియు అదే విధంగా హైదరాబాద్ మున్సిపాలిటీ అడ్మినిస్ట్రేషన్ పర్మిషన్‌తోనే వీళ్ళు షాపులు కట్టి లీజుకు యివ్వడం జరిగింది. ఈ రోజు మొత్తం 61 మంది లీజు మీద నడుస్తున్న దానిని సేల్ చేయాలనేది ప్రభుత్వ పరిశీలనలో వున్నది. అయితే వయలేట్ చేసిన ముగ్గురి విషయంలో పెనాల్టీ వేస్తే బాగుంటుందా లేకపోతే వయలేట్ చేసిన దానికి సేల్ చేయకుండా ల్యాండ్ హ్యాండోవర్ చేసుకొంటే బాగుంటుందా అనేది మాత్రం ప్రభుత్వ పరిశీలనలో వున్నది.

శ్రీ ఎన్. వరదరాజులరెడ్డి:- మేడం స్పీకర్, చిన్న పరిశ్రమలకు ఇచ్చిన వాళ్ళు ఎవ్వరూ ఒరిజినల్‌గా లేరు. ఇచ్చిన వాళ్ళ పేర్లలో నామినల్‌గా కొంత మంది వున్నారు. మిగతా వాళ్ళు అందరు కూడా బినామీ పేర్లతో వున్నారు. అదే గాకుండా బిల్డింగ్స్ కట్టుకున్న వాళ్ళు కూడా కొంత మంది బాడుగలకు యివ్వడం జరిగింది. మొత్తం మీద ఏ ఉద్దేశ్యంతో అయితే ప్రభుత్వం కొంత మందికి యివ్వడం జరిగిందో ఆ పర్పస్ సర్వ్ కావడం లేదు. వాళ్ళకు యివ్వాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉన్నప్పుడు కేవలం నామినల్ ధర మాత్రమే వస్తుంది. ఉద్దేశ పూర్వకంగా మొట్టమొదటనే ఈ భూమిని కొట్టివేయాలనే ఉద్దేశ్యంతోనే ఫ్యామిలీలోని ముగ్గురి, నలుగురి పేర్ల మీద పెట్టుకోవడం జరిగింది. ఈ పరిస్థితులలో ప్రభుత్వ భూమి బాగా నష్టపోయే దానికి అవకాశం వున్నది. ఒరిజినల్ ఇండస్ట్రీస్‌నే అక్కడ పెట్టడానికి ఆలోచన చేయమని కోరుతూ ఎక్కడైతే బిల్డింగ్స్ కట్టి బాడుగులకు ఇచ్చారో ఆ బిల్డింగ్స్‌ను వెంటనే స్వాధీనం చేసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎం.కోదండరెడ్డి:- అధ్యక్షా, గౌరవ మంత్రిగారు వ్రాత మూలకంగా ఇచ్చిన సమాధానం చాలా వేగ్‌గా వున్నది. ఉప ప్రశ్న వేసినప్పుడు కొంత వివరణ చెప్పారు. అయినా మాకు తృప్తి లేదు. ప్రధానంగా ఈ భూమిని పరిశ్రమలు డెవలప్ చేయడానికి ఇచ్చారు. ఎట్టి పరిస్థితులలో ఈ భూమిని మార్పిడి చేయడానికి వీలులేదు. ల్యాండ్ యూజ్ ఛేంజ్ చేయడానికి లేదు. మంత్రిగారు సమాధానంలో రెండు మాటలు చెప్పారు. అందుకే అది వేగ్‌గా వున్నదని అంటున్నాను కేటాయింపు చెందిన వ్యక్తులకు ఇచ్చిన భూమిని అమ్మి వేసిన విషయం గురించి ప్రభుత్వం పరిశీలిస్తున్నది. మున్సిపల్ కార్పొరేషన్ పర్మిషన్ తీసుకొని షాపులు కట్టుకొన్నారని అంటున్నారు. అక్కడ మున్సిపల్ కార్పొరేషన్ లేదు.

బాలానగర్ మున్సిపాలిటీ వున్నది. కాబట్టి పర్మిషన్ కూడా తీసుకోవాలి. ల్యాండ్ యూజ్ ఛేంజ్ చేసుకోవాలి. ఇందులో రెండు ప్రధానమైన ప్రశ్నలు వున్నాయి. ఎట్టి పరిస్థితులలో ఈ భూమిని ఇతరత్రా వాడుకోడానికి వీలు లేదు. నిబంధనలకు లోబడి వుండాలి. ఒక వేళ వాళ్ళు ఇండస్ట్రీస్‌ను డెవలప్ చేయకపోతే మరొకరికయినా కేటాయింపు చేయాలి. మొత్తం కేటాయింపు చేసినప్పుడు ప్రభుత్వం పెట్టిన షరతులు ఏమిటి? లీజు ఎంత? ఎన్ని సంవత్సరాలకు ఇచ్చారు? వీటి విషయంలో ఒక ప్రక్కన ఫైల్ నడుస్తున్నది. ఎట్టి పరిస్థితులలోను ప్రభుత్వ పర్మిషన్ లేకుండా మున్సిపాలిటీ వాళ్ళు కూడా షాపులకు పర్మిషన్ యివ్వడానికి వీలు లేదు. పర్మి ఇచ్చామని వారు ఒప్పుకొంటున్నారు. ఇందులో చాలా గోల్‌మాల్ జరిగింది. ఇన్ని ఎకరాల భూమి అప్పుడే చేతులు మారిపోయాయి కోట్ల రూపాయలు సంపాదించుకొన్నారు. అందుచేత ఈ మొత్తం వ్యవహారం పైన హౌస్ కమిటీని వేయమని ఈ భూమిని వెంటనే స్వాధీనం చేసుకోమని ప్రభుత్వానికి సలహా ఇస్తున్నాను.

9.30 | శ్రీ ఎస్. చంద్రమోహన్‌రెడ్డి:– అధ్యక్షా, వరదరాజులరెడ్డిగారు, కోదండరెడ్డి ఉ. | గారు అడిగిన ప్రశ్నకు క్లియర్‌గా మొదటిసారే సమాధానం చెప్పడం జరిగింది. ఈ భూమిని 51 సంవత్సరాల లీజుకు నామినల్ రేటుకు యివ్వడం జరిగింది. దీనిలో 29 మంది మాత్రం 87 మందికి సబ్ లీజుకు యిచ్చిన మాట వాస్తవం. అయితే కోదండరెడ్డిగారు చెప్పినట్లుగా భారత కెమికల్స్ అండ్ ఫెర్‌ఫ్యూమ్ మాత్రం కూకట్‌పల్లి మున్సిపాలిటి క్రిందకు వచ్చింది. పాసన్ ప్రయివేట్ వుండే ల్యాండ్ మాత్రం గ్రామ పంచాయతీ, బాలానగర్ పర్మిషన్ ఇచ్చింది. ఆశీర్వాద్ ఆటోమొబైల్స్‌కు కూడా పర్మిషన్ ఇచ్చింది. కూకట్‌పల్లి మున్సిపాలిటీ రెండిటికిపర్మిషన్ యివ్వడం జరిగింది. ఇప్పుడు ప్రభుత్వం వీళ్ళకే నామినల్ రేటుకు ఇచ్చింది. ఈ ల్యాండ్ వాళ్ళ అభ్యంతరం మేరకు సేల్ చేయాలనేది పరిశీలనలో వున్నది. అయితే దీనిలో వయలేట్ చేసిన వాళ్ళ విషయంలో ప్రభుత్వం కఠినంగా నిర్ణయం తీసుకుంటుంది. ఎక్కడ ఎవరు వయలేట్ చేసినా వాళ్ళను ఉపేక్షించేది లేదు. ప్రభుత్వ భూమిని ఎవరు వయలేట్ చేసినా వాళ్ళను వదిలిపెట్టేది లేదని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అయితే ఈ కో ఆపరేటివ్ ఇండస్ట్రియల్ ఎస్టేట్‌ను స్థాపించిన చిన్నతరహా పారిశ్రామిక వేత్తలను ఎంకరేజ్ చేయడానికి దీనిలో మరల మొత్తం ల్యాండ్‌ను వెనక్కు తీసుకోవడం జరగదు. ఈ రోజు 27 మంది తప్ప 121 మంది ఇండస్ట్రీస్ నడుపుతున్న వారికి ప్రోత్సాహం యివ్వవలసిన అవసరం వుంటుంది.

శ్రీ డి. ఎస్. రెడ్యానాయక్:– అధ్యక్షా, గౌరవ మంత్రిగారు జవాబు చెబుతూ 29 మందికి సబ్ లీజుకు యివ్వడం జరిగిందని అన్నారు. కూకట్‌పల్లి మున్సిపాలిటీ అనుమతితో అక్కడ ఇళ్ళు కట్టడం జరిగింది. అన్నావి మున్సిపాలిటీ వారు పర్మిషన్ ఇచ్చేప్పుడు ఇండస్ట్రీస్ డిపార్ట్‌మెంట్‌కు ప్రభుత్వ అనుమతి కొరకు ఏమయినా ఫైల్ పంపించారా? ఒక వేళ పంపించకపోతే వాళ్ళ మీద ఏమి చర్య తీసుకుంటారు? ఇప్పుడు అక్కడ పక్కా ఇళ్ళు వచ్చాయి. మున్సిపాలిటీ పర్మిషన్ ఇచ్చింది. వాళ్ళ మీద చర్య తీసుకునే పరిస్థితి వున్నదా? ఎందుకంటే ఆల్‌రడీ మున్సిపాలిటీ వాళ్ళు పర్మిషన్ ఇచ్చారు. వాళ్ళు లీగల్‌గా ఇళ్ళు కట్టుకున్నారు. ఇప్పుడు వారు తగిన చర్య తీసుకుంటామని చెప్పారు ఏ విధంగా చర్య తీసుకుంటారు? ఇక ముందు ఆ విధంగా జరగకుండా వుండడానికి క్రొత్తగా రూల్స్

ఏమయినా ఫ్రేమ్ చేస్తారా? ఈ విధంగా ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం అయిపోతూ వుంటే ప్రయోజనం ఏమిటి? కోట్లాది రూపాయల విలువగల భూములను వేరే వాళ్ళు లీజుకు తీసుకుని వాళ్ళు అమ్మి వేసి లాభాలు గడిస్తూ వుంటే ప్రభుత్వం ఎందుకు చూస్తూ వున్నది? అలాంటి వారి మీద ఏమి చర్య తీసుకుంటారు? అలాంటి వారి దగ్గర వున్న భూమిని కాన్సిల్ చేసి వేరే వాళ్ళకు కేటాయిస్తారా? ఆ లీజు డబ్బులు వాళ్ళు కడుతున్నారా లేదా?

శ్రీ ఎస్· చంద్రమోహన్‌రెడ్డి:- అధ్యక్షా, నేను క్లియర్‌గా మొదటే సమాధానం చెప్పాను· 1978వ సంవత్సరంలో భారత కెమికల్ అండ్ ఫెర్‌ఫ్యూమ్ వారు కమర్షియల్ కాంప్లెక్స్ కట్టుకోవడం జరిగింది· 1985వ సంవత్సరంలో షాసన్ వాళ్ళు కట్టుకున్నారు· అదే విధంగా 1985వ సంవత్సరంలోనే ఆశీర్వాద్ ఆటోమొబైల్స్ వారు కట్టుకున్నారు· ఆ కమర్షియల్ కాంప్లెక్సులు కట్టుకోవడానికి ప్రభుత్వ పర్మిషన్ లేకుండానే మున్సిపాలిటీ కానీ, పుడా కానీ పర్మిషన్స్ ఇవ్వాయి జరిగింది తప్పు· అయితే ఈ రోజు భూమి సేల్ చేసే విషయంలో మాత్రం ఈ మూడు కంపెనీల వాళ్ళు ఎవరైతే రూల్స్‌ను వయలేట్ చేసి కమర్షియల్ కాంప్లెక్సులు కట్టారో వారి మీద మాత్రం ప్రభుత్వం ఏ విధంగా చర్య తీసుకోవలయునో అనేది పరిశీలించి చర్య తీసుకున్న తరువాత గౌరవ సభ్యులకు తెలియజేయడం జరుగుతుంది·

Sri Gade Venkat Reddy:- Madam Speaker, according to the answer given by the Hon'ble Minister, all bylaws are there, according to which firstly one should not sub-lease and secondly he should not give it for rent and thirdly he should not transfer the land. These are the conditiobs that were stipulated in the lease agreement. There is complete violation of this agreement. Secondly, the Municipality or the Panchayat concerned seems to have given permission. Commercial complexes have come up. These are the transactions which involved lot of Government money. That is why we request the Government to order an enquiry by an I.A.S. Officer or Government to order an enquiry by an I.A.S. Officer or appoint House Committee. Lastly, why is the Government thinkin of selling the land only to people who have violated the conditions? why can't the Government sell it in open auction?

శ్రీ ఎస్· చంద్రమోహన్‌రెడ్డి:- అధ్యక్షా, 51 సంవత్సరాలు నామినల్ లీజుకు వారికి యివ్వడం జరిగింది· ఈ రోజు కొంత మంది గవర్నమెంట్ పర్మిషన్ లేకుండా సబ్ లీజుకు యిచ్చిన మాట వాస్తవం· అయితే అక్కడ ఇండస్ట్రీస్ నడుస్తున్నాయి·

148 ఇండస్ట్రీస్‌లో 121 ఇండస్ట్రీస్ నడుస్తున్నాయి. 21 ఇండస్ట్రీస్ మాత్రం సిక్ అయ్యాయి. ఈ రోజు దానిని లాంగ్ పీరియడ్ లీజుకు ఇచ్చాము. కాబట్టి దానిని సేల్ చేయాలనేది ప్రభుత్వ పరిశీలనలో వున్నది. వయలేట్ చేసిన వాళ్ళ మీద మాత్రం చర్యలు తీసుకోవడం జరుగుతుంది. రూల్స్‌ను వయలేట్ చేయకుండా ప్రభుత్వ ఉత్తర్వులకు లోబడి ఎవరైతే వున్నారో వాళ్ళందరికి రీజనబుల్‌గా ఒక రేటు ఫిక్స్ చేసి వాళ్ళకు సేల్ చేయడం జరుగుతుంది. వయలేట్ చేసిన వాళ్ళ మీద చర్య తీసుకోవడం జరుగుతుంది. చర్య తీసుకున్న తరువాత గౌరవ సభ్యులకు తెలియజేయడం జరుగుతుంది. ప్రభుత్వానికి ఒక్క రూపాయి కూడా నష్టం రాకుండా చిన్న తరహా పరిశ్రమలను ప్రోత్సహించే విషయంలో శ్రద్ధ తీసకుంటూ రూల్స్ వయలేట్ చేసిన వాళ్ళ విషయంలో ప్రభుత్వానికి నష్టం రానియ్యకుండా చూసుకుంటామని ఇంతకు ముందు సమాధానంలో చెప్పాను.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- లీజు అగ్రిమెంట్ ప్రకారం వయలేట్ చేశారు కాబట్టి వాళ్ళ లీజు కాన్సిల్ చేసి ప్రభుత్వానికి లాభం వచ్చే విధంగా ప్రయత్నం చేస్తుందా అంటే వాళ్ళకే ఇస్తామండీ, వాళ్ళు వయలేట్ చేసిన మాట వాస్తవం, సబ్ లీజుకు ఇచ్చిన మాట వాస్తవం, ఇండస్ట్రీలకు ఇచ్చిన మాట వాస్తవం, కమర్షియల్ కాంప్లెక్స్‌లు కట్టిన మాట వాస్తవం అని చెప్పి వాళ్ళకు ఇస్తామని చెప్పడం ఏమి న్యాయం? ప్రభుత్వానికి ఆదాయం రావాలంటే ఆక్షన్ పెట్టండి. స్వాధీనం చేసుకోండి. ఇది చాలా ముఖ్యమైనది.

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, లీజుకు ఒక పర్పస్ కోసం ఇచ్చారు. పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించడం కోసం ఇచ్చారు. They have violated the lease conditions. The lease itself is null and void. గవర్నమెంట్‌కు ఆదాయం ఎలా వస్తుందనేది ఆలోచన చేయడానికి మేము సలహా ఇస్తాము. హౌస్ కమిటీ వేసినా ఇబ్బంది లేదు. లేకపోతే ప్రభుత్వానికి ఆదాయం రావడానికి ఒక మంచి ఐ.ఎ.ఎస్.ఆఫీసర్‌తో విచారణ చేయించి ఇమీడియట్‌గా వాళ్ళను ఖాళీ చేయించి ప్రభుత్వానికి ఆదాయం వచ్చే పద్ధతిని చూడమని చెప్పండి. ముఖ్యమంత్రిగారు సభలో వున్నారు. స్పందించమని అడుగుతున్నాను. ఖరీదు అయిన భూమి. లీజు అగ్రిమెంట్ వయలేట్ అయింది. దయచేసి ఆలోచించమని కోరుతున్నాను.

శ్రీ ఎస్. చంద్రమోహన్‌రెడ్డి:- ఒరిజనల్ అలాటీస్‌కు రీజనబుల్ రేటుతో ప్రభుత్వం సేల్ చేయడానికి పరిశీలన చేస్తుంది. రూల్స్‌ను వయలేట్ చేసి ప్రభుత్వ పర్మిషన్ లేకుండా సబ్ లీజుకు ఇచ్చుకుని ఇండస్ట్రీస్ స్థాపించుకుని నడుపుతున్న వాళ్ళ విషయంలో ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుంది. ప్రభుత్వానికి నష్టం రాకుండా ప్రభుత్వ డబ్బు నష్టపడకుండా చర్యలు తీసుకుంటామని క్లియర్‌గా చెబుతున్నాను. చట్టపరంగా చర్యలు తీసుకుని సభ్యులకు వివరాలు తెలియజేయడం జరుగుతుంది.

(అంతరాయం)

శ్రీ గాదె. వెంకటరెడ్డి:- ముఖ్యమంత్రిగారు, దయచేసి ఈ విషయంలో స్పందిస్తే బాగుంటుంది.

శ్రీ పి. నాగేశ్వరరావు:– ముఖ్యమంత్రిగారిని సమాధానము చెప్పమనండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– ఒక సీనియర్ ఆఫీసర్‌ను పంపించి విచారణ చేయించి ఇమ్మీడియట్‌గా చర్య తీసుకుంటాము.

ఛైర్ పర్సన్:– ప్రశ్న నెం. 154 (4719)ను సభ్యులు కోరిక మేరకు వాయిదా చేస్తున్నాను.

MISAPPROPRIATION OF AMOUNTS IN OSMANIA AND GANDHI HOSPITALS

155_

*5701-Q.- Sarvasri. G. Vijaya Rama Rao, (Gajwel,) A.Sudharshan, P.Srinivas Reddy, Smt. Yerneni Sita Devi, Smt.K. Prathibha Bharathi, Sarvasri G.Veera Siva Reddy, (Kamalapuram), Chinthala Ramachandra Reddy Vayalapadu and Seethamsetti Venkateswara Rao:- Will the Minister for Medical and Health be pleased to state.

a) Whether it is a fact that according to the audit report for the years 1991-92 to 1995-96, one crore rupees have been misappropriated in Osmania and Gandhi Hospitals on account of Private Security arrangements and purchase of drugs from outside;

(b) Whether it is also a fact that the lowest tenders were not accepted in the case of appointing Private Security arrangements and the difference between the cost of medicines purchased from the markets outside and the rate of contract entered into with contractors, were not recovered; and

(c) if so, the action taken thereon?

Minister for Medical and Health (Dr.N.Janardhana Reddy):-

(a) No Sir,

(b) No Sir,

(c) Does not arise.

Dr.G.Vijaya Rama Rao:- Madam Chair person there is a misuse of Rs. 1 crore, pertaining to Osmania and Gandhi Hospitals in the Twin Cities. Here a clear-cut observation was made by the Comptroller and Auditor General of India. First of all, whether the existing staff is sufficient to look after the security arrangements in Osmania and Gandhi Hospitals? Sir it is a clear cut observation.the information

9.40 ఉ. says that the existing staff is sufficient to lookafter the security arrangementsat Osmania and Gandhi Hospitals. But insptite of this fact, the Hospital authorities wanted to borrow the services of private security agencies, and they finalised an agreement with regard to the same with a contractor, even though he quoted highest among the other tenderers. Sir, similarly in the case of supply of medicines, an agreement was reached with a contractor but it seems he did not turn up for the supply or medicines. In order to meet the demand, the hospital authorities purchased medicines from outside at higher rates and due to the rate difference incurred Rs. 1.00 crore extra towards the purchase of the same. This was clearly mentioned in the report given by the Comptroller and Auditer General. Through you, I want to know the Minister's reaction on this issue.

డా.ఎన్. జనార్ధన రెడ్డి:- అధ్యక్షా, 1992-93, 1993-94, 1994-95 సంవత్సరాలకు ఎక్కడా కూడా ఇర్రెగ్యులారిటీ జరిగినట్లు ఆడిటర్ జనరల్ రిపోర్టులో లేదు. 1996-97లో రు.4.92 లక్షలు ఎక్కువగా పేమెంట్ చేసినట్లు పాయింట్ అవుట్ చేశారు. అక్కడ ఉన్న డ్యూటీ డాక్టర్స్, స్టాఫ్ మీద అన్‌సోషల్ ఎలిమెంట్స్ దౌర్జన్యం చేస్తుంటే, దానిని అరికట్టడానికి స్పెషల్ సెక్యూరిటీని అపాయింట్ చెయ్యడం జరిగింది. నాలుగు టెండర్స్ వచ్చాయి. లోయెస్ట్ టెండర్ ఇచ్చిన కంపెనీకే ఇవ్వడం జరిగింది. దానినే ఆడిటర్ జనరల్‌కు ఇచ్చాము. 1992లో రు.2.87 లక్షలు మెడిసిన్స్ విషయంలో అదనంగా ఖర్చయినట్లు ఆడిటర్ జనరల్ అబ్జర్వేషన్ ఉంది. 1 జులై నుంచి 3, ఆగస్టు వరకు రేటు కాంట్రాక్టు ఎక్స్‌పైర్ అయింది. అప్పుడు లైఫ్ సేవింగ్స్ డ్రగ్స్ కావాలంటే, తప్పనిసరి పరిస్థితిలో ఆ పీరియడ్‌లో కొనడం జరిగింది. 1-10-92 నుండి 21-11-92 వరకూ రేటు కాంట్రాక్టు లేనందువల్ల రు.2.87 లక్షలు అదనంగా చెల్లించవలసి వచ్చింది. రేట్ కాంట్రాక్టు ఎక్స్‌పైర్ తరువాత ఆ కంపెనీలు దానికి బైండింగ్ కాదు కనుక అదనపు ఎక్స్‌పెండిచర్ అయిందని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. శ్రీనివాస రెడ్డి (బాన్సువాడ):- అధ్యక్షా, గౌరవ మంత్రిగారు సి. అండ్. ఎ.జి నివేదికలో 1991-92 నుంచి 5 సంవత్సరాల మధ్య కాలంలో అవినీతి జరిగినట్లు చెప్పారు. ఉస్మానియా, గాంధీ హాస్పిటల్స్‌లో రాష్ట్రం నలు మూలల నుంచి వచ్చే పేదలకు వైద్య సౌకర్యాలు కల్పించడం జరుగుతుంది. అటువంటి చోట్ల 1991-92 నుంచి 95 వరకు అవకతవకలు జరిగినట్లుగా ఆడిటర్ జనరల్ క్లియర్‌గా చెప్పిన విషయాన్ని మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను. 5 సంవత్సరాలకు ఒక్కసారి ఆడిట్ కావడం మంచి పద్ధతి కాదు. 5 సంవత్సరాల బదులు సంవత్సరానికి ఒకసారి ఆడిట్ చేస్తే, జరిగే అవకతవకలను అరికట్టే అవకాశం ఉంటుంది. సంవత్సరానికి ఒకసారి ఆడిట్ చెయ్యడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందా? ప్రయివేటు సెక్యూరిటీ విషయంలో కూడా సి.అండ్. ఎ.జి. క్లియర్‌గా నివేదికలో చెప్పారు - ప్రస్తుతం ఉన్న భద్రతా సిబ్బంది సరిపోతుందని, అదనంగా అవసరం లేదని అన్నారు. ఆ హాస్పటల్ అధికారులను ఎందుకు ప్రయివేటు సెక్యూరిటీని నియామకం చేశారని అడిగితే రోగులకు మందులు ఇవ్వడానికి హాస్పటల్‌లో పని చేస్తున్నారని అన్నారు. కానీ అది వాస్తవం కాదు. ఉస్మానియా హాస్పటల్‌లో అక్కడకు వచ్చే పేదల పట్ల భద్రతా సిబ్బంది ఎంత అమానుషంగా వ్యవహరిస్తారో అనే దానికి నేనే సాక్ష్యం. ఒక స్త్రీ పాలు తీసుకు వెడుతూవుంటే డబ్బులు ఇవ్వలేదని, పాల సీసాను క్రింద పడేసిన సంఘటన నేను కళ్ళారా చూశాను. ప్రయివేటు సెక్యూరిటీని ఇకముందయినా ప్రోత్సహించరాదని కోరుతున్నాను. సెక్యూరిటీ గార్డ్స్ విషయంలో అవకతవకలు జరుగుతున్నాయి. ఒక సంవత్సరానికి ఇచ్చే బదులు, ఒకే సంస్థకు 5 సంవత్సరాలకు కాంట్రాక్టు ఇచ్చినట్లు నివేదికలో ఉంది. దాని మీద చర్యలు తీసుకుంటారా? ప్రతినెలా ఎప్పుడో ఒకసారి నేను హాస్పటల్‌కు వెడుతూ ఉంటాను. మందులు పుష్కలంగా సప్లయ్ అవుతున్నాయి. అనుమానం లేదు. కానీ అక్కడున్న క్రింది స్థాయి సిబ్బంది పేషెంట్స్‌కి ఇచ్చే గ్లూకోజ్ బాటిల్స్, ఇతర మందులు డబ్బులు తీసుకుని ఇస్తున్నారు తప్ప ఫ్రీగా ఇవ్వడం లేదు. ఒక రోజు నేను వెడితే అక్కడికి ప్రెస్ వారు వస్తే, ప్రెస్‌కి చెప్పాను. కాబట్టి అటువంటి వారి మీద చర్య తీసుకుంటారా? అట్లాగే గాంధీ హాస్పటల్‌లో బర్న్సు వార్డు ఉంది. పేషెంట్స్ పూర్తిగా కాలిపోయిన వారు కూడా వస్తారు. ఉస్మానియా, గాంధీ హాస్పటల్స్‌లో ఆ వార్డుకు ఎయిర్ కండిషనింగ్ చేయిస్తే బాగుంటుంది. ఫ్యాన్ గాలి వారికి సరిపోదు. ప్రత్యేకంగా ఎ.సి. చేయించాలని కోరుతున్నాను.

డా.డి. శివరాం (కందుకూరు):- అధ్యక్షా, స్వయం అనుభవంతో చెబుతున్న మాటలు, కాంట్రాక్టు తీసుకుని, మందులు సప్లయ్ చేసే దానిలో ఎక్కువ డిలే చేస్తూ, ఎక్స్‌పైరీకి దగ్గరగా ఉన్నవి తెచ్చి, డంప్ చేసే అలవాటు ఉంది. దానిని నివారించడానికి ఏం చర్యలు తీసుకుంటారు?

శ్రీ ఎన్.రాఘవరెడ్డి (నకిరేకల్):- అధ్యక్షా, ఉస్మానియా, గాంధీ హాస్పటల్స్ నిరుపేదల కోసం ఉన్నాయి. కాస్తో కూస్తో శక్తి ఉన్న వారు అప్పు చేసయినా ఇతర హాస్పటల్స్‌కి వెడతారు. అక్కడకు పోతే మందుల పరిస్థితి దీనంగా ఉంటుంది. మందులు లేవని, చీటీ వ్రాసి ఇస్తే కొనుక్కోవాలి. ఎక్స్‌రేకి కూడా ఫిల్మ్ దొరకదు. ఫిల్మ్ లేదని వాపస్

పంపడం జరుగుతుంది. ఈ హాస్పటల్ నిజాం కాలంలో పని చేసినట్లు కూడా చెయ్యకపోవడం చూస్తే, పేదల పట్ల ప్రభుత్వం చూపే శ్రద్ధ అర్థం అవుతోంది. నిమ్స్‌కి కేటాయిస్తున్న దాని కంటే ఎక్కువ కేటాయించి, నిరుపేదలకు ఉపయోగించే విధంగా చేస్తారా? కనీసం, మందులు, ఫిల్మ్ కేటాయిస్తారా?

డా. ఎన్. జనార్ధన రెడ్డి:– అధ్యక్షా, శ్రీనివాస రెడ్డిగారు చెప్పినట్లు రు.4.92 లక్షలు ఎక్సెస్ పేమెంట్ జరిగినట్లు జనరల్ చెప్పారు. అది సరైనది కాదు అని వారికి మేము చెప్పాము. శివరాంగారు అన్నారు. ఎక్స్‌పైరీ డేట్‌కి దగ్గరగా ఉన్న మందులు కొంటున్నారని అన్నారు. అది వాస్తవం కాదు. వైద్య విధాన పరిషత్, డి.ఎం.ఇ., డైరెక్టర్, హెల్త్ మూడిటికి రేటు కాంట్రాక్ట్ మూడు రకాలుగా ఉండేది. ఇప్పుడు అన్నిటికీ ఒకే రేటు కాంట్రాక్ట్ ఉండేట్లు చేస్తున్నాము. మందులు సప్లయ్ చేసిన నాటి నుంచి కనీసం అయిదారు నెలలు టైం ఉండేట్లు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. రాఘవరెడ్డిగారు చెప్పారు. మందులు, ఎక్స్‌రే ఫిల్మ్‌లు లేవని చెప్పడం వాస్తవం కాదు. మేము మందులు ఎప్పటికప్పుడు సప్లయ్ చేస్తున్నాము. గతంలో కంటే మెరుగుగా ఉంది.

శ్రీ ఎన్.రాఘవ రెడ్డి:– ఇప్పుడే అయిదారుగురు పేషెంట్స్ వచ్చారు. వారు ఉన్నారు.

డా.ఎన్.జనార్ధన రెడ్డి:– ఏది ఏమయినా, అవసరమయితే పేదలకు మందులు కొని అయినా ఇవ్వమని సూపరింటెండెంట్స్‌కు డైరెక్షన్ ఇచ్చాము. ఇక ముందు ఎక్కువ మందులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటాము. రెగ్యులర్‌గా ఆడిట్ చెయ్యడానికి ఆదేశాలు ఇస్తాము.

9.50 ఉ. | శ్రీ గాదె వెంకటరెడ్డి:– ప్రశ్నలో 1991–92 నుండి 1995–96 వరకు గల సంవత్సరాలకు చెందిన ఆడిట్ నివేదిక ప్రకారం, ప్రయివేటు భద్రతా ఏర్పాట్లు, బయటినుంచి ఔషధాల కొనుగోలు నిమిత్తం ఉస్మానియా, గాంధీ ఆసుపత్రులలో ఒక కోటి దుర్వినియోగం అయిన మాట నిజమేనా అని అడగడం జరిగింది. జవాబులో 'నో'. అన్నారు. డబ్బు ఎక్సెస్ ఖర్చుపెట్టినట్లు, యిర్రెగ్యులారిటీస్ వున్నట్లు రిపోర్టులో వుందని ఒప్పుకున్నారు. ఇది నిజమా, అది నిజమా? పర్ఛేజ్ ఆఫ్ మెడిసిన్స్ విషయంలో యిదివరలో హాస్పిటల్ సూపరింటెండెంట్ జిల్లా లెవెల్‌లో కొనడం జరిగేది 1985–86లో, వెంకటేశ్వరరావుగారు హెల్త్ మినిస్టర్‌గా వుండగా సెంట్రలైజ్ చేశారు. ఇప్పుడు ఏ పద్ధతిని అవలంభిస్తున్నారు? జిల్లా లెవెల్‌లో సూపరింటెండెంట్ మందులు కొంటున్నారా? లేక రాష్ట్రం మొత్తం మీద పూల్ చేసి టెండర్స్ పిలిచి మందులు కొంటున్నారా? ఏ పద్ధతిని అవలంబిస్తున్నారు?

డా. యన్. జనార్ధన రెడ్డి:– ఇది మిస్‌అప్రోప్రియేషన్ కాదని మొట్టమొదటే చెప్పడం జరిగింది. రేట్ కాంట్రాక్ట్ లేనప్పుడు బయట కొనేందుకు ఆయొక్క కంపెనీలకు అదనంగా పే చేయడం జరిగిందని తెలియచేశారు. దే ఆర్ నాట్ బైండింగ్ ఆన్ రేట్ కాంట్రాక్ట్ ఇప్పుడు

మూడు సంవత్సరాలనుండి డిఫరెంట్ రేట్ కాంట్రాక్ట్స్ వున్నాయి. ఇప్పుడు కమిటీ వేశాము. త్వరలో క్రొత్త రేట్ కాంట్రాక్ట్ తీసుకువచ్చి మందులు కొనుగోలు సక్రమంగా సరియగు విధానంలో వేయడం జరుగుతుందని తమ ద్వారా తెలియజేస్తున్నాను.

ఛైర్‌పర్సన్:– క్వశ్చన్ నం. 4369...

శ్రీ పి. రామస్వామి (మహారాజ్‌గంజ్):– ఉస్మానియా ఆసుపత్రి మాత్రమే కాదు. గాంధీ ఆసుపత్రి కూడా వుంది.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– అధ్యక్షా, సిటీ ఎం.ఎల్.ఏ.లకు అవకాశం యివ్వాలి.

ఛైర్‌పర్సన్:– సప్లిమెంటరీస్‌కు అందరికీ అవకాశం యివ్వడానికి వీలులేదు. నో, అందరికీ అవకాశం కావాలంటే ఎలా?

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– మేడం, యిలాంటి ముఖ్యమైన ప్రశ్నలకు అవకాశం యివ్వకపోతే ఎలా? ఇలా మాట్లాడతారేమిటి మీరు? మీరు తెలుసుకొని మాట్లాడాలి.

ఛైర్‌పర్సన్:– ప్లీజ్ రెజ్యూమ్ యువర్ సీట్స్. నేను తెలసుకొనే మాట్లాడుతున్నాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– రెగ్యులర్ పార్టీపరంగా వస్తే యిస్తారా?

ఛైర్‌పర్సన్:– ప్రతి సభ్యునికి పార్టీపరంగా అవకాశం వస్తుంది. ఈరోజు మీ అందరికీ అవకాశం యిచ్చాను. సిగ్నటరీలు కానప్పటికీ అవకాశం యిచ్చాను. ఆ అవకాశాన్ని వినియోగించుకొని మరలా బ్లేమ్ చేయడం ఎడ్వయిజబుల్ కాదు. ఐ కాల్డ్ రామస్వామి.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– మేడం స్పీకర్, వారికే అవకాశం యివ్వమని కోరాను.

శ్రీ పి.రామస్వామి:– మేడం స్పీకర్, హైదరాబాదులోని ఉస్మానియా ఆసుపత్రికి, సికిందరాబాదులోని గాంధీ ఆసుపత్రికి వేలమంది ప్రతిరోజూ ట్రీట్‌మెంట్ కొరకు వస్తారు. ఈనాడు క్యాన్సర్ ఆసుపత్రిలో మాత్రమే స్కానింగ్ మిషన్ వుంది. మన జంటనగరాలలో యాక్సిడెంట్ కేసులు కూడా ఎక్కువగా వుంటున్నాయి. స్కానింగ్ మిషన్ మాత్రం ఒకటే వుంది. రోగులు నెలల తరబడి క్యూలో వుంటే తప్ప తమ పేరు వచ్చే అవకాశం లేదు. ఎమర్జెన్సీగా కావాలంటే బయట ప్రైవేటుగా స్కానింగ్ చేయించుకోవలసి వస్తోంది. రు.2,000 వరకు పేషెంట్స్ ఖర్చుచేయవలసి వస్తోంది. ముఖ్యమంత్రిగారు, ఆరోగ్యశాఖ మంత్రిగారు కూడా హౌస్‌లోనే వున్నారు. ఈ విషయాన్ని మీద్వారా ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. ఉస్మానియా మరియు గాంధీ ఆసుపత్రులలో స్కానింగ్ మెషీన్స్ ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను. పరికరాలను వుంచడానికి కావలసిన స్థలసదుపాయం, ఇతర అరేంజ్‌మెంట్స్ అన్నీ అక్కడ వున్నాయి. కోటి రూపాయల మెషిన్

ఒకటి ఉస్మానియా ఆసుపత్రిలో మరోకటి గాంధీ ఆసుపత్రిలో ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను. ఇది చాలా యింపార్టెంట్ యిష్యూ. పేదలు బయట స్కానింగ్ చేయించుకోవాలంటే భరించే పరిస్థితి లేదు. రు.2 కోట్లు ఖర్చు చేసి, గాంధీ, ఉస్మానియా ఆసుపత్రులలో స్కానింగ్ మిషన్స్ ఏర్పాటుచేస్తే బాగుంటుందని తెలియజేస్తున్నాను.

శ్రీ కె. రామకృష్ణ (అనంతపూరం):– అధ్యక్షా, ఉస్మానియా, గాంధీ ఆసుపత్రులకు బెడ్స్ సంఖ్యలో ఎక్కువ తేడా లేదు. గాంధీ ఆసుపత్రిలో 100 బెడ్స్ తక్కువ వున్నాయి. కానీ బడ్జెట్ కేటాయింపుల విషయంలో ఉస్మానియా ఆసుపత్రికి కేటాయించిన ఫండ్స్‌లో 1/4వ వంతు మాత్రమే గాంధీ ఆసుపత్రికి కేటాయిస్తున్న విషయం వాస్తవమా? ఓఐసియఫ్ ఫండ్స్, వరల్డ్, బ్యాంక్ ఫండ్స్ వస్తే క్రొత్త బిల్డింగ్స్, మిషనరీ తేగలమని ప్రభుత్వం చెప్పింది. ఓఐసియఫ్ ఫండ్స్, వరల్డ్ బ్యాంక్ ఫండ్స్ విషయంలో కూడా గాంధీ ఆసుపత్రిని చిన్నచూపు చూస్తున్న విషయం వాస్తవమా?

శ్రీ పి. రాంభూపాల్ రెడ్డి (గిద్దలూరు):– అధ్యక్షా, ఆ ఆసుపత్రులలోని పరిస్థితులు చూస్తూ వుంటే జబ్బులు లేనివారికి కూడా జబ్బులు వచ్చే పరిస్థితి వుంది. నేను ఒక పేషంట్ కొరకు ఉస్మానియా ఆసుపత్రిలోని దాదాపు అన్ని వార్డులు తిరిగాను. ఎక్కడ చూసినా దుర్గంధం వస్తోంది. పేషెంట్స్‌ను చూసే డాక్టర్స్ కనబడలేదు. సమాచారం చెప్పడానికి నర్సులు కూడా లేరు.

చైర్‌పర్సన్:– సబ్జెక్ట్ పైన ప్రశ్న వేయండి.

శ్రీ పి. రాంభూపాల్‌రెడ్డి:– అక్కడి పరిస్థితులు ముఖ్యమంత్రిగారి దృష్టికి, ఆరోగ్యశాఖా మంత్రిగారి దృష్టికి తీసుకురావాలని చెబుతున్నాను. నేను చెప్పిన పేషెంట్ చనిపోయాడు. ఆ పేషెంట్ శవం ఊరికి పంపడం కోసం ఈరోజు కూడా ఆ ఆసుపత్రికి పోతున్నాను. ముఖ్యమంత్రిగారు గతంలో ఆ ఆసుపత్రులను పరిశీలించారు. మరలా ముఖ్యమంత్రిగారు వెళ్ళి పరిశీలించాలని కోరుతున్నాను.

---

శ్రీ ఆర్. గాంధీ (వేపంజేరి):– అధ్యక్షా, ప్రభుత్వ ఆసుపత్రులలో స్నేక్ బైట్క్, అదేవిధంగా డాగ్ బైట్‌కు మందులేదని, ఆసుపత్రికి వచ్చిన రోగులకు బయట నుండి మందులు తెచ్చుకోవలసిందిగా ప్రిస్క్రిప్షన్స్ వ్రాస్తున్నారు. చిత్తూరు జిల్లాలోని వేపంజెరి నియోజకవర్గంలోని చాలామంది స్నేక్ బైట్ వల్ల, తమ ప్రాణాలను పోగొట్టుకున్నారు. స్నేక్ బైట్ మరియు డాగ్ బైట్ కొరకు మందులను ప్రతి ప్రభుత్వ ఆసుపత్రిలోను ఏర్పాటు చేయవలసిందిగా తమద్వారా కోరుతున్నాను.

డాక్టర్ యన్.జనార్ధన రెడ్డి:- అధ్యక్షా, రామస్వామిగారు మాట్లాడుతూ యాక్సిడెంట్ కేసులు ఎక్కువగా వస్తున్నాయని, సి.టి. స్కాన్ మెషన్ ఉస్మానియా, గాంధీ ఆసుపత్రులలో కావాలని అడిగారు. ఈ రెండు ఆసుపత్రులలోనే కాకుండా వైజాగ్ కర్నూల్ ఆసుపత్రులలో కూడా సి.టి.స్కాన్ మెషిన్ అమర్చే విషయం ప్రభుత్వ పరిశీలనలో వుంది. రామకృష్ణగారు మాట్లాడుతూ గాంధీ ఆసుపత్రికి తక్కువ నిధులను యిస్తున్నట్లుగా చెప్పారు. ఆ విషయం నిజం కాదు. బెడ్ స్ట్రెంగ్త్‌ను బట్టి, ఔట్ పేషెంట్స్‌ను బట్టి, వున్న ట్రీట్‌మెంట్ ఫెసిలిటీస్ బట్టి ఫండ్స్ ఎలకేషన్ జరుగుతూ వుంది. జపాన్ ఎయిడ్ విషయంలో, రు.24 కోట్ల విలువగల ఎక్విప్‌మెంట్‌ను ఉస్మానియా ఆసుపత్రికి యివ్వడం జరిగింది. గాంధీ ఆసుపత్రికి ఆ ఎక్విప్‌మెంట్ అవసరం వుంటే, దానికోసం మార్గాలు వుంటే అన్వేషిస్తామని తెలియజేస్తున్నాను.. ఉస్మానియా ఆసుపత్రిలో దుర్గంధం ఎక్కువగా వుందని చెప్పారు. గతంలో కూడా ముఖ్యమంత్రిగారు ఉస్మానియా ఆసుపత్రిని విజిట్ చేశారు. నేను కూడా రెగ్యులర్‌గా వెడుతూ వుంటాను. రు.,60 లక్షలు ఖర్చుపెట్టి వైట్ వాష్ వేయించడం, బాత్‌రూమ్స్ క్లీన్ వేయించడం జరిగింది. ప్రైవేట్ పరంగా క్లీన్ చేయించే విషయంలో ఈరోజు నాలుగవ తరగతి సిబ్బందితో మీటింగ్ పెట్టి ఆసుపత్రి పరిశుభ్రత విషయంలో చర్చించవలసిందిగా మా శాఖ సెక్రటరీని పంపాను. స్నేక్ బైట్‌కు యిచ్చే యాంటీ సెరం సంబంధించి గౌరవసభ్యులు అడిగారు. చిత్తూరు జిల్లా డియంవో గారిని కనుక్కొని ఆ మందులు పంపడానికి ఏర్పాటు చేస్తామని గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను.

10.00 ఉ. | శ్రీ ఎం.కోదండరెడ్డి:- మేడమ్ స్పీకర్, నిన్న ఒక మనిషి చనిపోతే, నేను గాంధీ హాస్పిటల్.....

ఛైర్‌పర్సన్:- ఇందాక మీరే అవకాశం తీసుకొంటే సరిపోయేది మీ పార్టీ తరఫున. మీరు సహకరించకపోతే ఎట్లాగండి?

శ్రీ గాదె వెంకటరెడ్డి:- కోపం తెచ్చుకోకండి.

Chair Person:- I am not angry against anybody Every body is pleading for opportunity. బాల్‌రెడ్డిగారు మాట్లాడుతూ తనకూ అవకాశం కావాలన్నారు. ఇలా అయితే ఎట్లాగండీ?

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- మీరు మమ్మల్ని మందలించకండి. ప్రభుత్వాన్ని మందలించండి. మమ్మల్ని కోప్పడితే ఎట్లా? మానవతా దృక్పథంతో చూడాలి.

శ్రీ ఎం.కోదండరెడ్డి:- అధ్యక్షా, తమరి ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకొ వస్తున్నాను. నిన్న ఉదయం బోలక్‌పూర్‌లో ఒక చెట్టు పడి, దాని వల్ల గోడ కూలి తద్వారా ముగ్గురు అమాయకులైన ముస్లిం పిల్లలకు గాయాలయ్యాయి. ఒకాయి

అక్కడికక్కడే చనిపోయాడు. అతను 15 ఏళ్ల పిల్లవాడు. నేను గాంధీ హాస్పిటల్‌కు పోయాను. ఆ శవాన్ని, దెబ్బలు తగిలిన మిగతా ఇద్దరు పిల్లలను చూశాను. డాక్టర్లతో మాట్లాడాను. అక్కడ స్కానింగ్ మెషన్ లేకపోతే అప్పటికప్పుడు ప్రక్కనే ఉన్న ప్రయివేట్ హాస్పిటల్‌కు తరలించి, అక్కడ పరీక్షలు చేయించవలసివచ్చింది. ఇటువంటి పరిస్థితులు ఉస్మానియా, గాంధీ హాస్పిటల్స్‌లో ఉన్నాయి, త్రాగడానికి మంచి నీళ్ళు లేవు. లెట్రిన్స్ కూడా సరిగా లేవు. ఇటువంటి సదుపాయాలు చాలా దయనీయంగా ఉన్నాయి. మీరు వెంటనే స్కానింగ్ మెషీన్ కొని ఆసుపత్రుల్లో అమర్చవలసిన అవసరం చాలా ఉంది.

Chair Person:- (Addressing the Minister for Health) Do you want to say any thing in this regard?

డా. ఎన్. జనార్ధనరెడ్డి:- మేడమ్ స్పీకర్, ఉస్మానియా, గాంధీ, కర్నూలు హాస్పిటల్స్‌లో సి.టి. స్కాన్స్ అమర్చాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉంది. వెంటనే అందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- ఈ బడ్జెట్‌లోనే నిధులు కేటాయించి పెట్టండి. ముఖ్యమంత్రి గారు ఉన్నారు. చెప్పమనండి.

ఎన్. చంద్రబాబునాయుడు:- ఉస్మానియా, గాంధీ హాస్పిటల్సే కాదు, రాష్ట్రంలోని ఏ హాస్పిటల్‌కు కూడా నిధుల కొరత ఉండదు. వీటి విషయంలో ఏ విధంగా చేయాలో ఒక పాలసీ డాక్యుమెంట్‌ను రేపు లేదా తరువాత ఇస్తాను. కాబట్టి హాస్పిటల్స్ పనితీరు మెరుగుపరిచేందుకు ఎంత డబ్బు అయినా ఖర్చుపెట్టడానికి సిద్ధంగా ఉన్నాం. ఆ డిటేల్స్ అన్నీ త్వరలోనే చెపుతాను. Money is not the criteria.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్ (చంద్రాయణగుట్ట):- సి.ఎం.గారున్నారండీ. గౌరవ కోదండరెడ్డిగారు చెప్పారు. ముషీరాబాద్ నియోజకవర్గంలో గోడపడి ఒక చిన్న అబ్బాయి చనిపోయాడు. ఇద్దరకు సీరియస్‌గా ఇన్‌జ్యూరీస్ అయ్యాయి. వారు గాంధీ హాస్పిటల్‌లో ఉన్నారు పాపం వాళ్ళు చాల బీదవాళ్ళండి. చనిపోయిన వాళ్ళకి, గాయాలు తగిలిన వారికి ఏమైనా ఎక్స్‌గ్రేషియా ఇవ్వండి. పాపం వాళ్ళకి తిండికి కూడ లేదు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అమానుల్లాఖాన్‌గారూ, మీరు ఆ ఇష్యూని ఇక్కడే రేయిజ్ చేయనక్కర్లేదు. అప్లికేషన్ పంపిస్తే శాంక్షన్ చేస్తాను.

156–

## తడ అడవి భూముల ఆక్రమణ

*4359– శ్రీ చిక్కాల రామచంద్రరావు (తాళ్లరేవు):– అడవులు, పర్యావరణ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) తాళ్లరేవు మండలంలోని పెదగాడిమొగ సముద్రతీరాన్ని అనుకొని ఉన్న తడ అడవుల భూమిని ప్రైవేటు సాగుదార్లు ఆక్రమించుకొన్న విషయం వాస్తవమేనా,

(ఆ) అయినచో, ఈ విషయమై ప్రభుత్వం తీసుకొన్న చర్యలేవి, అందుకు సంబంధించిన వివరములేవి?

అడవులు, పర్యావరణ శాఖ మంత్రి (శ్రీ ఎస్. రామ్‌కిషన్ రావు):– (అ) లేదండి.
(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నంకాదు.

శ్రీ చిక్కాల రామచంద్రరావు:– అధ్యక్షా, తడ అటవీ ప్రాంతాన్ని ప్రయివేట్ వ్యవసాయదార్లు ఆక్రమించుకున్నారా అంటే మంత్రిగారు లేదన్నారు. అధ్యక్షా, తడ అటవీ ప్రాంతం చాలా ముఖ్యమైనది. ఇది తాళ్లరేవు మండలంలోని పెదగాడిమొగ వద్ద కోరంగి అభయ ప్రాంతంలో ఉంది. అయితే ఈ తడ ఫారెస్టును ప్రయివేట్ వ్యక్తులను ఆక్రమించు కొన్నారని మాకు అక్కడ చెపుతున్నారు. అయితే మంత్రిగారు లేదని చెప్పారు. నేను తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను – మళ్లీ సర్వే చేయించి, బౌండరీస్ ఫిక్స్ చేయండి. ఎందుకంటే ఈ ఫారెస్టు చాలా ముఖ్యమైనది. జనరల్‌గా అడవులను పెంచేది వాతావరణ సమతుల్యాన్ని కాపాడేందుకు. అంతేకాకుండా ఈ ఫారెస్టు నుండి కలప మొదలైన అటవీ సంపద దొరకడం వంటి అనేక రకాల లాభాలు ఉన్నాయి. అంతేకాకుండా ఇది సముద్రతీర ప్రాంతంలో ఉండటం వల్ల తుఫానులు వచ్చే టైమ్‌లో గాలి తీవ్రతను కొంత తగ్గించి, నిరోధిస్తుంది ఈ అడవి. ఒక ప్రక్కన కాకినాడ పట్టణాన్ని అనుకొని ఉన్న హోప్ ఐలాండ్, మరో ప్రక్కన ఈ అభయారణ్యం ఉండటం వల్ల తుఫాను తీవ్రతను, నష్టాన్ని తగ్గిస్తున్నాయి. కాబట్టి అసలు ఈ ఫారెస్టు ల్యాండ్ కోస్తా తీరప్రాంతంలో ఎంతవరకు విస్తరించి ఉంది? దీనివల్ల ఎన్ని రకాల లాభాలున్నాయి? ఈ అటవీ ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ఏమైన ప్రత్యేకమైన నిధులు ఇచ్చి అభివృద్ధి చేసేందుకు ప్రయత్నం చేస్తుందా?

శ్రీ ఎస్. రామ్‌కిషన్‌రావు:– అధ్యక్షా, కొన్ని ఎన్‌క్రోచ్‌మెంట్స్ మా దృష్టికి కూడ వచ్చాయి. తడ ఫారెస్టు దాదాపు మూడు జిల్లాల్లో విస్తరించి ఉంది. తూర్పు గోదావరి, కృష్ణా గుంటూరు జిల్లాల్లో దాదాపు 58210 హెక్టార్లలో ఈ అడవి విస్తరించి ఉంది. రామచంద్రరావుగారు చెప్పినట్టు ఇది చాలా ముఖ్యమైన ఫారెస్టు. సముద్ర తీర ప్రాంతం నుంచి పెనుగాలులు తీవ్రతను ఈ అడవి తగ్గిస్తుంది. తూర్పు గోదావరి జిల్లాలో కోరంకి రిజర్వు ఫారెస్టు క్రింద 23,570 హెక్టారులలో ఈ అడవి విస్తరించి ఉంది. అలాగే కృష్ణా–గుంటూరు జిల్లాల్లో 19,484 హెక్టారులల్లో మొత్తం 43,054 హెక్టార్లను వైల్డ్ లైఫ్ సాంక్చ్యురీ క్రింద అభివృద్ధి చెస్తున్నాం. గత నాలుగైదు సంవత్సరాల్లో సుమారు 270 హెక్టారుల్లో ఎక్కడయితే చెట్లు పోయాయో, ఆ చెట్లను నాటడానికి గాను చర్యలు తీసుకొంటున్నాం.

ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు సబ్సిడీలు

157–

*7042–(ఎం)– సర్వశ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి, (బాలకొండ), ఎన్. వరదరాజులు రెడ్డి, (ప్రొద్దుటూరు), ఆర్. వెంకటరెడ్డి (సుజాతనగర్):– ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలో క్రొత్త పరిశ్రమలను నెలకొల్పేందుకుగాను ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం కొన్ని ప్రయోజనాలను ప్రకటించిన విషయం వాస్తవమేనా;

(ఆ) ప్రోత్సాహకాలలో భాగంగా, కొన్ని పరిశ్రమలకు ప్రభుత్వం విద్యుత్ సబ్సిడీని ప్రకటించినదా;

(ఇ) 1–4–1997 నుండి విద్యుత్ సబ్సిడీని ఇచ్చుటలేదను విషయం వాస్తవమేనా;

(ఈ) అయినచో, ప్రకటించిన సబ్సిడీలను అందించుటకు తీసుకొన్న చర్యలేవి?

ముఖ్యమంత్రి తరపున వ్యవసాయ శాఖామంత్రి (శ్రీ కె. విద్యాధరరావు:– (అ) అవునండి.

(ఆ) అవునండి.

(ఇ) 31–3–1997 తరువాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ సంస్థ విద్యుత్‌చ్ఛక్తి సబ్సిడీని అనుమతించడంలేదని కొంతమంది ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు తెలియజేసారు.

(ఈ) అర్హమైన పరిశ్రమలకు 25 శాతం విద్యుచ్ఛక్తి రిబేటును ఇవ్వాలని ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ సంస్థకు ఇదివరకే ఆదేశాలను జారీచేసింది.

10.10 ఉ. శ్రీ ఎన్. వరదరాజులురెడ్డి (ప్రొద్దుటూరు):– మేడమ్ స్పీకర్, మంత్రి గారి సమాధానంలో మొదటి రెండు ప్రశ్నలకు అవునండి అని సమాధానం చెప్పారు. ఏ ఏ పరిశ్రమలకు ఎలాంటి వసతులు కల్పిస్తున్నారు? మీరిచ్చే సదుపాయాలు స్మాల్‌స్కేల్ యిండస్ట్రీస్, కుటుంబ పరిశ్రమలకు యిస్తున్నారా? అర్హమైన పరిశ్రమలకు రిబేటు యివ్వాలని ప్రభుత్వం ఆదేశాలిచ్చింది అని మంత్రిగారు చెబుతున్నారు. మరి ప్రభుత్వాదేశాలు వుంటే ఎందుకు ఈ యిండస్ట్రీస్‌కు సబ్సిడీ ఆపేశారు? మరి ఆపేసిన వారి మీద ఎలాంటి చర్యలు తీసుకుంటారు? తర్వాత, ఎప్పటి నుంచైతే యిండస్ట్రీస్‌కు విద్యుత్ కనెక్షను యిస్తున్నారో అప్పటి నుంచి సబ్సిడీ అమలులోకి వస్తుందని విద్యుచ్ఛక్తి డిపార్టుమెంటు వారు చెబుతున్నారు. కాని ఇండస్ట్రీస్ యాక్టులో ప్రొడక్షను వచ్చినప్పటి

నుంచి మాత్రతే అమలులోకి రావాలని వుంది. మరి ప్రభుత్వం ఖచ్చితమ్మైన హామీ యివ్వాలి. పరిశ్రమలు అభివృద్ధి చేయాలంటే ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటు వారు చాలా ఖచ్చితమ్మైన పద్ధతిలో ఇండస్ట్రీస్ డిపార్టుమెంటుకు సహకరించాలి. లేకపోతే పరిశ్రమలు అభివృద్ధి కావు.

శ్రీ కె. విద్యాధరరావు:– అధ్యక్షా, వారు అడిగిన దానికి లిస్టు వుంది. ఏవైతే ఇనెలిజిబుల్ అవుతాయో ఆ లిస్టు ఒకటివుంది. అన్నీ వివరంగా పేర్లతో సహా చెప్పమంటే చెప్పగలను కానీ టైము పడుతుంది కాబట్టి వారు కావాలంటే టేబిల్ చేస్తాను. చాలా పెద్ద లిస్టు. I will give the information to the Member. ఈ వేళ కనెక్షను గురించి ప్రస్తుతం వున్న ప్రభుత్వ నిర్ణయం ప్రకారం – ' Date of connection or date of production when the unit goes into the production whichever is earlier.' 3 సంవత్సరాలు అని వుంది. వరదరాజులురెడ్డిగారు చెప్పారు, కనెక్షను యిచ్చినప్పటి నుంచి అయితే ప్రయోజనం లేదని; ప్రొడక్షను టైము నుంచి 3 ఏళ్ళు రాయితీ కావాలని అడిగేరు. నేను పరిశీలించి, మరి కనెక్షను టైము నుంచి అని ఎందుకుందో చూసి, ఆలోచించి ప్రభుత్వం తగు చర్య తీసుకుంటుంది.

## ఉస్మానియా విశ్వవిద్యాలయ భూమి అక్రమ ఆక్రమణ

158–

*4415– శ్రీ ఎస్.వి.సిహెచ్. అప్పలనాయుడు (బొబ్బిలి), శ్రీమతి ఎర్నేని సీతాదేవి (ముదినేపల్లి), సర్వశ్రీ ఆర్. చంద్రశేఖర్ రెడ్డి (వనపర్తి), ఎం. కోదండరెడ్డి (ముషీరాబాద్), పి. జనార్ధన్ రెడ్డి (ఖైరతాబాద్), డి. నాగేందర్ (ఆసిఫ్‌నగర్), సి హెచ్. విఠల్ రెడ్డి (నర్సాపూర్), జి. దేముడు (చింతపల్లి), వంకా సత్యనారాయణ (రామన్నపేట), జి. యాదగిరి (పెనుకొండ), జి. మల్లేశ్ (ఆసిఫాబాద్), సి.హెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల):–ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ఉస్మానియా విశ్వవిద్యాలయం అధీనంలోని ప్రాంతంలో సుమారు 40 ఎకరాల విస్తీర్ణంగల ప్రాంతం అక్రమ ఆక్రమణలో ఉన్నదా;

(ఆ) అయినచో, అక్రమ ఆక్రమణదారులను ఖాళీ చేయించి విశ్వవిద్యాలయం చుట్టూ ప్రహరీ గోడను కట్టుటకు తీసుకొన్న చర్యలేవి?

ముఖ్యమంత్రి తరపున సాంఘిక సంక్షేమశాఖామంత్రి (శ్రీ కడియం శ్రీహరి):– (అ) అవునండి.

(ఆ) అక్రమంగా స్వాధీనంచేసుకున్న వారిని ఖాళీచేయించడానికి విశ్వవిద్యాలయం అవసరమ్మైన చర్యలు తీసుకొంటున్నది.

శ్రీ ఎస్.వి.సి.హెచ్. అప్పలనాయుడు :– మేడమ్ స్పీకర్, మంత్రి గారు సమాధానం చెబుతూ, అవునండి అని, అవసరమైన చర్యలు తీసుకుంటున్నామనే అన్నారు. మరి ఆక్రమణలు ఎంత కాలం నుంచి జరుగుతున్నాయి? ఈ ఆక్రమణల వల్ల క్యాంపస్‌లో అనేకమైన నేరాలు జరుగుతున్నట్లు పత్రికలలో చూడటం జరుగుతోంది. దానిపైన మరి ఏవిధమైన చర్యలు తీసుకున్నారు? పత్రికలో వచ్చిన భోగట్టా ప్రకారం సర్వే చేయించి, నిర్ధారించి ప్రభుత్వానికి రిపోర్టు యిచ్చారని సమాచారం వుంది. మరి ప్రభుత్వానికి రిపోర్టు వచ్చేక ఎప్పటిలోగా వేకేట్ చేయిస్తారు? 8 ప్రాంతాలలో ఆక్రమణలు ఉన్నట్లు సమాచారం వుంది. ఎప్పటిలోగా వీటిని పూర్తిగా తొలగించడానికి చర్యలు తీసుకుంటారు?

శ్రీ ఆర్. చంద్రశేఖర రెడ్డి:– మేడమ్ స్పీకర్, మొదటి లిస్టు క్వశ్చన్సుకే చాలా టైము పట్టింది. మేమంతా ఈ క్వశ్చనుకు సిగ్నేగరేస్ము. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో దురాక్రమణలు జరిగాయి. దానికి న్యాయం చేయాలంటే పోస్టుపోన్ చేస్తే బాగుంటుంది.

Chair person : It is postponed.

శ్రీ ఎం.టి. చౌహాన్:– మేడమ్ స్పీకర్, ఈ క్వశ్చను మరి ఈ సెషనులోనే వస్తుందా?

ఛెయిర్ పర్సన్ :– ఈ సెషనులోనే వస్తుంది.

## రాష్ట్రంలో గిరిజన జనాభా

159–

*5052– సర్వశ్రీ జి. దేముడు (చింతపల్లి), వి. అబ్బయ్య (ఇల్లెందు):–గిరిజన సంక్షేమ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలో గిరిజన జనాభా మొత్తం ఎంత;

(ఆ) ఉప–కులముల సంఖ్య ఎంత, ఎక్కువ జనాభా కల్గిన ఉప–కులము ఏది, తక్కువ జనాభా కల్గిన ఉప–కులమేది;

(ఇ) అభివృద్ధి చెందిన ఉప–కులమేది, అభివృద్ధి చెందని ఉప–కులమేది;

(ఈ) ఇప్పటి వరకు ఏ విధంగాను అభివృద్ధి చెందని గిరిజనుల అభివృద్ధికి ప్రభుత్వం తీసుకొన్న చర్యలేవి?

గిరిజన సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ డి. నగేష్):– (అ) 1991 జనాభా లెక్కల ప్రకారం రాష్ట్రంలోని గిరిజనుల (షెడ్యూలు తెగల) జనాభా మొత్తం 41.99 లక్షలు.

(ఆ) ఆంధ్రప్రదేశ్‌లో గిరిజనులలో 33 ఉపకులాలు ఉన్నాయి. వీరిలో (1) లంబాడా (సుగాలి) ఉపకులం అధిక జనాభాను కలిగివున్నది. (11) రోనా ఉపకులం అతితక్కువ జనాభాను కలిగివున్నది.

(ఇ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 33 గిరిజన ఉపకులాలలో 25 ఉపకులాలు సాపేక్షికంగా అభివృద్ధి చెందాయి. మిగిలిన 8 ఉప కులాలు అభివృద్ధి చెందలేదు. వాటిని ఆదిమజాతి గిరిజన ఉపకులాలుగా విభజించడమయినది. ఈ ఎనిమిది ఉపకులాలు (1) చెంచు, (2) గడబ, (3) కోలం, (4) పూర్జ (5) ఖోండ్, (6) కొండారెడ్డి (7) థోటి, (8) కొండసవర.

(ఈ) గిరిజనులను మరింతగా అభివృద్ధి చేయడంకోసం ఐ.టి.డి.ఎ.లు., ఎం.ఎ.డి.ఎలు, అనే ప్రత్యేక పరిపాలక యూనిట్లను ఏర్పాటు చేయడమయింది. గిరిజనుల ఆదిమజాతి స్వభావం, గిరిజన ఉపకులాల విభజన ప్రాతిపదికమీద రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు నిధులను కేటాయిస్తున్నాయి.

శ్రీ జి. దేముడు:– మేడమ్ స్పీకర్, గౌరవ మంత్రిగారు అధికారులు యిచ్చిన లిస్టులోని విషయాలే చక్కగా చెప్పారు. కానీ యింకా వెనుకబడిన కులాలు చాలా వున్నాయి. తమ ద్వారా మనవి చేసేది, ఎస్.సి.లు లాగా ఎస్.టి.లలో కూడా 33 కులాలువున్నాయి. అందులో మరీ బాగా వెనుకబడి, నేటివరకూ రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా డెవలప్ కానివి యింకా వున్నాయి. వాటి గురించి మంత్రి గారిని అడుగుతున్నాను.

పాడేరు రెవెన్యూ డివిజనులో కోడునూకదొర, మన్యదొర, కమ్మర, మాలి అనే ఉపకులాలు నేటి వరకూ రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా ఎటువంటి అభివృద్ధికీ నోచుకోని మాట వాస్తవమేనా? రెండవది, మన రాష్ట్రంలో పి.టి.జి.లుగా గుర్తించిన ఉప కులాల వారికి కల్పిస్తున్న కొద్ది రాయితీలు వారికి అందడం లేదన్నది వాస్తవమేనా? ఈ వెనుకబడిన ఉపకులాలను అభివృద్ధి చెందిన ఉపకులాలతో సమానం చేయడానికి ప్రభుత్వం ఏమి చర్యలు ప్రత్యేకంగా తీసుకుంటున్నారు? తూర్పు గోదావరి, ఖమ్మం, పశ్చిమ గోదావరి జిల్లాల్లో వుండే పాయిల్గాండాలు వెనుకబడిన కారనేది వాస్తవమేనా?

శ్రీ జి. నగేష్:– అధ్యక్షా, గౌరవ సభ్యులు అన్నట్లు మాలి, గోండి, కోదుల విషయాన్ని యింతకుముందే పి.టి.జి.లలో అభివృద్ధి చెందలేదని చెప్పాను. అంతేకాకుండా మాలి కూడా అభివృద్ధి చెందిన మాట వాస్తవము. ఈ పి.టి.జి.ల క్రింద మిగతా 8 ఉప కులాలున్నాయి. వాటికి ప్రత్యేకమైన అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరుగుతోంది. దానిలో చెంచులకు సంబంధించి ప్రత్యేకమైన ప్రాజెక్టు ఏర్పాటు చేసి, కావలసిన అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నాం. యానాదికి కూడా ఒక ప్రత్యేకమైన ప్రాజెక్టు ఏర్పాటు కోసం కృషి చేస్తున్నాం. పి.టి.జి.లలో ఉన్న 8 ఉప కులాలకు ప్రత్యేకమైన కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల నిధులతో కాకుండా ఐఫాడ్ నిధులతో వారికి కావలసిన అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నాం. ఈ సంవత్సరం ప్రత్యేకంగా వెనుకబడి వున్న ఉప కులాలకు ప్రత్యేకమైన నిధులు కేటాయించడం కోసం భారత ప్రభుత్వానికి ప్రత్యేకమైన పథకం కోసం వ్రాయడం జరిగింది. ఇది వచ్చేక యింకా ఎక్కువ మొత్తంలో అభివృద్ధి కార్యక్రమాలు చెపట్టడానికి అవకాశం వుంటుంది.

## నకిరేకల్ పంచాయతీలో నిధుల దుర్వినియోగం

160-

*6403- సర్వశ్రీ నర్రా రాఘవరెడ్డి (నకిరేకల్), ఎన్. నర్సింహారెడ్డి (నల్గొండ), పాటూరు రామయ్య (నిడమోలు), జక్కా వెంకయ్య (అల్లూరు):- పంచాయతీరాజ్ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) నల్గొండ జిల్లాలోని, నకిరేకల్ పంచాయతీ సమితి సభ్యులు 14 మంది, సదరు పంచాయతీ సర్పంచ్ చేసినట్లుగా ఆరోపించబడిన నిధుల దుర్వినియోగం గురించి పంచాయతీరాజ్ కమీషనర్కు, జిల్లా కలెక్టరుకు, 1997 లో ఒక మెమోరాండంను సమర్పించిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, ఎంత సొమ్మును దుర్వినియోగం చేసినట్లుగా కనుగొన్నారు, ఎప్పటిలోగా విచారణను పూరిచేసి చర్య తీసుకొంటారు?

పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి (డా. కోడెల శివప్రసాద రావు):- (అ) అవునండి.

(ఆ) ఈ విషయంలో విచారణ ఇప్పటికి పూర్తయింది. విచారణ నివేదిక ప్రకారం సర్పంచు రూ. 4.21 లక్షల మొత్తాన్ని దుర్వినియోగం చేశారు.

సర్పంచు నుండి రూ. 4.21 లక్షల మొత్తాన్ని తిరిగి రాబట్టడం కొరకు నల్గొండ కలెక్టరు (పి.డబ్ల్యు) 26-1-98న షోకాజ్ నోటీసు జారీ చేశారు. సర్పంచు షోకాజు నోటీసుకు సమాధానం ఇవ్వడానికి బదులుగా, హైకోర్టుకు వెళ్లారు. హైకోర్టు 18-3-98 తేదీ డబ్ల్యు.పి.ఎం.పి.నెం.8661/98లో డబ్ల్యు.పి.నెం.7111/98లో కలెక్టరు ప్రొసీడింగుల నిర్వహణపై స్టే జారీ చేసింది.

10.20 ఉ. శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- మేడం, మంత్రిగారు 4 లక్షల 21 వేలు రూపాయలు దుర్వినియోగం జరిగినమాట నిజమేనని అంటున్నారు. నేను మంత్రిగారికి, కమీషనర్గారికి, కలక్టరు గారికి కూడా రాసి ఇవ్వడం జరిగింది. ఇన్ని రాసి ఇచ్చినా విచారణలో రుజువు అయిన తరువాత ఆయనను తొలగించాలి. యదార్థమని తేలిన తరువాత షోకాజ్ నోటీసు ఇస్తే దాని అర్థం ఏమిటి? గవర్నమెంట్ అతనిని ఎందుకు సస్పెండ్ చేయలేదు? దీనికి సమాధానం కావాలి. 4 లక్షల 21 వేలు మేస్తే సస్పెండ్ చేయకుండా మర్యాదగా షోకాజ్ నోటీసు ఇస్తే, వాళ్లు హైకోర్టునుండి స్టే తెచ్చుకొంటే దానికి మేము ఏమీ చేయలేము అనే పరిస్థితి ఉంటే పంచాయతీ బోర్డు తినకుండా ఉంటుందా? వీటిని ఏ రకంగా రక్షిస్తారు? తక్షణం దీనిపై ఏటువంటి చర్యలు తీసుకొంటున్నారు? పరిస్థితి ఇట్లా వుంటే ఎన్ని లక్షలయినా భోజనం చేస్తారు. కాబట్టి దీనిపై ఆలోచించాలని కోరుతున్నాను.

డా. కోడెల శివప్రసాద రావు:- గౌరవసభ్యులు చెప్పినట్లు అధికారుల విచారణలో మిస్‌అప్రొప్రియేషన్ జరిగినట్లు నిరూపణ అయింది. చర్యతీసుకోడానికి పద్ధతి ఉంటుంది. దానికోసం షోకాజ్ నోటీసు ఇచ్చాము. సమాధానము ఇవ్వడానికి బదులు కోర్టుకు వెళ్ళారు. దానిప్పై కోర్టు స్టే మంజూరు చేశారు. ఫర్‌దర్‌గా కోర్టు స్టే వెకేట్ చేయించడంప్పై చర్యలు తీసుకొంటాము.

శ్రీ ఎన్. రాఘవ రెడ్డి:- అతని పీరియడ్ కంప్లీట్ అయ్యేవరకు స్టే వెకేట్ కాదు. మళ్లీ మేయవచ్చు. సస్పెండ్ చేయడానికి ఏమి వచ్చింది ?

డా. కోడెల శివప్రసాద రావు:- సస్పెండ్ చేయడానికి గానీ, ఫర్‌దర్‌గా ఏ చర్య తీసుకోడానికి గానీ వాళ్ళు కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకొని ఉన్నారు. వీలయినంత త్వరలో దానిని వెకేట్ చేయించి తీసుకొంటాము.

**కడప జిల్లాలో 33/11 కె.వి. సబ్‌స్టేషన్ కోసం కేటాయించిన భూమి సేకరణ**

**17-**

***4864-** సర్వశ్రీ డి.ఎల్. రవీంద్రారెడ్డి, ఎస్. వరదరాజులు రెడ్డి, ఎం.నారాయణ రెడ్డి (రాయచోటి), వై.ఎస్. వివేకానందరెడ్డి (పులివెందుల):- ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా;

(అ) కడపజిల్లాలోని వేంపల్లి మండల రెవిన్యూ అధికారి 33/11 కె.వి. సబ్‌స్టేషన్ నిర్మాణంకోసం కేటాయించిన భూమిని సేకరించిన విషయం వాస్తవమేనా;

(ఆ) పైన చెప్పిన ప్రభుత్వ భూమికి నష్టపరిహారాన్ని చెల్లించిన విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అయినచో, ఆ మండల రెవిన్యూ అధికారిప్పై తీసుకున్న చర్యఏమి ?

ముఖ్యమంత్రి తరపున భారీ నీటిపారుదల శాఖమంత్రి (శ్రీ టి. నాగేశ్వరరావు):- (అ) లేదండి.

(ఆ) కడపజిల్లా, వేంపల్లి గ్రామంలో 33 కె.వి.సబ్‌స్టేషను నిర్మాణం నిమిత్తం సేకరించిన భూములు ప్రభుత్వ భూములుకావు. ఆ భూములను ప్రయివేటు సంప్రదింపుల ద్వారా పట్టాదారుల నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ సంస్థ కొనుగోలుచేసింది. భూసేకరణ చట్టం ప్రకారం సదరు భూములకు ఎటువంటి నష్టపరిహారాన్ని చెల్లించలేదు.

(ఇ) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ ఎన్. వరదరాజులు రెడ్డి (ప్రొద్దుటూరు):– మేడం, ఈ భూములు ప్రభుత్వ భూములనీ, దీనికి కాంపెన్సేషన్ ఇవ్వడం జరిగిందనీ లోకల్‌గా బాగా రూమర్స్ వున్నాయి. మంత్రిగారు సమాధానంలో లేదని చెప్పారు. మరల దీనిని డిటెయిల్డ్‌గా కలక్టరుగారిచేత ఎంక్వయిరీ చేయించి వాస్తవంగా ఈ భూమికి కాంపెన్సేషన్ ఇచ్చారా లేదా అనే విషయం తెలియజేస్తారా ?

శ్రీ టి. నాగేశ్వరరావు :– జిల్లా కలెక్టరుగారు, ఆర్‌డిఓ, ఎంఆర్ఓ ఇచ్చిన రిపోర్టు ద్వారానే చెబుతున్నాను. అడంగల్స్ చూడడం జరిగింది. పహాణీకూడా తెప్పించాము. కావాలంటే కలెక్టరుగారికి చెప్పి సవివరమైన రిపోర్టు తెప్పిస్తాము. అటువంటి భూములు ఉంటే తప్పకుండా చర్య తీసుకొంటాము.

## కర్నూలు జిల్లా, బ్రాహ్మణకొట్కూరుకు పోలీస్ స్టేషన్ తరలింపు

28–

*7042–(జి)– శ్రీ బైరెడ్డి రాజశేఖర రెడ్డి (నందికొట్కూరు):– హోంశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) కర్నూలు జిల్లా బొల్లవరంలోఉన్న పోలీసు స్టేషనును బ్రాహ్మణకోట్కూరుకు తరలింపుకై 1997, సెప్టెంబరు నెలలో ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసిన విషయం వాస్తవమేనా;

(ఆ) పోలీసు స్టేషన్ తరలింపుకై జారీ చేసిన సదరు జి.ఓ. ను ఇప్పటి వరకు అమలు జేయని విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అయినచో, అందుకు గల కారణములేవి ?

హోంశాఖ మంత్రి (శ్రీ ఎ. మాధవరెడ్డి):– (అ) అవునండి.

(ఆ) అవునండి.

(ఇ) పోలీసు స్టేషనుకు వసతిని కల్పించడానికి బ్రాహ్మణకొట్కూరులో ఎటువంటి ప్రభుత్వ భవనం అందుబాటులో లేదు. పోలీసు స్టేషనుకు భవన నిర్మాణం నిమిత్తం ప్రభుత్వం భూమిని గుర్తించవలసివున్నది. ఇందునిమిత్తం భూమి కేటాయింపుకోసం ప్రతిపాదనను కలెక్టరుకు పంపడమయింది. అదేప్రాతిపదికమీద ప్రయివేటు భవనంలో పోలీసు స్టేషనుకు వసతిని కల్పించడానికి ప్రయత్నాలను కూడా చేయడం జరుగుతున్నది. తగిన ప్రయివేటు భవనం లభించిన వెంటనే పోలీసు స్టేషను తరలించడమవుతుంది.

శ్రీ బైరెడ్డి రాజశేఖర రెడ్డి (నందికొట్కూరు) :- మేడం స్పీకర్, ప్రైవేటు భవనంలోకి షిఫ్ట్‌చేయడం జరుగుతుందని గౌరవ మంత్రివర్యులు తెలియజేశారు. కానీ అక్కడ జరుగుతున్న విషయం ఏమిటంటే ఇంతకుమునుపు ప్రయత్నం చేసినప్పుడు అక్కడ కొంతమంది పోలీసు స్టేషన్ షిఫ్ట్‌చేయడానికి ఇష్టపడక రెంట్‌కు ఇవ్వడానికి ముందుకు వచ్చినవారిని చంపుతామని బెదిరించడం వలన ప్రైవేటు బిల్డింగ్‌లోకి షిఫ్ట్‌కాకుండా వున్న విషయం వాస్తవమా అని మంత్రివర్యులను అడుగుతున్నాను. బ్రాహ్మణకొట్కూరు గ్రామంలో క్రైంరేటు ఎక్కువగా వుండటం వలన అది చాలా అర్జెంటుగా షిఫ్ట్ చేయవలసి ఉన్నది. ఇప్పటికి జీ.ఓ. ఇష్యూచేసి దాదాపు 7 నెలలు అయినప్పటికీ ఇంతవరకు షిఫ్ట్ చేయకపోవడం వలన గ్రామంలో ఇంకా చాలా కేసులు నమోదు కాకుండా ఉండి, చాలా రకాలయిన నేరాలు జరగడం, నాటు సారా తయారుచేయడం, చేప్‌లిక్కర్ తయారుచేసి అక్కడ శాంతిభద్రతలకు భంగం కలిగించే పరిస్థితి ఉంది. ఇంకా ఆలస్యం చేయడం వలన సామాన్య ప్రజానీకం నష్టపోయే పరిస్థితి ఉంది కాబట్టి దీనిని త్వరగా ప్రైవేటు బిల్డింగ్‌లోకి షిఫ్ట్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎ. మాధవ రెడ్డి :- గౌరవసభ్యులు చెప్పినట్లు బ్రాహ్మణకొట్కూరు గ్రామంలో క్రైంరేటు చాలా ఎక్కువగా ఉంది. దీనిని దృష్టిలో పెట్టుకొని డిపార్టుమెంట్ అధికారులు రికమండ్ చేశారు. స్థానిక శాసనసభ్యులు కూడా షిఫ్ట్‌చేయాలని కోరడంతో ఆగష్టు 30వ తేదీన జీ.ఓ ఇష్యూ చేశాము. గౌరవ శాసనసభ్యులు భవన నిర్మాణానికి సహాయం చేస్తామనీ అవసరం అయితే ఎంఎల్‌ఏ ఫండ్‌నుండి డబ్బు ఇస్తామని అన్నారు. ఇస్తే సాధ్యమైనంత త్వరలో బిల్డింగ్ కట్టడానికి చర్య తీసుకోవడం జరుగుతుందని గౌరవసభ్యులకు తెలియ జేస్తున్నాను.

శ్రీ బైరెడ్డి రాజశేఖర రెడ్డి :- అసలు ఈ స్టేషన్ షిఫ్ట్‌చేయడం ఆలస్యం అయినందున చాలా ప్రాణహాని, ఆస్తినష్టం జరిగే పరిస్థితి ఉంది. ఇప్పటికే చాలా కుటుంబాలు గ్రామాన్ని వదిలిపెట్టి వెళ్లారు. ఈ పరిస్థితిలో ఏదయినా ప్రైవేటు భవనాన్ని కానీ, కమ్యూనిటీ హాలును గానీ ఐడెంటిఫై చేసి షిఫ్ట్ చేస్తే ప్రమాదాలను కొంత అదుపు చేయడానికి అవకాశం ఉంటుంది కానీ, ల్యాండ్ సేకరించి, భవనం కట్టి షిఫ్ట్ చేయాలంటే 3, 4 సంవత్సరాలు పడుతుంది. అంతవరకు చాలా నష్టపోయే పరిస్థితి ఉంది. టెంపరరీగా అద్దెకు భవనం తీసుకొని షిఫ్ట్‌చేయాలని కోరుతున్నాను. 7 నెలలు అయినా ఇంతవరకు మార్చలేదు. ఈ మధ్యకాలంలో చాలా కేసులు నమోదు అయినాయి. దయచేసి మంత్రివర్యులు చొరవ తీసుకొని తగుచర్యలు చేపట్టాలని కోరుతున్నాను.

శ్రీ ఎ.మాధవరెడ్డి :-అద్దె భవనం దొరకాలంటే కష్టంగా వుంది. అందువలన కానిస్టి ట్యుయెన్సీ ఫండ్ నుండి ఇవ్వమని అడిగితే రాజశేఖర రెడ్డిగారు ఇస్తామని అన్నారు. అక్కడ ఏదన్నా గవర్నమెంట్ ల్యాండ్ తీసుకొని 2, 3 నెలల్లో కట్టిస్తాము. కమ్యూనిటీ హాలు వుంటే ఎస్.పిని పంపుతాను దానిని హేండ్‌ఓవర్ చేసుకొని షిఫ్ట్‌చేసే ప్రయత్నం జరుగుతుందని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

కమ్యూనిటీ హాలు హేండోవర్ చేసేస్తే మేము తప్పకుండా షిఫ్ట్ చేయిస్తాము.

10.30 | ఛైర్‌పర్సన్:- శ్రీ బి. రాజశేఖర రెడ్డిని ఉద్దేశించి) మీరు హాండోవర్ చేయండి.
ఉ. | మీరు లోకల్ ఎం.ఎల్.ఎ. కాబట్టి మీరు మీ తరఫునుండి సహకరించండి.

## జీరో అవర్

Sri Gade Venkat Reddy:—This is a matter relating to the Minister for Health. కీర్తి శేషులు ఎన్.టి. రామారావుగారి పేరుతో "యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్" విజయవాడలో 1986లో స్టార్టు అయింది. అప్పటినుండి ఇప్పటి వరకూ సర్వీసు మేటర్స్‌కు సంబంధించిన రూల్స్ ఫ్రేమ్ చేయలేదు. డెప్యుటేషన్ మీద పనిచేసేవారున్నారు, డైరెక్టు రిక్రూటీస్ వున్నారు. సర్వీసు మేటర్స్ ఫైనలైజ్ చేయనందున ఉద్యోగుల మధ్య తగాదాలు వస్తున్నాయి. The rules for the service matters have not been framed so far. రెండో విషయం, ఓ.ఎస్.డి.గా డా|| ప్రశాంత మహాపాత్రోను 1986లో వేసినప్పుడు ఆయన కొన్ని సజెషన్స్ ఇచ్చారు. యూనివర్సిటీ ఎలా వుండాలి, సర్వీసు రూల్స్ ఎలా వుండాలి , టీచింగ్ ఏ విధంగా వుండాలి అనే అంశాలమీద కొన్ని సూచనలు చేశారు. ఏ కారణాలవల్లనో మాకు తెలియదు కాని, ఆ సూచనలు ఇంతవరకూ అమలుపరచలేదు. ఈ మధ్యనే, రిజిస్ట్రార్‌గా ఫార్మర్ రిజిస్ట్రార్ ఆఫ్ హెల్త్ యూనివర్సిటీ దాసు గారున్నారు. చంద్రబాబునాయుడుగారు, హెల్త్ మినిష్టర్‌గారు యూనివర్సిటీకి వెళ్ళినపుడు ఆయన అనేక అవినీతి కార్యక్రమాలకు పాల్పడ్డారని ఎలిగేషన్స్ చేస్తూ కొందరు ఫిర్యాదులు చేయడం జరిగింది. ఆ ఫిర్యాదుల మీద చర్యలు తీసుకొంటామని చెప్పడం జరిగింది. వారిని ట్రాన్స్‌ఫర్ చేశారు. తెలుగుదేశానికి సంబంధించిన ట్రేడ్ యూనియన్ వర్కర్లు, హెల్త్ వర్కర్ల యూనియన్‌వారు, అందరూ డిమాండ్ చేయగా అతనిని బదిలీ చేశారు. అతను సక్రమంగా యూనివర్సిటీని అభివృద్ధి చేయలేదు, నిధులను మిస్–అప్రాప్రియేట్ చేశారు, లక్షలాది రూపాయల కొనుగోళ్ళలో అవకతవకలు జరిగాయని ఎలిగేషన్ చేసారు అనే కారణంచేత బదిలీ చేయడం జరిగింది. కారణాలు తెలియవు కాని, అతనిని కర్నూలు మెడికల్ కాలేజీకి ప్రొఫెసర్ ఆఫ్ బయోకెమిస్ట్రీగా ట్రాన్స్‌ఫర్ చేస్తే ఆయన వెళ్ళలేదు. ఇన్ని ఎలిగేషన్లు వున్న ఆ ప్రీవియస్ రెజిస్ట్రార్ గారిని బదిలీ చేస్తే వెళ్ళకుండా ఏ వర్కర్స్ యూనియన్ వారైతే ఫిర్యాదు చేశారో, ఎవరైతే ఎలిగేషన్లు చేసారో వారిని కక్షసాధింపు చర్యలకు గురి చేయాలని, తనను ఏ స్టాఫ్ వ్యతిరేకించారో వారి మీద కూడా చర్యలు తీసుకోవాలని చూస్తున్నారు. ఒక ఐ.ఎ.ఎస్. ఆఫీసర్‌ను కాని, జుడిషియల్ ఆఫీసర్‌ను కాని వేసి ఆయనపై చర్య తీసుకోవాలని హెల్త్ మినిస్టర్‌గారిని కోరుతున్నాను. It has been published in various newspapers. I am sending all the paper clippings to the Hon'ble Minister.

డా|| ఎన్. జనార్ధనరెడ్డి :- వారు చెప్పినది నోట్ చేసుకున్నాను, వెంటనే చర్య తీసుకోవడం జరుగుతుంది.

Sri Gade Venkat Reddy:—I am asking as to whether you are going to implement the order of the Government or not? చర్య తీసుకునేది ఏముంది? This is a straight question. Are you going to implement the orders of the Government or not? మీ ఆర్డర్ మీరు అమలు పరచాలని అడిగితే చర్యతీసుకుంటానంటే ఎట్లా?

డా" ఎన్. జనార్దన రెడ్డి :—ఓ.కె.

Sri Gade Venkat Reddy:—You must come to my rescue. I would like to know whether the Government is going to implement the orders of the Government.

ఛైయిర్ పర్సన్ :—గవర్నమెంటు ఆర్డర్సును ఇంప్లిమెంటు చేయండి.

డా" ఎన్. జనార్దన రెడ్డి :—ఓ.కె.

శ్రీ గాదె వెంకట రెడ్డి :-ఆయన ఏమి చెబుతున్నారో మాకు ఏమీ వినపడలేదు.

డా". ఎన్. జనార్దన రెడ్డి: —గవర్నమెంటు ఆర్డరును త్వరలోనే ఇంప్లిమెంట్ చేయిస్తాము.

శ్రీ జి. యాదగిరి రెడ్డి (రామన్నపేట) :— అధ్యక్షా, మా నల్గొండ జిల్లాలో మూసీ నది, బింకేరు నదుల నుండి ఇసుకను ఎత్తుతున్నారు. ఈ మినరల్ సెస్సు మండలాలకు గ్రామ పంచాయతీలకు కేటాయించడానికి జి.ఓ. వుంది. భువనగిరి డివిజన్‌లో 7, 8 మండలాలు, నల్గొండ డివిజన్‌లో 4, 5 మండలాలు, మిర్యాలగూడ డివిజన్‌లో 3 మండలాలకు మినరల్ సెస్సు రావలని వుంది. ఒక కోటి రూపాయల వరకు రావలసిన ఈ సెస్సుకు సంబంధించిన ఫైలు మూవ్ అయి ఫైనాన్సు డిపార్ట్‌మెంట్‌లో ఆగి వుంది. ఈ వేసవి కాలంలో డబ్బు విడుదల చేస్తే మండల పరిషత్తు, గ్రామ పంచాయతీలు మంచినీటి సమస్యను పరిష్కారం చేసుకోడానికి, ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు ఉపయోగించుకోడానికి అవకాశం వుంటుంది కాబట్టి పంచాయతీరాజ్ శాఖా మంత్రిగారు ఆర్థిక శాఖ మంత్రిగారితో మాట్లాడి ఆ ఫైలును మూవ్ చేయించి ఒక కోటి రూపాయలను నల్గొండ జిల్లాకు విడుదల చేయించాలని మీ ద్వారా కోరుతున్నాను. ఈ ఇసుకను ఎత్తడంవల్ల భూగర్భ జలాలుకూడా తగ్గిపోతున్నాయి. దాని మీద కూడా చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

డా|| కోడెల శివప్రసాదరావు:— పంచాయతీరాజ్ సంస్థలకు ప్రభుత్వంనుండి సెస్సు రూపంలో నిధులను ఇవ్వవలసిన మాట వాస్తవం. వీలైనంత త్వరలో ఇస్తాము. వాటర్ సప్లయి స్కీములకు గాని, డెవలప్‌మెంట్ స్కీములకు కాని డబ్బులు ఇవ్వడం జరిగింది. ఇది కూడా త్వరలో పరిష్కారం చేస్తాము.

శ్రీ జక్కా వెంకయ్య (అల్లూరు):- అధ్యక్షా, ఇది నెల్లూరు జిల్లా పొగాకు రైతులకు సంబంధించిన సమస్య. వ్యవసాయ శాఖ మంత్రిగారు ఇప్పుడే సభనుండి బయటకు వెళ్లారు. రైతుల యొక్క దీనావస్థను వినేవారు ఎవరో తెలియదు.

నెల్లూరు జిల్లాలో సుమారు లక్ష ఎకరాలలో పొగాకు సాగవుతుంది. ఎక్కడో రాజమండ్రికి, భద్రాచలానికి వెళ్లి ఎకరానికి రు. 5,000, రు. 10,000 ఖర్చుపెట్టుకుని మొక్కలు నాటారు. ఆ నాటిన తరువాత పొగాకు పంట పెట్టడానికి సుమారు రు. 30,000 ఎకరానికి ఖర్చయింది. ఈ విషయాలన్ని ముఖ్యమంత్రిగారికి, వ్యవసాయశాఖ మంత్రిగారికి, జిల్లా కలెక్టరు గారికి తెలియజేసాము. పొగాకు రైతుల యొక్క దీనావస్థను గురించి వారికి తెలియజెప్పాము. వారికి బాంకులనుండి రుణాలు రు. 30,000 వరకూ ఇస్తామని, సబ్సిడీ కూడా ఇస్తామని అన్నారు. ఇన్ని వ్యయప్రయాసలకు ఓర్చి పంట వేస్తే, పంట చేతికి వచ్చిన తరువాత, ఈనాడు పొగాకు బోర్డు కాని, బయ్యర్స్ కాని పొగాకు రేటును చాలా వరకూ తగ్గించేసారు. మొట్టమొదట 1, 2 రోజులు ఒక క్వింటాలుకు రు. 7,000/- మొదటి రకం కొన్నారు. తరువాత వారం రు. 3,000/-లకు, ఇప్పుడు రు. 2,500/-లకు కొంటున్నారు. 2వ రకం క్వింటాలుకు రు. 1,200/-, అదే విధంగా 4వ రకం రు. 1,000/-లకు తగ్గించేసారు. ఇది వారికి గోరుచుట్టు మీద రోకటి పోటులాగ, నెత్తి మీద కొట్టినట్లు అయింది.

మళ్లీ పంట పెట్టుకోడానికి అయినా - బ్యాంకు లోనును ఈ అరకొరగా వచ్చే ఆదాయాలనుంచి చెల్లిస్తున్నారు. ఆ రకంగా అత్యంత దీనావస్థలో వున్నారు కాబట్టి కనీసం రుణాల వసూలును వాయిదా వేయమని రైతులు కోరుతున్నారు. పొగాకు మద్దతు రేటును నిలబెట్టడానికి వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి, మొట్టమొదటి రకానికి క్వింటాలుకు రు. 7,000/- చొప్పున ఇప్పించే ఏర్పాటు చేయమని కోరుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ రైతులయొక్క దీనావస్థను గురించి ఏమీ పట్టించేకోవడంలేదనే అభిప్రాయం రైతులలో వుంది. కాబట్టి వ్యవసాయ శాఖమంత్రిగారు తక్షణమే స్పందించి పొగాకు రైతులను ఆదుకోడానికి ముందుకు రాకపోయినట్లయితే నెల్లూరు జిల్లాలో కూడా పొగాకు రైతులు ఆత్మహత్యలకు పాల్పడే ప్రమాదం వుందని మీ ద్వారా మనవిచేస్తున్నాను. ఈ విషయం మీద స్పందించి వెంటనే సమాధానం చెప్పడమే కాదు, వెంటనే కార్యాచరణలోకి దిగి రైతులకు సదుపాయాలను కల్పించడానికి, వారికి రక్షణ కల్పించడానికి అవసరమైన ఏర్పాట్లు చేయవలసిందిగా మీద్వారా మనవిచేస్తున్నాను.

10.40 ఉ. శ్రీ కె. విద్యాధరరావు :- వెంకయ్యగారికి తెలుసు. అధిక వర్షాలు పడినప్పుడు డిసెంబరు 28వ తేదీన నేను నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లో పర్యటించినప్పుడు అక్కడి రైతుల కోర్కెల మేరకు, వెంటనే లీడ్ బ్యాంక్ మేనేజర్స్‌తో మాట్లాడి బ్యారెన్ రు. 25,000/- లిమిట్ ఉంటే, దాదాపు రు. 45,000/-లకు విత్ అడిషనల్ సెక్యూరిటి ఎక్స్‌టెండ్ చేయడం జరిగింది. నెల్లూరు, ప్రకాశం జిల్లా కలెక్టర్లతో రోజువారీ మాట్లాడి వార్తలు తెలుసుకోవడం జరిగింది. జాతీయ బ్యాంక్స్ కాకుండా గ్రామీణ బ్యాంకులు, ఆప్‌కాబ్‌ద్వారా క్రెడిట్ ఎక్స్‌టెండ్ చేయడం జరిగింది. ఇది కాకుండా హెక్టారుకు రు. 2,000/- పెట్టుబడి అవసరం ఉంటుంది. ఇవ్వవలసిందిగా టొబాకోబోర్డ్‌కి

రాష్ట్ర ప్రభుత్వం సిఫారసు చేస్తే, రు. 3.90 కోట్లు, అది కూడా హిస్టరీలో మొట్ట మొదటిసారి టొబాకొబోర్డ్ గ్రాంటుగా ఇచ్చింది. పూర్తిగా దెబ్బతిన్న, పాక్షికంగా దెబ్బతిన్న రైతాంగానికి ఆర్థిక సహాయాన్ని అందించడానికి రు.3.90 కోట్లు శాంక్షన్ చేసింది. టొబాకో బోర్డుతో రిజిష్టర్ అయినదానికి శంక్షన్ చేయడం జరిగింది. గౌరవసభ్యులకు రేట్ల విషయం తెలుసు. సదరన్ లైట్ సాయిల్, సదరన్ బ్లాక్ సాయిల్ ఈనాడు టాప్ గ్రేడ్సుకి ఎన్నడూ కనీ, వినీ ఎరుగని రేటు ఈనాడు ఇవ్వడం జరుగుతోంది. రు.75/-కు ఇస్తున్నారు.

(అంతరాయం)

వారు చెప్పింది లోగ్రేడ్స్. గతంలో పోలిస్తే, అవన్నీ చూసి తప్పకుండా పరిశీలన చేసి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఈనాడు ముఖ్యమంత్రి ఆర్.డి.వి. ప్యాకేజ్ ప్రకారంగా 50 శాతం కంటే ఎక్కువ పంట నష్టం అయ్యిందని కలెక్టర్ చేత సర్టిఫై చేసినట్లయితే ఆటోమేటిక్‌గా ఈ ప్యాకేజ్ వారికి వర్తింపు అవుతుంది. ముఖ్యమంత్రిగారు గతంలో ప్రకటన చేశారు. ఎక్కడయినా అది ఇంప్లిమెంట్ కానట్లయితే అందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. జిల్లాలో ఎక్కడయినా జరగడంలేదంటే, లీడ్ బ్యాంక్ మేనేజర్స్‌తో మాట్లాడి తప్పక చర్యలు తీసుకుంటాము.

(అంతరాయం)

నెల్లూరు జిల్లాలో లైట్ సాయిల్ భూమికి సంబంధించి ఫస్ట్ క్లాస్ వెరైటీకి మొదటి వారం క్వింటాల్‌కి రు. 7,000/- చొప్పున ఇచ్చారు. తరువాత వారం రు. 3,000/-లకు తగ్గించారు. రైతులంతా వచ్చి చెప్పిన తరువాత నేను నెల్లూరులో మాట్లాడాను.

(అంతరాయం)

(శ్రీ పి. చంద్రశేఖర్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

శ్రీ జక్కా వెంకయ్య :—ఇది చిన్న విషయం కాదు. మొదట రు. 5,000/- ఇచ్చారు తరువాత రు. 3,000/-లకు తగ్గింది.

ఛైర్మన్ :— జీరో అవర్‌లో సమాధానం ఎలా చెబుతారు. డిమాండ్స్ మాట్లాడేటప్పుడు మాట్లాడండి.

శ్రీ జక్కా వెంకయ్య :— పొగాకు రైతులను ఆదుకోవాలి.

ఛైర్మన్ :— మినిష్టరుగారు చెప్పారు. రూల్ ప్రకారంగా పోవాలి. రూల్స్‌కి వ్యతిరేకంగా పోతే ఎలా ? వివరాలు ఇవ్వమంటున్నారుకదా ?

శ్రీ కె. విద్యాధరరావు :—వెరిఫై చేసి తగు చర్య తీసుకుంటాను. నాకు తెలిసిన సమాచారం చెబుతున్నాను. రైతులు రెగ్యులర్‌గా ప్లాట్‌ఫార్మ్‌కి వెళతారు. వారిని సంప్రదించాను. కాదు, పడిపోయింది అంటున్నారు. ఆ వివరాలు వారిని ఇవ్వమనండి. చర్య తీసుకుంటాను.

ఛైర్మన్ :– (శ్రీ జక్కా వెంకయ్యను ఉద్దేశించి) మీరు వివరాలు ఇస్తే మంత్రిగారు పరిశీలిస్తారు.

శ్రీ జక్కా వెంకయ్య :— నెల్లూరు జిల్లాలో రైతులు దివాళా తీసి ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వస్తోంది. ఇది వాస్తవం. వారు చెప్పింది వాస్తవం కాదు...

ఛైర్మన్ :– వివరాలు మినిష్టరుగారికి అందించండి. వారు పరిశీలిస్తామన్నారు. జీరో అవర్‌లో జవాబు చెప్పారు. దానిపైన మీరు స్పెసిఫిక్‌గా అడుగుతున్నారేమిటి ?

(అంతరాయం)

సభ్యులు ఇలా అల్లరిచేయడం బాగా లేదు. వారి వద్ద ఉన్న సమాచారం చెప్పారు. అంతకన్నా లేదంటున్నారు. ఇంకేమి చెబుతారు ?

శ్రీ ఎం.ఎ.గఫూర్ :– మీరు ప్రభుత్వాన్ని డైరెక్ట్ చేయండి.

శ్రీ కె. విద్యాధరరావు :– అధ్యక్షా, నాకు తెలియక అడుగుతున్నాను. గఫూర్‌గారు ప్రభుత్వాన్ని డైరెక్ట్ చేయమని తమరిని కోరుతున్నారు. అసలు, వారు ఎవరూ చెప్పకముందే ఈ ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులవద్దకు వెళ్లి రు.25,000/- హెక్టారుకు చేసింది. సరిపోదని అంటే మళ్లీ సమయం ఉంది, నారు కొనుక్కోవచ్చు, వేయడానికి అస్కారం ఉందనిచెప్పి క్రెడిట్ మీద రు. 40,000/– పెంచాము. అదికూడా విత్‌ఔట్ అడిషనల్ హైపోతికేషన్ మొదటిసారి పొగాకు చరిత్రలో ఇది జరిగింది. ఇది ఈనాడు నెల్లూరు,ప్రకాశం జిల్లాలలో అందించడం జరిగింది.

(అంతరాయం)

అధ్యక్షా, వారికి వినే ఓపిక లేకపోతే ఎలా? ధర విషయం కూడా చెబుతున్నాను. ధర విషయంలో టాప్ గ్రేడ్ మొట్టమొదటిసారి రు.75/–లకు కేజీ కొనడం జరిగింది. లోగ్రేడ్ రు.25/– ఉంది. వారు ఆందోళన చెందుతున్నారు. నాకు రోజువారీ మార్కెట్ రేట్లు వస్తున్నాయి. అవి వెరిఫై చేస్తాను. టొబాకో బోర్డు స్టాటిస్‌టిక్స్ వస్తాయి. అవసరమయితే అగ్రికల్చర్ డిపార్టుమెంట్ వారిని పంపించి వెరిఫై చేయిస్తాను. రోజువారీగా స్టాటిస్‌టిక్స్ వస్తున్నాయి. రూ. 12/–కి పడిపోయిందని వారు అంటున్నారు. అది కనబడడం లేదు. అయినా వెరిఫై చేస్తాను. సబ్సిడి గురించి అడిగారు. రూ. 3.90 కోట్లు

గ్రాంటు ఇచ్చామని చెబుతున్నాను. అదీ కాకుండా 50 శాతం కన్నా ఎక్కువ పంట దెబ్బ తింటే ఆర్.బి.ఐ. ప్యాకేజ్ ఉందని చెప్పాను. ఏ విధంగా ఒక బెనిఫషరీ రెండు రకాలుగా లబ్ధి పొందగలరో పరిశీలన చేసి తప్పకుండా ప్రభుత్వం ఆదుకుంటుంది. అసలు ఏ రోజు అయినా గతంలో ఇటువంటి ప్యాకేజి వచ్చిందా అని అడుగుతున్నాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అధ్యక్షా, ఇది హోమ్ మినిస్టర్‌గారికి సంబంధించింది. అసెంబ్లీ సమావేశం సందర్భంగా బందోబస్తు విధిని నిర్వహిస్తున్న పోలీసు సిబ్బందికి డి.ఏ. చెల్లింపు చేయవలసి ఉంది. వారికి ఇప్పుడు డి.ఏ. చెల్లించడం లేదు. 9 గంటలకు అసెంబ్లీ ఉంటే వారు ఉదయం 8 గంటలకే వచ్చి అసెంబ్లీ అయ్యేవరకూ ఉంటారు. ఈ మధ్యకాలంలో ఎం.ఎల్.ఏలకు జీతాలు పెంచారని తెలుస్తోంది. వారికి డి.ఏ. ఇచ్చేది, ఇవ్వకపోవడం శోచనీయం. వారంతా నిరుత్సాహపడుతున్నారు. వారు తమ నిస్సహాయతను ప్రకటిస్తున్నారు. వారిపై అధికారులు ప్రభుత్వ దృష్టికి ఈ విషయాన్ని తేసుకువెళ్ళడం లేదు. అటువంటప్పుడు ఉదయం నుండి సాయంత్రం వరకు ఉండే పరిస్థితిలో వారు ఉప వాసం ఉంటున్న స్థితికి వచ్చారు. రోజు రోజు పెరిగే ధరలను బట్టి ఆలోచించాలి. గతంలో వారికి రూ. 20/- ఇచ్చేవారు. రూ. 50/-కి డి.ఏ.ని పెంచాలని వారి డిమాండ్. వారికి రూ.50/- డి.ఏ. ఇప్పించడానికి ప్రభుత్వం ముందుకు వస్తుందని కోరుతున్నాను. ఇక పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో పోలీస్ కానిస్టేబుల్స్, హెడ్ కానిస్టేబుల్స్ వీరికి నెలకు రూ. 50/- సైకిల్ అలవెన్స్ ఇవ్వకపోవడంవల్ల వారు బస్సు పాసులు లేక అసెంబ్లీకి రావడానికి ఇతర చోట్లకు వెళ్ళడానికి ఇబ్బంది పడుతున్నారు. కాబట్టి పోలీసు సిబ్బందికి డి.ఏ. రూ. 50/-కి పెంచుతూ, కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్స్‌కి సైకిల్ అలవెన్స్ నెలకు రూ. 50/- ఇచ్చేందుకు ఆదేశాలు జారీచేయాలని కోరుతున్నారు. ఇంతకుముందు వారికి ఈ సైకిల్ అలవెన్స్ ఉండేది. కాబట్టి వీరికి ప్రభుత్వపరంగా ఉత్తర్వులు జారీచేయండని కోరుతున్నాను.

10.50 ఉ. | శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- గౌరవ సభ్యులు తెలియజేసిన అంశాన్ని నేను నోట్ చేసుకొన్నాను. సంబంధిత శాఖ మంత్రి గారి దృష్టికి తేసుకువెళతాను.

شری محمد امان اللہ خان:- میں انچارج ہائر ایجوکیشن منسٹر صاحب کی توجہ مبذول کروانا چاہتا ہوں کہ انٹرمیڈیٹ کے امتحانات کے تعلق سے اس ایوان میں تین دن سے بحث ہوئی۔ آپ جمبلنگ سسٹم قائم کرنا چاہتے ہیں اور پیپر لیک آؤٹ ( [illegible] ) نہیں ہو اسکے لئے یہ سسٹم رائج کئے ہیں لیکن کل ہی زبان دوم عربی پارٹ ٹو کے پرچہ اول کی تقسیم میں بھی غلطی ہوگئی جہاں ریاست بھر میں سیٹ نمبر ۱ کا پرچہ سوالات تقسیم کیا گیا وہیں ایلین ہائی اسکول دامکوٹ حیدرآباد کے سنٹر میں سیٹ نمبر III کے تحت پرچہ سوالات دیئے گئے جو سیٹ نمبر ۱ کے پرچہ سوالات سے بالکل علیحدہ تھا۔ اس غلطی کا نتیجہ یہ ہوگا کہ پرچوں کی جانچ کے دوران جب امیدواروں کے جوابات سیٹ نمبر ۱ کے جوابات کے مطابق صحیح نہیں ہونگے تو ایسے طلباء بہتر کوششوں کے باوجود بھی ناکام ہو جائینگے۔ ان کا ایک قیمتی تعلیمی سال برباد ہو جائیگا۔ اس تعلق سے منسٹر صاحب آپ کو غور کرنا چاہیئے تاکہ ان طلباء کا تعلیمی سال ضائع نہ ہو۔

శ్రీ కడియం శ్రీహరి :- గౌరవ సభ్యులు ప్రస్తావించిన అంశం ప్రభుత్వం దృష్టికి వచ్చింది. అలెన్స్ హై స్కూల్ లో సెట్ నెం.1 కి బదులుగా సంస్కృతం మరియు అరెబిక్ రెండూ ఛేంజ్ అయినాయి. ఈ విషయమై బోర్డు ఒక నిర్ణయం తీసుకొంది. సెట్ నెం. 3తో వ్రాసిన వారికి ఆన్సర్ షీట్స్ వ్యాల్యూ చేసి విద్యార్థులకు ఇబ్బంది కలుగకుండా బోర్డు నిర్ణయం తీసుకొందని తెలియజేస్తున్నాను.

Sri Asaduddin Owaisi (Charminar) :—Chairman Sir, this issue is pertaining to the Hon'ble Minister for Excise & Prohibition. The Government in recent days is giving permissions on a large scale for opening new liquor shopps throughout the State. It may be a different thing that they have gone back on their promise. But, the Government is not bothering where the liquor shops are being opened. They are being opened right in front of the religious places, in front of the educational institutions and churches. In many areas these liquor shops are being opened in the thickly populated residential areas thereby the people's sentiments are being hurt and the peace and tranquility is being vitiated. I will give you two examples. While session is going on, a new liquor shop is going to be opened right in front of the Moosarambagh mosque and another liquor shop is going to be inagurated near the mosque on the Jaffer Road in Yakatpura. As a result of opening of new liquor shops near the religious places, the people are put to lot of inconvenience and it will lead to law and order problem. In spite of numerous representations submitted to the concerned police stations, there was no action.

శ్రీ టి.దేవేందర్‌గౌడ్ :- అధ్యక్షా, గౌరవ సభ్యులు లైసెన్సుల వ్యవహారం రెయిజ్ చేశారు. లైసెన్సులు జారీ చేయడానికి కొన్ని నిబంధనలు ఉన్నాయి. రిలీజియస్ ప్లేసెస్ ప్రార్థనా స్థలాలకూ కొంత దూరంలోనే లైసెన్సులు ఇవ్వాలని నిబంధనలో స్పష్టముగా ఉంది. ఆ నిబంధనలను ఎవరైనా అతిక్రమిస్తే చర్యలు తీసుకొవడం జరుగుతుంది. వారు చెప్పినట్లు ఆ విధంగా లైసెన్సులు ఇచ్చి వుంటే ప్రభుత్వ పరంగా ఖచ్చితమైన ఆదేశాలు ఇస్తాము. He has mentioned about those two shops and I will see that action is taken against the concerned officer.

Sri Asaduddin Owaisi :—For the sake of revenue, the Government is giving licences and permissions to open new liquor shops. They are giving permission right in front of the schools and colleges and they are spoiling the atmosphere. They are destroying the very social fabric. I request the Government to cancel those two Shop's permissions. They are hurting the religious sentiments of the people. Let them cancel immediately.

Chairman:—They will be removed from there, you don't worry.

శ్రీ ఎస్. రఘురాం:- ఓవైసీ గారు చెప్పిన రెండు షాప్స్ యొక్క డిటేల్స్ ఇస్తే నేను యాక్షన్ తీసుకొంటాను.

(అంతరాయం)

శ్రీ బద్దం బాల్‌రెడ్డి :- జనరల్ పాలసీ పెట్టుకొని చేయమనండి.

ఛైర్మన్:- బాల్‌రెడ్డిగారు మీరు కూర్చోండి. What is this ?

Sri Asaduddin Owaisi:—Right in front of the schools and temples these liquor shops are being opened. Let the Government cancel them immediately.

Chairman:—Just you pass on the information, the Minister will definitely cancel them.

Sri Asaduddin Owaisi:—Let them cancel immediately, otherwise, law and order problem will arise.

Chairman:—You give the information, the Government will take action.

Sri Asaduddin Owaisi:-The Government has given permission, they know the details.

ఛైర్మన్:- సభ్యులు అర్థం చేసుకోవాలి, దయచేసి అందరూ కూర్చోండి. ఎక్సైజ్ రూల్స్ ప్రకారంగా ప్రార్థనా స్థలాల దగ్గర షాప్స్ ఏర్పాటుకి లైసెన్సులు ఇవ్వవద్దని రూల్స్ ఉన్నాయి. ఆ రూల్స్‌ని వాయిలేట్ చేసి ఎవరైనా షాప్స్ పెడితే throughout the State, their permissions will be cancelled.

11.00 ఉ. శ్రీ గాదె వెంకట రెడ్డి:- స్పీకరు గారూ శాసనసభలో కొన్ని విషయాలు ప్రభుత్వం దృష్టికి తీసుకు రావడం జరుగుతోంది. ఫలానా చోట మద్యంషాపు పెట్టారని, అది నిబంధనలకు వ్యతిరేకంగా పెట్టడం జరిగిందని వారు చెపుతున్నారు. మీరు దానిని ఎంక్వయిరీ చేసి తగు చర్యలు తీసుకోవాలి. అంతేగానీ మీరు చెప్పండి, మీరు పర్టిక్యులర్స్ పంపండి అనడం సమంజసం కాదు, ప్రొసీజరుకాదు. ఏదైనా When we make allegation it is the duty of the Government to enquire and inform the Members and House and that is the practice. మీరు కాయితాలు యివ్వండి, మీరు కంప్లైంటు చేయండి అనడం మంచి పద్ధతి కాదు. This is not the way. You have to protect us. I request the Government to reconsider this.

శ్రీ టి. దేవేందర్ గౌడ్:- ఎప్పుడు కూడా జీరో అవర్‌లో సభ్యులు స్పెసిఫిక్‌గా ఒక ఇష్యూ గూర్చి చెప్పినప్పుడు దానికి సంబంధించిన పర్టిక్యులర్స్ తెలుసుకోవాలి. అదే అడుగుతున్నాము. No. How can we simply say some answer during Zero-Hour ? He has mentioned about a shop. We wanted the name and area of that shop.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్ :- రెవిన్యూ మంత్రిగారు, ఎక్సైజ్ మంత్రిగారు చెప్పారు. స్పెసిఫిక్‌గా అంశాలు వుంటే పంపండని There are instructions..

దానిని ధిక్కరించిన ఆఫీసర్లు ఎవరు ? ఎవరు పర్మిషను యిచ్చారు? వారిని సస్పెండు చేయండి. సస్పెండు చేస్తారా లేదా ?

ఛైర్మన్:- అమానుల్లాఖాన్ గారు, ఎంట్పైర్ స్టేట్‌లో రూల్సును వయలేట్ చేస్తే వారిని గుర్తించి, తగు చర్యలు తీసుకోవలసిందిగా నేను డైరెక్షను యిస్తున్నాను. I have given a direction to the Government that the licences of the shops which are violating rules should be cancelled. My direction will have to be implemented. Why do you worry?

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:- సంబంధిత అధికారుల మీద చర్యలు తీసుకోవాలి. అందుగురించి మీరు చర్య తీసుకోవాలి. ఒక డైరెక్షను యివ్వండి.

ఛైర్మను:- నేను డైరెక్షను యిచ్చాను.

శ్రీ బద్దం బాల్ రెడ్డి:- అధ్యక్షా,

ఛైర్మన్:- బాల్‌రెడ్డిగారు ఒక మాట వినండి. మీరు ఫ్లోర్ లీడర్. జీరో అవర్‌లో ఒకరు చెప్పిన దానిని మరొకరు చెప్పకూడదని రూల్ వుంది. మీరు రూల్ కోట్ చేయండి. Under what rule I have to give you the opportunity?

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- అధ్యక్షా, ఇష్యూ ముఖ్యమైనదయినప్పుడు దానికి ప్రాధాన్యత యివ్వాలి. ప్రభుత్వం పాలసీ నిర్ణయం తీసుకున్నప్పుడు ఎక్కువ మహిళలను హర్టు చేసే విధంగా వుంటున్నాయి. ఎందుకంటే గూండాయిజం బాగా పెరిగిపోతున్నది.

ఛైర్మన్:- జీరో అవర్‌లో ఒక సభ్యుడు చెప్పినది ఇంకొకరు చెప్పకూడదు. మీకు విషయం ఏమైనా వుంటే మాట్లాడండి. దానికి మాత్రం పర్మిషను యివ్వను.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- కాంగ్రెసు వారికి మీరు అనుమతి యిచ్చారు.

ఛైర్మన్:- నేను ఏ పార్టీ వారికి యివ్వలేదు.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- మహిళలు మాట్లాడటం ధర్మమని, గవర్నమెంటు ఒక పాలసీ తీసుకోవాలని మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. వీటి వల్ల మహిళలు చాలా యిబ్బందులు, బాధలు పడుతున్నారు. నిన్న మొన్న వచ్చిన పేపర్ వార్తలను కూడా మీరు గమనించాలి. హౌసింగ్ ఏరియాలలో విచక్షణా రహితంగా ఈ షాపులను పెట్టడం, దానికి అనుమతి యివ్వడానికి సంబంధించి ప్రభుత్వం విచారించి తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

అధ్యక్షా, నేను చెప్పే విషయం టెక్నికల్ ఏడ్యుకేషన్ మినిష్టరుగారికి సంబంధించింది. రాష్ట్రంలో కొన్ని పాలిటెక్నిక్ కళాశాలల్లో ఫార్మసీ విద్యార్థులు అనుభవిస్తున్న ఆవేదనను

తమకు తెలియజేస్తున్నాను. ప్రధానంగా కడప జిల్లా, బద్వేల్ ఎస్.వి.సి.ఎం. పాలిటెక్నిక్ కళాశాలలో ఫార్మసీ కోర్సును చేసిన విద్యార్థుల ఆవేదన యిది. వారు పెట్టుకున్న విజ్ఞాపన పత్రం యిది. 1993 లో ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వారు ఫార్మసీ కోర్సును రద్దు చేస్తున్నట్లుగా ప్రకటన చేశారు. అయినప్పటికీ 1993 నుంచి 1996–97 వరకూ ఆ కోర్సులలో విద్యార్థులను జాయిన్ చేసుకున్నారు. స్పెషల్ ఆఫీసరు వెంకటేశ్వర్లుగారు మెమో నెంబర్. సి.టి.ఎస్.హెచ్.1/26/96 క్రింద అక్టోబరు 7న 1996–97 కు గాను మళ్లీ అడ్మిషన్స్ కొరకు ప్రకటన పేపర్లలో యిచ్చారు. దాని ప్రకారం ఫార్మసీలో విద్యార్థులు జాయిన్ అయినారు. ఇప్పుడు వారు రెండవ సంవత్సరానికి వచ్చారు. అయితే ఇప్పుడు ప్రభుత్వం ఒక ప్రకటన యిచ్చింది. అందులో ఫార్మసీ కోర్సులకు గుర్తింపును రద్దు చేసినట్లు, ఆయా కోర్సులను పూర్తిచేసిన విద్యార్థుల సర్టిఫికేట్స్ చెల్లవని ప్రకటించింది. మరి ఈ సందర్భంలో ప్రభుత్వం ఆ విద్యార్థులకు ఏవిధంగా న్యాయం చేస్తుంది?

1997 మే నాలుగవ తేదీన శ్రీకాకుళం జిల్లాలో జరిగిన వర్క్‌షాప్‌లో శ్రీ చంద్రకాంత్ కుకాటి అనే ఆయన స్పష్టంగా ఈ ఫార్మసీ విద్యార్థుల సర్టిఫికేట్స్ చెల్లవని చెప్పారు. దాదాపు నాలుగు సంవత్సరాలుగా రద్దు చేయబడిన కోర్సులకు ఏవిధంగా అడ్మిషన్స్ యిచ్చారు? మరి వారికి ఏవిధంగా న్యాయం చేస్తారో తెలుపండి. ప్రస్తుతం ఆ విద్యార్థులంతా నిస్సహాయ స్థితిలో వున్నారు. ఇది ఆ విద్యార్థుల తప్పుకాదుకదా? వారి పరిస్థితి గమనించి ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. రద్దు చేసిన కోర్సులలో విద్యార్థులను చేర్చుకోవడం ప్రభుత్వం తప్పు, కనుక ఆ బాధ్యత కూడా ప్రభుత్వమే వహించాలి. అడ్మిషన్ ప్రకటనలను కూడా మంత్రిగారు చూసి తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. ప్రభుత్వం చేసిన తప్పుకు విద్యార్థులు బలైపోవడం అన్యాయం. కనుక వారికి న్యాయం జరిగే విధంగా, వారి సర్టిఫికేట్స్ చెల్లే విధంగా తగు యాక్షను ప్రభుత్వం తీసుకోవాలని కోరుతున్నాను.

డా. పి.వి.రత్నయ్య:– గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. విషయాన్ని పరిశీలన చేసి వెంటనే తగు చర్యలు తీసుకుంటామని గౌరవ సభ్యురాలికి తెలియ జేస్తున్నాను.

శ్రీ కె.మీనాక్షి నాయుడు (ఆధోని) :– అధ్యక్షా, ఇది లేబర్ మినిష్టరుగారికి సంబంధించిన విషయం. ఆదోని పట్టణంలో రాయలసీమ స్పిన్నింగ్ మిల్ ఒకటి వుంది. ఆ మిల్ మేనేజ్‌మెంట్ కార్మికుల నుండి సంవత్సరంన్నర నుండి పి.ఎఫ్, ఇ.ఎస్.ఐ, ఎల్.ఐ.సి లకు సంబంధించిన డబ్బును మినహాయించుకున్నప్పటికీ, ఇంతవరకూ దానిని పి.ఎఫ ఆఫీసులో జమ చేయలేదు. కార్మికులు తమ ఆవేదనను ఆదోని ఎ.సి.ఎల్ గారికి, కర్నూలులో డి.సి.ఎల్ గారికి తెలియజేశారు. అలాగే మిల్లు కార్మికులందరూ కమీషనరు గారికి కూడా విన్నవించుకున్నారు. ఈ విషయంలో ఇంతమటుకూ ఎటువంటి చర్యలూ తీసుకోబడలేదు. కార్మికులు చాలా ఆందోళన చెందుతున్నారు. అంతేగాకుండా ఆ మేనేజ్‌మెంట్ కార్మికులు డబ్బును పి.ఎఫ్ డిపార్ట్‌మెంటుకు కట్టకపోగా, 10 రోజులలో రెండు మార్లు

ఫ్యాక్టరీని లాకౌట్ చేసే ప్రయత్నాలు చేసింది. విషయాన్ని తెలుసుకున్న స్థానికులంతా మేమంత ఆ లాకౌట్‌ను ఆపాము. అయినా త్వరలో యాజమాన్యం వారు మిల్‌ను లాకౌట్ చేసే ప్రయత్నాలలో వుంది. కర్నూలు, నంద్యాల ప్రాంతాలలో ఫ్యాక్టరీలు మూతపడి చాలామంది కార్మికులు ఆటోలు నడుపుకుంటున్న పరిస్థితులు వున్నాయి. ఆ పరిస్థితులు నా నియోజక వర్గ కార్మికులకు రాకుండా ప్రభుత్వం వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకుని, కార్మికులకు అన్యాయం జరగకుండా చూడాలని తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

11.10 ఉ. శ్రీ టి. శ్రీనివాస యాదవ్ :- అధ్యక్షా, గౌరవసభ్యులు రాయలసీమలోని ఆదోని స్పిన్నింగ్ మిల్ విషయం చెప్పారు. గతంలో కూడా గౌరవసభ్యులు ఇ.ఎస్.ఐ. బెనిఫిట్ విషయం కానీయండి. ప్రావిడెంట్ ఫండ్ విషయంగానీ నా దృష్టికి తీసుకువచ్చినప్పుడు అక్కడ ఉన్నటువంటి అధికారులతో మాట్లాడాను, ఫ్యాక్టరీ లాకౌట్ కాకుండా చర్యలు తీసుకున్నాను. ఇప్పుడు గౌరవసభ్యులు చెప్పినటువంటి విషయాన్ని కూడా తప్పక పరిశీలన చేసి రెండు, మూడు రోజులలో యాక్షన్ తీసుకుంటాను, ఆ వివరాలు కూడా గౌరవసభ్యులకు తెలియచేస్తాను.

శ్రీ ఎమ్.ఎ. గఫూర్ :- ఇ.ఎస్.ఐ., పి.ఎఫ్.డబ్బులు లక్షలు, కోట్లు, తినేశారు. దోషులను అరెస్టు చేయండి.

ఛైర్మన్ :- ప్లీజ్ మీరు కూర్చోండి.

శ్రీ పి. శ్రీనివాసరెడ్డి (బన్స్‌వాడ) :- అధ్యక్షా, ఇది పంచాయతీరాజ్ శాఖామాత్యులకు సంబంధించినది. ఫ్లోరైడ్ అధికశాతంలో ఉన్నటువంటి గ్రామాలు మా జిల్లాలో అధికశాతంలో ఉన్నాయి, అందువలన మా జిల్లాలో అనేక ఫ్లోరైడ్ నిర్మూలనా పథకాలు పెట్టడం జరిగింది. పనికూడా చక్కగానే చేయించారు. కొన్ని ప్రోగ్రెస్‌లో ఉన్నాయి, ప్రోగ్రెస్‌లో ఉన్న పనులన్నింటినీ తొందరగా పూర్తిచేయాలి. పని పూర్తియినటువంటి ఫ్లోరైడ్ పథకాలు నిర్వహణా లోపాలవల్ల ఎన్నో గ్రామాలలో నీరు అందించటంలేదు. దానిని సంబంధించిన అధికారులను అడిగితే మా పని ఇంతవరకే, ఆర్.డబ్ల్యు.ఎస్. వారు చూసుకోవాలని అంటున్నారు. వారిని అడిగితే నిర్మించిన వారే ఎగ్జిక్యూషన్ కూడా చూసుకోవాలని వారు అంటున్నారు. వీరిద్దరి మధ్య ఇది ఎటూ తెగకుండా ఉంది. మరొక విషయం ఏమంటే వేసవి కాలంలో వచ్చే నీటి ఎద్దడిని తట్టుకునేందుకు సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్స్ బెడ్ రెగ్యులేటర్స్ వద్ద కట్టించారు. ఇప్పటి వరకు ఏ ఒక్క సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌లో కూడా నీరు లేదు, ఏందుకు ట్యాంక్స్‌ను నీటితో ఫిల్ అప్ చేయలేదని అడిగితే కరెంట్ కొరత ఉందని, రోజుకు తొమ్మిది గంటలు మాత్రమే విద్యుత్ సరఫరా అవుతోందని, ఆ పవర్ రెగ్యులర్ యూజ్‌కి సరిపోవటంవలన వీటికి అవకాశం దొరకటం లేదని అంటున్నారు. వీటిని ఫిల్ అప్ చేయించటం కోసం అవసరమైతే మీరు జనరేటర్స్ ఫిక్స్ చేయాలి, లేదంటే దగ్గరలో ఉండే సబ్‌స్టేషన్ వద్ద నుండి డైరెక్ట్ లైన్ వేసి కరెంట్ ఉన్నంత సేపు సరఫరా ఉండేట్లు చూడండి. ఈవిధంగా సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్స్ నింపడానికి చర్యలు తీసుకోవలసినదిగా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

డా. కోడెల శివప్రసాదరావు, అధ్యక్షా, సబ్‌మిషన్ ప్రాజెక్ట్ క్రింద నిజామాబాద్ జిల్లాలోని అనేక గ్రామాలలో కొన్ని ప్రాజెక్ట్ చేపట్టడం జరిగింది, కొన్ని నిర్మాణంలో ఉన్నాయి. సబ్‌మిషన్ ప్రాజెక్ట్ పూర్తయిన తరువాత దాని నిర్వహణ బాధ్యత ప్రభుత్వమే చూసుకుంటుంది, దీని పట్ల చర్యలు తీసుకుంటాము. సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్స్ నింపడానికి జనరేటర్‌గాని, లేకపోతే డైరెక్ట్‌గా కరెంట్ స్టేషన్ నుండి లైన్ తీసుకోవటానికిగాని చర్యలు తీసుకుంటాము.

శ్రీ డి. వెంకట రమణ (నందిగామ):– ఒక్క నా నియోజకవర్గంలోనే కాకుండా రాష్ట్రంలోని అనేక ప్రాంతాలలో డిస్ట్రిక్ట్ రూరల్ డెవలెప్‌మెంటు ఏజెన్సీ ద్వారా వృధాగా పోతున్నటువంటి నీటివనరులను ఉపయోగించుకోవటం ద్వారా అనేకచోట్ల లిఫ్ట్ ఇరిగేషన్ చేయించడం జరుగుతోంది. ఆ లిఫ్ట్ ఇరిగేషన్‌కు కావలసిన ఆర్థికసహాయాన్ని డి.ఆర్.డి.ఎ. ద్వారా అందించటం జరుగుతోంది. 3, 4 సంవత్సరాల కాలం నుండి పనిచేస్తున్న లిఫ్ట్ ఇరిగేషన్లు కూడా ఉన్నాయి. లక్షలాది ఎకరాలు దీని క్రింద సాగయ్యే అవకాశం ఉంది. అయితే ఇందుకు కావలసిన పవర్ కనెక్షన్స్ ఇవ్వకపోవడంవల్ల ఈ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్స్ అన్నీ కూడా నేడు నిరుపయోగంగా ఉండే పరిస్థితి ఉత్పన్నమైనది. ఈ విషయంలో అనేకసార్లు విజ్ఞప్తులు చేశాము. వెంటనే ముఖ్యమంత్రిగారు దీని మీద స్పందించి ఒక నిర్ణయం తీసుకొని ఈ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్ కొరకు పవర్ కనక్షన్స్ ప్రొవైడ్ చేయమని విజ్ఞప్తి చేస్తున్నాను. ఇంతేకాకుండా మరొక విషయం మనవి చేయదలచాను. నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు టేలెండ్ ప్రాంతమైనటువంటి మా ప్రాంతానికి నీరు అందటంలేదు. ఇటువంటి పరిస్థితులలో వర్షపునీరు ఆధారంగా మోటార్స్ పెట్టుకుని సాగుచేసుకుంటున్నాము. కరెంట్ బిల్లులు కూడా సక్రమంగానే కడుతున్నాము. అయినప్పటికీ నీటితీరువా వసూలు చేస్తున్నారు. నీటితీరువా తీసివేయమని మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:– లిఫ్ట్ ఇరిగేషన్‌కు, ఎస్.సి., ఎస్.టి. బోర్‌వెల్స్‌కు ఈ సంవత్సరం ముఖ్యమంత్రిగారు హయ్యస్ట్ ప్రయారిటీ ఇచ్చారు. చాంట్లోనే లిఫ్ట్ ఇరిగేషన్‌ను కవర్ చేయాలని ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. నీటితీరువాకు సంబంధించిన విద్యుత్ ఛార్జీలు, నీటితీరువా రెండు పనులు చేస్తున్నారని గౌరవసభ్యులు చెప్పారు. వారు ఒకటి డిలీట్ చేసుకుంటే అదేవిధంగా వసూలు చేస్తాము. గౌరవ సభ్యులు చందర్‌రావుగారు అడిగినప్పుడు కూడా ఇదే చెప్పాము.

శ్రీ జి. మల్లేష్:– అధ్యక్షా, ఇది కార్మికశాఖమంత్రిగారికి సంబంధించినది.

(అంతరాయం)

శ్రీ గాదె వెంకటరెడ్డి:– అధ్యక్షా, ఒక్క విషయం నన్ను క్లారిఫై చేయనీయండి.

ఛైర్మన్ :- ఏ రూల్ ప్రకారం మీరు క్లారిఫై చేస్తానంటున్నారు, జీరో అవర్‌లో అనుబంధ ప్రశ్నలు ఉండవు.

(అంతరాయం)

శ్రీ ఎం. కోదండరెడ్డి:- మా నిర్ణయం చెప్పనీయండి అధ్యక్షా.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- అధ్యక్షా, అధ్యక్షా, .....

(అంతరాయం)

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:- ఇది చాలా ఇంపార్టెంట్ విషయం అధ్యక్షా.

(అంతరాయం)

శ్రీ గాదె వెంకటరెడ్డి:- ఇప్పటివరకు స్పీకర్‌గారు నిర్ణయించిన ప్రొసీజర్ ప్రకారం జీరో అవర్‌లో ఒక్కొక్క పార్టీలో ఒక్కొక్కరుకు, రూలింగ్ పార్టీలో ఇద్దరకు మాట్లాడటానికి అవకాశం ఇచ్చేవారు. ఈ ప్రాక్టీసే ఇప్పుడు ఉంది, దీనిని ఆల్‌రెడీ మనం యాక్సెప్ట్ చేశాము. నాకు ఎలా ఉందంటే, తప్పుగా అనుకోవద్దు, పేనల్ ఆఫ్ ఛైర్మన్ ఛైర్‌లోకి వస్తున్నారంటే ..... అవసరం అయితే జీరో అవర్‌లో 10,20, 30 మంది అవకాశం ఇస్తూ టైమ్ అంతా పూర్తి చేస్తున్నారు. ఇది పద్ధతి కాదు, మాకు కూడా అవకాశం ఇవ్వండి, మేము వారు చెప్పే సమస్యలకు వ్యతిరేకులం కాము. ముఖ్యమంత్రిగారు స్టేట్‌మెంట్ ఇవ్వాలంటే మీరు ఎజెండా ఎవాయిడ్ చేస్తూ ఈవిధంగా జీరో అవర్‌లోనే కూర్చుంటున్నారు, పద్ధతి ప్రకారం పోండి.

ఛైర్మన్:- జీరో అవర్‌లో స్పీకర్‌గారు ఈచ్ పార్టీ నుండి ఒకరు, రూలింగ్ పార్టీ నుండి ముగ్గురుకు అవకాశం ఇస్తున్నట్లున్నారు.

శ్రీ గాదె వెంకటరెడ్డి :- ప్రొసీజర్ ఏమిటో మీరు స్పెషల్ సెక్రటరీగారిని అడగండి.

ఛైర్మన్ :- రేపు స్పీకర్‌గారిని అడిగి నేను క్లారిఫై చేసుకుంటాను.

శ్రీ సి. కృష్ణయాదవ్ (హిమాయత్‌నగర్) :- ఆల్‌రెడీ జీరో అవర్‌లో అన్ని పార్టీల వారికి అవకాశం ఇస్తున్నాము. అధికారపక్షంలో వారిద్దరికి అవకాశం ఇస్తున్నాము. స్పెషల్ మెన్షన్ అన్నప్పుడు వారి సభ్యులకు కూడా అవకాశం ఇచ్చాము. ఈ చర్యను తప్పుపట్టడం ఏమిటి? జీరో అవర్‌లో పర్మిషన్ తీసుకోవడం పద్ధతా?

ఛైర్మన్ :- నేను రేపు స్పీకర్‌గారితో మాట్లాడతాను. ఇద్దరంటే ఇద్దరికే అవకాశం ఇస్తాము.

11.20 ఉ.

(అంతరాయం)

శ్రీ ఎం.మల్లేశం:- అధ్యక్షా, ....

శ్రీ గాదె వెంకటరెడ్డి:- అధ్యక్షా, ఈ ప్రొసీజర్ ఏమిటో మాకు కన్‌ఫర్మ్ చేయండి.

ఛైర్మన్:- రేపు స్పీకర్ గారితో మాట్లాడతాను. ఒకవేళ ట్రెజరీ బెంచెస్ నుండి ఇద్దరే అంటే అలాగే ఫాలో కావడం జరుగుతుంది.

(అంతరాయం)

శ్రీ ఎం.మల్లేశం (మేడారం):- అధ్యక్షా, కరీంనగర్ జిల్లాలోని రామగుండం మునిసిపల్ ఏరియాలో వంద పడకల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం చేపడతామని అప్పటి ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి.రామారావు గారు 1986-87వ సంవత్సరంలో హామీ ఇవ్వడం జరిగింది. కాని ఇప్పటి వరకు కూడా ఆ ఆసుపత్రి నిర్మాణం చేపట్టలేదు. ఇప్పటి ముఖ్యమంత్రిగారు కూడా మూడు సార్లు హామీ ఇచ్చారు. దాని నిర్మాణం కోసం సింగరేణి కాలరీస్ వారు రు.35 లక్షలు కూడా ఇచ్చారు. నేను మునిసిపల్ ఛైర్మన్‌గా ఉన్నప్పుడు సర్వే నెం.112 మరియు సర్వే నెం.186 లలో 10 ఎకరాల స్థలం కూడా కేటాయించడం జరిగింది. దాని కోసం రు.1.60 కోట్లకు జి.ఓ. కూడా ఇప్పించడం జరిగింది. కాని ఇంతవరకు శంకుస్థాపన జరగలేదు. సింగరేణి కాలరీస్ వారు ఇచ్చిన డబ్బుకు తోడు గవర్నమెంటు వారు తమ డబ్బు ఎప్పుడు ఇస్తారు, ఫౌండేషన్ ఎప్పుడు వేస్తారు? అక్కడ ఎపిఎస్ఇబి, సింగరేణి కాలరీస్‌కు చెందిన కార్మికులతో సహా నాలుగు లక్షల జనాభా ఉంది. అక్కడున్న వ్యాపారస్థులు గాని, ఇతర సాధారణ ప్రజలు గానీ ఏమాత్రం వైద్య సదుపాయాలు లేక ఇబ్బంది పడుతున్నారు. కాబట్టి ఆ ఆసుపత్రి నిర్మాణానికి ఫౌండేషన్ ఎప్పుడు వేస్తారని ఆరోగ్య శాఖ మంత్రి గారిని అడుగుతున్నాను.

డా. ఎన్.జనార్ధన రెడ్డి:- అధ్యక్షా, అక్కడ ఆసుపత్రి నిర్మాణావశ్యకత ఉంది. దాని కోసం రు.35 లక్షలు సింగరేణి కాలరీస్ వారు ఇచ్చారన్నది వాస్తవమే. దానికి వెంటనే జి.ఓ. కూడా ఇవ్వడం జరిగింది. వెంటనే ఫౌండేషన్ స్టోన్ వేసి ప్రారంభించడం జరుగుతుంది.

శ్రీ ఎం.మల్లేశం:- అధ్యక్షా, వెంటనే అంటే ఎప్పుడు మొదలుపెడతారు?

డా. ఎన్.జనార్ధనరెడ్డి:- అధ్యక్షా, పరిశీలించి వెంటనే చర్యలు తీసుకుంటాము.

ఛైర్మన్:- పిటిషన్స్.. దేముదు గారూ.....

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ (పెదకూరపాడు):- అధ్యక్షా, స్పెషల్ మెన్షన్ అడిగామండీ. రంగారావు గారు స్పెషల్ మెన్షన్ అడిగితే పర్టిక్యులర్స్ ఇవ్వమన్నారు.

ఛైర్మన్:- స్పీకర్ గారితో క్లారిఫై చేసుకుని అప్పుడు ఇస్తాను.

(అంతరాయం)

స్పెషల్ మెన్షన్ ఎవరికీ ఇవ్వడం లేదు. రూలింగ్ పార్టీ వారు కూడా అడిగారు. వారికి కూడా ఇవ్వడం లేదు. రేపు స్పీకర్ గారితో క్లారిఫై చేసుకుని అప్పుడు చూద్దాము.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- ఐదుగురికి ఇచ్చారు కదా.

ఛైర్మన్:- ఈ రోజుకు ఇక ఇవ్వడం లేదు.

శ్రీ ఎం.కోదండరెడ్డి:- ఈరోజు కొరకు మాకు ఒక స్పెషల్ మెన్షన్ ఇవ్వండి.

శ్రీ గాదె వెంకటరెడ్డి :- అధ్యక్షా, రంగారావు గారు కొత్తగా ఎన్నికైన సభ్యులు ఆయన స్పెషల్ మెన్షన్ అడిగారు.

ఛైర్మన్:- ఆయన కొత్తవారు కాదండీ. పాత వారే.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- దయచేసి కన్సిడర్ చేయండి.

ఛైర్మన్:- లక్ష్మీనారాయణ గారూ, అందరూ స్పెషల్ మెన్షన్ అడుగుతున్నారు. ముగ్గురికి ఇచ్చాము. ఇప్పుడు పిటిషన్స్ ఇవ్వండి.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- ఒక చిన్న అభ్యర్థన సార్. ప్రతిభా భారతి గారు అధ్యక్ష స్థానంలో కూర్చున్నప్పుడు వారు ఒప్పుకున్నారు.

ఛైర్మన్:- వారు నిజంగా ఒప్పుకున్నారా?

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- రాతపూర్వకంగా ఇవ్వమన్నారు. ఇచ్చాము.

ఛైర్మన్:- ప్యానల్ స్పీకర్ గారు ఒప్పుకున్నారంటున్నారు కదా. సరే.

Dr.P.V.Ranga Rao:- Speaker Sir, justice delayed is justice denied and justice denied is justice buried. అధ్యక్షా,

మా జిల్లాలో, నా నియోజకవర్గంలో దాదాపు 40 సంవత్సరాలుగా రైల్వే ఓవర్‌బ్రిడ్జి కోసం ఆరుగురు ప్రధాన మంత్రులను ఆరుగురు రైల్వే శాఖా మంత్రులను కలిసి ఒప్పిస్తే రు.12 కోట్లు శాంక్షన్ చేయడం జరిగింది. కాని ఇప్పటికి నాలుగు సంవత్సరాల నుండి రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణ కోసం ఇవ్వవలసిన నాలుగు కోట్ల రూపాయలను ఆపినందువల్ల ఇప్పుడు దీని నిర్మాణ వ్యయం పెరిగిపోయింది. ఈ ప్రస్తావనకు ముఖ్యంగా ముఖ్యమంత్రి గారు స్పందిస్తే బాగుంటుంది. కాని వారు సభలో లేరు కాబట్టి ఆర్థిక శాఖ మంత్రి గారైనా లేకపోతే కనీసం మా జిల్లా మంత్రి గారైనా ఆ బాధ్యత తీసుకుని సంబంధిత అధికారులతో ముఖ్యమంత్రిగారి కార్యాలయంలో ఒక సమావేశం ఏర్పాటు చేయవలసిన అవసరముంది. 12 కోట్ల రూపాయలు రావడానికి 40 సంవత్సరాలు పట్టింది. రాష్ట్ర ప్రభుత్వం నుండి భూసేకరణ నిమిత్తం రావలసిన మూడు, నాలుగు కోట్ల రూపాయలు రావడానికి 30, 40 సంవత్సరాలు కాకుండా ఉండేందుకు ముఖ్యమంత్రిగారి కార్యాలయంలో సంబంధిత అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి సత్వర చర్యలు తీసుకొని వీలైనంత తొందరలో శంకుస్థాపన చేస్తే బాగుంటుంది. కాబట్టి ఆ బాధ్యతను ముఖ్యమంత్రిగారు సభలో లేకపోయినా ఆర్థిక శాఖ మంత్రి గారైనా, లేకపోతే మా జిల్లా మంత్రిగారైనా ముఖ్యమంత్రిగారి తరఫున స్పందించి ముఖ్యమంత్రిగారు కార్యాలయంలో సంబంధిత అధికారులతో సమావేశాన్ని ఏర్పాటు చేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను.

Sri P.Ashok Gajapathi Raju:- Speaker Sir, Dr.Ranga Rao garu is a senior legislator. He knows the urgency of Zero Hour. I do not have to mention it. It is a matter pertaining to about 30 to 40 years, according to him. We have noted the matter. He could have come in another form if he had wanted a reply. At any rate, we will look into the matter.

శ్రీ డి.చినమల్లయ్య:- అధ్యక్షా, కరీంనగర్ జిల్లా, ఇందుర్తి నియోజకవర్గంలో ...

ఛైర్మన్:- నో.. నో.... మల్లయ్య గారూ, పిటిషన్స్ మాత్రమేనండీ...

(అంతరాయం)

No, no. It is not the rule. Tommorrow you raise the issue in Zero Hour. When there is no petition. No, no I cannot allow this. You prepare the petition. మీ పార్టీ వారికి మీ పేరు ఇవ్వమని చెప్పండి.

(అంతరాయం)

శ్రీ ఆర్. వెంకటరెడ్డి (సుజాతనగర్):- అధ్యక్షా, ఇది రెవిన్యూ శాఖ మంత్రి గారికి సంబంధించిన విషయం.....

ఛైర్మన్:- నో. నో. ఓన్లీ పిటిషన్స్. దేముడు గారూ....

(అంతరాయం)

శ్రీ జి.దేముడు:- అధ్యక్షా, ఇది రైతులకు సంబంధించిన సమస్య....

(అంతరాయం)

శ్రీ ఆర్. వెంకట రెడ్డి:- అధ్యక్షా, రెవిన్యూ శాఖ మంత్రిగారికి సంబంధించిన అంశం....

ఛైర్మన్:- వెంకటరెడ్డి గారూ, ప్లీజ్ మీరు కూర్చోండి.

Sri Gade Venkat Reddy:- Sir, point of order....

(అంతరాయం)

11.30 ఉ.

## అర్జీల సమర్పణ

శ్రీ జి.దేముడు:- అధ్యక్షా, యిది రైతులకు సంబంధించిన విషయం. పాలెం చెరువు క్రింద 190 ఎకరాల ఆయకట్టు వుంది. అయితే 4వ ఛానల్ తెలవకపోవడం వల్ల సర్వే నెంబర్లు 102, 105, 110, 115, 118లో మొత్తం 54 ఎకరాలకు నీరు అందకపోవడం వల్ల బీడుగా మారిపోయే పరిస్థితి ఏర్పడింది. అందుకని నాలుగవ ఛానల్ను తెరిచేవిధంగా చర్యలు తీసుకొని వ్యవసాయం చేసుకోవడానికి నీరు అందించాలని మీద్వారా కోరుతున్నాను.

(పిటిషన్ను ఛైర్మన్కు సమర్పించారు)

శ్రీ డి.చినమల్లయ్య ఇందుర్తి:- అధ్యక్షా, యిది కరీంనగర్ జిల్లా, రామగుండం ఏరియా.....

(అంతరాయం)

శ్రీ గాదె వెంకటరెడ్డి:- అధ్యక్షా, ఒకమాట మనవి మనవిచేస్తున్నాను. It is the usual practice followed in the House that whenever

an Hon'ble Member wants to bring a matter to the notice of the Chair regarding petitions generally he will mention only one or two sentences and then he will hand over the petition. That is the practice followed, sir. He is giving a petition to you, Sir.

Chairman:- He has to submit another petition. But it is his own petition on his letter-head.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- ఇందులో తగవేమీ లేదు, డిస్కషన్ కూడా లేదు, ఒకమాట మనవి చేసుకోవడానికి అవకాశం యివ్వకపోతే ఎలా? ఒక మాట చెప్పనీయండి.

Sri P.Ashok Gajapathi Raju:- Speaker Sir, Sri gade Venkat Reddy Garu raised a point of order with regard to the petitions. I draw your attention to rule 144 and group of rules. According to them, there is a method of raising a matter under petitions. Instead of following the procedure of coming to you, showing it and taking approval and then presenting it, as a matter of fact, if any member gets up and creates pandemonium, it is not good. Since the Hon'ble Member raised a point of order, I would request him to read from rule 144 onwards under 'Petitions' instead of trying to waste the time of the House, Sir.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- అధ్యక్షా, అశోకగజపతిరాజుగారు ఒక రూల్‌ను కోట్ చెశారు, బాగానే వుంది, సంతోషం. అయితే నేను మనవి చేసేదేమంటే, ఏ రూలు అయితే మీరు చదివారో, ఆ రూలును పాటించండి, కన్వెన్షన్‌ను ఫాలో కావలసిన అవసరం వుంది. హౌస్‌లో మీద్వారా పిటిషన్స్‌ను సంబంధిత మంత్రిగార్కి యిచ్చేటపుడు, ఆ అంశానికి సంబంధించి ఒక మాట మెన్షన్ చేయడం సాంప్రదాయం, పద్ధతి కూడా. అందరూ కూడా ఆచరించవలసిందే. యిదివరలో కూడా ఈ పద్ధతిని ఫాలో అయ్యాము. Residuary powers are there; discretionary powers are there. Speaker has got a power to decide. I request you to consider the matter.

Sri P.Ashok Gajapathi Raju:- Speaker Sir, one submission. Rule 147(1) says: "A member presenting a petition shall confine himself to a statement in the following form:" So, a format is also there, Sir. Rule 147(2) says that no debate shall be permitted on such statement. If you go to Rule 146 a member desiring to present a petition to the Speaker shall obtain his consent to its presentation. After he has obtained

the consent of the Speaker, he may present it on any day after questions and before the other business for the day is entered upon. Sir, is all very very clear. I never come in the way when he raised the point of order. But since he raised the point of order it definitely demonstrates that he must be knowing the rule a'd he must be knowing the conventions of the House. A member writes a letter and presents it as a petition. Does it confine to the rule? Has he shown it to the Hon'ble Chairman? తమరు క్వశ్చన్ వేసేముందు దేనిమీద వేశారో ఒకసారి తెలుసుకోండి. హౌస్‌ను డార్క్‌లో పెట్టి, మభ్యపెట్టడానికి ప్రయత్నించడం మంచిది కాదు. It is nothing but wasting the time of this-August House.

Sri Gade Venkat Reddy:- Sir, I don't want to raise any controversy. We strictly follow the procedure. I entirely agree with what the Hon'ble Minister for Legislative Affairs says. But the point for consideration is this. ఇదివరకు ఆ ప్రాక్టీసు వుండేది, రూల్స్ అండ్ రెగ్యులేషన్స్‌ను ప్రభుత్వం, మీరు పాటించండి, మాకు ఎటువంటి అభ్యంతరం లేదు. అయితే మీరు యిష్టం వచ్చినట్లు ఎలా చేస్తున్నారు. అది అందరికీ తెలుసు. సభలో పిటిషన్స్‌ను ఏవిధంగా సమర్పించాలో ఆ నిబంధనలను పెట్టండి, కాదని మేము అనము, రేపటి నుంచి అమలు చేయండి.

ఛైర్మన్:- ఇందాక ఆ విషయం గురించి చాలా క్లియర్‌గా చెప్పడం జరిగింది. ఒకరోజు కోసం ప్రొసీజర్‌ను డీవియేట్ చేయమనడం మంచిది కాదు.

శ్రీ డి. చినమల్లయ్య (ఇందుర్తి):- అధ్యక్షా, కరీంనగర్ జిల్లా, రామగుండం ఏరియాలో వున్నటువంటి ఫ్యాక్టరీలలో పని చేస్తున్నటువంటి 605 మంది కాంట్రాక్టు మరియు క్యాజువల్ లేబర్ పెట్టుకున్న పిటిషన్ యిది. వీరు కరువుభత్యం గురించి అడుగుతున్నారు. విడిపి కు సంబంధించి 23-7-97నాడు ఒక జీఓ కూడా వచ్చింది. దీనికి సంబంధించి సుప్రీంకోర్టులో కూడా తీర్పు వచ్చింది. అయితే ఆ తీర్పు అమలు కాలేదు. కరువుభత్యం యివ్వకపోవడం వల్ల చాలీచాలని జీతాలలో బ్రతకలేమని చెబుతూ 605 మంది సంతకాలు పెట్టి ఈ పిటిషన్‌ను యిస్తున్నారు. ఈ విషయంలో వాస్తవ విచారణ జరిపించి వారందరికీ న్యాయం చేయవలసిందిగా కోరుతున్నాను.

(పిటిషన్‌ను ఛైర్మన్‌కు సమర్పించారు)

శ్రీ కె·రామకృష్ణ (అనంతపురం):– అధ్యక్షా, ఇది అనంతపురం జిల్లా విలేజ్ అసిస్టెంట్స్ – సూపర్ న్యూమరరీ జూనియార్ అసిస్టెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు పెట్టుకున్న పిటిషన్ సార్· ప్రస్తుతం వున్నటువంటి ఖాళీలన్నింటినీ భర్తీ చేయమని కోరుతున్నారు కాబట్టి తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను·

(పిటిషన్‌ను ఛైర్మన్‌కు సమర్పించారు)

శ్రీ కె· సుబ్బరాజు (విజయవాడ):– అధ్యక్షా, విజయవాడలో వున్నటువంటి శ్రీ కనకదుర్గమ్మ దేవాలయంలో ఎన్·ఎం·ఆర్·లు గత చాలా సంవత్సరాల నుంచి పని చేస్తున్నారు· చట్టపరంగా వారి సర్వీసులను రెగ్యులరైజ్ చేయవలసిన అవసరం వుంది· ప్రస్తుతం వున్నటువంటి ఖాళీలను భర్తీ చేయమని కోరుతున్నారు· కాబట్టి ఈవిషయంలో చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను·

(పిటిషన్‌ను ఛైర్మన్‌కు సమర్పించారు)

శ్రీ జక్కా వెంకయ్య:– అధ్యక్షా, నెల్లూరు జిల్లా ఆత్మకూరుకు చెందిన శ్రీ టి· సుబ్బారావుగారికుమారుడు శ్రీ చక్రధర్ వికలాంగుడు· ఎం·బి·బి·ఎస్·కూడా చేశాడు· అన్ని రాష్ట్రాలలో వికలాంగులకు మూడు శాతం రిజర్వేషన్ అమలులో వుంది· కాబట్టి ఈ పిటిషన్‌ను పరిశీలించి కంపాషనేట్ గ్రౌండ్స్ మీద అతనికి ఉద్యోగం కల్పించవలసిందిగా వైద్య శాఖామాత్యులను మీద్వారా కోరుతున్నాను·

(పిటిషన్‌ను ఛైర్మన్‌కు సమర్పించారు)

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– అధ్యక్షా, తెలుగు పండిట్స్‌కు డిఎస్‌సిల ద్వారా గత 12 సంవత్సరాల నుంచి పోస్టులు లభించడం లేదు· ఈ మధ్యన వెలువడిన (15–3–98నాడు) డిఎస్‌సి నోటిఫికేషన్‌లో తెలుగు పండిట్స్, గ్రేడ్–II పోస్టులు లేని కారణాన, వారికి ఎస్·జి·టి·లుగా అవకాశం కల్పించి న్యాయం చేకూర్చవలసిందిగా కోరుతున్నాను·

(పిటిషన్‌ను ఛైర్మన్‌కు సమర్పించారు)

శ్రీమతి ఎ·అన్నపూర్ణాదేవి (ఆర్మూరు):– అధ్యక్షా, సిరికొండ మండలం, పటితక్కూరు గ్రామంలో అంగన్‌వాడి కార్యకర్త పోస్టు ఖాళీగా వున్నందున, అన్ని అర్హతలు కలిగియున్నటువంటి (సర్టిఫికేట్స్ కాపీలు కూడా యిచ్చేరు) డి·సునిత అనే మహిళ తనను ఆ పోస్టులో నియమించవలసిందిగా కోరుతోంది· కావున ఆ పోస్టును సునితకు యిచ్చి న్యాయం చేయవలసిందిగా కోరుతున్నాను·

(పిటీషన్‌ను ఛైర్మన్‌కు సమర్పించారు)

శ్రీ కె. బోజ్జి (భద్రాచలం):– అధ్యక్షా, యిది కరెంట్‌కు సంబంధించిన సమస్య. ఖమ్మం జిల్లా, భద్రాచలం నియోజకవర్గంలో (భద్రాచలం సబ్‌డివిజను) గల కొండపల్లిలో ఎలక్ట్రిఫికేషన్ చేయకుండానే చేసినట్లు చూపించి, వైర్‌ను కాజేశారు. అక్కడ స్తంభాలు కూడా లేవు. అంతేగాకుండా యితర మెటీరియల్‌ను కూడా కాజేశారు. ఖమ్మం జిల్లాలో కరెంట్‌కు సంబంధించి వెల్పేరపాడు, మణుగూరు, వెంకటాపురం, అశ్వాపురం, కొత్తగూడెం మొదలైన ప్రాంతాలలో సుమారు రూ.17లక్షల మెటీరియల్‌ను అధికారులు కాజేశారు. అక్రమాలకు పాల్పడిన అధికారుల మీద చర్యలు తీసుకొని, ఆ గ్రామాలకు కరెంటును యిచ్చేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

(పిటీషన్‌ను ఛైర్మన్‌కు సమర్పించారు)

## సభా కార్యక్రమము

శ్రీ పి. రామయ్య:– అధ్యక్షా, ఒక ప్రివిలేజ్ మోషన్‌ను బోజ్జిగారు ఇచ్చారు. ఆయనకు జరిగిన అవమానం, బాధ ఏమిటో చెప్పాలి కదా.

శ్రీ కె. బోజ్జి:– అధ్యక్షా, భద్రాచలం నియోజకవర్గంలో వాజేడు మండలంలో గుమ్మోళ్ళదొడ్డి వాగు ఎత్తిపోతల పథకానికి మార్చి 30వ తేదీన ఖమ్మం జిల్లా సెంట్రల్ బ్యాంకు ప్రెసిడెంట్ బాలసేన లక్ష్మీనారాయణగారు ఓపెనింగ్ చేశారు. లోకల్ ఎమ్.ఎల్.ఏ.కు తెలపకుండా 200 ఎకరాలకు నీటి పారుదలకు సంబంధించి ఎత్తిపోతల పథకాన్ని ఓపెనింగ్ చేశారు. అతను బ్యాంకు ప్రెసిడెంట్ అయితే కావచ్చు కాని లోకల్ ఎమ్.ఎల్.ఏ. లేకుండా ఓపెనింగ్ చేశారు. దీని వల్ల నాయొక్క సభాహక్కులకు భంగం కలిగింది. నేను సభా హక్కుల సంఘానికి పిటీషన్ ఇచ్చి ఉన్నాను కాబట్టి దాని మీద చర్య తీసుకోవాలి. పిటీషన్‌ను స్పీకర్‌గారికి ఇంతకుముందు ఇచ్చాను. దాని మీద, అతని మీద చర్యతీసుకోవాలి.

ఛైర్మన్:–తప్పకుండా దాని మీద చర్య తీసుకుంటాము.

శ్రీ పి. రామయ్య:– అధ్యక్షా, ఇది ఎక్కడి వరకు పోతుంది? అనేక సందర్భాలలో అనేక డైరెక్షన్స్ ఇచ్చారు.

ఛైర్మన్:– గౌరవ సభాపతిగారు చాలా సార్లు చెప్పారు. ప్రతి లోకల్ ఎమ్.ఎల్.ఎ.కి రెస్పెక్ట్ ఇవ్వాలి అని చెప్పారు. ఆ స్పీకర్‌గారి రూలింగ్‌కి వ్యతిరేకంగా జరిగింది కాబట్టి దాని మీద తప్పకుండా చర్య తీసుకుంటాము.

Sri Gade Venkat Reddy:- Regarding the violation of rule of Protocol, I want to tell something. సర్, ఇది అందరి శాసనసభ్యులకు సంబంధించిన విషయం. శాసనసభ్యులకు తెలవకుండా గవర్నమెంటు ఫంక్షన్స్ చేయడం గురించి ఎప్పుడో రెయిజ్ చేయడం జరిగింది. కాంగ్రెస్, తెలుగుదేశం మొదలైన అన్ని పార్టీలవారు ఉన్నప్పుడు రెయిజ్ చేశాము. స్పీకర్‌గారు దీనికి సంబంధించి కొన్ని ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చారు. ప్రభుత్వానికి కొన్ని సూచనలు చేశారు. దానిలో అనుమానం లేదు. దీనిని వాయిలేట్ చేసినప్పుడు, ఆ ఆఫీసర్ మీద చర్య తీసుకోకపోవడం వల్ల ఇటువంటి సంఘటనలు రిపీట్ అవుతున్నాయి. Through you. I request the Hon'ble Minister for Legislative affairs to respond on this issue and come forward with a statement on this.

1998-99నకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక -గ్రాంట్ల కొరకు అభ్యర్థన - ఐదవరోజు

Sri K.E. Prabhakar:- Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 2461,99,51,000/- under Demand No. XVIII-General Education, Sports, Art and Culture."

Sri P.V. Ratnaiah:- Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.126,64,81,000/- under Demand No.XIX-Technical Education."

Chairman:- Demands moved. Cut Motions are deemed to have been moved.

**DEMAND NO.XVIII - GENERAL EDUCATION, SPORTS, ARTS AND CULTURE**
**Rs.2461,99k,51,000/-**

Sri P. Janardhan Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.2461,99,51,000/- for General Education, Sports, Arts and Culture by Rs. 100/-

టెన్త్, మ్యాథ్స్ ఎగ్జామ్స్‌లో ఇంటర్‌మీడియట్ సిలబస్ కేటాయించిన ప్రశ్నలు ఇచ్చినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.2461,99,51,000/-, for General Education, Sports, Arts and Culture by Rs. 100/-

ప్రైవేటు విద్యాసంస్థలలో అధిక డొనేషన్స్ వసూలు చేస్తున్నా ప్రభుత్వం వాటిని నివారించ లేనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.2461,99,51,000/- for General Education, Sports, Arts and Culture by Rs.100/-

For not providing sufficient infrastructure for primary schools in the entire State.

To reduce the allotment of Rs.2461,99,51,000/- for General Education, Sports, Arts and Culture by Rs.100/-

గవర్నమెంట్ డిగ్రీ కాలేజీలలో ఖాళీగా ఉన్న అధ్యపక పదవులను భర్తీ చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.2461,99,51,000/- for General Education, Sports, Arts and Culture by Rs.100/-

పదవ తరగతి పరీక్షా పత్రాలు ముందుగా వెల్లడయినందుకు నిరసనగా.

Sri P. Ramaiah:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.2461,99,51,000/- for General Education, Sports, Arts and Culture by Rs.100/-

For not initiating action against the management of Anita Upper Primary School, Sanatnagar, Hyderabad.

Sri N. Raghava Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.2461,99,51,000/- for General Education, Sports, Arts and Culture by Rs.100/-

గత 13 సంవత్సరాలుగా రాష్ట్రప్రభుత్వ పాఠశాలల్లో వృత్తి విద్యా ఉపాధ్యాయులుగా పని చేస్తున్న వారి సర్వీసులను రెగ్యులరైజ్ చేయనందుకు నిరసనగా.

Sri P. Ramaiah:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.2461,99,51,000/- for General Education, Sports, Arts and Culture by Rs.100/-

కృష్ణా జిల్లా మొవ్వలోని క్షేత్రయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలకు అధనపు గదులు, కాంపౌండు వాల్, రిపేర్స్, టాయిలెట్స్ మరియు ఇతర సౌకర్యాలు కల్పించుమని ప్రభుత్వానికి వ్రాతపూర్వకంగా విన్నవించినప్పటికీ ఏలాంటి చర్యగైకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.2461,99,51,000/- for General Education, Sports, Arts and Culture by Rs.100/-

అనియత విద్యా బోధకులకు కోర్టు తీర్పు ప్రకారం జీతాలు పెంచాలని, ప్రయివేటీకరణ పేరుతో అనియత విద్యను ఎత్తి వేయరాదని అర్హత కలిగిన వారికి టి.టి.సి.బి.ఇ.డి., ఉపాధ్యాయ పోస్టులు ఇవ్వాలని మొదలగు డిమాండ్లులో డ్వివైఎఫ్ఐ, ఎ.పి.స్టేట్ కమిటీ ఏదీ.23-6-97న విజ్ఞాపన ప్రభుత్వానికి యిచ్చినప్పటికీ దీనిపై ఏలాంటి చర్యగైకొనని దానికి నిరసనగా.

To reduce the allotment of Rs.2461,99,51,000/- for General education, Sports, Arts and Culture by Rs.100/-

రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్న ఓకేషనల్ పార్ట్‌టైమ్ లెక్చరర్స్ మరియు ఇతర బోధనేతర సిబ్బంది సర్వీసులను రెగ్యులరైజ్ చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.2461,99,51,000/- for General Education, Sports, Arts and Culture by Rs.100/-

రాష్ట్రంలోని గ్రంథాలయాలను ప్రవేటీకరిస్తూ, గ్రంథాలయశాఖలోని 579 పోస్టులను రద్దు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన యు.ఓ.నోటు.నెం.1831, తేదీ: 12-12-97కి నిరసనగా.

To reduce the allotment of Rs.2461,99,51,000/- for General Education, Sports, Arts and Culture by Rs.100/-

రంగారెడ్డి జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాల, మడ్ఫోర్ట్నందు రిపోర్ట్ టీచర్స్గా పనిచేస్తున్న శ్రీమతి ఎ.శ్రీలత, శ్రీ.ఎమ్.ఉమాపతి గారల సర్వీసు రెగ్యులర్జ్ వేయడంలో గత మూడేళ్ళగా రంగారెడ్డి డిస్ట్రిక్ట్ డి.ఇ.ఓ.గారు తాత్సారం చేస్తున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.2461,99,51,000/- for General Education, Sports, Arts and Culture by Rs.100/-

గతంలో డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీ (టీచర్స్) మెరిట్ లిస్టులను హైదరాబాదు డి.ఇ.ఓ ప్రకటించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.2461,99,51,000/- for General Education, Sports, Arts and Culture by Rs.100/-

మెరిట్ ప్రాతిపదికగా కాకుండా అక్రమపద్ధతిలో సెకండరీ గ్రేడు టీచరు నుండి స్కూల్ అసిస్టెంటుగా హైదరాబాదు జిల్లా శాఖాధికారి అనేక మందికి పదోన్నతులు కల్పించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.2461,99,51,000/- for General Education, Sports, Arts and Culture by Rs.100/-

రంగారెడ్డి జిల్లా గడ్డిఅన్నారంలోని ఉమాశంకర్ ఎయిడెడ్ పాఠశాల యాజమాన్యము ఉపాధ్యాయులను అనేక విధాలుగా వేధిస్తున్నది. పలుసార్లు ప్రభుత్వము దృష్టికి ఈ విషయాన్ని తీసుకువచ్చినా చర్య తీసికోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.2461,99,51,000/- for General Education, Sports, Arts and Culture by Rs.100/-

తూర్పుగోదావరి జిల్లా పిఠాపురం లలిత ఎయిడెడ్ పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయులను అనేక విధాలుగా వేధిస్తూ అక్రమ చర్యలకు పాల్పడుతున్నది. యాజమాన్యంపై చర్య తీసికోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.2461,99,51,000/- for General Education, Sports, Arts and Culture by Rs.100/-

తూర్పుగోదావరి జిల్లా పిఠాపురం తదిత ఎయిడెడ్ పాఠశాలలో పనిచేస్తున్న శ్రీమతి సత్యవతి గారి అక్రమరివర్షన్‌ను రద్దు చేసి తిరిగి స్కూలు అసిస్టెంటుగా నియమించి గత ఆరు నెలల జీతాలను చెల్లించనందుకు నిరసనగా.

Sri N. Raghava Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.2461,99,51,000/- for General Education, Sports, Arts and Culture by Rs.100/-

విద్యశాఖలో గత 3-4 సంవత్సరాలుగా కన్‌టిన్‌జన్సీ నిధులు యివ్వనందుకు నిరసనగా.

Sri P. Ramaiah:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.2461,99,51,000/- for General Education, Sports, Arts and Culture by Rs.100/-

ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయముల సంస్థ బోధనేతర సిబ్బంది తమ సమస్యల పరిష్కారాన్ని కోరుతూ, తేది. 25-3-97న యిచ్చిన విజ్ఞాపన పత్రములోని పెక్కు ప్రధాన కోర్కెలను ఈనాటికి పరిష్కరించకుండా సంస్థ యాజమాన్యం తాత్సార్యం చేస్తున్నదానికి నిరసనగా.

To reduce the allotment of Rs.2461,99,51,000/- for General Education, Sports, Arts and Culture by Rs.100/-

ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయముల సంస్థలోని బోధన మరియు బోధనేతర సిబ్బంది నియమకాలలో స్త్రీలకు చట్టపరంగా కల్పించబడిన 33 1/3 రిజర్వేషన్‌ను అమలు జరపకుండా రాష్ట్రప్రభుత్వ ఉత్తర్వులను ఉల్లంఘిస్తున్నందుకు నిరసనగా.

Sri N. Raghava Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.2461,99,51,000/- for General Education, Sports, Arts and Culture by Rs.100/-

జి.ఓ.యం.ఎస్.నం.156/ 8-7-96 ననుసరించి 1996 ఆగష్టులో ఉద్యోగాలలో చేరిన స్పెషల్ టీచర్లకు రూ.398/- మాత్రమే వేతనం యిస్తున్నారు. పెరుగుతున్న ధరలకు, కనీస కుటుంబపోషణను దృష్టిలో పెట్టుకొని వేతనం పెంచమని రుఆష్ట్ర వ్యాపితంగా ఆందోళన నిర్వహించి ప్రభుత్వ దృష్టికి తెచ్చినా పెంచనందుకు నిరశనగా.

**Sri P. Ramaiah:-** Sir, I beg to move:

To reduce the allotment of Rs.2461,99,51,000/- for General Education, Sports, Arts and Culture by Rs.100/-

ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయముల సంస్థ (ఎ.పి.ఆర్.ఇ.ఐ.ఎస్) లోని సిబ్బందికి రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులకు అమలు జరుపుతున్న విధంగా జి.పి.ఎఫ్.ను అమలు జరుపనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.2461,99,51,000/- for General Education, Sports, Arts and Culture by Rs.100/-

For non-payment of salaries of Anita Upper Primary School, Sanatnagar teachers for the last 5 months.

To reduce the allotment of Rs.2461,99,51,000/- for General Education, Sports, Arts and Culture by Rs.100/-

ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయ సంస్థ (ఎ.పి.ఆర్.ఇ.సొస్సైటీ) లోని బోధన సిబ్బంది నియామకాలలో మరియు బదిలీలలో జనల్ విధానాన్ని పాటించక ప్రెసిడెన్షియల్ ఆర్డర్స్‌ను ఉల్లంఘిస్తున్న దానికి నిరసనగా.

To reduce the allotment of Rs.2461,99,51,000/- for General Education, Sports, Arts and Culture by Rs.100/-

గుంటూరు జిల్లా నర్సారావుపేటలోని సెయింట్ మార్క్స్, ఎన్-టి-ఆర్. అండ్ యు. ఎమ్.కె.కాలేజి ఆఫ్ ఎడ్యుకేషన్‌లో ఇ.ఢి.సి.ఇ.టి. కన్వీనర్ 127 మంది బి.ఇ.డి. విద్యార్థులకు అధికారంగా ప్రవేశం కల్పించినప్పటికీ ప్రై కళాశాల యాజమాన్యం ప్రభుత్వం యొక్క నిర్ణయాన్ని ఖాతరు చేయకుండా గత 4 నెలల నుండి విద్యార్థులకు క్లాసులకు రానివ్వకుండా చేస్తున్న దానిపై ప్రభుత్వం చర్య తీసుకొనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.2461,99,51,000/- for General Education, Sports, Arts and Culture by Rs.100/-

ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయముల సంస్థ (ఎ.పి.ఆర్.ఇ.ఐ.సొసైటీ)లో రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసే స్కీమ్ టు స్కీమ్ ఉత్తర్వులను అమలు చేయాలని సంస్థ స్టాండింగ్ కమిటీ బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ తీర్మానాలు చేసినప్పటికీ అనేక ప్రభుత్వ ఉత్తర్వులను సంస్థ ఉద్యోగులకు అమలు జరపకుండా సంస్థ యాజమాన్యం నిరాకరిస్తున్న దానికి నిరసనగా.

To reduce the allotment of Rs.2461,99,51,000/- for General Education, Sports, Arts and Culture by Rs.100/-

For non-payment of salaries of Aided Secondary Schools for the last three months.

To reduce the allotment of Rs.2461,99,51,000/- for General Education, Sports, Arts and Culture by Rs.100/-

In resentment to the illegal orders of the R.J.D.S.E., Hyd, in passing orders allowing Sri Deva Sahavasam and Sri P.D.Christopher, School Assistants at St.Thomas (SPG) Boys High School, Secunderabad.

To reduce the allotment of Rs.2461,99,51,000/- for General Education, Sports, Arts and Culture by Rs.100/-

For not promoting Smt. D.Vijayamma. SGT to the post of School Assistant at St. Thomas (SPG) Boys High School, Secunderabad as per Hon'ble High Court orders.

To reduce the allotment of Rs.2461,99,51,000/- for General Education, Sports, Arts and Culture by Rs.100/-

For non-payment of Salaries to Aided Elementary Schools staff for the last three months.

To reduce the allotment of Rs.2461,99,51,000/- for General Education, Sports, Arts and Culture by Rs.100/-

రాష్ట్రంలోని ఎయిడెడ్ స్కూల్స్‌లో పనిచేస్తున్న బోధన మరియు బోధనేతర సిబ్బందికి డిసెంబర్, 1997 నుండి జీతాలు చెల్లించని దానికి నిరసనగా.

Sri D. Rajagopal:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.2461,99,51,000/- for General Education, Sports, Arts and Culture by Rs.100/-

శ్రీమతి కె.సుగుణ, రిట్డైర్డ్ ఎస్.యు.టి., యం.సి.యం. పి.పాఠశాల, జంగారెడ్డి గూడెం, పశ్చిమగోదావరి జిల్లాగారి పెన్షన్ కాలము సెటిల్ చేయకుండా జాప్యం చేస్తున్నదానికి నిరశనగా.

Sri K. Ramulu:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.2461,99,51,000/- for General Education, Sports, Arts and Culture by Rs.100/-

For not merging Sree Ramanjaneya P.S. Staff in S.V.C.High school for the last three years.

Sri D.Rajagopal:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.2461,99,51,000/- for General Education, Sports, Arts and Culture by Rs.100/-

For not taking action on the promotion of Sri D.Veeraiah AS H.M., Andhra U.P.S. Baghlingampally as per D.S.E. Proceedings R.C. No.887/B 2-3/92, dated 31-8-97.

To reduce the allotment of Rs.2461,99,51,000/- for General Education, Sports, Arts and Culture by Rs.100/-

పోటీ పరీక్షలు వ్రాయడానికి రాష్ట్రప్రభుత్వోద్యోగులకు 5 సంవత్సరాల వయోపరిమితి మినహాయింపు యిస్తున్న విధంగా ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయముల సంస్థలోని సిబ్బందికి వయోపరిమితి యివ్వడానికి నిరాకరిస్తున్నందుకు నిరసనగా.

Sri N. Raghava Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.2461,99,51,000/- for General Education, Sports, Arts and Culture by Rs.100/-

ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయముల సంస్థలోని పాఠశాలల్లో, కళాశాలల్లో మంజూరై ఖాళీగా వున్న యు·డి·సి· పోస్టులను పదోన్నతుల ద్వారా భర్తీ చేయకుండా జాప్యం చేస్తున్న బోధనేతర సిబ్బందికి పదోన్నతి అకారణంగా నిరాకరిస్తున్న దానికి నిరసనగా·

Sri K. Ramulu:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.2461,99,51,000/- for General Education, Sports, Arts and Culture by Rs.100/-

రంగారెడ్డి జిల్లా గురుకుల్ ఎయిడెడ్ పాఠశాల ఘట్‌కేసర్ నందు ప్రధానోపాధ్యాయుని పోస్టు రిన్యూవల్ చేయనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.2461,99,51,000/- for General Education, Sports, Arts and Culture by Rs.100/-

ఆర్·జె·డి·స్కూల్ ఎడ్యుకేషన్· హైదరాబాద్‌గారు సెయింట్ థామస్ (ఎస్·పి·జి) బాలుర ఉన్నత పాఠశాల సికింద్రాబాద్ విషయంలో హైకోర్టు, పాఠశాల సంచాలకులు ఉత్తర్వులకు విరుద్ధంగా ఇద్దరు ఉపాధ్యాయులను (సి·జి·దేవ సహాయం, సి·డి· క్రిష్టోఫర్‌లను తిరిగి నియమిస్తూ ఉత్తర్వులిచ్చినందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.2461,99,51,000/- for General Education, Sports, Arts and Culture by Rs.100/-

రంగారెడ్డి జిల్లా గడ్డి అన్నారంలోని ఉమాశంకర్ ఎయిడెడ్ పాఠశాల యాజమాన్యము అక్రమంగా వార్షిక ఇంక్రిమెంటు చెల్లించనందుకు నిరసనగా· మరియు ఈ విషయము రంగారెడ్డి జిల్లా డి·ఇ·ఓ· చర్య తీసికోకుండా నిర్లక్ష్య వైఖరి వహిస్తున్నందుకు నిరసనగా·

Sri N. Narsimha Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.2461,99,51,000/- for General Education, Sports, Arts and Culture by Rs.100/-

నల్లగొండ పట్టణంలో ప్రభుత్వ పాఠశాలలకు పక్కాభవనముల నిర్మాణమునకు నిధులు నేటికి మంజూరీ చేయనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.2461,99,51,000/- for General Education, Sports, Arts and Culture by Rs.100/-

రాష్ట్రంలో స్పెషల్ టీచర్స్‌గా 398/- రూ ॥ నెల వేతనముపై పనిచేయుచున్న 912 మంది టీచర్స్‌కు టైం స్కేల్స్ అమలు చేయనందుకు నిరశనగా·

To reduce the allotment of Rs.2461,99,51,000/- for General Education, Sports, Arts and Culture by Rs.100/-

రాష్ట్రంలో స్పెషల్ టి·టి·సి· బ్యాచ్ విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి వారి రిజల్ట్స్ ప్రకటించకుండా ఆలస్యం జరగడం వలన 1998 డి·యస్·సి·లో పాల్గొనే అవకాశం కోల్పోవుచున్న దానికి నిరసనగా·

To reduce the allotment of Rs.2461,99,51,000/- for General Education, Sports, Arts and Culture by Rs.100/-

నల్గొండ పట్టణంలో మార్క్ బౌలి ప్రభుత్వ పాఠశాలకు ఉచితంగా భూమి ఇస్తామని దాతలు ముందుకు వచ్చినా దానిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు స్వీకరించుటకు కావలసిన చర్యలు తీసుకోనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.2461,99,51,000/- for General Education, Sports, Arts and Culture by Rs.100/-

నల్గొండ జిల్లాలో ఖాళీగా యున్న టీచర్ పోస్టులు నింపక విద్యార్థులకు విద్యావకాశాలు కోల్పోవుచున్న దానికి నిరసనగా·

To reduce the allotment of Rs.2461,99,51,000/- for General Education, Sports, Arts and Culture by Rs.100/-

రాష్ట్రంలో బి.ఇ.డి. చదువుతున్న విద్యార్థులకు 1998 డి.యస్.సి.లో అవకాశం కల్పించాలని కోరుతున్నా, వారికి అవకాశం కల్పించని దానికి నిరశనగా.

To reduce the allotment of Rs.2461,99,51,000/- for General Education, Sports, Arts and Culture by Rs.100/-

నల్గొండ జిల్లాకు రెగ్యులర్ డి.ఇ.వో.ను నియమించక పోవడం వలన ఇబ్బందులు జరుగుతున్న దానికి నిరసనగా.

To reduce the allotment of Rs.2461,99,51,000/- for General Education, Sports, Arts and Culture by Rs.100/-

నల్గొండ జిల్లా తిపుర్తి మండలం గొల్లగూడెం కాశివాల్లగూడెం, మల్లెపల్లనారిగూడెం, సర్వయ్యగూడెం, రాంనగర్, లక్ష్మీపురం, పావురాలగూడెం గ్రామాలలో పాఠశాల ప్రారంభించినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.2461,99,51,000/- for General Education, Sports, Arts and Culture by Rs.100/-

నల్గొండ జిల్లా కనగల్లు మండలంలో జంగమాయగూడెం, మంగనపల్లి, కట్టవారిగూడెం, లింగాలగూడెం, కనగల్లు హౌరస్తాలలో పాఠశాల ప్రారంభించనందుకు నిరశనగా.

To reduce the allotment of Rs.2461,99,51,000/- for General Education, Sports, Arts and Culture by Rs.100/-

నల్గొండ జిల్లా మండలం నెరడ యస్.కాలని, చామతోటబావి గ్రామాలలో పాఠశాల ప్రారంభించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.2461,99,51,000/- for General Education, Sports, Arts and Culture by Rs.100/-

నల్గొండ జిల్లా నార్కట్పల్లి మండలం వెలకుంట, నార్కట్పల్లి-2 గ్రామాలలో పాఠశాల ప్రారంభించనందుకు నిరసనగా..

To reduce the allotment of Rs.2461,99,51,000/- for General Education, Sports, Arts and Culture by Rs.100/-

నల్గొండ జిల్లా నల్గొండ మండలం కుతూరుగూడెం, చెన్నుగూడెం, మామిళ్ళగూడెం హైజంద్ కాలని, పాతూనిగూడెం, మ్యోడబాయి గూడెం, యస్టికాలనిలలో, పాఠశాల ప్రారంభించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.2461,99,51,000/- for General Education, Sports, Arts and Culture by Rs.100/-

రాష్ట్రంలో 10వ తరగతి పరీక్షా పత్రములు తప్పిపోయినవని ప్రకటించిన సమయం మార్చి విద్యార్థులకు ఇబ్బందులు కల్గచేస్తున్న దానికి నిరసనగా.

To reduce the allotment of Rs.2461,99,51,000/- for General Education, Sports, Arts and Culture by Rs.100/-

నల్గొండలో మంజూరీ అయిన ఉర్దూ మీడియం/రెసిడెన్షియల్ పాఠశాల 1997-98వ విద్య సంవత్సరములో ప్రారంభించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.2461,99,51,000/- for General Education, Sports, Arts and Culture by Rs.100/-

నల్గొండలో స్పోర్ట్స్ క్రీడాకారులకు కోచ్‌లను నియమించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.2461,99,51,000/- for General Education, Sports, Arts and Culture by Rs.100/-

నల్గొండలో స్పోర్ట్స్ స్టేడియంనకు అవసరమైన నిధులు మంజూరీ చేయునందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.2461,99,51,000/- for General Education, Sports, Arts and Culture by Rs.100/-

రాష్ట్రంలోని ఎయిడెడ్ పాఠశాల ఉపాధ్యాయులకు గత నాల్గుమాసముల నుండి వేతనములు లేక, వారి కుటుంబాలు అవస్థలుపడుతున్నా ప్రభుత్వం నేటికి గ్రాంటు విడుదల చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.2461,99,51,000/- for General Education, Sports, Arts and Culture by Rs.100/-

రాష్ట్రంలో జిల్లా పరిషత్ పరిధిలోని ఉన్నత పాఠశాలలో విద్యాకమిటీ కోరిక మేరకు ఉపాధ్యాయులను మంజూరీ చేయక విద్యార్థులకు నష్టం జరుపుతున్న ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరికి నిరసనగా.

Sri J. Ranga Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.2461,99,51,000/- for General Education, Sports, Arts and Culture by Rs.100/-

నల్గొండ జిల్లా మిర్యాలగూడెం అసెంబ్లీ నియోజకవర్గం కేంద్రంలో వున్న ఆంధ్రప్రదేశ్ గురుకులవిద్యాలయము (ఎస్.టి.బాలురు)లో బోధన మరియు బోధనేతర సిబ్బంది తగిన సంఖ్య నియమించనందువలన గిరిజన విద్యార్థులకు బోధనకుంటుపడుతున్నది. ఎన్ని విజ్ఞప్తులు చేసినప్పటికీ సిబ్బందిని నియమించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.2461,99,51,000/- for General Education, Sports, Arts and Culture by Rs.100/-

నల్గొండ జిల్లా మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని హాజూర్‌నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు అధనపు గదులకు నిధులు కేటాయించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.2461,99,51,000/- for General Education, Sports, Arts and Culture by Rs.100/-

నల్గొండజిల్లా మిర్యాలగూడ నియోజకవర్గం మిర్యాలగూడ పట్టణం కె.యన్.యం డిగ్రీ కళాశాలను ప్రభుత్వపరం (టేక్ ఓవర్) చేయమని కోరినా, అనుకూలంగా స్పందించనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.2461,99,51,000/- for General Education, Sports, Arts and Culture by Rs.100/-

నల్గొండజిల్లా, మిర్యాలగూడ నియోజకవర్గం, మిర్యాలగూడ పట్టణంలో కొత్తగా, మహిళా జూనియర్, మరియు డిగ్రీ కళాశాలకు ప్రభుత్వం కోరిన అన్ని నిబంధనలను పూర్తి చేసినా, నేటివరకు మంజూరీ చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.2461,99,51,000/- for General Education, Sports, Arts and Culture by Rs.100/-

నల్గొండజిల్లా మిర్యాలగూడ పట్టణంలో శిధిలావస్థలో ఉన్న గ్రంధాలయభవనానికి పునర్నిర్మాణంనకు చేయాలని కోరినప్పటికి ఇంతవరకు చేయనందుకు నిరశనగా.

To reduce the allotment of Rs.2461,99,51,000/- for General Education, Sports, Arts and Culture by Rs.100/-

నల్గొండ జిల్లా, మిర్యాలగూడ నియోజకవర్గం, మిర్యాలగూడ పట్టణ సమీపంలోని మూగ, చెవిటి ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని, వర్షానికి కురుస్తున్న గదులను రిపేర్ చేయమని, ప్రహారీగోడను నిర్మించమని, ఉపాధ్యాయుల సంఖ్యను పెంచమని ప్రభుత్వాన్ని కోరినా ఇంతవరకూ ఎలాంటి చర్యలు చేపట్టనందుకు నిరసనగా.

Sri S. Venkata Veeraiah:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.2461,99,51,000/- for General Education, Sports, Arts and Culture by Rs.100/-

ఖమ్మం జిల్లా కూసుమంచిమండలం నాయకన్‌గూడెం యు.పి.ఎస్.లో టీచర్ల కొరతను తీర్చువల్సి ఉండగా తీర్చనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.2461,99,51,000/- for General Education, Sports, Arts and Culture by Rs.100/-

ఖమ్మం జిల్లా నెలకొండపల్లి మండలం యు.పి.ఎస్ ముతాపురం స్కూల్‌నందు టీచర్ల కొరతను తీర్చవల్సి ఉన్నను తీర్చనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.2461,99,51,000/- for General Education, Sports, Arts and Culture by Rs.100/-

ఖమ్మం జిల్లా పిండిప్రోలు జూనియర్ కళాశాల భవనం నిర్మాణంకు నిధుల మంజూరీ చేయవల్సి ఉన్నను చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.2461,99,51,000/- for General Education, Sports, Arts and Culture by Rs.100/-

ఖమ్మం జిల్లా నెలకొండపల్లి జూనియర్ కళాశాల భవనాల నిర్మాణంకు నిధుల మంజూరీ చేస్తామని చెప్పి ఇంతవరకు నిధలు మంజూరు చేయనందుకు నిరశనగా.

To reduce the allotment of Rs.2461,99,51,000/- for General Education, Sports, Arts and Culture by Rs.100/-

ఖమ్మంలోని నిర్మాణం సంపూర్తిగా ఉండి నిధులు లేక ఉపయోగములోకి రాకుండ ఉన్న ఆడిటోరియంకు నిధులు మంజూరు చేస్తామని చెప్పి మంజూరు చేయనందుక నిరసనగా.

To reduce the allotment of Rs.2461,99,51,000/- for General Education, Sports, Arts and Culture by Rs.100/-

ఖమ్మం జిల్లా ఖానాపురంహవేలిలో నిర్మాణంలో ఉన్న స్టేడియంకు నిధుల మంజూరు చేయవల్సి ఉన్నను చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.2461,99,51,000/- for General Education, Sports, Arts and Culture by Rs.100/-

ఖమ్మంజిల్లా కుసుమంచికల్లు హైస్కూలు ఉన్నది. హెచ్.ఎమ్. పోస్టు ఉండవల్సి ఉండగా ఇంతవరకు పోస్టు మంజూరు చేయనందుకు నిరసనగా.

Sri K. Venkata Narsaiah:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.2461,99,51,000/- for General Education, Sports, Arts and Culture by Rs.100/-

ఖమ్మం జిల్లా మధిర డిగ్రీ కళాశాలలో గత కొన్ని సంవత్సరములుగ స్పెన్స్ సెక్షన్ మంజూరు చేయవల్సి ఉన్నను చేయుటకు హామీలు ఇచ్చి చేయనందుకు నిరసనగా.

Sri K. Ramulu:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.2461,99,51,000/- for General Education, Sports, Arts and Culture by Rs.100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రహింపటన్, నియోజక వర్గములో ఉపాధ్యాయుల కొరత తీర్చనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.2461,99,51,000/- for General Education, Sports, Arts and Culture by Rs.100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రహింపటన్ నియోజక వర్గములో మారుమూలన ఉన్న గ్రామాలకు మరియు గిరిజన తాండాల గిరిజనులకు పాఠశాలలు, ఉపాధ్యాయులను కేటాయించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.2461,99,51,000/- for General Education, Sports, Arts and Culture by Rs.100/-

రంగారెడ్డి జిల్లా మంచాల మండలము, ఆరుట్ల గ్రామ ఉన్నత పాఠశాలలో ఇంగ్లీషు తెలుగు పండిట్, గణితశాస్త్రము బోధించు ఉపాధ్యాయుల కొరత తీర్చనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.2461,99,51,000/- for General Education, Sports, Arts and Culture by Rs.100/-

రంగారెడ్డి జిల్లా యాచారమండల కేంద్ర ఉన్నత పాఠశాలలో, సామాన్యశాస్త్రము, ఇంగ్లీషు, పి·ఇ·టి·టీచర్ల కొరత తీర్చనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.2461,99,51,000/- for General Education, Sports, Arts and Culture by Rs.100/-

రంగారెడ్డి జిల్లా, మంచాల మండలము జాపాల గ్రామం ఉన్నత పాఠశాలలో సైన్స్ టీచర్, హిందీటీచర్ కొరతవలన విద్యార్థుల నష్టపోవుచున్నందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.2461,99,51,000/- for General Education, Sports, Arts and Culture by Rs.100/-

రాష్ట్రంలో ఉన్నత పాఠశాలలో పనిచేయుచున్న వృత్తి ఉపాధ్యాయులకోర్కెలు సమంజసమని ప్రభుత్వము జి·ఓ·జారీ చేసినా, ట్రిబ్యునల్ నిర్ధారించినా, ప్రభుత్వమె నిరాకరించి, వృత్తి ఉపాధ్యాయులను బలిపశువులను చేసినందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.2461,99,51,000/- for General Education, Sports, Arts and Culture by Rs.100/-

రాష్ట్రములో ఉన్నత పాఠశాలలో పనిచేయుచున్న వృత్తి ఉపాధ్యాయులను రెగ్యులరైజ్ చేయనందుకు నిరసనగా

Sri N. Rama Rao:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.2461,99,51,000/- for General Education, Sports, Arts and Culture by Rs.100/-

మంగళగిరి జూనియర్ కాలేజీలో వున్న సెక్షన్స్ 85వ సంవత్సరమునందు వున్నటు వంటి వాటిని గ్రాంటు యిన్ ఎయిడ్ యివ్వనందుకు నిరసనగా

Smt. P. Bharathi:- Sir, I beg to move:

reduce the allotment of Rs.2461,99,51,000/- for General Education, Sports, Arts and Culture by Rs.100/-

రూ·398/- లవేతనముపై కఠిక దారిద్ర్యాన్ని అనుభవిస్తున్న ఉపాధ్యాయుల సర్వీసులను ఇంతవరకు రెగ్యులరైజ్ చేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs.2461,99,51,000/- for General Education, Sports, Arts and Culture by Rs.100/-

ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయముల సంస్థలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులను వారి స్వంత జిల్లాల్లో బదిలీ చేయకుండా రాష్ట్రవ్యాప్తంగా బదిలీలు చేయడం వల్ల వారి పిల్లలు, కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న దానిని పరిష్కరించనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.2

Sri Ch. Raja Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.2461,99,51,000/- for General Education, Sports, Arts and Culture by Rs.100/-

జనగామ నియోజకవర్గములో జూనియర్ కళాశాలకు అదనపు గదులు నిర్మాణంకు డబ్బులు ఇస్తానని ఇవ్వనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.2461,99,51,000/- for General Education, Sports, Arts and Culture by Rs.100/-

జనగామ నియోజకవర్గములో గల హైస్కూల్ భవనములు కూలిపోతున్న రిపేర్ చేయనందుకు నిరశనగా - నిధిగొండ పెంబర్తి వెల్దుట్ల జనగామ టౌన్ తదితరములు·

Sri K. Subba Raju:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.2461,99,51,000/- for General Education, Sports, Arts and Culture by Rs.100/-

విజయవాడలో ఘంటసాల వెంకటేశ్వరరావు సంగీత కళాశాల శాశ్వత భవనాల కోసం చర్యలు చేపట్టనందుకు నిరశనగా·

To reduce the allotment of Rs.2461,99,51,000/- for General Education, Sports, Arts and Culture by Rs.100/-

విజయవాడ విద్యాధరపురం, సింగ్‌నగర్ ఏరియాలలో స్టేడియం నిర్వహణకు చర్యలు చేపట్టనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.2461,99,51,000/- for General Education, Sports, Arts and Culture by Rs.100/-

విజయవాడలో ఉర్దూ జూనియర్ కళాశాలను లేదా ఉర్దూ తరగతులను ప్రారంభించుటకు చర్యలు చేపట్టనందుకు నిరసనగా

Sri D. Chinamallaiah:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.2461,99,51,000/- for General Education, Sports, Arts and Culture by Rs.100/-

విద్యావిధానములో ప్రయివేటు వ్యక్తుల ప్రమేయం కల్పించనందుకు పేదలకు ఉన్నత విద్య అందుబాటులో లేకుండా పోతున్నందుకు నిరసనగా.

Sri P. Janardhan Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.126,64,81,000/- for Technical Education by Rs.100/-

For not establishing Technical Colleges in many parts of the State even though there is a demand.

To reduce the allotment of Rs.126,64,81,000/- for Technical Education by Rs.100/-

ఐ.టి.ఐ.లో విద్యార్థులకు కనీస సౌకర్యాలు కల్పించనందుకు నిరసనగా.

To reduce the allotment of ₨.126,64,81,000/- for Technical Education by ₨.100/-

ఐ.టి.ఐతో తగినంత మంది అధ్యాపక సిబ్బంది లేనందుకు నిరసనగా

Sri P. Ramaiah:- Sir, I beg to move:

To reduce the allotment of ₨.126,64,81,000/- for Technical Education by ₨.100/-

పాలిటెక్నిక్ విద్యార్థులకు ఈ విద్య సంవత్సరమునుండి ప్రభుత్వ ప్రయివేటు ఇంజనీరింగ్ కళాశాలల్లో 5/- సీట్లు రిజర్వు చేస్తున్నట్లు ప్రకటించి జి.ఓ.ను జారీ చేయటంలో జాప్యం చేస్తున్న దానికి నిరశనగా.

Sri D.Rajagopal:- Sir, I beg to move:

To reduce the allotment of ₨.126,64,81,000/- for Technical Education by ₨.100/-

రాష్ట్రంలోని ప్రయివేటు పాలిటెక్నిక్‌లలో ప్రభుత్వ పాలిటెక్నిక్‌లలో మాదిరిగా ఉన్న జీతాలు నిబంధనను లెక్చరర్, సిబ్బందికి యివ్వాలని అన్నాను అమలు జరపమని మేనేజ్‌మెంటుపై ఎటువంటి చర్య తీసికోనందుకు నిరశనగా.

Sri N. Narsimha Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of ₨.126,64,81,000/- for Technical Education by ₨.100/-

నల్గొండ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఖాళీగా లెక్చరర్ పోస్టులు నింపక విద్యార్థులకు విద్య నష్టపోవుచున్న దానికి నిరసనగా

To reduce the allotment of ₨.126,64,81,000/- for Technical Education by ₨.100/-

నల్గొండ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నూతన కోర్సులు ప్రవేశపెట్టనందుకు నిరసనగా

Sri J. Ranga Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.126,64,81,000/- for Technical Education by Rs.100/-

నల్గొండ జిల్లా మిర్యాలగూడ నియోజకవర్గం మిర్యాలగూడలో ప్రభుత్వ ఐ.టి.ఐ. పాలిటెక్నిక్‌లు లేవని, మంజూర్ చేయమని ప్రభుత్వాన్ని పదే పదే కోరినా మంజూర్ చేయనందుకు నిరసనగా

Sri K. Subba Raju:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.126,64,81,000/- for Technical Education by Rs.100/-

విజయవాడ పాతబస్తీలో ఐ.టి.ఐ.లేక పాలిటెక్నిక్ కళాశాలలను ఏర్పాటు చేయనందుకు చర్యలు తీసికోనందుకు నిరసనగా

Sri D. Chinna Mallaiah:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.126,64,81,000/- for Technical Education by Rs.100/-

కరీంనగర్ జిల్లాలో మెడికల్ లేదా డెంటల్ అగ్రికల్చర్ కాలెజీలు యివ్వనందుకు అదే విధంగా 1. కోహెడ్ 2. చిగురుమామిడి మండలాలలో జూనియర్ కాలేజీలు 3. హుస్నాబాద్‌లో మహిళా జూనియర్ కాలేజీలు మంజూర్ చేయనందుకు నిరసనగా

Sri K. Ramulu:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.126,64,81,000/- for Technical Education by Rs.100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రములో ఐ.టి.ఐ. కళాశాల ఏర్పాటు చేయనందుకు నిరశనగా.

Sri S.Venkata Veeraiah:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.126,64,81,000/- for Technical Education by Rs.100/-

ఖమ్మం జిల్లాలో తేకుల పల్లిలో టి.టి.సి.కి కరెంట్ బిల్లుల కోసం ప్రత్యేకమైన నిధులు లేక ఇబ్బంది పడుతున్నారు నిధులు మంజూరు చేయవల్సి ఉన్నను చేయనందుకు నిరశనగా.

Chairmen:- Cut motions moved:

ఛైర్మన్:- 304 కె.సి.కెనాల్‌కు ఆధునీకీకరణ సంబంధించి....

శ్రీ గాదె వెంకటరెడ్డి:- సర్. for the past three or four days we are expecting that the issue will come up for discussion. But somehow it is not taking place. ఈ రోజు వస్తుందని అనుకున్నాము. మరల పోస్టుపోన్ చేయడమెందుకు? డిమాండ్స్ డిస్కషన్ జరగాలి. దీనిని రేపు అయినా వేయండి. మాకు అభ్యంతరం లేదు. ఇది అయినా తీసుకోండి. అది అయినా తీసుకోండి; మాకు ఏమి అభ్యంతరం లేదు.

శ్రీ కె. సుబ్బరాజు:- అధ్యక్షా, డిమాండ్స్ తీసుకోండి.

శ్రీ గాదె వెంకట రెడ్డి:- రెండవ 304-కె.సి.కెనాల్‌కు సంబంధించినది. రవీందర్‌రెడ్డి, మా పార్టీ సభ్యులు ఢిల్లీ వెళ్లారు కాబట్టి రేపటికి పోస్టుపోన్ చేయండి.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, the opposition is talking about the Demands. We are only concerned with them. But we have to also remember that the officials from the entire Secretariat were coming here every day to assist the Minister and for them postponement of discussion is nothing but wasting of time. We should not do like this. So, I request you Sir, not to-allow any further wastage of time. Once the business is completed, the officials will go back to their regular work.

| | | |
|---|---|---|
| అభ్యర్థన నెం· VIII | .. | వాణిజ్య పన్నుల శాఖ నిర్వహణ |
| అభ్యర్థన నెం· XLVI | .. | సర్వేలు - గణాంకాలు |
| అభ్యర్థన నెం· V | .. | రెవిన్యూ మరియు జిల్లాపాలన |
| అభ్యర్థన నెం· VI | ... | స్టాంపులు, రిజిస్ట్రేషన్ |
| అభ్యర్థన నెం· XXVIII | .. | సహాయం, పునరావాసం |
| అభ్యర్థన నెం· XXIX | .. | ప్రకృతి వైపరీత్యాల కారణంగా సహాయం |
| అభ్యర్థన నెం· XXX | .. | దేవాదాయ, ధర్మాదాయ శాఖ నిర్వహణ |
| అభ్యర్థన నెం· VII | .. | అబ్కారీశాఖ నిర్వహణ |

(చర్చ కొనసాగింపు)

శ్రీ గాదె వెంకటరెడ్డి:- సర్ దీనిలో 9 డిమాండ్స్ హౌస్‌లో చర్చకు ఉన్నాయి· ఈ డిమాండ్సులో కమర్షియల్ టాక్సెస్ అడ్మినిస్ట్రేషన్‌కు సంబంధించి ముఖ్యమంత్రిగారి దగ్గర ఉంది· సర్వే అండ్ స్టాటిస్టిక్స్, రెవెన్యూ అండ్ డిస్ట్రిక్టు అడ్మినిస్ట్రేషన్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్, రిలీఫ్ అండ్ రిహాబిలిటేషన్, రిలీఫ్ ఆన్ అకౌంట్ ఆఫ్ న్యాచురల్ కెలామిటీస్‌లకు సంబంధించి రెవెన్యూ మనిస్టర్‌గారి దగ్గర వుంది· అడ్మనిస్ట్రేషన్ ఆఫ్ రిలీజయస్ ఎండోమెంట్సుకు సంబంధించి· ఎండోమెంట్సు మినిస్టర్‌గారి దగ్గర, ఎక్సైజ్ ఎడ్మినిస్ట్రేషన్‌కు సంబంధించి ఎక్సైజ్ మినిస్టర్‌గారి దగ్గర ఉంది· మెడికల్ అండ్ హెల్త్‌కు సంబంధించి ఈ రోజు లేదు·

Chairman:- No, it was included in the agenda.

Sri Gade Venkat Reddy:- Sir, we have reached an understanding, and according to the same, I prepared myself to speak on the five subjects. మరల మెడికల్ అంటే ఎలా? మేము ఇంతవరకే ప్రిపేర్ అయ్యాము· మెడికల్‌కు సంబంధించి ప్రిపేర్ కాలేదు·

ఛైర్మన్:- మీరు మాట్లాడగలరు· మాకు తెలుసు· మీరు మాట్లాడండి·

శ్రీ గాదె వెంకటరెడ్డి:- అధ్యక్షా, రెవెన్యూ అండ్ డిస్ట్రిక్టు అడ్మినిస్ట్రేషన్‌కు సంబంధించినంతవరకు రు·215,85,46,000/- రిలీఫ్ అండ్ రిహాబిలిటేషన్‌కు రు·25కోట్ల 35లక్షలు, ప్రొహిబిషన్‌కు సంబంధించి రు·80కోట్ల 22 లక్షల 2వేలు, కమర్షియల్ టాక్సు అడ్మినిస్ట్రేషన్‌కు సంబంధించినంత వరకు రు·141,37,15,00/-

అలాగే రిహాబిలిటేషన్‌కు రు.7కోట్ల 16వేలు, రిలీఫ్ ఆన్ అకౌంట్ ఆఫ్ న్యాచురల్ కెలామిటీస్‌కు రు.139 కోట్ల 81లక్షల 8వేలు, ఎండోమెంట్స్‌కు రు.9,28,78,000/-లు కేటాయించారు. ఈ విధంగా డిమాండ్స్‌ను 5 లేక 6 వందల కోట్ల రూపాయలకు సంబంధించిన పద్దు. డిస్ట్రిక్టు అడ్మినిస్ట్రేషన్ అంగాలలో, ప్రభుత్వ అంగాలలో ముఖ్యమైన అంగం రెవిన్యూ పరిపాలన. క్రింది స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు రెవెన్యూ డిపార్టుమెంటు లేకుండా ఉండదు. బ్రిటిష్ కాలం నుండి రెవెన్యూ అత్యంత ప్రాముఖ్యం సంతరించుకుంది. బ్రిటిష్ వారి కాలంలో రెవెన్యూ, పోలీస్, ట్రాన్స్‌పోర్టు, రైల్వేలు ఉండేవి. రాను రాను వెల్ఫేర్ స్టేట్ కావాలని డిమాండు వచ్చినప్పటి నుండి పన్నుల విధానము, వెల్ఫేర్ మెజర్స్‌కు ప్రాముఖ్యం పెరిగి, స్వాతంత్ర్యం వచ్చిన తరువాత నుండి దీని పరిధి పెరిగిపోయింది. మన డెమోక్రటిక్ సెటప్‌లో **we opted for socialism.** సోషలిజమ్, సెక్యులరిజమ్, డెమోక్రసీ కావాలని, సోషలిస్టిక్ మెజర్స్ ఇంప్లిమెంట్ చేయాలనే ఉద్దేశ్యంతో స్వాతంత్ర్యం వచ్చిన దగ్గర నుండి, రాజ్యాంగం అమలులోకి వచ్చిన దగ్గర నుండి కొన్ని మెజర్స్ తీసుకువచ్చాము. అవి ఏమిటంటే, ప్రభుత్వభూములలో అనుగుణంగా ఉన్న వాటిని పేద ప్రజానీకానికి పంచాలనే నిర్ణయం స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఆనాటి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. సెప్టెంబర్ 1వ తేదీన చంద్రబాబునాయుడుగారు అధికారానికి వచ్చిన తరువాత రెవెన్యూ డిపార్టుమెంటులో ఎస్సైన్‌మెంట్ కమిటీలలో ఒక జి.ఓ.ఇష్యూ చేశారు. ఎస్సైన్‌మెంట్ కమిటీ యొక్క పవర్స్ ఏమిటి? దీనిలో ఎన్ని లక్షల ఎకరాల భూమిని ఇప్పటివరకు పంచారు? పోరంబోకు భూములను పంచడమేనా లేక ఎస్సైన్‌మెంట్ కమిటీలకు స్పెసిఫిక్ ..నాగికేతో స్పెసిఫిక్ పవర్స్
1-1~కం ఇచ్చారా? ఎన్ని కమిటీలు మీట్ అయ్యాయి, ఎన్ని సమస్యలు పరిష్కారం చేశారు.
ఓ. శాసనసభ్యులలో 3/4 వంతు మందికి అసలు ఎస్సైన్‌మెంట్ కమిటీలు అంటే ఏమిటో వాటి పవర్స్ ఏమిటో తెలియని పరిస్థితి వుంది. గతంలో ఆర్.డి.ఓ. ఎస్సైన్‌మెంట్ కమిటీకి ఛైర్మన్‌గా వుంటే ఇప్పుడు శాసన సభ్యుడు ఛైర్మన్‌గా ఉన్నారు. అయితే శాసన సభ్యులు సాధించింది ఏమిటి? కేవలం కన్నీటి తడువుగా మాత్రమే వారిని చైర్మన్‌లుగా పెట్టారు తప్పితే జరిగిందేమీ లేదని మనవిచేస్తున్నాను. ఏగ్రికల్చర్‌కు సంబంధించి 1 లక్షా 12 వేల 605 ఎకరాల 35 సెంట్ల భూమిని పంచామన్నారు. అయితే నూటికి 90 పాళ్ళ ఈ భూముల పంపకం వ్యవహారం ఎస్సైన్‌మెంట్ కమిటీల ముందుకు రాలేదు. స్థానికంగా వున్న ఎం.ఆర్.ఓ.లు ఇష్టం వచ్చినట్లు పంచుతున్నారు. శాసనసభ్యులకు తెలియకుండా ఈ పంపిణీ విధానం కొనసాగుతున్నది. ఇది మంచి సంప్రదాయం కాదని మనవిచేస్తున్నాను. అందువల్ల మీద్వారా రెవెన్యూ మినిస్టరుగారికి మనవిచేసేది స్పెసిఫిక్ ఇన్‌స్ట్రక్షన్ ఇవ్వండి. రెండు నెలలకో, మూడు నెలలకో, నాలుగు నెలలకో ఒకసారి ఎస్సైన్‌మెంట్ కమిటీల మీటింగ్ జరిగేట్లు చూడండి. అప్పుడు మాత్రమే అర్హులైన వారికి పట్టాలు లభిస్తాయి. ఈరకంగా చేస్తే మీరు శాసన సభ్యులను గౌరవించిన వారు

అవుతారు. అంతేతప్ప ఎస్సైన్‌మెంట్ కమిటీలను కాగితాలమీదే ఏర్పాటుచేసి ఇదేదో ప్రోగ్రెసివ్ యాక్ట్ అంటే మాత్రం ధర్మంగా వుండదని మనవిచేస్తున్నాను. అదేవిధంగా హౌస్ సైట్స్ విషయం తీసుకొంటే హౌస్ సైట్స్ పొందేవారు అర్హులా కాదా అని ఆ లిస్టును ఎవరు వేరిఫై చేయాలి? భూముల పంపిణీ బాధ్యతను ఎం.ఆర్.ఓ. చేతిలోనో, ఆర్.డి.ఓ. చేతిలోనో పెట్టి అర్హులైన వారికి లభించకుండా మేము ఇన్ని ఎకరాల భూములను పంపిణీ చేశామని చెప్పడం మంచిదికాదు. హౌస్‌సైట్స్ పొందే వారి లిస్టులను కూడా తయారుచేయమని చెప్పండి. ఆ లిస్టులను అధికారులు వేరిఫై చేసి ఎస్సైన్‌మెంట్ కమిటీ ముందు పెట్టి థరోగా స్క్రూటినీ చేసి పంపిణీ చేస్తే న్యాయం జరుగుతుందే తప్ప లేకుంటే శాసనసభ్యులకు ఛైర్మన్ల పదవుల్ని ఇవ్వడం కేవలం కన్నీటి తుడుపుగామాత్రమే వుంటుందని చెప్పకతప్పదు. అదేవిధంగా హౌస్ సైట్స్ కొరకు 8,346 ఎకరాల 54 సెంట్ల భూమిని పంచామంటున్నారు. ఈ భూమిని 2,64,460 మందికి పంచామన్నారు. అదేవిధంగా 1–4–97 నుంచి ఇప్పటివరకూ 743 ఎకరాల 87 సెంట్ల భూమినె 28,773 మంది లబ్ధిదారులకు పంచామన్నారు. ఈ హౌస్ సైట్స్ ఎవరికి పంచబడ్డాయో శాసనసభ్యులకు తెలుసా అని అడుగుతున్నాను. మేము ప్రతిపక్షంలో ఉన్నాం, కాని అధికార పార్టీకి చెందిన శాసన సభ్యులకైనా ఎవరెవరికి ఇళ్ళ స్థలాల పట్టాలు ఇచ్చారో తెలుసా? అనర్హులకే పట్టాలు వస్తున్నాయని నేను అంటున్నారు. అందువల్ల మీరు ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చి హౌస్ సైట్స్‌ను కూడా ఎస్సైన్‌మెంట్ కమిటీ పరిధిలో పెట్టకపోతే ఈ సమస్య పరిష్కారం కాదు. వేటినైతే మనం ప్రోగ్రెసివ్ మెజర్స్ అనుకొంటున్నామో అలాంటి ప్రోగ్రెసివ్ మెజర్స్‌ను, సోషల్ వెల్ఫేర్ మెజర్స్‌ను శాసన సభ్యులకు తెలియకుండా చేయడం ధర్మంగా లేదని మనవిచేస్తున్నాను. ఎగ్రికల్చరల్ ల్యాండ్స్‌గానీ, హౌస్ సైట్స్ డిస్ట్రిబ్యూషన్ గానీ– వేటిని ఎస్సైన్‌మెంట్ కమిటీ పరిధిలోకి తీసుకువస్తే న్యాయం జరుగుతుందని మనవిచేస్తున్నాను. ఇకపోతే లబ్ధిదారులకు ఎం.ఆర్.ఓ. పొసెషన్ సర్టిఫికేట్లు ఇవ్వవలసివుంటుంది. అయితే ఒక్కొక్కరినుండి 4, 5 వందల రూపాయలు తీసుకొని తప్ప ఉచితంగా పొజెషన్ సర్టిఫికేట్ ఇచ్చే నాథుడే లేడు. అందువల్ల రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌లో ఎం.ఆర్.ఓ. మొదలుకొని పైవరకూ ఫుల్ ఆఫ్ కరప్షన్ అని చెప్పకతప్పదు. మామూళ్లు అలవాటైపోయాయి. అలసత్వం విపరీతంగా పెరిగిపోయింది, అడిగే నాథుడు లేడు, ఆఫీసులకు పోతే సమాధానం చెప్పేవాడు లేడు. ల్యాండ్ ఎక్విజిషన్ చేసుకొంటున్నారు. అయితే 1986లో స్వాధీనం చేసుకొన్న ల్యాండ్స్‌కు సంబంధించి కూడా కంపెన్సేషన్ ఇప్పటికీ సెటిల్‌కాకుండా, ఇప్పటివరకూ డబ్బు పే చేయకుండా వుండడానికి ఎవరు కారణం అని అడుగుతున్నాను. ఇలాంటి పద్ధతులను ఆఫీసర్లు ఎందుకు అవలంభిస్తున్నారు? ఇలాంటి పద్ధతులను అవలంభించే అధికారులపై చర్య తీసుకోవాలని కోరుతున్నాను. దీనికి మంత్రిగారు 'రెస్పాన్సిబుల్ అని అనడంలేదు, యాదవ్‌గారు ఎందుకో నవుతున్నారు. It is inefficiency on the part of the Department. దేవేందర్‌గౌడ్ గారు ఈనాడు మినిస్టర్‌గా వుండవచ్చు. రేపు మేము

కావచ్చు; ఇంకొకరు కావచ్చు. But we have to rectify the procedure that we are following, the method we are adopting. ఇలాంటి ప్రొసీజర్‌ను మీరు మారిస్తే తప్ప ప్రయోజనం లేదని మనవిచేస్తున్నాను. ఇక ఇంకో విషయం కూడా నేను మనవిచేయదలచుకొన్నాను. మీరు మండల్స్‌ను ఏర్పాటు చేశారు దీనిని పొలిటికలైజ్ చేశారు. ఉదాహరణకు రోడ్డు ప్రక్క వున్న ఒక ఊరు ఒక మండలంలో వుంటుంది. దాని ప్రక్కన వున్న ఊరు ఇంకొక మండలంలో వుంటోంది. అయితే దాని పొరుగున వుండే మరొక ఊరు మొదటి మండలంలో వుంటోంది. Sir, formation of Mandals should be aimed for the convenience of the public. రీఆర్గనైజేషన్ ఆఫ్ మండల్స్ చేయవలసిన అవసరం వుంది, ప్రజల ఇబ్బందుల్ని తొలగించవలసిన అవసరం వుంది. ఫ్యూచర్‌లో జనం తమకు అన్యాయం చేశారు అనే మాట రాకుండా పబ్లిక్ కన్వీనియన్స్‌కోసం మండల్స్‌ను రీఆర్గనైజ్ చేయవలసిన అవసరం వుంది. ఇప్పుడు పరిస్థితి ఎలా వుందంటే ఒక చోట రెండు రెవెన్యూ విలేజస్ ప్రక్కప్రక్కనే వుంటే అందులో ఒక విలేజ్ ఒక మండలంలో, మరొకటి మరొక మండలంలో వుంటోంది. అద్దంకి నియోజకవర్గం వుంది, అదేవిధంగా ప్రత్తిపాడు నియోజకవర్గం వుంది, అక్కడినుండి రత్తయ్యగారు గౌరవసభ్యుడిగా వున్నారు. నా పాత నియోజకవర్గంఅది. అక్కడ 4, 5 ఊర్లు వున్నాయి. మిట్టపాలెం వుంది, నాగభైరవపాలెం వుంది, అక్కడ ఒక బజారు ఒక రెవేన్యూ గ్రామ పరిధిలో వుంటే ఇంకో బజారు ఇంకొక రెవన్యూ గ్రామ పరిధిలో వుంటోంది. అలాగే పెద్దవారిపాలెం ఉంది, మాకు రెండుపంచాయతీలు వున్నాయి, అందులో ఒకటి యద్దనపూడి మండలంలో వుంటే మరొకటి పరుచూరు మండలంలో వుంది. అలాగే చితగుండిపాలెం, గొల్లెపాలెం మొదలైన గ్రామాల పరిస్థితి కూడా అట్లాగే వుంది. అందువల్ల మీరు మండలాల రీఆర్గనైజేషన్‌కుగాని, గ్రామాలు రిసెటిల్ చేయడానికి గాని ఒక రెవన్యూ కమిషన్‌నువేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను. ఇప్పటి మండలాల విషయం ఆలోచిస్తే కేవలం పొలిటికల్ కన్సిడరేషన్స్‌తోనే చేశారు తప్ప అడ్మినిస్ట్రేటివ్ కన్వీనియన్స్ కోసం చేసినట్లు లేదు. ఒక మండల హెడ్‌క్వార్టర్‌కు దగ్గరగా వుండే గ్రామాన్ని ఆ మండలంలోకాక 20 కిలోమీటర్ల దూరంలో వున్న మరొక మండలంలో కలిపారు. అలాంటప్పుడు ప్రజలకు ఏవిధంగా శౌకర్యం వుంటుందో మీరు ఆలోచించాలని కోరుతున్నాను.

ఇకపోతే ల్యాండ్ రిఫోమ్స్ అక్టును 1972వ సంవత్సరంలో ప్రప్రథమంగా తేవడం జరిగింది. పి.వి.నరసింహారావుగారు ముఖ్యమంత్రిగా వుండగా ఈ అక్టును తేవడం జరిగింది. అయితే ఎంత భూమిని మనం స్వాధీనం చేసుకొన్నామని అడుగుతున్నాను. మిగులు భూములన్నీ ఎవరెవరి పేర్లు పెట్టుకొన్నారో తెలియదు కాని భూస్వాముల చేతిలోనే వున్నాయి. కొత్తగా ఒక్క ఎకరం భూమి కూడా స్వాధీనం చేసుకొని పంచలేదని మనవిచేస్తున్నాను. పంచిన భూముల్ని కూడా ట్రిబ్యునల్ పేరుతో హరిజనులు, గిరిజనులు, బలహీన వర్గాల నుంచి తిరిగి తీసుకోవడం జరుగుతోంది. ఉదాహరణ చెప్పాలంటే

కుంకలమర్రు (కారం చేడు మండలం) గ్రామం వుంది. అక్కడ గత 15, 20 సంవత్సరాలుగా దళితులు, గిరిజనులు సాగుచేసుకొంటున్న పొలాలను ట్రిబ్యునల్ పేరుతో తిరిగి భూస్వాములు భూమిని స్వాధీనం చేసుకొనే పరిస్థితి వుంది. ఇది సోదర శాసన సభ్యుడు చెంచయ్యగారికి తెలుసు. ఇప్పుడు వారు అసెంబ్లీలో లేరు. అందువల్ల ఇలాంటి వ్యవహారాలు రాకుండా చూడాలి. రాష్ట్రం మొత్తంమీద ఇలాంటివి జరుగుతున్నాయి. పేద ప్రజానీకానికి డిస్ట్రిబ్యూట్ చేసిన భూముల్ని తిరిగి స్వాధీనం చేసుకొంటుంటే, వారికి ప్రభుత్వం అండదండలు లేకపోవడం ఎంతవరకు న్యాయమని అడుగుతున్నాను. మీరు బెనిఫిషరుతీస్ లెక్కలు చూపిస్తున్నారు. 1972 నుంచి 30-12-97 వరకూ 5 లక్షల 98 వేల ఎకరాల ప్లైదిలుకు భూమిని పంపిణీ చేశామన్నారు. అయితే ఈ పొలాలన్నీ ఎక్కడ వున్నాయని అడుగుతున్నాను. ఈ పొలాలన్నీ బినామీ పేర్లతో భూస్వాముల చేతులలోనే ఉన్నాయని మనవిచేస్తున్నాను. హైకోర్టు జడ్జిమెంట్స్‌వల్లగానే, సుప్రీంకోర్టు జడ్జిమెంట్ల వల్లగానే ఈ ల్యాండ్ రిఫామ్స్ ఆక్టును నీరుగార్చారని మనవిచేస్తున్నాను. ఈ ఆక్టు సక్రమంగా లేదు, ల్యాండ్ సీలింగ్ ఆక్టు క్రింద భూముల్ని తీసుకొని మీరు పేద ప్రజానీకానికి దఖలుపరచాలనుకొన్నారు. అయితే మీ ఉద్దేశం ఈ చట్టంవల్ల నెరవేరడంలేదు కాబట్టి ఆక్టును ఎమెండ్ చేయవలసిన అవసరం వుందని 1985లో సుప్రీంకోర్టు చెప్పినప్పటికి మా ప్రభుత్వంగాని, మీ ప్రభుత్వంగాని ఎమెండ్‌మెంట్‌ను తీసుకురాలేదు. అందువల్ల ల్యాండ్ రిఫామ్ ఆక్టు పేరిట పేద ప్రజానీకానికి ఏవిధంగా అన్యాయం జరిగింది మనవిచేస్తున్నాను. అందువల్లే ప్రజలు దీనిని క్వశ్చన్ చేస్తున్నారు. ఈ ఆక్టును మీరు ప్రోగ్రెసివ్ ఆక్టు అంటున్నారు. అలాంటప్పుడు ఎమెండ్‌మెంట్‌ను తీసుకు రావలసిన అవసరం ఉంది. ఇది న్యాయం చేసినట్లు కాదు. లాండు రిఫామ్స్‌కు సంబంధించి లక్షా

12.00 మ. 42 వేల 844-90 సెంట్లు లిటిగేషన్‌లో వున్నాయి. 1972 సంవత్సరంలో ఆక్టు వచ్చింది. ఈనాటికి 26 సంవత్సరాలు అయింది. కోర్టులో ఇంకా లిటిగేషన్‌లో వున్నాయి అంటే ఏమి చేస్తున్నది యీ ప్రభుత్వం. సీరియస్ మెజర్స్ తీసుకోవాలి. పేద ప్రజానీకానికి జరిగింది ఏమిటి? నేను ఎవరి మీదా ఆస్పర్షన్స్ చేయడం లేదు. It should be a Government which has conviction. ఏ ప్రభుత్వాలు అయినా, ప్రజానీకానికి సేవ చేయాలి; అట్టడుగు వర్గాలను బాగుచేయాలనే సిద్ధాంతం మీద మాటలు చెపుతున్నాను. కోర్టులో తప్పడు కేసులు ఉన్నాయనే మాట మీదృష్టికి తెస్తున్నాను. ఎందుకు ఆలస్యం అయింది? దీనికి కారణ భూతులు ఎవరు? లీగల్ ఎడ్వకేట్స్ ఎవరు? గవర్నమెంటు ఎడ్వకేట్సు కోర్టులకు హాజరయి కేసులను పరిష్కారం చేయుటకు తోడ్పడాలి. వాయిదాలు అడుగుతుంటారు. జూనియర్స్‌ను పంపుతారు. అవతల పార్టీ వాయిదాలు అడిగితే అంగీకరిస్తూవుంటారు స్టే ఆర్డర్స్ అట్లాగే వస్తాయి. ఈ వ్యవస్థ మారాలి. హౌసు స్థైట్సు విషయంలో గవర్నమెంటు కోర్టు వ్యవహారాలలో శ్రద్ధ తీసుకోవడంలేదు. ఒక విషయం జ్ఞాపకం చేస్తున్నాను. శ్రీ కడియం శ్రీహరిగారికి తెలుసు. 20 సంవత్సరాలుగా ఇళ్ల స్థలాలను ఇవ్వాలని ప్రయత్నం చేస్తుంటే, కోర్టులో

ఆ స్థలం విషయంలో హైకోర్టు మూడు సార్లు స్టే ఇవ్వడం, మూడు సార్లు వెకేట్ చేయడం జరిగింది. కాని ఇంతవరకు ఫైనల్, కాలేదు. పరిష్కారం కాలేదని చెపుతున్నాను. గవర్నమెంటు ప్లీడరుకు ముఖ్యమంత్రిగారికి మంత్రిగారికి, రిజిస్ట్రారుకు ఉత్తరం వ్రాశాము. కాబట్టి, స్టేలు తీసుకుని, చేయలేకపోతే ఇది ఏమి లాభం? ఈ విధమైన పరిసితి వుంది. యీ వ్యవస్థమారందే సమాజంలో పేద ప్రజానీకానికి, బలహీన వర్గాలకు మేలు చేసినవారం కాదనే మాట తమ దృష్టికి తెస్తున్నాను. రెవిన్యూ సదస్సులు అంటున్నారు. ప్రజల వద్దకు పాలన పేరుతో అప్లికేషన్స్ తీసుకున్నారు. ప్రజల వద్దకు పాలన సమయంలో ప్రజలకు కావలసిన పనులు లిస్టు అవుట్ చేశారు. రెవిన్యూ సదస్సులు అన్నారు. సదస్సుల్లో రేషన్ కార్డులు ఇస్తామన్నారు. వైట్ కార్డుని ఇస్తామన్నారు అంతకు ముందు కోటి 12 లక్షలు కార్డులున్నాయి ఇంకా ఎన్యుమరేషన్ చేశారా? ప్రజల వద్దకు పాలనలో ఎన్యుమరేట్ చేస్తామన్నారు. ఇంకా 14 లక్షల కార్డులు కావాలని లెక్కతేలింది ఎలిజిబిలిటి వారున్నారు. ఎందుకు కార్డులు యివ్వడం లేదు. ఎం.ఆర్.వొ. కలక్టరు, ఆర్.డి.వోలను ప్రజలు అడుగుతున్నారు. ఎలిజిబిలిటి పర్సన్స్ లిస్టులు యిచ్చారు. కొంతమందికి కార్డులు ఇచ్చారు. కొంతమందికి ఎందుకు ఇవ్వలేదు. రెండవది. మాకు పై నుంచి ఇన్‌స్ట్రక్షన్స్ లేవంటున్నారు. ప్రజలకు ఆశ కల్పించారు. రైతు సదస్సుల పేరుతో ప్రజలకు అనేక ఆశలు కల్పించి మీరు అమలు పరచలేదు. అందుకు ప్రజలు మీకు పార్లమెంట్ ఎన్నికలలో సరైన పాఠము నేర్పారు అని నేను మనవి చేస్తున్నాను. మీరు, చెప్పే మాటలకు చేసే పనులకు సంబంధం లేకుండా పోతున్నది. ఇది మీరు గ్రహించాలి. ఏ కార్యక్రమం అయితే చేస్తున్నారో ముఖ్యమంత్రిగారు గాని మంత్రిగారు గాని ఎవరు అయినా పబ్లిక్ మీటింగులో ప్రజలకు వాగ్దానం గాని సదస్సులో గాని ఏమి చెప్పారో ఆ మాటలను నిలబెట్టుకోవాలి. లేకుంటే క్రెడిబిలిటి పోతుంది. అందుకని నేను మనవి చేస్తున్నాను. ఆంధ్రరాష్ట్రంలో మీకు కొంతవరకు ప్రజలు లెసన్ నేర్పారు. దీనిని గుర్తు పెట్టుకోవాలని మనవి చేస్తున్నాను. ఇంకొకటి కూడా మనవిచేస్తున్నాను. లాండు గ్రాబింగు ఎక్కువ వున్నవి. హైదరాబాదులో ఎవరు అయినా 100; 200; 300; గజాల స్థలం కొంటె సేఫ్టి లేదు. కొంతమంది ప్రభుత్వ భూములను కూడా ఆక్రమిస్తున్నారు. కబ్జాచేసి వ్యవహరిస్తున్నారు. ఈ విధంగా ఎవరికి సేఫ్టీ లేదు. రాజధానిలో మాఫియా గ్యాంగులు డెవలప్ అవుతున్నాయి. ఇది అనువైనది కాదు హైదరాబాదు నగరంలో ఇది మంచిదికాదని అని మనవి చేస్తున్నాను. సొంత భూమి గానీ ప్రభుత్వ భూములు, ప్రైవేటు భూములుగాని వాటికి సేఫ్టీ లేదు. మాఫియా గ్యాంగులు డెవలప్ అవుతున్నాయి. మాఫియా గ్యాంగులపై ఉక్కు పాదం పెట్టి అణచకపోతే లాభం లేదు. మనకు టాస్కుఫోర్సు ఉంది. టాస్కుఫోర్సు వారు ఎన్ని కేసులను పెడుతున్నారు? ఎన్ని డిస్‌ప్యూట్‌లను సాల్వు చేశారు? ఎంతమంది రౌడీలను అరెస్టు చేశారని మనవి చేస్తున్నాను. కాబట్టి మీరు ఉక్కుపాదంలో యీ భూ ఆక్రమణ కార్యక్రమాన్ని అడుగుకొకపోతే యీ హైదరాబాదుకు యిదివరలో వున్న మంచి పేరు పోతుంది. ఈ విధనాన్ని ఎంకరేజ్ చేయకూడదని మనవి చేస్తున్నాను. ఇది ఒక కార్యక్రమంగా

చేయాలని రెవిన్యూ మంత్రిగారిని కోరుతున్నాను. ఇందులో పోలీసుకు, రెవిన్యూ డిపార్టుమెంటు రెండింటికి సంబంధం వుంది. చర్యలు తీసుకోక పోతే రక్షణ లేదు. దోపిడీలు ఎక్కువ అయ్యాయి. ఆక్రమాలు ఎక్కువ అయ్యాయి. భూ కబ్జాదారులు ఎక్కువయ్యారు. దీనికి సక్రమంగాచర్య తీసుకోకపోతే లాభం లేదు. లాండు గ్రాబింగు కోర్టులో ఎన్ని కేసులు పరిష్కారంచేశారు? లెక్కలు చూపించారు. పరిష్కారం చేయాలనే మాట మనవి చేస్తున్నాను. ఇంకొకటి వున్నది ఆర్.వో.ఆర్ వచ్చింది. దీనిలో రైతులకు పట్టాదారు పాసు బుక్కులను ఇవ్వాలి. వాటితోపాటు టైటిల్ డీడ్స్ కూడా ఇవ్వాలి. జెన్యుయన్‌గా రెవిన్యూ డిపార్టుమెంటువారు, అధికారులు ముందుగా పాసుబుక్కులు ఇచ్చారు. టైటిల్ డీడ్స్ ఇవ్వలేదు. దానిపట్ల బ్యాంకులో రైతులకు అప్పులు ఇవ్వలేదు. పాసుబుక్కులు చెల్లవు అన్నారు. ఎప్పుడు అయితే కోపరేటివ్ సొసైటీస్ అప్పులు ఇవ్వలేదో, అప్పుడు టైటిల్ బుక్కు ఇచ్చారు. ఆ పాసు బుక్కు కూడా నూటికి ఒక్కడికి అయినా డబ్బులు తీసుకోకుండా ఇస్తున్నారా? ఫిగర్సు ఉన్నాయి. 89 లక్షల 19 వేల పాసుబుక్కులను డిస్ట్రిబ్యూట్ చేశారు. అందులో ఇంకా 85 లక్షల 300 వాటికి టైటిల్ డీడ్స్ ఇవ్వలేదు. 83 లక్షలకు ఇంకాపాసు బుక్కులు ఇవ్వాల్సి వుంది. దీనికి పట్టుకొమ్మలు అయినవారు విలేజ్ ఎడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్స్. ఇది బ్రిటిష్‌వారు పెట్టిన సిస్టమ్. గ్రామాల్లో ఏ విషయం జరిగినా మరియు గ్రామాల విషయాలు, అక్కడి పరిపాలన విధానం నిర్వహించడానికి, ప్రభుత్వానికి, ప్రజలకు లింకుగా వుండేవారు వీరు. గ్రామ పట్వారికి 10 రూపాయలు జీతం వుండేది. మా నాన్నగారు మునసబ్ పని చేశారు. నేను కూడా అడంగల్ వ్రాశాను. ఈ వ్యవస్థను ది. 6-1-84లో కీ.శే ఎన్.టి.రామారావు గారు ముఖ్యమంత్రిగా వుండగా తీసివేశారు. జ్ఞాపకం చేస్తున్నాను. ది 11-9-80 మనకు 37,620 ఉద్యోగులు వుంటే, వారిని తీసివేస్తే, వారు సుప్రీంకోర్టు వరకు పోయారు. సుప్రీంకోర్టు వారిని పునఃరుద్ధరణ చేయండని ఉత్తర్వు చేశారు. కాని, ది. 11-9-85న ~~4,800 పోస్టులను~~ శాంక్షన్ చేశారు. 19,270 పోస్టులో 4,800 పోస్టులు ఎక్కడ

12.10 సరిపోతాయని నేను మనవి చేస్తున్నాను. తరువాత మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన
మ. తరువాత, 1990లో 20 వేల పోస్టులు శాంక్షన్ చేశామని మనవి చేస్తున్నాను 19,275 పోస్టులు రిలీజ్ చేశాము. పోర్డ్గా పని చేసే వారికి, 14,802 మందికి సుప్రీంకోర్టు డెసిషన్‌ని బట్టి విలేజ్ ఆఫీసర్స్‌గా ఓల్డ్ పీపుల్‌కి ఇచ్చాము. కానీ ఒక విషయం. 4,237 పోస్టులు డైరెక్టుగా రిక్రూట్ చెయ్యమని నోటిఫికేషన్ ఇస్తే, దానిని ఎ.పి. ట్రిబ్యునల్ స్టే 1992 లో స్టే వచ్చింది. 2125/92లో వస్తే ఇంతవరకూ దానికి గతి లేదు. విలేజ్ ఆఫీసర్స్‌కు సంబంధించి గవర్నమెంట్ ఏం చేస్తోంది? 16-4-90న స్టే చేస్తే ఏం చర్య తీసుకున్నారు? పెండింగ్ ఉంది కోర్టులో అంటున్నారు. ఈ ఇల్లీగల్ వ్యవస్థను సమూలంగా నాశనం చేసే అవసరం ఉంది. విలేజ్ ఆఫీసర్స్‌కి సంబంధించి ట్రాన్స్‌ఫర్స్ చెయ్యాలని ఉంది. విలేజ్ ఆఫీసర్ లేకపోతే ఎవరి పొలం ఏది అనేది సర్టిఫికేట్ ఉండదు. బ్యాంకులకు అప్పు కోసం పోవాలన్నా, సర్టిఫికేట్‌ను ఇచ్చే నాథుడు లేడు. గౌరవప్రదమైన సిస్టమ్. ట్రాన్స్‌ఫర్స్

చేస్తే వేసుకోండి. జి.వో వచ్చిన తరువాత చెయ్యలేదనుకోండి. ట్రాన్స్‌ఫర్ వేస్తే, ఈ ఊరి నుంచి ఆ ఊరికి పోయే లోపల రికార్డు క్రొత్తవారికి తెలియదు. క్రొత్త వారు ఇవ్వరు. ఈ వ్యవస్థను తక్కువ చెయ్యకండి. ఇక విలేజ్ సర్వెంట్స్ ఉన్నారు. 50,289 పోస్టులు ఉంటే ఎక్కువ భాగం దళితులు ఉన్నారు. గిరిజనులు ఉన్నారు. 1102 మంది గిరిజనులు ఉన్నారు. బి.సిలు 19,600, అదర్ కమ్యూనిటీస్ 4,600, ఎస్.సిలు 24,945. వీరంతా ఉదయం నుంచి సాయంత్రం వరకు విలేజెస్‌లో పని చేసేవారు. విలేజ్ సర్వెంట్స్ అంటే కొంచెం దయాదాక్షిణ్యాలు ఉండాలి. సర్వీస్ చేసేవారు వాళ్ళు. ఎవరయినా చనిపోతే శవానికి కాపలా ఉండాలి. తగాదా అయితే పోలీస్ స్టేషన్‌కో లేదా ఎం.ఆర్.వొకో కంప్లయింట్ ఇచ్చే అవసరం ఉంది. గవర్నమెంట్‌ని రిక్వెస్టు చేస్తున్నాను. మానవత్వంతో ఆలోచించి, వారి సాలరీస్‌ను ఇంక్రీజ్ చెయ్యాలి. వారి సర్వీసులు రెగ్యులరైజ్ కావాలి. గ్రాట్యుటీ ఇస్తే బాగుంటుంది. పార్ట్‌టైం పోస్టులని అంటున్నారు. అట్లా కాకుండా పర్మనెంట్ చేసి, గ్రాట్యుటీ, పెన్షన్ రూపంగా సహాయం చెయ్యాలి. 60 సంవత్సరాలకు రిటైర్‌మెంట్ అంటున్నారు. వారి విషయం చూడాలి. ఇనాం అబాలిషన్ యాక్టు ఉంది. యాక్టుని 1975లో అమెండ్ చేశారు. ఇప్పటికి కూడా దీని మీద పరిష్కారం కాలేదు. చాలా సమస్యలు ఉన్నాయి. కోర్టులో పెండింగ్ ఉన్నవి ఉన్నాయి. వాటిని పరిష్కారం చెయ్యవలసిన అవసరం ఉంది. ఎస్టేట్ ఎబాలిషన్ కన్వర్షన్ ఇన్‌టు రైత్వారీ యాక్టు, 1948లో పాస్ ఐనది 1968లో ఒరిస్సాకు, మనకు బార్డర్ కేసులు సుప్రీంకోర్టుకు వెడితే, అక్కడ పెండింగ్ అయిందంటే ఇంకేమనుకోవాలి? ఆలోచించవలసిన అవసరం ఉంది. అబాలిషన్ ఆఫ్ జాగిర్దార్, తెలంగాణా యాక్టు ఉంది. ఫ్రీడం ఫైటర్స్‌కి పెన్షన్ ఇచ్చారు. రు.500 నుంచి రు.1000కి పెంచారు. సంతోషం. వారికి ఇవ్వవలసిన అవసరం ఉంది. వారు దానికి అర్హులు. చాలా మందిమి ఫ్రీడం స్ట్రగుల్‌లో పాల్గొన్న వారం ఉన్నాము. అందువల్ల ఫ్రీడం ఫైటర్స్‌ను కన్సిడర్ చేసి, వారి పెన్షన్‌ను గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఇచ్చే దానితో సమానంగా చెయ్యండి.

ల్యాండ్ రెవెన్యూ ఉంది. ఎందుకు పెట్టారు మొదట? ఫలానా భూమికి ఇంత శిస్తు అని ఉండేది. ఫలానా వెంకటరెడ్డికి ఆ సర్వే నెంబరులో ఒక ఎకరం భూమి ఉంటే దానికి శిస్తు కట్టేది ఇంత అని ఉండేది. కోర్టుకి పోయినా అది ఒక ఆధారంగా ఉంటుంది. రికార్డ్ ఆఫ్ రైట్. వెల్‌ఫేర్ మెజర్స్, ఓట్ల పేరుతో ల్యాండ్ రెవెన్యూను రద్దు చేశారు. ఆ రకంగా చేసింది కొంత మేమూ, కొంత మీ ప్రభుత్వం కూడా. నా పర్సనల్ ఒపీనియన్ ప్రకారం ల్యాండ్ రెవెన్యూ ఉండాలి. ఎకరానికి రూపాయి కానీ, పావలా కానీ, బేడ కానీ పది పైసలు కానీ పెట్టండి. వసూలు చెయ్యండి. రికార్డ్ ఆఫ్ రైట్ ఉంటుంది. పేదలకు తగ్గించండి. భాగ్యవంతులకు ఎక్కువ పెట్టండి. స్లాబ్ సిస్టమ్ పెట్టండి. ల్యాండ్ రెవెన్యూ పద్ధతి రద్దు చెయ్యడం మంచిది కాదు.

వాటర్ ట్యాక్స్ 1989లో పెంచడం జరిగింది. రైతాంగం అభిప్రాయానికి వ్యతిరేకంగా వనరులు సేకరించాలని చెప్పి, అన్ని రకాలుగా 1996లో వాటర్ రేట్స్ పెంచారు. రు.50, రు. 60గా ఉండేది రు.200 నుండి రు.240 వరకూ చేశారు. మా పార్టీ తరఫున నిరసన వ్యక్తం చేస్తున్నాము. ఆందోళన వచ్చింది. దానికి వ్యతిరేకంగా కాల్వారిలో కాల్పులు

జరిగాయి. రైతులమీద అన్ని రకాల పన్నులు వేసి, ఇబ్బంది పెడుతున్నారు. కష్టపెడుతున్నారు. స్లాబ్ రేటు పెంచారు. ల్యాండ్ రెవెన్యూ పెంచారు. ఎలక్ట్రిసిటీ ఛార్జెస్ పెంచారు. ఇక పెంచనిది ఏమిటో చెప్పండి. తగ్గించాలి. వాటర్ యూజర్స్ అసోసియేషన్స్‌కి డబ్బు ఇస్తున్నారు. డ్రౌట్ వచ్చింది. డ్రౌట్ వస్తే డబ్బు కలెక్ట్ చేసేది లేదు. అటువంటప్పుడు వాటర్ అసోసియేషన్స్‌కి డబ్బు ఇవ్వరా? అట్లా కాకుండా ఫిక్స్‌డ్‌గా రు.200 కోట్లో రు.300 కోట్లో కేటాయించి, శిస్తు వసూలు చేసినా, చెయ్యకపోయినా డబ్బు ఇవ్వాలి. ఏ ఉద్దేశంతో ఈ అసోసియేషన్స్ పెట్టారో, దానికి వ్యతిరేకంగా మిడిల్‌మెన్ ఉన్నారు. వారిని తొలగించాలి. వాటర్ యూజర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సబ్ కాంట్రాక్ట్‌కు ఇస్తున్నారు. నేను ఎలిగేషన్ చెయ్యడం కాదు. దళారీ విధానం ఉంది. దీనిని తొలగించాలి.

రెవెన్యూ అడ్మినిస్ట్రేషన్‌కు సంబంధించి ఇంకా రీ ఆర్గనైజ్ చేసే అవసరం ఉంది. దళారీ విధానం వచ్చే అవకాశం ఉంది. చెక్ చెయ్యాలి. అందువల్ల రీఫార్మ్ చెయ్యవలసిన అవసరం ఉంది. కమిషన్ ఫర్ రీ ఆర్గనైజేషన్ ఆఫ్ మండల్స్, విలేజెస్ చెయ్యాలి. ఎనామలీస్ ఉన్న చోట అడ్మినిస్ట్రేషన్‌కు సంబంధించి 1987–88లో కమిషన్ వేశారు. కానీ అది ఫంక్షన్ కావడం లేదు. రీ ఆర్గనైజేషన్ ఆఫ్ మండల్స్, తాలూక్స్ లేదా రెవెన్యూ డివిజన్స్ చెయ్యాలి. జిల్లాలు కావాలనే కోరిక ఉంది. కనుక ఎంటైర్ అడ్మినిస్ట్రేటివ్ సెటప్‌ను రీ ఆర్గనైజ్ చెయ్యాలి.

డ్రౌట్ కంటింజెన్సీ యాక్షన్ ప్లాన్ నేచురల్ కెలామిటీస్‌కు సంబంధించి పెద్ద నోట్ ఇచ్చారు. కెలామిటీస్ రిలీఫ్ ఫండ్ క్రింద రు.137 కోట్ల 73 వేలు వస్తుంది. స్టేట్ షేర్ 25 శాతం ఉంది. మిగతాది గవర్నమెంట్ ఆఫ్ ఇండియాది ఉంది. 10వ ఫైనాన్స్ కమిషన్‌లో క్రొత్తగా నేషనల్ ఫండ్ ఫర్ కెలామిటీ అని పెట్టారు. దానిలో కూడా మన షేర్ ఉంది. 1935 కి.మీ కోస్టల్ లైన్ ఉంది. ప్రతి సంవత్సరం ఏదో ఒక చోట తుఫాను వస్తోంది. వరదలు వస్తున్నాయి. హెవీ రైన్స్ పడుతున్నాయి. టైమ్లీ రైన్స్ లేవు. వరదలు ఒక వైపు, అనావృష్టి ఒక వైపు ఉంది. ప్రభుత్వం ఒక ప్లాన్ తయారు చేసింది రు.831 కోట్లతో డ్రౌట్ కంటింజెన్సీ యాక్షన్ ప్లాన్ చేసి, గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు ఇస్తే, వారు రిలీజ్ చేసింది రు.42 కోట్లు సెప్టెంబరు, నవంబర్, డిసెంబర్, 1997లో 8 జిల్లాలలో ఎఫెక్ట్ అయితే రు.245 కోట్లు క్రాప్‌కు నష్టం అయితే, ప్రపోజల్స్ సబ్మిట్ చేసింది రు.168 కోట్లు అయితే, ఇచ్చింది రు.42 కోట్లు ఆలోచించండి. ఇచ్చింది చాలా మీగర్ ఎమౌంట్. యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం కేంద్రంలో ఉందనీ, తెలుగుదేశం పార్టీకి చెందిన మంత్రులు ఉన్నారని కోట్ల కొలదీ డబ్బు తెచ్చుకోగలమని అన్నారు. దానికి ఇదే నిదర్శనం. మీరు అడిగిన డబ్బు ఎంత, వారు ఇచ్చింది ఎంత అనేది ఆలోచించండి. డ్రౌట్ కెలామిటీస్ విషయంలో తగిన న్యాయం జరగడం లేదని భావిస్తున్నాము మాకు గత సంవత్సరం ఫ్లడ్స్ వచ్చాయి. కలెక్టర్‌గారు తగ్గించి, తగ్గించి రు.8 కోట్లకు పంపితే మాకు రిలీజ్ చేసింది రు.1 కోటి మాత్రమే దాంతో ఫ్లడ్ వర్క్స్ బాగుచేసుకోవాలంటే ఏం న్యాయం? జిల్లాప్రజాపరిషత్తులో రు.1 కోటి డిమాండ్ చేస్తే, ఆయన రు.50 లక్షలు చేసి, నావద్ద డబ్బు లేదు అంటారు. రిలీఫ్‌కు డబ్బు ఇవ్వవలసిన అవసరం ఉంది.

రిలీఫ్ జరగలేదు. రీహాబిలిటేషన్ జరగలేదు. గవర్నమెంట్ నుంచి రిలీజ్ చేయ్యలేదు. రు.2 కోట్లో రు.3 కోట్లో చెయ్యాలి. ఇది బాగాలేదని మనవి చేస్తున్నాను. నేచురల్ కెలామిటీస్‌లో వచ్చే డబ్బు విషయంలో వైట్ పేపర్ మొదటి నుంచీ మేము అడుగుతున్నాము. ఈ ప్రభుత్వం అధికారానికి వచ్చిన తరువాత ఏ సంవత్సరం వరదలు వచ్చాయి. డ్రౌట్ వచ్చింది, ఎంత డబ్బు వచ్చింది, ఏ జిల్లాకు ఎంత ఇచ్చారు, ఎంత ఖర్చు చేశారు అనే వైట్ పేపర్ పెట్టవలసిన అవసరం ఉంది. హాట్ సమ్మర్ వచ్చింది. ప్రతి సంవత్సరానికి మంచి నీటి కొరత వస్తోంది. హైదరాబాద్ పట్టణంలోను, జిల్లా మొత్తం మీద, గ్రామాలలో కూడా నీటి కరువు ఉంది. ఏ విధంగా పరిష్కారం చేస్తారో, అసెంబ్లీ అయ్యేలోగా చెప్పాలి. ఏ జిల్లాకు ఎంత డబ్బు కేటాయించారో, ఈ సమస్య ఏ రకంగా పరిష్కారం చేస్తారో చెప్పవలసిన అవసరం ఉంది:

12·20 మ· రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ గురించి – దీనిలో ఇప్పటికే దాదాపు తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత రు·250 కోట్ల వరకూ రిజిస్ట్రేషన్ ఛార్జెస్ పెంచారు. ఇప్పుడు కూడా అదే ఆలోచిస్తున్నారు మరో 15 శాతం పెంచాలనో ఏదో చేయాలనో అన్న మాట. కంప్యూటరైజేషన్ చేశామని బ్రహ్మాండంగా చెబుతున్నారు. స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ సత్యనారాయణ గారు ఉన్నారు. మైక్రో సాఫ్ట్ వేర్‌కు సంబంధించి నేను టి·వి లో చూశాను. అమెరికాలో ఉన్న సాఫ్ట్ వేర్ వారికి వారికి ఏవో డిఫరెన్సెస్ రావడం వల్ల కాస్ట్ ఆఫ్ ది ప్రాజెక్ట్ ఈజీ వెల్ లెస్ హాయర్ అని, ఇక్కడున్న కొంత మందికి ఎంప్లాయ్‌మెంట్ దొరుకుతుందని, ఏదో ఉద్దేశ్యంతో ఇక్కడ మైక్రో సాఫ్ట్ వారికి స్థలం ఇస్తున్నాం. బిల్‌గేట్స్ వారికి గవర్నమెంటాఫ్ ఇండియా వారికి డిస్‌ప్యూట్స్ వచ్చినట్లు ప్రెస్‌లో చూశాము. అది కూడా ఒకసారి ఆలోచించండి. అంతకంటే సలహా చెప్పేదేమీ లేదు. You also think over the matter. We are not disputing. We do not want to make it an issue. Let us think why this is happening. What are the details of remuneration and everything. అది కూడా మీరు చెప్పాలి.

కమర్షియల్ డిపార్టుమెంటు గురించి చెప్పాలి. మీరు అధికారంలోకి వచ్చిన వెంటనే మొట్టమొదటిగా 1-1-95 నాడు సర్‌ఛార్జ్ 20 శాతం ఇంక్రీజ్ చేశారు. అంటే దాదాపు రు·185 కోట్లకు ఆనాడు సర్‌ఛార్జ్ విధించారు. రేషనలైజేషన్ పేరుతో వ్యాట్ ఇన్‌సిస్ట్ చేశారు. ఇంక్రీజ్ చేశారు. ఇంకొకటి కూడా మనవి చేస్తున్నాను. కాగ్ రిపోర్టులో ఉంది. అప్ టు మార్చి 1990-97 రు·765 కోట్లు లిటిగేషన్ అవన్నీ పోగా రు·615 కోట్లు ఇండస్ట్రియలిస్టులు కట్టాలి వ్యాపారస్థులు కట్టవలసి ఉంది. ఈ ప్రభుత్వం అలసత్వం చూపిస్తున్నారు. చర్య తీసుకోండి. కట్టమని చెప్పండి.

రెలిజియస్ అండ్ ఎండోమెంట్స్ డిపార్టుమెంటు గురించి ఒక మాట చెప్పాలి. అపాయింట్‌మెంట్ ఆఫ్ ట్రస్ట్‌బోర్డు 3 సంవత్సరాలుండేది. మా గవర్నమెంట్ వచ్చి రెండు సంవత్సరాలు చేసింది. మీరు వచ్చి 1 సంవత్సరం చేశారు. It is not question of change of Government here. The term should be minimum. It is the will of any Government that is in power to appoint their

own trustees. ఏదయినా న్యాయం జరగాలి. పద్ధతి ఉండాలి. టర్మ్ షుడ్ బి మినిమమ్ 3 ఇయర్స్ అని పెట్టుకోండి. ఎవరినయినా వేసుకోండి. అపోజిషన్ పార్టీలో ఉన్నప్పుడు It is the sweet will of any Government in power to appoint their own trustees. అన్నమాట డిస్ప్యూట్ చేసేది కాదు. ప్రాపర్ మేనేజ్‌మెంట్, రూల్స్ రెగ్యులేషన్స్ చేయండి. దీనిలో కామన్ గుడ్ ఫండ్ క్రింద చాలా టెంపుల్స్ ఉన్నాయి. హరిజన వాడలలో రామాలయాలు కట్టడానికి రు.25వేలు ఫిక్స్ చేశారు. కాని సరిపోవు. దానిని రు.50 వేలకు పెంచండి. టి.టి.డి. బోర్డు ఉంది. 1994-95, 1993-94లో శాంక్షన్ చేసిన కల్యాణ మంటపాలకు ప్రిఫరెన్స్ ఇచ్చి ఎక్కడైతే కాన్స్టిట్యుయన్సీలలో మండల్ హెడ్ క్వార్టర్సులో కట్టాలని ఉందో దానిని ఇర్రెస్పెక్టివ్ ఆఫ్ ఆల్ పొలిటికల్ పార్టీస్, కాంగ్రెస్ వారా, తెలుగుదేశం వారా అన్నది కాకుండా దానిని కన్సిడరేషన్‌లోకి తీసుకోమని మంత్రి గారికి రిక్వెస్టు చేస్తున్నాను. టి.టి.డి ఛైర్మన్ బ్రాడ్‌మైండ్‌లో ఉన్నారు. కట్టాలనే ఆలోచన ఉంది కాబట్టి ప్రభుత్వానికి సజెషన్ ఇస్తున్నాను. 15 శాతం కంట్రిబ్యూషన్ ఏదయితే ఇంక్రీజ్ చేశారో ఓన్లీ ఫర్ ది వెల్‌ఫేర్ ఆఫ్ ద్యూటీ ఎంప్లాయీస్ అనే మాట మీకు మనవి చేస్తున్నాను. ఈ డిపార్టుమెంట్‌లో చాలా వేకెన్సీలు ఉన్నాయి. రెగ్యులరైజ్ కావలసిన వారు చాలా మంది ఉన్నారు. వారందరినీ కూడా బ్రాడ్‌మైండ్‌తో రెగ్యులరైజ్ చేయండి. ట్రస్టు బోర్డుని అపాయింట్ చేసుకోండి. ఉద్యోగాలు కొత్తగా క్రియేట్ చేసో, రూల్స్ రెగ్యులేషన్స్ ఫ్రేమ్ చేసో ఫిలప్ చేయండి.

కుంట పోరంబోకులు, వాగు పోరంబోకులు, చెరువు పోరంబోకులు ఉన్నాయి. దీని మీద బ్యాన్ ఉంది. ఇవ్వడానికి వీలు లేదనే మాట చెబుతున్నారు. బ్యాన్ ఉందని చెప్పి కుంట, చెరువు, వాగు ఏది ఉన్నా కొన్ని సంవత్సరాల నుంచి దళితులు, బలహీన వర్గాల వారు సాగు చేస్తున్నవారున్నారు. నేను వారందరికీ పట్టాలు ఇవ్వమని చెప్పడం లేదు. ఎంక్వయిరీ చేయించండి. ఎక్కడైతే 20, 30 సంవత్సరాల నుంచి బలహీన వర్గాల వారు, దళితులు కుంటలు, చెరువులు, వాగులు సాగు చేసుకుంటున్నారో వారికి పట్టాలివ్వమని కోరుతున్నాను. చెరువులు, వాగులు ఉన్న చోట పట్టాలు ఇవ్వమని కాదు. చెరువులు లేని చోట పట్టాలిచ్చి వారికి సహాయం చేయమని కోరుతున్నాను. దేవేందర్ గౌడ్ గారు సిన్సియర్‌గా రెవన్యూ అడ్మినిస్ట్రేషన్ ప్యూరిఫై చేస్తున్నారు. ఇంటరెస్టు తీసుకుని క్యాబినెట్‌లో చర్చించి ఈ రెవిన్యూ డిపార్టుమెంటును ప్రక్షాళన చేయాలి. అవినీతికి ఆలవాలమైన పోలీసు, కమర్షియల్ టాక్స్ డిపార్టుమెంటులను వదిలిపెడితే ముఖ్యమైన డిపార్టుమెంట్ రెవిన్యూ డిపార్టుమెంట్. దీనిని ప్రక్షాళన చేయవలసిన అవసరం ఉంది. ప్రజలకు అనుగుణంగా దీనిని రీ ఆర్గనైజ్ చేయాలి. ఇంకో విషయం చెప్పి ముగిస్తాను.

ఇంతకు ముందు కాంట్రవర్సీ వచ్చింది. ఆర్.వెంకటరెడ్డి గారు జీరో అవర్‌లో పిటీషన్ హ్యాండోవర్ చేయాలనుకున్నారు. సర్వే నెం.291లో 4.30 ఎకరాలు దానిని గూర్చి రెవిన్యూ మినిస్టర్ గారికి పిటిషన్ పంపిస్తున్నాను. ఇందులో రెండు ఉన్నాయి. 33

33 ఎకరాల గవర్నమెంట్ ల్యాండ కూడా ఉంది.. దీనికి ఎంక్వయిరీ చేసి సరయిన న్యాయం చేయాలని రెవిన్యూ మినిస్టర్ గారిని కోరుతున్నాను. ఆ పేపర్లు వారికి తమ ద్వారా అందజేస్తున్నాను. ఈ పిటిషన్ ఆర్.వెంకట రెడ్డి, ఖమ్మం జిల్లా శాసనసభ్యులకు సంబంధించినది. దయచేసి పరిశీలించి న్యాయం చేయమని కోరుతున్నాను. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బండి పుల్లయ్య (మహబూబాబాద్):- అధ్యక్షా, రెవిన్యూ పద్దు మీద మాట్లాడదలచుకున్నాను. ఈ రెవిన్యూ వ్యవస్థను రాష్ట్రంలో పటిష్ఠంగా చేయాలి. మనది వ్యవసాయక దేశం. ఇండస్ట్రియల్‌గా ఈ ప్రాంతాన్ని నిర్లక్ష్యం చేసిన గవర్నమెంట్‌లు ఉన్నాయి. కాబట్టి ఈ రెవిన్యూ వ్యవస్థను పటిష్ఠం చేసినట్లయితే ఈ ప్రాంతానికి నిరుద్యోగ సమస్య ఉండేది కాదు. మనం ఏ దేశాన్నో మోడల్‌గా తీసుకోవలసిన అవసరం లేదు. 20, 50 సంవత్సరాల నుంచి ఉన్న ఎన్నో భూ సమస్యలు ఇప్పటికీ పరిష్కారం కాలేదు. అన్ని ప్రాంతాలలో భూ సమస్యలున్నాయి. స్వాతంత్ర్యం వచ్చి 50 సంవత్సరాలయింది. ఎన్నో చట్టాలు మనకు వస్తున్నాయి. ఎస్టేట్ అబాలిషన్ చట్టం, జమీందారి అబాలిషన్ చట్టం, ఈనాం అబాలిషన్ చట్టం, ఇజారా అబాలిషన్ చట్టం, పైగా కమ్యూనిస్టులు పోరాటం చేసిన ఫలితంగా కౌలుదారీ చట్టం ఈ తెలంగాణా ప్రాంతంలో రావడం జరిగింది. కాని ఈ చట్టాలను సక్రమంగా అమలు చేసే పరిస్థితి మాత్రం కనపడడం లేదు. చట్టాలు అమలు చేయడం అంటే కాస్తుదారులను కరక్టుగా గుర్తించి దానిని రక్షించి, ఆదాయం పెంచే పద్ధతిలో పని చేయడం ఎన్నో గవర్నమెంట్‌లు మారుతున్నాయి. ఎంతోమంది ముఖ్యమంత్రులు మారారు. ఈ ప్రాంతంలో ఉపయోగపడలేని పరిస్థితులున్నాయి. భూసంస్కరణల చట్టం 1973లో వచ్చింది. అది రాగానే పేదరికం అంతా నిర్మూలిస్తామని గవర్నమెంట్ ప్రగల్భాలు పలికింది. పేద వారు, ముఖ్యంగా వ్యవసాయం చేసుకునే కూలీలు దీనికోసం ఎదురు చూసిన పరిస్థితి ఉంది. చట్టం వచ్చిన తరువాత 60 లక్షల ఎకరాలు పైబడి భూసీలింగ్‌లో పంచిపెడతామన్నారు. తరువాత మిగులు భూమి 30 లక్షలన్నారు. తరువాత 20 లక్షలన్నారు. మిగులు భూమి పంచిపెడతామని గవర్నమెంట్ వాగ్దానం చేశారు. ఆచరణలోకి వచ్చేసరికి 3 లక్షల పై చిల్లర ప్రకటన చేయడం జరిగింది. ఏ ప్రాంతానికి ఇది ఉపయోగపడలేదు.

వరంగల్ జిల్లాలో మహబూబాబాద్ నియోజక వర్గంలో భూసీలింగ్ చట్టం వచ్చిన తరువాత కూడా అటవీ భూములు సంపాదించుకుంటున్నారు. వేలాది ఎకరాలు భూస్వాములు

12.30 మ. బినామీ పేర్లమీద ఉపయోగించుకునే పరిస్థితి ఉంది. మిగులు భూములు కాకుండా అటవీ భూములు స్వాధీనపరచుకుని యధేచ్ఛగా అమ్ముకున్నారు. మహబూబాబాద్ ప్రాంతంలో చట్టం వచ్చిన తరువాత ముఖ్యంగా సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన తరువాత త్వరపడి డ్రైవర్ల దగ్గర నుంచి, పరిచయస్థుల దగ్గర నుంచి, చివరకు ఫారెన్ కంట్రీస్‌లో ఉన్న వ్యక్తుల పేర్ల మీద నమోదు చేసి రికార్డులు ఏర్పాటు చేసుకున్నారు. మా దగ్గర జన్నారెడ్డి మన్‌మోహన్‌రెడ్డి అనే పెద్ద భూస్వామి ఉన్నారు. అతనికి హైదరాబాదు నుంచి మహబూబాబాద్‌కు చెప్పులు కుట్టడానికి ఒకతను వస్తాడు. ఆ రైతు కాలు పెద్ద సైజు

కావడం వల్ల సంవత్సరానికి మూడు జతలు కుట్టిస్తాడు. చివరకు ఆ వ్యక్తి పేరు మీద మా ప్రాంతంలో బినామీ భూములు ఏర్పాటు చేశారు. వారికి ఎవరూ చెప్పేట్లు కూడా లేదు. ఒక్క ఎకరం కూడా బినామీ పేరు మీద ఉన్నవి రికవరీ గవర్నమెంట్ చేయడం లేదు. అది బాగా గమనించవలసి ఉంది. డిక్లరేషన్‌కు వచ్చేసరికి ఆర్.డి.ఒ., ఎ.ఆర్.డి.ఒ దగ్గర, కలక్టర్ దగ్గర ఇచ్చినవి ఒక్కటి కూడా కరక్టు డిక్లరేషన్ ఇచ్చినవి కనపడడం లేదు.

వారికి ఒక్క గ్రామంకాదు, 10 గ్రామాల్లో భూములున్నాయి ఒక్క జిల్లా కాదు

వారికి ఒక్క గ్రామంకాదు, 10 గ్రామాల్లో భూములున్నాయి ఒక్క జిల్లా కాదు నాలుగు జిల్లాల్లో బినామీ భూములున్నాయి. ఒక్క జిల్లాలోనే, ఒక్క గ్రామంలోనే డిక్లరేషన్ ఇస్తున్నారు. కొన్ని వేల ఎకరాలు మా వరంగల్ ప్రాంతంలో ఉన్నాయి. వీటిని గమనించ వలసిన అవసరం ఉంది.

మనకు రెండు సమస్యలున్నాయి. అదనపు భూములను పేద ప్రజలకు పంచవలసి ఉంది. దీని వల్ల నిరుద్యోగ సమస్య పరిష్కారం అవుతుంది. రెండవ విషయం పొగాకు ఉపయోగపడే భూమిని సక్రమంగా వినియోగించుకోలేని పరిస్థితి ఉంది. 35 శాతం సాగుకు ఉపయోగపడే భూమిని మనం వినియోగించుకోవడం లేదు. పెద్ద మనుషుల దగ్గర ల్యాండ్ ఉంది. వారు కౌలుకు ఇచ్చుకుంటూ వేరే పద్ధతులలో స్వాధీనం చేసుకునే పరిస్థితి ఉంది. ఒక్కొక్కరికి 50, 100 ఎకరాలున్నా వాటిని సక్రమంగా సేద్యం చేయించుకునే పరిస్థితి లేక బీడు భూములుగా పడి ఉన్నాయి.

మధ్య తరగతి కుటుంబీకులు, ఇప్పుడు పెరుగుతున్న రేట్లకు అనుగుణంగా ఆధునిక పరికరాలను ఉపయోగించి సాగు చేసుకోలేని పరిస్థితిలో ఉన్నారు నూటికి నూరు ఎకరాలు సద్వినియోగం చేసుకునే పరిస్థితి మన రాష్ట్రంలో కనిపించడం లేదు. లెక్కల ప్రకారం 35 శాతం భూమిని సాగుకు ఉపయోగించుకోలేని దౌర్భాగ్య పరిస్థితిలో మన రాష్ట్రంలో ప్రజలున్నారు. భూములు పంచే పరిస్థితి లేదు. సీలింగు చట్టం వచ్చిన తరువాత, సుప్రీం కోర్టు తీర్పు వచ్చిన తరువాత కూడా ఉన్న భూమిని సద్వినియోగం చేసుకునే పరిస్థితి కనబడడం లేదు. భూమిని పంచి అదనంగా ఉపయోగించుకునే పరిస్థితి కనపడడం లేదు. మధ్య తరగతి వారుకొంతమంది బౌడు భూములుగా వదిలి పెడుతున్నారు.

సెంట్రల్ గవర్నమెంట్ వారు భూమిని చదును చేయాలని, డెవలప్ చేయాలని కోట్లాది రూపాయలు ఇస్తున్నారు. స్టేట్‌గవర్నమెంట్ 10 శాతం మ్యాచింగ్ గ్రాంట్‌గా ఇవ్వాలి. ఇప్పటికే కలక్టర్ల దగ్గరకు వచ్చిన డబ్బును స్టేట్ గవర్నమెంట్ ఇచ్చే 10 శాతం మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వనందున డబ్బు వాపసు అయ్యే పరిస్థితి ఉంది. కలక్టరు దగ్గరకు పోయినా సరే బౌడు భూములంటున్నారు. మిట్టపల్లాంటున్నారు. సేద్యానికి ఉపయోగిపడని భూములంటున్నారు. ఉన్న మొత్తం భూమిని సేద్యానికి ఉపయోగపడేలా చేస్తే రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ సమస్య తీరుతుంది. ఆర్థిక మంత్రిగారు దానిని గమనించాలని కోరుతున్నాను.

వాతావరణ కాలుష్యం అంటున్నారు. ఇవ్వాళ హైదరాబాదులో 5 లక్షల ప్రజలు ఉండేదానికే కెపాసిటీ ఉంది. అలాంటిది 30, 40 లక్షల పాప్యులేషన్ ఉంది. వాతావరణ కాలుష్యం వల్ల అన్ని ప్రమాదాలు ప్రజలకు సోకుతున్నాయి. భూ సమస్య ఖచ్చితంగా పరిష్కారం చేస్తే గ్రామాలలో జన సాంద్రత పెరిగే అవకాశం ఉంది. దానిని సక్రమంగా వినియోగించుకుని నిరుద్యోగ సమస్యను తీర్చుకోవచ్చు. పట్టణాలలో క్రిక్కిరిసిన జనం ఉండే పరిస్థితి ఉండదు. కనుక దానిని తప్పక అమలు చేస్తారని కోరుతున్నారు.

మహబూబాబాద్ నా నియోజకవర్గంలో 80 వేల ఎకరాల అటవి భూమి ఉంది. రెవిన్యూ రికార్డులలో అది అటవీ శాఖకు సంబంధించిన భూమి. ఎక్కడా కూడా టైటిల్‌గా రికార్డులలో పొందుపరచడం లేదు. ఆ కారణంగా భూస్వాములు కొన్ని వేల ఎకరాలను అటవీ భూమిని ఆన్యాక్రాంతం చేశారు. కొన్ని వేల ఎకరాలు వారు అమ్ముకోవడానికి అవకాశం ఏర్పడింది. టైటిల్ రెవిన్యూలో వ్రాయని కారణంగా ఈ విధంగా జరుగుతోంది. దాని మీద హౌస్ కమిటీ వేశారు. హౌస్ కమిటీ పూర్తి ఫలితాలను ఇచ్చే పరిస్థితి మాకు కనపడడం లేదు. జాయింట్ సర్వే లేకుండా రెవిన్యూ వారు, ఫారెస్టు వారు అక్కడ కావాలని గందరగోళం ఏర్పాటు చేశారు. 80 వేల ఎకరాల అటవీ భూమిలో 30, 40 వేల ఎకరాలు ల్యాండ్ లార్డ్సతో మిలాకత్ అయ్యి అమ్ముకునే అవకాశం కల్పించారు. అంతే కాకుండా మా ప్రాంతంలో అటవీ ప్రాంతాన గంగాదేవి గుట్టకు ఇనుమర్తి సర్వే నెంబరు 1034లో ఉంటే అది అటవీ భూమి అయి ఉండి పొలిమేర అని మార్చారు. 134 నాగారం క్రింద సర్వే నెంబరు తీసుకుని అటవీ భూమి కాదు, రెవెన్యూ భూమి అని ఏర్పాటు చేసి రాఘవరెడ్డి అనే అతనికి గ్రానైటుకు లీజుకు ఇచ్చారు. మైన్సకు సంబంధించి ఫారెస్టు భూమి లీజ్‌కు ఇచ్చే
12.40 మ. పరిస్థితి ఉండదు. పోరంబోకు లేదా గవర్నమెంట్ ల్యాండ్‌కు సర్వే నంబర్స మార్చి పెద్ద ఎత్తున కోట్ల రూపాయల వ్యాపారం చేస్తున్నారు. కోట్ల రూపాయల విలువైన గ్రానైటీసు లారీలతో తీసుకుపోతూ వుండడంవల్ల రోడ్లు పాడైపోతున్నాయి. మా నియోజకవర్గంలో ఎంత లేదన్నా రు.10 కోట్ల దాకా వెచ్చించి రోడ్లు బాగుచేయవలసిన పరిస్థితి వుంది. అంత రద్దీగా గ్రానైట్ తీసుకుపోతున్నారు. అటవీ భూములు చాలావరకు అన్యాక్రాంతం అవుతున్నాయి. ఈ విషయం గుర్తించవలసిందిగా కోరుతున్నాను. రెవిన్యూ డిపార్టుమెంట్, ఫారెస్టు డిపార్టుమెంట్ యొక్క జాయింట్ సర్వే జరగవలసి వున్నది. కానీ జరగడంలేదు. ముఖ్యంగా ఫారెస్టు క్లియరెన్స లేకుండా గ్రానైట్ పర్మిషన్ యిచ్చే పరిస్థితి వుండకూడదు. అంతేకాకుండా ఆర్‌వోఆర్ చట్టం వుంది. మా ప్రాంతంలో రిజిస్ట్రేషన్ ఆఫీసులో అదనంగా రేట్స పెంచడం వల్ల ఆ ప్రాంతంలో వున్న పేదవారు యిబ్బందులు పడుతున్నారు. పేదవారు చిన్న కాగితాల మీద కొనుగోళ్ళు, అమ్మకాలు వ్రాసుకుంటూ వుంటారు. ఏదయినా రిజిస్ట్రేషన్ అవసరమై వారు రిజిస్ట్రేషన్ ఆఫీసుకు వెడితే కొర్రీలు వేసి పనులు కాకుండా చేస్తున్నారు. స్టాంపు పేపర్ మీదనే ట్రాన్సాక్షన్స వ్రాసుకోవాలని అంటున్నారు. వేల, లక్షల ఆర్‌వోఆర్ పట్టాలు నిలిపివేశారు.

మహబూబాబాద్ పట్టణం నడిబొడ్డున ఒక భూమి వుంది. దాని సర్వేనంబర్ 307/2 అది గ్రామ పంచాయతీ భూమి. రెండుసార్లు సివిల్ కోర్టు తీర్పుయిచ్చినా, ఆర్‌డివో యంయల్‌యన్ శాస్త్రి గారు ఆ తీర్పును కాదని ఆర్‌వోఆర్ పట్టా యిచ్చారు. పట్టణం నడిబొడ్డులోని ఆ భూమి రెవిన్యూ భూమి కాదు. గత 80 సంవత్సరాలుగా గ్రామపంచాయతీ భూమిగా పొందుపరచబడి వున్నది. ఆర్‌డివో గారు కావాలని దానికి ఆర్‌వోఆర్ పట్టా యిచ్చి రు.2 కోట్ల ఆస్తిని ప్రైవేటు వ్యక్తికి ధారదత్తం చేశారు. ఈనాడు మహబూబాబాద్ ప్రాంతంలో ఆర్‌వోఆర్ పట్టా యిచ్చిన కారణంగా ఆందోళన కార్యక్రమం మొదలయింది. ఈ రోజు పోస్టర్స్ వేశారు. రెండుసార్లు సివిల్ కోర్టు తీర్పు యిచ్చినా, గ్రామపంచాయితీ నడిబొడ్డున వున్నా, ఆర్‌వోఆర్ పట్టా యిచ్చి రు.2 కోట్ల విలువైన భూమిని ప్రైవేటు వ్యక్తికి ఆర్ డివో ధారాదత్తం చేశారు. ఇప్పుడు ఆర్‌డివోగా వున్న వ్యక్తి గతంలో వరంగల్ కలెక్టరేట్ ఆఫీసులో రెవిన్యూ అసిస్టెంట్‌గా వుండేవారు. అప్పట్లో భూములను వారు కరెక్టుగా జాయింట్ సర్వే చేయకుండా పోరంబోకు అని, గవర్నమెంట్ ల్యాండ్ అని రికార్డులను ట్యాంపర్ చేసి, క్రొత్త రికార్డులను సృష్టించడం జరిగింది. ఆ రెవిన్యూ అసిస్టెంట్ ఇప్పుడు ఆర్ డివోగా వున్నారు. రేపో, ఎల్లుండో రిటైర్ కాబోతున్నారు. అందువల్ల అతనిపై వెంటనే చర్య తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

భూమిశిస్తు విషయంలో నేటితీరువా వసూలు చేస్తున్నారు మామిడి తోటలు, జామ తోటలు నారింజ తోటలు ఎన్నో ప్రాంతాలలో సాగు చేస్తున్నారు. ఈ రకంగా పెద్ద పెద్ద రైతుల నుండి, ల్యాండ్ ఎక్కువగా వున్న వారి నుండి వసూలు చేయవలసిందిగా కోరుతున్నాను., ఆర్ వోఆర్ చట్టం విషయంలో పూర్తిగా ప్రజలందరికీ ఉపయోగపడలేని పరిస్థితిలో వుంది. ఈ భూములను రీసర్వే చేయవలసి వుంది అని రెవిన్యూ మినిస్టర్‌గారు భావించినట్లుగా పేపర్లలో చదివాను. ముఖ్యమంత్రిగారి నాయకత్వంలో రెవిన్యూ మంత్రిగారు యింతమంచి చర్యలు తీసుకుంటే ఆర్ వో ఆర్ అనేది పేదప్రజలకు, రైతులకు ఉపయోగపడే అవకాశం వుంది. రీసర్వే అనేది నినాదంగా వుందే తప్ప, రీసర్వే చేయడానికి మాత్రం పేనుకోవడం లేదు. రీసర్వే చేస్తే తప్ప రైతాంగానికి రక్షణ వుండదు. రీసర్వే చేస్తేనే ఆర్ వో ఆర్ ఉపయోగపడుతుందని మనవిచేస్తున్నాను.. రెవిన్యూ విషయాల్లో కలెక్టర్‌గారికి అదనపు బాధ్యతలు యిచ్చినట్లుగా పేపర్లలో చదివాను. కలెక్టర్‌కు 100 చేతులు, 50 తలకాయలు వుండవు. మా ఎంఎల్‌ఏలకు చెందిన చేతులను కూడా నరికి, కలెక్టర్ గారికే అప్పచెబుతున్నారు . ప్రజల్లో పెద్ద సంచలనం సృష్టించే పరిస్థితి వుంది. ప్రభుత్వం పునరాలోచించి అడిషనల్ కలెక్టర్ పోస్టును ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. అంతే కాకుండా పశ్చిమ బెంగాల్‌లో వున్న విధంగా ఇద్దరు ఐఎయస్ ఆఫీసర్లు, ఒక రెవిన్యూ శాఖకు చెందిన ఆఫీసర్‌తో నడుపుతే బాగుంటుంది. ఆర్‌డివోలు ప్రమోషన్స్ లేవని మొత్తుకుంటున్నారు. గ్రూప్ - 1 కి చెందిన డియస్‌పిలకు మూడు ప్రమోషన్స్ వున్నాయి. తమకు ప్రమోషన్స్ లేవని ఆర్‌డివోలు చెబుతున్నారు. అందువల్ల వారు జాయింట్ కలెక్టరుగా, అడిషనల్ కలెక్టర్స్‌గా ప్రమోషన్స్ పొందుతే బాగుంటుంది. మొత్తం డివలప్‌మెంట్ యాక్టివిటీస్ చూడడానికి ఒకరు, పాలసీ విషయాలను చూసుకోవడానికి

ఒకరు, అడ్మినిస్ట్రేషన్ మొదలైనవి చూసుకోవడానికి ఒకరు, ఈ రకంగా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, అడిషనల్ కలెక్టర్స్‌ను ఏర్పాటు చేస్తే బాగుంటుంది. కలెక్టర్లకు మూడు రకాల పవర్స్ యిచ్చారు. అడ్మినిస్ట్రేషన్, ఎగ్జిక్యూటివ్, జ్యుడిషియల్ పవర్స్ యిచ్చారు. మూడు రకాల పవర్స్ యివ్వడం వల్ల జ్యుడిషియల్ పవర్స్‌ను ఆయన (జిల్లా కలెక్టర్) సక్రమంగా వినియోగించుకోలేకపోతున్నారు. ఒక్క కేసు తీర్పుకి రావడానికి మూడు, నాలుగు సంవత్సరాలు పడుతోంది. ల్యాండ్ గ్రాబింగ్ కేసులకు సంబంధించి కోర్టులు పెట్టిన విధంగానే రెవిన్యూ కోర్టులను కూడా ఏర్పాటు చేస్తే ఉపయోగకరంగా వుంటుంది. అడిషనల్ కలెక్టర్ పరిధిలో ఈయొక్క రెవిన్యూ కోర్టులను పెడితే బాగుంటుంది. నష్టం జరిగిన రైతులు ఈ కోర్టులకు వెళ్ళడానికి అవకాశం వుంటుంది. రియల్ ఎస్టేట్‌కి చెందిన వారు యదేచ్ఛగా వ్యవహరిస్తూ వున్నప్పటికీ ల్యాండ్ గ్రాబింగ్ చట్టం పరిధిలోకి రావడంలేదు. వీరు ఎకరం పట్టా ల్యాండ్ తీసుకొని చుట్టుపక్కల వున్న గవర్నమెంట్ ల్యాండ్‌ను ఆక్యుపై చేసుకొని కోట్లాది రూపాయలు గడిస్తున్నారు. రెవిన్యూ కోర్టులను ఏర్పాటు చేస్తే కొంత ఉపయోగకరంగా వుంటుంది. తప్పక ఆ కోర్టులను ఏర్పాటు చేసి ఈ రాష్ట్రంలో న్యాయం చేయాలని మనవి చేస్తున్నాను.

(బెల్)

ఒక ఆఫీసర్ నీతిగా గ్రానైట్‌కు సంబంధించి వ్యవహరిస్తే, అతని మీద అభియోగాలు మోపి కేసులలో యిరికించడం జరిగింది. మా జిల్లా కలెక్టర్‌గారు ఎవరి ప్రభావానికి లొంగకుండా నిష్పక్షపాతంగా వ్యవహరించే వ్యక్తి. పక్షపాతంతో వ్యవహరించే వారినే కలెక్టర్స్‌గా వుంచుకునే పరిస్థితి వుంది. అందరిపట్ల నిష్పక్షపాతంగా వుంటూ, అందరికీ న్యాయం చేసే విధంగా ఆమె వ్యవహరిస్తున్నందున ఆమెను ఛాలెంజ్ చేస్తూ పత్రికల్లో ప్రకటనలు చేయడం జరుగుతోంది. స్ట్రిక్టుగా, న్యాయంగా వుంటూ, అడ్మినిస్ట్రేషన్‌ను సమన్వయం చేసి, అన్ని పార్టీల వారిని సమ భావంతో చూస్తే కలెక్టర్ శాలినీ మిశ్రా గారిని ట్రాన్స్‌ఫర్ చేయించడం కోసం కార్యక్రమాలు జరుగుతున్నాయి. న్యాయంగా వ్యవహరించే ఆఫీసర్స్‌ను వుంచే పరిస్థితి లేదు.

జన్మభూమి కార్యక్రమాన్ని ముఖ్యమంత్రిగారు మంచి వుద్దేశంతో నిర్వహించడం జరిగింది. మాకు చాలా సంతోషం. సివిల్ కంట్రాక్టర్లు మొనోపాలీగా వ్యవహరిస్తూ వున్నందున వారికి వ్యతిరేకంగా ప్రజలందరినీ భాగస్వాములను చేయడం కోసం జన్మభూమి కార్యక్రమాన్ని పెట్టడం జరిగిందని ముఖ్యమంత్రిగారన్నారు. తద్వారా మారుమూల గ్రామాల్లో డెవలప్‌మెంట్స్ కనబడుతున్నాయి. కాని ముఖ్యమంత్రిగారు జన్మభూమి
1.2.50 | ఫేజ్ 1,2,3, ల్లో అనుకొన్న ఆశయం నెవేరలేదు. ఆశయం మంచిదే. కాని
మ. | ఆచరణలో నీరుగారిపోయింది. సివిల్ కంట్రాక్టర్లు ఏమో గాని, జన్మభూమి వల్ల పొలిటికల్ కాంట్రాక్టర్సు ఎక్కువయ్యారు. ప్రతివాడు కంట్రాక్టులు తీసుకోవడం,

డబుల్ ఎస్టిమేట్స్ చేయడం జరుగుతున్నది· 10 లక్షల రూ·ల ఎస్టిమేట్‌కు 25 లక్షల రూ·ల వరకు కోట్ చేయడం, అదే పద్ధతిలో అధికారులకు పర్సెంటేజీలు పంపడం జరుగుతున్నది· వీళ్ల మీద అజమాయిషీ ఉండాలంటే స్ట్రిక్ట్‌గా ఉండే అధికారులను వేయవలసిన అవసరం ఉంది· మా దగ్గర కేసముద్రంలో ఒక క్వారీకి ఓవర్ నిర్మాణం చేసుకొంటే, దానిని జన్మభూమిలో చేసినట్లుగా చూపించి జన్మభూమి క్రింద బిల్లులు పంపించారు· ఆ ప్రాంతంలో ఇలాంటివి జరుగుతున్నాయి· ముఖ్యమంత్రిగారి ఆశయం, ఆలోచన మంచిదే కాని, ఆచరణకు వచ్చేటప్పటికీ నీరుగార్చే పరిస్థితులున్నాయి· వీటిన్నింటిని పరిశీలించి, విచారించి విప్లవాత్మకమైన మార్పులు రెవెన్యూ విభాగంలో తీసుకొని వచ్చి, రాష్ట్రంలో నిరుద్యోగులు, నిరక్షరాస్యులు లేకుండా చేయాలని విజ్ఞప్తి చేస్తూ, ఇంతటితో సెలవు తీసుకొంటున్నాను·

శ్రీ ఎన్· నర్సింహ రెడ్డి (నల్గొండ):- అధ్యక్షా, ఈ రోజు మొదటి పద్దు 5వ ఓటింగ్ డే నాడు చర్చకు రావడం శోచనీయం· ఈ రోజుకైనా వచ్చినందుకు మిమ్మల్ని అభినందించాలి· ఈ రోజు ఈ పద్దుల్లో ముఖ్యంగా వాణిజ్య పన్నుల శాఖ గురించి చెప్పాలంటే, ఇది ప్రభుత్వానికి ఆదాయాన్ని సమకూర్చే శాఖ· అయితే ఈ శాఖలో ఉన్న లోపాలను పరిశీలించి చూసినట్లయితే కొన్ని లోపభూయిష్టమైన విధానాలు బయటపడతాయి· ఉదాహరణకు ప్రభుత్వం ప్రతి సంవత్సరం ఆదాయం పెంచుకొంటున్నామని చెపుతున్నది· గత సంవత్సరం ఆదాయంతో ఈ సంవత్సరం ఆదాయాన్ని పోల్చుకోని చూసినట్లయితే 1996-97లో 2973 కోట్ల రూ·లు వాణిజ్యపన్నుల శాఖ ద్వారా లభిస్తే, ఈ సంవత్సరం 3064 కోట్ల రూ·ల వరకు వచ్చే అవకాశం ఉంది· గతంలో పెరుగుదల శాతం 23 శాతం ఉంటే, ఈ సంవత్సరం 15 శాతం కంటె ఎక్కువ పెరిగే పరిస్థితి కనిపించడం లేదు·

అదే విధంగా అమ్మకపు పన్నుల లైసెన్సుల విషయానికి వస్తే, ఈ రాష్ట్రంలో చాల మంది అమ్మకపు పన్నుల లైసెన్సుల విషయానికి వస్తే, ఈ రాష్ట్రంలో చాల మంది అమ్మకపు పన్నుల లైసెన్సులు తీసుకొన్న వారు చాల మంది ఉన్నప్పటికీ, వాళ్ళ ఎవరూ పన్ను కట్టక ప్రభుత్వానికి నష్టాన్ని తెచ్చే పరిస్థితి కనపడుతున్నది· కాబట్టి ఎవరయితే లైసెన్సులు తీసుకొన్నారో వారంతా తప్పకుండా పన్ను కట్టే విధంగా సరైన చర్యలు తీసుకొంటే ఈ ప్రభుత్వానికి ఆదాయం పెరిగే అవకాశాలు ఉన్నాయి· అదే విధంగా గతంలో వసూలు కాని బకాయిల పరిశీలించినట్లయితే 793 కోట్ల రూ·ల దాకా ప్రభుత్వానికి రావలసి ఉంది· గత సంవత్సరం 850 కోట్ల రూ·ల్లో వసూలు చేసింది సుమారు 32 కోట్ల రూ·లు మాత్రమే· పాత బకాయిల్లో సుమారు 29 కోట్ల రూ·లు రావని తేల్చి చెప్పారు 793 కోట్ల రూ·ల్లో సుమారు 569 కోట్ల రూ·లకు సంబంధించి కేసులు పరిష్కారం కాకుండా ఉన్నాయి· మిగతా డబ్బుకు సంబంధించిన కేసులు అప్పిలేట్ ట్రిబ్యునల్‌లో గాని సుప్రీంకోర్టులో గాని పెండింగ్‌లో ఉన్నాయి· ఇన్ని కేసులు పెండింగ్‌లో ఉండటం వ

ప్రభుత్వానికి వచ్చే ఆదాయంలో గండి పడే పరిస్థితి ఉంది. కాబట్టి వెంటనే అమ్మకం పన్ను కట్టవలసిన పెద్ద పెద్ద వాణిజ్య వర్గాల నుండి పన్నులు వసూలు చేసి, ప్రభుత్వం ఆదాయాన్ని సమకూర్చుకోవాలని, తద్వారా సంక్షేమ కార్యక్రమాన్ని మరిన్ని చేపట్టడానికి ప్రభుత్వం ప్రయత్నించాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అదే విధంగాకేంద్రప్రభుత్వపు అమ్మకపు పన్ను లైసెన్సు విషయం చూస్తే, 1,42,798 మంది అమ్మకపు పన్ను లైసెన్సు తీసుకున్నారు. అయితే పన్ను చెల్లించే వారు మాత్రం ప్రతి సంవత్సరం తగ్గుతున్నారు. ఈ సంవత్సరం 1600 మంది కేంద్ర అమ్మకపు పన్ను చెల్లించే వారు తగ్గారు. అట్లాగే వాణిజ్య పన్నుల అమ్మకపు శాతం 94 ఉంటే, కేంద్రప్రభుత్వ పన్నుల, పనునల వసూళ్ళ 85 శాతం మాత్రమే. కాబట్టి దీనికి గల కారణాలను కూడ పరిశీలించి, ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

అదే విధంగా వినోదపు పన్ను విషయానికి వస్తే, ప్రభుత్వం సేకరిస్తున్న వినోదపు పన్ను నుండి స్థానిక సంస్థలకు రావలసిన వాటా వెంటనే జమ కావడం లేదు. తీవ్ర ఆలస్యం జరుగుతున్నది. దాని వల్ల స్థానిక సంస్థల ద్వారా జరిగే అభివృద్ధి కార్యక్రమాల అమలులో కూడ ఆలస్యం జరుగుతున్నది. కాబట్టి వెంటనే స్థానిక సంస్థలకు చెల్లించవలసిన వినోదపు పన్ను వాటాను జమ చేయాలని, ఆ దిశగా చర్యలు చేపట్టాలని కోరుతున్నాను.

వాణిజ్య పన్నుల శాఖలోని సిబ్బందికి సంబంధించి, ఒక కళాశాల పెట్టి కోచింగ్ ఇస్తున్నామని చెప్పారు. అయితే లెక్చరర్ పోస్టును ఖాళీగా పెట్టారు. దాని వల్ల సిబ్బందికి ఇస్తున్న శిక్షణ నామమాత్రంగానే ఉంది. కాబట్టి శిక్షణా సంస్థ ఉపయోగపడేలాగ లెక్చరర్‌ను నియమించి, సిబ్బందికి పాలనాపరమైన శిక్షణే కాకుండా నీతినిజాయితీల గురించి చెప్పవలసిన అవసరం కూడ ఉంది. ఎందుకంటే వాణిజ్యపన్నుల శాఖ అనగానే అందులో పనిచేసే ప్రతి ఉద్యోగికి ఇతర ఆదాయం వస్తుందనే అపోహ ఉంది. అది వాస్తవం అని తెలిపే పరిస్థితి కూడా ఉంది. ప్రభుత్వానికి 3030 కోట్ల రూ.ల ఆదాయం వస్తుందని అనుకొంటున్నాం. అయితే సిబ్బందితో సమర్థవంతంగా పనిచేయించుకోగల్గితే మరో 13, 14 వందల కోట్ల రూ.లు వచ్చేపరిస్థితి ఉంది.

అదే విధంగా ప్రభుత్వ శాఖలకు అనేక రకాల వస్తువుల్ని కంట్రాక్టర్లు సప్లయ్ చేస్తూ ఉంటారు. అయితే వాళ్ళ బిల్లులు సమర్పించేటప్పుడు సేల్స్‌ట్యాక్స్ ఎక్స్‌ట్రా అని చెప్పి పన్నులు వేస్తూ ఉంటారు. ఆ విధంగా వసూలు చేసిన దానిని మాత్రం వాణిజ్యపన్నుల శాఖకు కట్టకుండా వాళ్ళే తీసుకొంటున్నారు. కాబట్టి అటువంటి సందర్భాల్లో సంబంధిత కార్యాలయం నుండి డైరెక్ట్‌గా వాణిజ్య పన్నుల శాఖే కట్టించుకోగల్గితే ప్రభుత్వ ఆదాయ వనరులు పెంచుకోవడానికి అవకాశం ఉంటుంది.

ఇకపోతే చెక్‌పోస్టుల విషయానికి వస్తే, ఇందులో రెండు రకాల సమస్యలున్నాయి. చెక్‌పోస్టుల దగ్గర అక్కడ నుండి వెళ్లే లారీల నుండి శాంపిల్స్ తీసుకొని చేక్ చేయడం, రెండవది వే బిల్లులు చెక్ చేయడం. ఈ మధ్యనే ఈ చెక్‌పోస్టుల గురించి ప్రశ్న వేసినపుడు మంత్రిగారు సమాధానం చెపుతూ చెక్‌పోస్టుల దగ్గర ప్రతి లారీని ఆపి, సరుకును అంతా చెక్ చేయాలంటే ట్రాఫిక్ జామ్ అయిపోవడం, ట్రాఫిక్ సమస్య తలెత్తుతుందని చెప్పారు. అది మంచిదే. దానిని కాదనడం లేదు. కాని అక్రమంగా టాక్సబుల్ గూడ్స్‌ను తరలించే సందర్భంలో శాస్త్రీయమైన పద్ధతులను ఆలోచించి చర్యలు తీసుకొన్నట్లయితే ప్రభుత్వానికి ఆదాయం సమకూరుతుంది. మేము గతంలో శాసనసభలో ప్రశ్న వేసినపుడు అంబర్‌పేట (విజయవాడ హై వే) దగ్గర ఒక చెక్‌పోస్టు ఉంది. దాని ప్రక్కనే లారీల పార్కింగ్ కొరకు లక్షలాది రూపాయాలు ఖర్చు పెట్టి పెద్ద ఖాళీ స్థలం, బిల్డింగ్ కట్టారు. అయితే దానిని ఈనాడు పంజాబీ దాబాగా వాడుకొంటున్నారు. కాబట్టి దానిలో లారీలను మళ్ళించి అక్కడ వాహనాలను చెక్ చేసినట్లయితే ట్రాఫిక్ సమస్య పరిష్కారం అవుతుందని చెప్పాం. దానిని పరిశీలించడానికి ప్రభుత్వం సిద్ధపడటం లేదు.

అదే విధంగా వృత్తి పన్ను విషయానికి వచ్చేసరికి వేయి రూ.లు పై బడిన ఆదాయం వచ్చే వారందరూ వృత్తి పన్ను కట్టాలని చెప్పారు. ఈవేళ కనీస వేతనం రోజుకి 35 రూ.లు ఉంది. అంటే రోజు కూలీ కూడ నెలకు 1000 రూ.ల పైనే సంపాదిస్తాడు. ఆ విధంగా వ్యవసాయ కార్మికులు, దినసరి కూలీలు కూడ వృత్తి పన్ను క్రిందకు తీసుకొని వచ్చారు. కాబట్టి రోజుకు 75 రూ.లు పై బడిన లేదా నెలకు 3 వేల రూ.లు పైబడి ఆదాయం తెచ్చుకొనే వారిని వృత్తి పన్ను పరిధిలోకి తీసుకొని వస్తే బాగుంటుందని మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

వాణిజ్య పన్నుల శాఖ అనేది ప్రభుత్వానికి ఆదాయమనరులు సమకూర్చే శాఖ. ఈ శాఖలోని లోపాలను గతంలో కూడ అనేక సందర్భాల్లో చెప్పాం. గ్రానైట్, ఫారెస్టు ప్రొడ్యూస్ విషయంలో సమర్థవంతంగా పన్నులను రాబట్టుకోగల్గితే ఇంకొక 1000 కోట్ల రూ.లను అదనంగా పెంచుకొనే అవకాశం ఉందిని కాబట్టి మంత్రిగారు రిప్లయ్ ఇచ్చేటప్పుడు అయినా ఈ లోపాలన్నింటిని అధిగమించేందుకు ఏమి చర్యలు తీసుకొంటున్నారో చెపితే బాగుంటుంది.

ఇక రెవెన్యూ శాఖ దగ్గరకు వస్తే, రాష్ట్ర వ్యాప్తంగా ఏడు కోట్ల ప్రజానీకానికి ఉపయోగపడే శాఖ. ఈ శాఖ యొక్క పనితీరును పరిశీలించి చూసినట్లయితే, రెవెన్యూ చట్టాలు మాత్రం ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉంటాయి, ఆచరణకు వచ్చేటప్పటికి అనేక లోపాలు తలెత్తుతున్నాయి. రెవెన్యూ సదస్సులు పెట్టారు. చాలా మంచిదే. మేము కూడ దానిని ఆహ్వానించాం. కాని నిర్వహణ విషయం వచ్చేసరికి విస్తృత ప్రచారం ఇవ్వకపోవడంతో రైతులు దానిని సద్వినియోగపరచ. లేకపోయారు. అప్పటికప్పుడు ఇనాం భూములు ఇస్తామన్నారు. అయితే సమయం లేకపోవడం వల్ల కొంత మం[illegible] దరఖాస్తు చేసుకోలేకపోయారు. స్టాంప్ పేపర్లు మొదలైన పాత డాక్యుమెంట్లను

సవరిస్తామని చెప్పారు. అయితే సరైన టైమ్ ఇవ్వకపోవడం వల్ల అనేక మంది దరఖాస్తులు పెట్టుకోలేదు. సదస్సు జరగడానికి రెండు నెలలు ముందు విస్తృతమైన ప్రచారం ఇచ్చి, దరఖాస్తుదారులందరూ స్థానిక వి.ఎ.ఓ., ఆర్.ఐ.లకు దరఖాస్తు చేసుకోమని చెప్పి, రెవెన్యూ సదస్సులప్పుడు వాటిని పరిష్కారం చేస్తే బాగుంటుంది. మొన్న రెవెన్యూ సదస్సులో కొన్ని దరఖాస్తులు వచ్చాయి. ఇంకా అనేక దరఖాస్తులు పెండింగ్‌లో
1.00 ఉన్నాయి. భూమికి సంబంధించి 6,140 ఎకరాల మిగులు భూమిని, బంజరుభూమిని
మ పంచామని చెబుతున్నారు వాస్తవంగా రాష్ట్రంలో ఈవేళ్ల వరకూ వ్యవసాయయోగ్యమైన బంజరు భూమిని ప్రజల అవసరాలకు ఎంత పంచారో తేల్చి చెప్పండి. ఇప్పటికే ప్రభుత్వం అనేక సందర్భాలలో ప్రకటించింది. 50 వేల నుంచి సుమారు ఒక లక్ష ఎకరాల వరకూ రాష్ట్రంలో బంజరు భూమి వుంది. వుంటే మరి 6 వేల ఎకరాలు పంచామని చెబుతూవుంటే అది ఏ రకంగా సమంజసం? వచ్చే జూన్ సదస్సునాటికైనా మొత్తం వ్యవసాయానికి ఉపయోగపడే బంజరు భూమిని అర్హులైన పేదవారికి పంచితే వారికి ఉపాధి కల్పించినట్లవుతుంది. దీనిని పరిశీలించాలని కోరుతున్నాను. రైతు సదస్సు సందర్భంగా 3 లక్షల 42 వేల 520 దరఖాస్తులు వస్తే అందులో లక్ష 45 వేలు పరిష్కరించామని చెబుతున్నారు. యింకా లక్షా 80 వేలు పెండింగులో వున్నాయి. అనేకమంది వృద్ధాప్యపు పెన్షన్ల కొరకు, కరువు పెన్షన్ల కొరకు, వితంతు పెన్షన్ల కొరకు దరఖాస్తు చేసుకున్నారు. ఇవి పెండింగులో వున్నాయి. వీటిని ప్రభుత్వం డబ్బుతో కూడుకున్నదని చెప్పి లక్షా 80 వేల వరకూ పెండింగులో వుంచింది. వీటిని అన్నింటినీ పరిష్కరించి ప్రజల సమస్యలు తీర్చాలని మీ ద్వారా కోరుతున్నాను.

భూసంస్కరణల చట్టం 1975లో తెచ్చి రాష్ట్రవ్యాప్తంగా మిగులు భూమిని పేద ప్రజానీకానికి పంచుతామని ఆనాటి ప్రభుత్వం ప్రకటించింది. 1975 నుంచి 1998కి వచ్చాం. ఇవేళ్టి వరకూ ప్రకటించిన భూమి ఎంత? బంజరు భూమి ఎంత? ఈ రెండిటికీ నక్కకూ నాగలోకానికీ వున్నంత తేడా వుంది. 5 లక్షల 80 వేల ఎకరాల మిగులు భూమిని స్వాధీనం చేసుకుని,5 లక్షల 29 వేల ఎకరాల భూమిని ప్రభుత్వం పంచామని చెబుతోంది.మరి మిగిలిన భూమి ఎక్కడకు పోయింది? లక్షా 45 వేల ఎకరాలు కోర్టులలో వున్నాయని చెబుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తగిన శ్రద్ధ తీసుకుని మిగులు భూమిని భూస్వాముల నుంచి తీసుకుని పేదవర్గాలకు యిస్తే గ్రామీణ వ్యవసాయ కార్మికులకు, పేదలకు, నిరుద్యోగం నుంచి తప్పించినవారవుతారు. ఈ సభలో మా పార్టీ తరపున అనేక సందర్భాలలో ఈ ప్రస్తావన తెచ్చాము. అనధికార తీర్మానం పెట్టాం. బడ్జెటు సందర్భంలో చెప్పాం. అయ్యా, మిగులు భూమి వుంది, ప్రభుత్వం స్పందించడం లేదు. గవర్నరు ప్రసంగంలో పేర్కొనలేదు. బడ్జెటు ప్రసంగంలో లేదు. ఇది దారుణమైన విషయం. గ్రామీణ ప్రజలు 70 శాతం వరకూ వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్నారు. ఈ భూముల గురించి, భూ సంస్కరణల గురించి ప్రభుత్వం శ్రద్ధ తీసుకోకపోవడం సమంజసం కాదు. ఇప్పటికైనా మిగులు భూమి ఎంత వుందో తేల్చి చెప్పి, దానిని పేద ప్రజానీకానికి పంచడం కోసం కృషి చేయాలి. కోర్టుల్లో లక్షా 42 వేల ఎకరాల భూమి వుందని అన్నారు. సుప్రీం

కోర్టు? హైకోర్టు? ట్రిబ్యునల్సులో వున్నాయన్నారు. మరి ప్రభుత్వం తరపున ప్లీడర్లు వుండి తగిన శ్రద్ధ తీసుకుంటున్నారా? దానికి అవసరమైన మెటీరియల్, ఇన్‌ఫర్‌మేషను యిస్తున్నారా? ఇన్‌ఫర్‌మేషను యివ్వకపోవడం వల్ల అవి ఎక్స్‌పార్టీ అయ్యే పరిస్థితులు వస్తున్నాయి. మరికొన్ని యిన్ఫర్‌మేషను లేకపోవడం వల్ల ఓడిపోయే పరిస్థితి వచ్చింది. అలాగే వ్యయం అవుతోంది. తీర్పు రావడానికి ఆలస్యం అయితే భూస్వాములు ఏదో మేనిప్యులేషను చేసి, భూమిని వారి స్వాధీనంలోనే వుంచుకుంటున్నారు. అది జరగకుండా వుండాలంటే, జిల్లా స్థాయిలో కలెక్టరు గాని, జాయింటు కలెక్టరు గాని సంబంధించిన ప్లీడర్సును సమావేశపరచి రెవ్యూ చేసి సాధ్యమైన త్వరలో కోర్టుల్లో ఈ కేసులను పరిష్కరింపజేసి, ఆ భూమిని పేద వర్గాలకు యివ్వవలసిన పరిస్థితివుంది. లక్షా 42 వేల ఎకరాల భూమిని పంచితే లక్షా 42 వేల కుటుంబాలకు ప్రయోజనం కలుగుతుంది. ప్రభుత్వం స్పందించడం లేదు. దీనిని గురించి ఆలోచించవలసిన అవసరం వుంది.

పట్టణ భూగరిష్ఠ పరిమిత చట్టం పరిస్థితిని చూస్తే, కొండను తవ్వి ఎలకను పట్టినట్లుగా వుంది. ఈ చట్టం రాష్ట్రంలో సక్రమంగా అమలు జరగడం లేదు. ప్రభుత్వ లెక్కలే చెబుతున్నాయి. వాళ్ల అంచనాలకు, ఆచరణకు చాలా తేడా వుంది. ఈ పట్టణ భూగరిష్ఠ పరిమితి చట్టం సక్రమంగా అమలు చేయకపోవడం వల్ల పట్టణ కేంద్రాలలో అనేక మాఫియా ముఠాలు తయారై, రియలు ఎస్టేట్ వ్యాపారం పేరుతో ప్రభుత్వ మిగులు భూమిని గ్రాబ్ చేస్తున్నారు. వాళ్లు పెద్ద ఎత్తున రౌడీ మూకలను తయారు చేస్తున్నారు. ఈ చట్టాన్ని సక్రమంగా అమలు చేస్తే వేలాది కోట్ల రూపాయలు ప్రభుత్వానికి ఆదాయం వచ్చే అవకాశం వుంది. రెండు సంవత్సరాల క్రితం యిక్కడ ఉన్న జిల్లా కలెక్టరు ఒక సందర్భంలో చెప్పాడు, మేమిక్కడ సుమారు రూ.500 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని తయారుచేసి కంప్యూటరైజు చేశామని. సరైన పద్ధతిలో మానిటర్ చేస్తే హైదరాబాదులోనే చుట్టుప్రక్కల రూ.10 వేల కోట్ల విలువైన భూమిని స్వాధీనం చేసుకునే అవకాశం వుందని చెబుతున్నారు. కాని సంపన్నుల చేతుల్లో చాలా మిగులు భూమి వుంది. వాటిని స్వాధీనం చేసుకోడానికి మరి ప్రభుత్వం ఏం చర్యలు తీసుకుంటోంది? అది బడ్జెటులో పేర్కొని వుంటే బాగుండేది. ఇప్పటికైనా ప్రభుత్వం చెప్పాలి. కూకట్‌పల్లిలో ఒక రైతు 400 ఎకరాలు అరబన్‌ల్యాండ్ సీలింగు లేనందున ఒక సెంటు భూమి కూడా యివ్వకుండా ఆక్రమించుకుంటే, కమిటీ వేశారు. మేము అక్కడకు వెళ్లాం. అధికారులు అనేక సజెషన్సు యిచ్చారు. మరి ఆభూమి దొంగతనంగా రిజిస్ట్రేషను చేస్తున్నారు. అధికారులు రిజిస్ట్రేషను ఆపుజేస్తామని, మిగులుభూమిగా ప్రకటిస్తామని కమిటీతో చెప్పారు. కాని ఆచరణలో చూస్తే అక్రమ కట్టడాలు వస్తున్నాయి. ఈ విధంగా ప్రభుత్వ భుములు అన్యాక్రాంతం అయ్యే పరిస్థితి వుంది. ఈ కమిటీలు గాని, ప్రభుత్వ నిర్ణయాలు గాని క్రింది స్థాయిలో పోకపోతే మరి ఈ భూములను ఎట్లా రక్షిస్తారు?

పట్టాదారు పాసుపుస్తకాలు, ఆర్.ఓ.ఆర్. పద్ధతి తెచ్చారు. హర్షించదగిన ప్రయత్నమే. గత 5 సంవత్సరాల నుంచి ఈ ప్రయత్నం చేస్తున్నారు. వందశాతం

పాసుపుస్తకాలు యివ్వలేదు. అనేక అవకతవకలు యిందులో వున్నాయి. అందరికీడిస్‌ప్యూట్ లేకుండా చూసి యివ్వాలి.

మా నల్గొండ జిల్లాలో పట్టాదారు పాసుపుస్తకాలు 98 శాతం పంచామని చెబుతున్నారు. ఎప్పుడో రిపోర్టు పంపితే పాసుబుక్కు వుంటేనే రిజిస్ట్రేషను చేయమని చెబుతున్నారు. కాని పాసుబుక్కు 98 శాతం పంచలేదు. కేవలం 75 శాతం మాత్రమే పంచడం జరిగింది. ఈనాందారుకు పాసుబుక్కు యివ్వలేదు. వాళ్ళ భూములను అమ్ముకోవాలన్నా, కొనుగోలు చేసుకోవాలన్నా అవస్థలు వస్తున్నాయి. అమ్మేవాడికి, కొనేవాడికి పాసుబుక్కు లేకపోతే రిజిస్ట్రేషన్ చేయం అని చెబుతున్నారు. ఆ విధంగా ఇబ్బందులు పెడుతున్నారు. ప్రభుత్వం ఒకసారి రెవ్యూ చేసి, వారి భూములను వారు స్వేచ్ఛగా అమ్ముకోడానికి, కొనుగోలు చేసుకోడానికి పరిస్థితులు కల్పించాలి.

వి.ఎ.ఒ.ల పద్ధతి పెట్టి పట్వారీలు, పటేలు పద్ధతి తీసివేశారు ఎన్.టి.రామారావు గారి హయాములో, కాని ఒక పక్క ఆ పద్ధతి పోయినప్పటికీ అతనే వి.ఓ.ఓ.గా వచ్చి గ్రామాలలో అనేక యిబ్బందులకు ప్రజలను గురి చేస్తున్నాడు. అతడు ఎమ్మార్వోలతో కుమ్మక్కయినందుకు రైతు స్వేచ్ఛగా రికార్డులు చూసే పరిస్థితి లేకుండా వుంది. ఖచ్చితంగా గ్రామాలలో పంచాయితీ రికార్డులలో ఎవరి భూములో, ఎవరు సేద్యం చేస్తున్నారో చూపించడానికి ఒక పద్ధతి పెడితే బాగుంటుంది. వి.ఓ.ఓ.ల విషయంలో కంప్లయింటు చేస్తే చర్య తీసుకోవడం లేదు. రికార్డులు సక్రమంగా రాయబడాలి. పేదవాళ్ళకు ఉపయోగపడాలి.

గ్రామ సేవకులు రాష్ట్రంలో సుమారు 58 వేల మంది వరకూ వున్నారు. వీరు దళితులు, నిమ్నజాతుల వారూను. వీరు పేరుకి పార్టుటైమ్ ఉద్యోగులు. కాని వీరు 24 గంటలూ ఫుల్‌టైము ఉద్యోగం చేస్తూ, రెవెన్యూ అధికారి వచ్చినా, పోలీసు అధికారి వచ్చినా పంచాయతీరాజ్ అధికారి వచ్చినా వారి పనులకు హాజరవుతూ నామమాత్రపు జీతంతో రూ.600 లకు పని చేస్తున్నారు. వీరి జీతం పెంచి, పేదవారికి సహాయం చేయాలి. వారికి సైకిలు యివ్వాలి. గ్రూప్ ఇన్సూరెన్సు కల్పించి, స్కేల్సు యివ్వండి. వారిలో డిగ్రీలు, పోస్టుగ్రాడ్యుయేషను చేసినవాళ్ళు వున్నారు. వారికి వి.ఎ.ఓ.లుగా ప్రమోషన్సు యివ్వాలి. జీ.ఓ.లు యిచ్చినప్పటికీ అమలు విషయంలో న్యాయం జరగక వారు నానా అవస్థలూ పడుతున్నారు. మనమందరం కూడా ఈ దేశపౌరులమే. దేశానికి, రాష్ట్రానికి సేవ

1.10 మ.

చేశాము కాబట్టి ప్రయోజనాలు కావాలని వారు కోరుతున్నారు, మాకు మీరు అమలు చేసే విధానం చాలా లోపభూయిష్టంగా ఉంది, అది లేకుండా చేయాలని కోరుతున్నాను. ఈనాం భూములను ఇవ్వాలని చెప్పారు. చౌతా ఈనాములు గానీ, సేవకుల ఈనాములు గానీ పూర్తి స్థాయిలో పంపిణీ జరగలేదు. అవి వారి స్వాధీనం చేసి బేషరతుగా

హక్కులు కల్పించి డీడ్స్ ఇస్తే వారు సేద్యం చేసుకొంటారు. ఆవిధంగా చేయకపోవడం వలన సహకార రుణాలు గానీ ఇతర క్రాప్‌లోన్స్ గానీ వారికి రాక ఇబ్బంది పడుతున్నారు. అందరికీ పాస్‌బుక్‌లు ఇచ్చి హక్కులు కల్పించాలని కోరుతున్నాను. ఈ జూన్‌నెలలో జరిగే రైతు సదస్సు లోపల ఒక నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాను ఈనాం భూములకు సంబంధించి పూర్తి స్థాయిలో పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. స్వాతంత్ర్యసమరయోధుల పెన్షన్లు ప్రభుత్వం ఈమధ్య పెంచింది. అది కేంద్రప్రభుత్వ పెన్షన్ స్థాయితో ఈ ప్రభుత్వం కూడా పెంచితే మంచిది. ఇప్పుడు 50 సంవత్సరాల స్వతంత్ర స్వర్ణోత్సవాలు జరుగుతున్నాయి. ఇంకా బ్రతికివున్న సమరయోధుల సంఖ్య తక్కువగా వుంది. తప్పిపోయిన పెన్షను దరఖాస్తులు కూడా ఏమయినా వుంటే పరిష్కరించి వెంటనే పెన్షన్ సౌకర్యం కల్పించాలి. కొంతమంది ఆర్థిక పరిస్థితి మరీ అధ్వాన్నంగా ఉంది. కాబట్టి వెంటనే తగుచర్యలు చేపట్టాలని కోరుతున్నాను. సర్వే అండ్ ల్యాండ్ రికార్డులకు సంబంధించి హైదరాబాదు నుండి జిల్లాస్థాయి వరకు ఆఫీసులు వున్నాయి. కానీ రైతులకు సంబంధించిన సర్వేలు పరిష్కారం కావడంలేదు. రైతుల మధ్యతో గట్ల వద్ద ఏమయిన తగాదాలు వచ్చినా కూడా కోతిని రొట్టెలు పంచమంటే అటు ఒకటి ఇటు రెండు, అటుతక్కువ ఇటు ఎక్కువ, ఇటు ఎక్కువ అటు తక్కువ చేసి చివరకు ఏదీ లేకుండా చేసిన పద్ధతిలో వారు సర్వే సమస్య వస్తే పరిష్కరించకుండా తప్పుడు సర్టిఫికేట్లు ఇచ్చి ఎడి.స్థాయి నుండి పై స్థాయి వరకు తిరిగే పరిస్థితి వస్తుంది తప్ప పై నుండి క్రింది వరకు అధికారులు వున్నా సమస్య పరిష్కారం కావడం లేదు. విజయభాస్కర రెడ్డిగారి కాలంలో భూములు సర్వే చేస్తామని చెప్పారు. ఇప్పటి వరకు ఏమీ లేదు. ఉన్న పాత కాగితాలకు చెదలు పట్టే పరిస్థితి ఉంది. ఇప్పుడు సాటిలైట్స్ పెరిగాయి. కంప్యూటర్స్ వచ్చాయి కాబట్టి భూసర్వే చేపట్టి ఆ రికార్డులు క్రిందిస్థాయి ప్రజలకు కూడా అందుబాటులోకి తేవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఎన్.టి.రామారావుగారు కూడా సర్వే విషయం ఆలోచిస్తానని చెప్పడం జరిగింది. ఇప్పటికి మూడున్నర సంవత్సరాల కాలం అయినా ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకొందో తెలియదు. ప్రతి జిల్లాలోనూ జిల్లా కార్యాలయ సముదాయం కడతామని చెప్పారు. పాత స్థలాలు అమ్ముకొని కట్టుకోమని చెప్పారు. చాలా జిల్లాలలో కడుతున్నారు. నల్గొండ జిల్లాలో కూడా కలక్టరు కార్యాలయం వద్ద పెద్ద భవన సముదాయం కడుతున్నారు. 2 కోట్ల 83 లక్షలలో కట్టే ఈ భవనానికి మరొక 80 లక్షల ఖర్చుతో కొన్ని మార్పులు చేస్తే ప్రభుత్వానికి ఎంతో ఆదా అవుతుంది. దానిక్కై ఈ 80 లక్షల మొత్తానికి ఇంజనీరింగ్ పర్మిషన్ కావాలని ఆర్ అండ్ బి అధికారులను అడిగితే ఇవ్వడంలేదు. ప్రతి నెల ప్రభుత్వ ఆఫీసుల అద్దెరూపంగా 1 లక్షా రూపాయలు ఖర్చు అవుతున్నది. ఈ 80 లక్షలు ఇంజనీరింగ్ పర్మిషన్ ఇస్తే ఆ డబ్బు మిగిలే అవకాశం ఉంది. ఆర్ అండ్ బి, రెవిన్యూ అధికారుల మధ్య సమన్వయం లేకపోవడం వలన చాలా భవనాలు అసంపూర్తిగా మిగిలిపోతున్నాయి. ప్రభుత్వం దీనిపై వెంటనే చర్య తీసుకోవాలి. అదేవిధంగా భూమిశిస్తుకు సంబంధించి రద్దు చేశారు సంతోషం. నీటితీరువా పారకం అవుతున్న వాటికి వేస్తే అభ్యంతరం లేదు. స్థిరీకరించిన ఆయకట్టు అంతకే టైల్‌ఎండ్‌లో నీరు రాకున్నా శిస్తు వసూలు

చేస్తున్నారు. సాగర్ ప్రాజెక్టు క్రింద రెండు రకాలుగా వసూలు చేస్తున్నారు. విద్యుత్‌మోటార్లు పెట్టుకొని పొలాలు పండించుకొంటుంటే నీటితీరువా వసూలు చేస్తున్నారు. ఒకవైపు కరంటు బిల్లు కట్టవలసి వస్తున్నది. ఇది ప్రభుత్వదృష్టికి మంత్రిగారి దృష్టికి కూడా తెచ్చాము. క్రిందకు రాశామని అన్నారు. పైనుండి క్రిందికి రెండు సంవత్సరాల నుండి ఆదేశాలు రావు. రైతులు రెండు సంవత్సరాల నుండి హైదరాబాద్ చుట్టూ తిరుగుతూనే వున్నారు. ఒకటే పన్ను అని మంత్రిగారు ప్రకటన చేసినప్పటికీ ఆచరణలో రెండు పన్నులు కట్టవలసి వస్తున్నది. విధానం పై ఒక నిర్ణయం తీసుకొని ఒకేపన్ను చెల్లించేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఎం.ఆర్.వో పట్టణ కేంద్రాలలో వుంటారు. జిల్లా కేంద్రాలకు తరచు మంత్రులు వస్తుంటారు. స్టేట్ ఆఫీసర్స్ వస్తున్నారు. ఆ గెస్ట్‌హౌస్‌లకు వారి చుట్టూ తిరగడం తప్ప ప్రజలకు కావలసిన సర్టిఫికేట్లు గానీ ఇతరంగా గానీ అందుబాటులో ఉండడంలేదు. కాబట్టి ఎం.ఆర్.వో స్థాయి ప్రొటోకాల్ ఆఫీసర్‌ను మండల కేంద్రాలలో పెడితే వారు ప్రజలకోసం పనిచేసే అవకాశం ఉంటుంది. ప్రభుత్వం దీనిని వెంటనే పరిశీలించాలని కోరుతున్నాను. ప్రకృతి వైపరీత్యాలు ప్రతి సంవత్సరం వస్తూనే వున్నాయి. వరదలు వస్తున్నాయి. అనావృష్టి వస్తున్నది. తెలంగాణాలో అనావృష్టి, రాయలసీమలో అనావృష్టి, తీరప్రాంతంలో వరదలు. అనావృష్టి విషయంలో ప్రభుత్వానికి సరైన ప్రణాళిక లేదు. తెలంగాణా ప్రాంతంలోని కరువు జిల్లాల నుండి ప్రభుత్వం నివేదిక తెప్పించుకోవాలి. జిల్లా కలక్టరును అడిగాము అని అంటారు. కరువు ఎప్పుడువచ్చింది? మీరు అడిగిన తరువాత రిపోర్టు వచ్చేది ఎప్పుడు? కరువులో నష్టపోయిన ప్రజలను ఆదుకొనేది ఎప్పుడు? ఏదో వంతుగా చెప్పేది తప్ప నిజంగా కరువులో ఉను ప్రజలను ఆదుకోవాలని లేదు. జూన్ వరకు కరువు వుంటుంది అని అన్నారు. కానీ అక్టోబరు వరకు కరువు కొనసాగుతుంది. జూన్‌లో వర్షాలు వచ్చి పంటవేస్తే అది రైతు చేతికి వచ్చేవరకు కరువు వుంటుంది. అక్టోబరు వరకు ఇదే పరిస్థితి వుంటుంది. అక్టోబరు వరకు కరువు నుండి ఆదుకోడానికి ఏదయినా ప్రణాళిక రూపొందించారా? కరువులో వ్యవసాయ కార్మికులకు పని దొరికే విధంగా చూడాలి. పంట నష్టపోయిన రైతు పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. చలి తక్కువగా ఉండడం వలన వరిపంట నూటికి 40 శాతం మాత్రమే వచ్చింది. మామిడి పంట పోయింది. వీరందరినీ ఆదుకోడానికి ప్రభుత్వం సరైనచర్యలు తీసుకోవాలి. ప్రభుత్వం ఇప్పుడయినా స్పందించాలి. తుఫాను సందర్భంలో 62 కోట్ల రూపాయలు ముఖ్యమంత్రి సహాయనిధికి వచ్చింది. అది ఏ రకంగా ఖర్చు చేశారు? ఎంత ఖర్చు చేశారు? ఆ వివరాలు తెలియజేయవలసి ఉంది. ట్రాన్స్‌పరెన్సీ ఉండడం మంచిదని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మంచినీటి సమస్య చాలా తీవ్రంగా ఉంది కానీ జిల్లాకు 50 లక్షలు మాత్రమే ఇచ్చారు. రాష్ట్రం మొత్తం మీద 867 మండలాలు ఉంటే మీరు ఇచ్చిన డబ్బుతో గ్రామానికి ఒక్కబోరు వచ్చే పరిస్థితి లేదు. కరువు నిధులు పరిపోవు. ఒక్కొక్క జిల్లాకు 3, 4 కోట్లు ఇచ్చి సమస్య పరిష్కరించాలని కోరుతున్నాను.

1.20 మ. | రిజిస్ట్రేషను, స్టాంపుల శాఖ ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చే శాఖ ప్రజలు రిజిస్ట్రేషన్ చేసుకుంటే, వారి హక్కులను నిలబెట్టే శాఖ. ఈ శాఖ

లోపభూయిష్టంగా వుంది. క్రింది స్థాయినుండి పై స్థాయి వరకూ మీరు సంస్కరిస్తున్నారు. ఈ సంస్కరణలు క్రింది స్థాయిలో అమలు జరగడంలేదు. మోడల్ రిజిస్ట్రేషను పద్ధతిని మీరు ప్రవేశపెట్టారు. క్రింది స్థాయిలో మోడల్ రిజిస్ట్రేషను పద్ధతి అమలు జరగడంలేదు. అక్కడ అన్యాక్రాంతాలు, అక్రమాలు జరుగుతున్నాయి. స్టాంపుల అమ్మకానికి మధ్య దళారీలను పెట్టారు. కాని అలా మధ్య దళారీలను ప్రవేశపెట్టవలసిన అవసరం లేదు. రిజిస్ట్రేషను ఆఫీసును ఎం.ఆర్.ఓ. ఆఫీసుకు అటాచ్ చేసి అక్కడే రిజిస్ట్రేషను చేసి పాస్‌బుక్స్‌లో ఎంటర్ అయ్యే విధంగా చేస్తే ప్రభుత్వానికి ఖర్చు తక్కువ అవుతుంది, డీ-సెంట్రలైజ్ అవుతుంది. మండల స్థాయిలోనే రిజిస్ట్రేషను డాక్యుమెంట్లు అందుబాటులో వుండే విధంగా వుంటుంది. దీనిని పరిశీలించడం మంచిది. అదే విధంగా కంప్యూటర్లకు సంబంధించి కూడా.....

(అంతరాయం)

దేవాదాయ, ధర్మాదాయ శాఖకు సంబంధించి మనం చూస్తున్నాం దేవుని హుండీలో డబ్బులు వేస్తున్నారు. ఆ వేసిన డబ్బులను దేవునికి ఖర్చు పెట్టాలి. ప్రజల కోసం ఖర్చు పెట్టాలి. అలా కాకుండా బయట తినేవారు ఎక్కువ వున్నారు. యాదగిరి గుట్టలో అనేక అక్రమాలు, అవినీతి జరగడం మనం చూసాం. ఇంకా అనేక దేవస్థానాలలో చూస్తున్నాము. దీని విషయంలో దేవాదాయ శాఖ సరియైన శ్రద్ధ తీసుకోవలసిన అవసరం వుంది. అదే విధంగా దేవాలయ భూములకు సంబంధించి అర్హత గల పేదవారికి ఇళ్ళ స్థలాలు ఇచ్చే విషయంలో పేదవారు హౌస్ సైట్స్ కోసం దరఖాస్తులు పెట్టారు. ప్రభుత్వం కంపల్సరీ అక్విజిషన్ క్రింద భూమిని సేకరించి పేదవారికి ఇళ్ళ స్థలాలను ఇచ్చే అవకాశం వుంది. ఈ మధ్య కోర్టు కూడా సరియైనా తీర్పు నిచ్చింది. ఆ రకంగా పేదవారికి దేవాదాయ భూములను అక్వైర్ చేసి ఇవ్వాలని కోరుతున్నాను. అదేవిధంగా కౌలుదారులు దీర్ఘకాలంగా ఎవరైతే దేవాలయ భూముల మీద వున్నారో, వారికి పూర్తి స్థాయిలో హక్కులు కల్పించి, వారికి నామ మాత్రపు ధరకే భూములను ఇవ్వాలని కోరుతున్నాను.

సర్వే మరియు గణాంకాలకు సంబంధించి, ఈ శాఖ హైదరాబాదు నుండి క్రింది స్థాయి వరకూ వుంది. ఇది కూడా చాలా లోపభయిష్టంగా వుంది. ధరలకు సంబంధించి కాని, వర్షపాతానికి సంబంధించి కాని సరియైన లెక్కలు పై నుంచి క్రింది స్థాయి వరకూ రావడంలేదు. సరియైన లెక్కలు రాకపోవడంవల్ల రాష్ట్రం యొక్క ప్రణాళికలు తలక్రిందులవుతున్నాయి. సరియైన గణాంకాలు జరిగే విధంగా చేయాలని కోరుతూ, బడ్జెట్ సందర్భంగా మేము చేసిన సూచనలకు ప్రభుత్వం స్పందించి తగిన విధంగా జవాబు ఇవ్వాలని, అమలు చేయాలని కోరుతున్నాను. నాకు ఈ అవకాశం ఇచ్చిన మీకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అధ్యక్షా, 5 రోజుల తరువాత ఈడిమాండ్ల మీద మాట్లాడే అవకాశం దొరికింది. 8 డిమాండ్లున్నాయి. మీరు బెల్ కొడుతూనే వున్నారు. కొంత సమయం ఇవ్వాలని కోరుతున్నాను.

కమర్షియల్ టాక్సుల ద్వారా మన ప్రభుత్వం నడుస్తుందని నేను అనుకుంటున్నాను. కమర్షియల్ టాక్సుల సబ్జెక్టును ఆర్థిక శాఖామంత్రిగారూ, ముఖ్యమంత్రిగారూ కలసి చూస్తున్నారు. 1-4-1997 నాటికి పాత బకాయిలు మొత్తం రు.855.00 కోట్ల దగ్గర దగ్గర వుంటుంది. అదే రకంగా ఇందులో కొంత సడలించారు. రు.29,800.50 లక్షలు పరిగణనలోకి తీసుకోకుండా ఒదిలిపెట్టడం జరిగింది. తరువాత వివిధ పద్దుల వారీగా టేబుల్స్ ఇచ్చారు. వసూలు చేయవలసిన బాకీల మొత్తం రు.3,198.44 లక్షలు, సుప్రీం కోర్టు, హైకోర్టులు వాణిజ్య పన్నులకు సంబంధించి స్టే చేయబడడంవల్ల రు.1485.28, రెవిన్యూ రికవరీ చట్టం సెక్షన్ 17 క్రింద వచ్చే మొత్తంలో రు.4,317.64, అదే విధంగా శాఖ అధికారులతో వసూళ్ల పెండింగులో వున్న మొత్తం రు.56,947.59. అంటే దాదాపుగా రు.800.00 కోట్లు ఈనాడు ప్రభుత్వం వసూలు చేయవలసిన పరిస్థితి వుంది. కాని రాష్ట్ర ప్రభుత్వం అనుకున్నట్లుగా ఖజానాకు వచ్చే మొత్తం రు.4,200.00 కోట్లు. సంవత్సరానికి వచ్చేది రు.4,200.00 కోట్లు అయితే, ఏ రకంగా 1997 నాటికి రు.800.00 కోట్ల వరకూ పెరిగిందని నేను అడుగుతున్నాను. ఈ రకంగా పెద్ద మొత్తాలలో బకాయిలు పడడానికి, కోర్టులస్టే వుండడానికి, లేకపోతే వసూలు చేయకపోవడానికి ఎవరు బాధ్యులో మనం అర్థం చేసుకోవాలి. కోర్టుల స్టేలు వున్నపుడు మన స్టాండింగ్ కౌన్సిల్స్, మన అడ్వొకేట్స్ ఏమి చేస్తున్నారు, ప్రభుత్వాధికారులు ఏమి చేస్తున్నారు?

కమర్షియల్ టాక్సు డిపార్టుమెంటులో కొంతమంది ఐ.ఎ.ఎస్ ఆఫీసర్లను పెట్టారు. కొంతమంది డిపార్ట్‌మెంట్ ఆఫీసర్స్ కూడా వున్నారు. డెప్యూటీ కమీషనర్ లెవెల్‌లో కూడా పగడ్బందీగా వసూలు చేస్తామని చెబుతున్నా కూడా ఇంత పెద్ద బకాయిలు పడడానికి కారణం ఏమిటంటే డిపార్ట్‌మెంటులో అవినీతికి తావు వున్నది కాబట్టి బకాయిలు రోజు రోజుకూ పెరిగిపోతున్నాయి. ఈనాడు రు.4,000 కోట్లు ఏద్నైతే వసూలు చేయాలని మనం అనుకుంటున్నామో, 50 శాతం పన్నులు కూడా వసూలు చేయడంలేదు. వీరు సక్రమంగా వసూలు చేసినట్లయితే మన రాష్ట్రానికి రు.6,000 కోట్లు వసూలవుతుందనే నమ్మకం నాకుంది. ఈ డిపార్ట్‌మెంట్ అవినీతికి పాల్పడడంవల్ల వసూలు కావడంలేదు. అవినీతిని నిర్మూలించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఏ రకంగా పగడ్బందీగా ప్రయత్నం చేస్తున్నారో తెలియజేయాలని కోరుతున్నాను. ఈ డిపార్ట్‌మెంట్‌లో అవినీతి రోజు రోజుకూ పెరుగుతున్నది. దీనిని తగ్గించడానికి తీసుకున్న చర్యలు ఏమిటి?

ఈ సందర్భంగా ఒక ఉదాహరణ చెప్పదలచుకున్నాను. పేదవాడు ఉదయం పూట అల్పాహారంగా తీసుకునే బ్రెడ్‌ను డబుల్ రొట్టె అంటారు తెలంగాణా భాషలో, దానిపైన కూడా మీరు టాక్సు చేస్తే పేదవారికి మీరు చేస్తున్నదేమిటి? డబుల్ రొట్టె మీద ఇతర రాష్ట్రాలలో టాక్సులేదు. కాని మన రాష్ట్రంలో టాక్సు వుంది. ఇది మీరు వసూలు చేస్తున్నారంటే, పేదలకు మీరు అన్యాయం చేస్తున్నారు. ఈనాడు రు.800.00కోట్లు వసూలు చేయలేని పరిస్థితి వుంది. పేదవారు తినే డబుల్ రొట్టె మీద చేసే టాక్సును మీరు

విరమించుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను. డబుల్ రొట్టె మీద టాక్సు విరమిస్తున్నట్లుగా అశోక్ గజపతిరాజుగారు మాకు తెలియజేయాలి.

శాఖ ప్రక్షాళన విషయానికి వచ్చినపుడు, సరకుల రవాణాపై చెక్‌పోస్టులు పెట్టారు. ఆ చెక్‌పోస్టులగురించి ఈ శాసన సభలోనే చాలా సార్లు క్వశ్చన్ అవర్ ప్రభుత్వ పరంగా మీద్వారా అడగడం జరిగింది. అవి కూడా పగడ్బందీగా పనిచేయడంలేదు. అగ్రికల్చరిస్టులు తీసుకువెళ్ళే సరుకులను పట్టుకోవడంలేదని చెబుతున్నారు. కొన్ని వే బిల్స్ లేకుండా, టాక్సులు లేకుండా ట్రాన్స్‌పోర్టు జరుగుతున్నాయి. చెక్‌పోస్టుల వద్ద లక్షలాది రూపాయల టాక్సు ఎగ్గొట్టి ట్రాన్స్‌పోర్టు జరుగుతోంది. వారిపైన చర్య తీసుకోవడంలో పూర్తిగా విఫలం అవుతున్నాము. వీటిని పగడ్బందీగా నడిపేందుకు అక్కడ స్టాఫ్ తక్కువ వుంటే వారిని పెంచేందుకు ప్రయత్నించాలి.

అక్కడ అసిస్టెంట్ కమీషనర్, అసిస్టెంట్ కమర్షియల్ టాక్సు ఆఫీసర్ హోదాలో వుండేవారు సరిగా పనిచెయ్యకపోతే అక్కడ కమీషనర్‌గా ఎవరైతే వున్నారో, పద్ధ న్యాయుల ఒక పోస్టును క్రియేట్ చేసినట్లయితే చెక్‌పోస్టు పగడ్బందీగా నడుస్తుందనే అభిప్రాయం మాకు వుంది. అక్కడ వుండే పోస్టును అప్‌గ్రేడ్ చేయాలని నేను కోరుతున్నాను. ఎందుకంటే క్రింది స్థాయిలో అవినీతి జరుగుతోందని మీరు పదే పదే చెబుతున్నారు కాబట్టి అసిస్టెంట్ కమర్షియల్ టాక్స్ ఆఫీసర్ బదులు డెప్యూటీ కమర్షియల్ టాక్స్ ఆఫీసర్‌ను కాని, కమీషనర్, కమర్షియల్ టాక్సెస్‌ను కాని నియమించడానికి ప్రయత్నం చేయాలని మీద్వారా కోరుతున్నాను.

మన రాష్ట్రంలో చాలావరకు చిన్న చిన్న వ్యాపారస్థులుంటారు. కమర్షియల్ టాక్సువారు టాక్సు లేని దాని మీద కూడా జబర్దస్తీగా టాక్సు కట్టమంటారు. టర్నోవరు చూపించినా, చూపించకపోయినా, అవినీతికి పోయి కక్ష సాధింపు చర్యలకు గురి చేస్తున్నారు. చిన్న చిన్న వ్యాపారస్థుల మీద కక్ష సాధింపు చర్యలు లేకుండా చూడడానికి ప్రభుత్వం ప్రయత్నించాలి.

అదే విధంగా రిజిస్ట్రేషను ద్వారా కూడా మన ప్రభుత్వానికి ఆదాయం రావాలని కోరుకుంటున్నారు. ఇక్కడ వున్న భూమి విలువను ఎక్కువగా పెంచడంవల్ల రిజిస్ట్రేషన్లు తగ్గిపోయాయి. ఉదాహరణకు ఒక చోట చదరపు గజం భూమి రు.500/– వుంటే ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత, ముఖ్యంగా చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రిగా వచ్చిన తరువాత రు. 5,000/– చేసారు. ఈనాడు ఒక పేదవాడు భూమి కొనుకుంటే, భూమి విలువను పెంచినందువల్ల అతను రిజిస్ట్రేషను చేసుకోకుండా నోటరీ చేసుకోవడం కాని, లేక ఒక దస్తావేజు కాగితం మీద అగ్రిమెంటు చేసుకుని పెట్టుకోవడం జరుగు తోంది. అందువల్ల ప్రభుత్వానికి ఆదాయం తగ్గిపోతోంది. తద్వారా రిజిస్ట్రేషను ద్వారా మీరు ఆశించిన మొత్తం రావడంలేదు. ఈ 2 సంవత్సరాలలో విపరీతంగా పెంచారు. అసెంబ్లీలో పెంచుతారో లేక అసెంబ్లీ తరువాత ఆర్డినెన్సు ద్వారా పెంచుతారో మాకు తెలియదు. ఉన్న భూము

1.30 మ. విలువలు పెంచితే ఈ రిజిస్ట్రేషన్ ఫీజు ఎక్కువగా వస్తుందనే ఆలోచన వీరికి ఉంది. కాబట్టి ఈ భూమి విలువ పెంచకుండా రిజిస్ట్రేషన్ చేయడంలో శ్రద్ధ వహించాలి. ఇక హైటెక్ ప్రభుత్వం గురించి ఈనాడు చెప్పవలసిన అవసరం ఉంది. ప్రతి దానికి ఈ ప్రభుత్వంలో కంప్యూటరైజ్

చేస్తున్నారు. గంట లోపలే రిజిస్ట్రేషన్ చేసిన వారికి కాపీలు అందిస్తామని చెప్పడం జరుగుతోంది. అక్కడ మధ్య దళారులు ప్రజలను ఇబ్బందిపెడుతున్నారు. రిజిస్ట్రేషన్ చేసుకున్నా క్లియరెన్స్ సరిగ్గా లేదు. రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి ఇబ్బందులు తెలిసినవే. అర్బన్ ల్యాండ్ సీలింగ్‌లో కొంత సడలింపు తీసుకువస్తామని ముఖ్యమంత్రి చెబుతూ వచ్చారు. కేంద్రప్రభుత్వం అర్బన్ ల్యాండ్ సీలింగ్ విషయంలో సడలింపు తీసుకువచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నారు. మన రాష్ట్రంలో ఈ సమావేశాల లోపు అర్బన్ ల్యాండ్ సీలింగ్ సడలింపుకు ఏమయినా అస్కారం ఉన్నదా? ఇందులోని లూప్‌హోల్స్ తొలగించడానికి పేద ప్రజలకు ఇళ్ళు కట్టించి రిజిస్ట్రేషన్ చేయించడానికి వీరు తీసుకునే చర్యలు ఏమిటి? సీలింగ్ భూముల్లో ఇల్లీగల్‌గా కన్‌స్ట్రక్షన్స్ చేసుకోవడంతో ప్రభుత్వ భూములు మనకు దక్కడం లేదు. ఈ అర్బన్ ల్యాండ్ సీలింగ్ వచ్చి 20 సంవత్సరాలు అయినా సడలింపు ఇస్తేనే మనకు ఉన్న భూములను దక్కించుకుంటాము. మిగతా రాష్ట్రాల్లో అంటే, మద్రాసు, మహారాష్ట్ర, మొదలగుచోట్ల అర్బన్ ల్యాండ్ సీలింగ్ ఏ విధంగా అమలు జరుగుతుందో చూడాలి. అక్కడ పేద ప్రజలకు ఏ విధంగా సహాయం చేస్తున్నారో పరిశీలించాలి. గతంలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ క్రింద అఖిలపక్ష సమావేశం జరిగింది కాని సీలింగ్ విషయం ఏమీ తేల్చలేదు. అర్బన్ ల్యాండ్ సీలింగ్ ఉన్నప్పుడు ఇక్కడ పేద ప్రజలు ఉన్నారు. వారు తమ కుటుంబాలను పోషించుకోవాలంటే, ఆర్థిక పరిస్థితిని బాగు చేసుకోవాలంటే ఉన్న భూమిని వినియోగించుకోవాలి. ఈనాడు గజం భూమికూడా లేకుండా పోతోంది. అటువంటప్పుడు పేద ప్రజలకు భూమి పట్టాలు ఇప్పించాలి. ఉన్న భూమిలో 20, 30 శాతమో తీసుకుంటారా అనేది కావాలి. దీనిని 40 శాతంవరకూ చేసినా మాకు అభ్యంతరం లేదు. ఇంటీరియర్ ఏరియాలో 40, 50 శాతం ఇవ్వాలంటే, ఇచ్చే పరిస్థితి లేదు. అర్బన్ ల్యాండ్ సీలింగ్‌లో మన స్వాధీనంలో ఉన్న భూములని ఈ రకంగా సేకరిస్తే ఎక్కువ భూమి సేకరించే ఆస్కారం ఉంది. అప్పుడు ఆ భూమిని పేద ప్రజలకు ఇవ్వవచ్చును. ఇళ్ళు కట్టి ఇవ్వవచ్చు. ఈనాడు లక్షలాది మందికి ఇళ్ళపట్టాలు ఇచ్చినా ఏ ఒక్కరికి ఇల్లు కట్టలేని పరిస్థితి ఉంది. గత మూడు సార్లు నేను ఎం.ఎల్.ఏగా వచ్చినప్పటి నుండి 2,000 మందికి పట్టాలు ఇప్పించాను. అర్బన్ ల్యాండ్ సీలింగ్ క్రింద ఉన్న భూములు సర్‌ప్లస్ ల్యాండ్‌గా డిక్లేర్‌అయి ప్రభుత్వం తీసుకొని కలెక్టర్లకు హ్యాండోవర్ చేసిన తరువాత పనులు ప్రారంభించినప్పటికీ ఇంతవరకూ అవి జరగడం లేదు. కొందరు కోర్టుకి ఇళ్ళు కట్టడం లేదు. దీని వల్ల ఏమీ సాధించడం లేదు. ఈ అర్బన్ ల్యాండ్ సీలింగ్ మీద ఈ సభలోనే ఏదయినా సడలింపుకి సంబంధించి బిల్లును తీసుకువాలని కోరుతున్నాను.

ఛైర్మన్:- అది సెంట్రల్ యాక్ట్....

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- సెంట్రల్ గవర్నమెంట్‌కూడా ఒప్పుకుంటోంది. ఈ అసెంబ్లీలో తీర్మానిస్తే అది జరుగుతుంది. సెంట్రల్ గవర్నమెంటువారు కూడా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు.

ఛైర్మన్:– కేంద్రప్రభుత్వం చేసిన తరువాత మాట్లాడండి. మనం చేయడానికి వీలు లేదు.

(అంతరాయం)

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– ఇక రిజిస్ట్రేషన్ గురించి చెప్పదలచాను. 1997లో కేవలం రిజిస్ట్రేషన్ ద్వారా వసూలయినది చెబుతాను. ప్రతి సంవత్సరానికి 5,000 రిజిస్ట్రేషన్ కావాలి. 1997 మార్చి 2,620 రిజిస్ట్రేషన్స్ అయినాయి. 1995లో 4,500, 1996లో 3,600 1997లో 2,620 అంటే 5,000 రిజిస్ట్రేషన్ కావలసినవి సగానికి సగం పడిపోయింది. ఇలా ఎందుకని ప్రశ్నిస్తున్నాను? తప్పుగా భావించవలసిన అవసరం లేదు. విఠల్‌రెడ్డిగారు ఆ విధంగా మాట్లాడితే ఎలా? గ్రామాలలో 100 ఎకరాలలో ఎవరూ ఇవ్వలేదు. బినామీ పేర్లతో పెట్టుకుంటున్నారు. ఈనాడు ఆ భూములు ప్రకటించమనండి. 30 శాతం అయినా చెప్పమనండి. ఆ విధంగా అయితే పేదవారికి బాగా వచ్చే అస్కారం ఉంది. దున్నేవారికి భూమి ఇవ్వండి ఆ విధంగా ప్రభుత్వం ముందుకు రావాలి. టౌన్ సర్వే చాలా కాలం క్రితం చేయడం జరిగింది. అందువల్ల ఇబ్బందిగా ఉంది. టౌన్ సర్వే తిరిగి చేస్తారాఅని ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. ఏ సమస్య వచ్చినా, చాలా వరకు కలెక్టర్ కార్యాలయంలో ఉండే సర్వే సెటిల్‌మెంట్ అధికారి ఈ టౌన్ సర్వే రిపోర్ట్స్ ఇవ్వకపోవడం వల్ల చాలా మంది నిజమయిన వారికి లభించే భూమి లభించకుండా గుండాయిజం మొదలయినవాటివల్ల ఈ ల్యాండ్ గ్రాబింగ్ జరిగి ఎన్నో ఇబ్బందులను ఎదుర్కోవలసి వస్తోంది. సెన్సిటివ్ ఏరియాల్లో కొట్లాటలు జరుగుతున్నాయి. సరిహద్దులు ఏ విధంగా ఉన్నాయో నిర్ధారణ చేయడం లేదు. ఈటౌన్ సర్వేని జరిపించడానికి ప్రభుత్వం ముందుకు వస్తుందా? ఈ విషయంలో ఈనాడు చాలా కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. అవి పరిశీలించి ఆ భూములు వారికి చెందేటట్లు చేయాలని కోరుతున్నాను. ఎండోమెంట్స్ విషయానికివస్తే, దేవాదాయ శాఖలో ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ ఉన్నారు. దేవాలయానికి వచ్చే ఆదాయాన్ని సద్వినియోగపరచుకోవాలి. దేవుడికి వచ్చిన ఆదాయాన్ని దేవుడికే ఖర్చు పెట్టాలి. అదే సమంజసం. మారుమూల గ్రామాలలో పేదవర్గాలవారికి, బలహీనవర్గాలవారికి, దళితులకు మ్యాచింగ్ గ్రాంటు ఈ దేవాలయాలు నిర్మించుకోవడానికి ఇవ్వడంలేదు. అక్కడ దేవాలయాలు నిర్మించవలసిన అవసరం ఉంది. రు.10,000/– ఇవ్వడం జరుగుతోంది. కాని మందిరాలు కట్టే పరిస్థితి లేదు. అసలు దేవాలయాలు కావాలని, అభివృద్ధి చేయాలని ఎవరయితే ముందుకు వస్తున్నారో వారికి మ్యాచింగ్ గ్రాంటు ఇవ్వడం లేదు. ఎవరయినా తెలుగుదేశం ట్రస్ట్‌బోర్డ్‌వారుగాని, సదరు కార్యకర్తలుగాని ఉన్నట్లయితే వారి ప్రపోజల్స్ శాంక్షన్ అవుతున్నాయి. మిగతా పార్టీలవి, మా పార్టీవి ప్రపోజల్స్ శాంక్షన్ చేయడం లేదు. ఇక ట్రస్ట్ బోర్డ్స్ మెంబర్స్‌ని చూసినట్లయితే వారిని దేవాదాయ శాఖ కమీషనర్ లేదా, డెప్యూటీ కమీషనర్ లేదా అసిస్టెంట్ కమీషనర్ నియమించాలి. కాని వారిని మంత్రిగారు నియమిస్తున్నారు. ఈ విషయంలో లోకల్ ఎం.ఎల్.ఏకి విలువ లేదు.

ఛైర్మన్:- ఎం.ఎల్.ఏ చెప్పడానికి వీలు లేదు.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- మేము రికమెండ్ చేసేవారు, అనగా, భక్తులు ఉంటారు. మాకు అవకాశం కల్పిస్తే ఆ దేవాలయ పునర్నిర్మాణానికి, అభివృద్ధికి సక్రమంగా మందిరంలో పూజలు, పునస్కారాలు జరిపించడానికి ఆస్కారం ఉంది. కాబట్టి అలా చేసేవారు, మంచివారిని ట్రస్ట్‌బోర్డ్‌లో పెట్టాలని కోరుకుంటున్నాను. ఇక రెవెన్యూ విషయానికి వస్తే, రెవెన్యూ శాఖామంత్రిగారు చెప్పారు. గత మూడు సంవత్సరాల నుండి హైదరాబాదుకు కలెక్టర్ ఉన్నారు. భన్వర్‌లాల్‌గారు, చాలా మంచివారు. కాని అక్కడ జాయింట్ కలెక్టర్ ఎవరూ లేరు. మూడు నాలుగు పర్యాయాలు ముఖ్యమంత్రి గారు ముగ్గురు, నల్గురు అభ్యర్థులను ఇచ్చినా ఆ పోస్టు భర్తీ చేయకపోవడానికి కారణమేమిటి? వారే (అభ్యర్థులు) స్వతహాగా వెళ్ళిపోతున్నారా? లేక అక్కడ వారిని పనిచేయనియకుండా ఇబ్బందులకు గురిచేస్తే వెళ్ళిపోతున్నారా? జాయింట్ కలెక్టర్ లేకుండా కలెక్టర్ లేకుండా కలెక్టర్ ఆఫీస్ ఎట్లా పనిచేస్తుంది? జన్మ భూమినీ, కార్యక్రమాలనీ వివిధ కార్యక్రమాలు చేపడుతున్నారు. దీనిని దృష్టిలోపెట్టుకొని జాయింట్ కలెక్టర్‌ని నియమించాలని కోరుతున్నాను. 8 డిమాండ్స్ పై మాట్లాడాల్సి ఉన్నప్పటికీ, మాకు సమయం చాలా తక్కువ కేటాయించారు. మాకు సమయం ఎక్కువగా ఇస్తే మేము ఇంకా అనేక సూచనలు చేసేవారం. మేము సూచనలు చేస్తామన్నా మీరు వినే పరిస్థితిలో లేరు.

(అంతరాయం)

**శ్రీ టి.దేవేందర్‌గౌడ్:- శ్రీ బాల్‌రెడ్డి గారు ఒక్క రామాలయం గురించి తప్ప అన్ని దేవాలయాల గురించి, భూముల సమస్యల గురించి, కమర్షియల్ ట్యాక్స్ శాఖ గురించి అన్నీ చెప్పారు. ఇంకా మేము వినే పరిస్థితిలో లేమని వారంటే ఎట్లా?**

**శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- నేను ఏమీ చెప్పలేదు. సిటీ విషయాలు చెప్పిన తరువాత రాష్ట్రానికి సంబంధించిన విషయాలకు వస్తాను.**

**(సభలో నవ్వులు)**

**ఛైర్మన్:- ఆల్‌రెడీ వచ్చారు.**

**శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- రాష్ట్రంలో తుఫానులు వచ్చినప్పుడు ఇతర రాష్ట్రాల నుండి కేంద్ర ప్రభుత్వం నుండి విరాళాలు అందుతున్నాయి. ఆ విధంగా మన రాష్ట్రానికి రూ.1332 కోట్లు వచ్చాయి. వాటిని ఏ విధంగా ఖర్చు చేశారు? అఖిలపక్షం, కమిటీలు**

ముఖ్యమంత్రిని అడిగినా ఖర్చు చేయలేదు. చేసిన ఖర్చులను లెఖ్ఖ చూపడం లేదు. తుఫాను బాధితులకు సహాయం చేయాలి కదా, ఆ సొమ్ము ఏమి చేశారు?

శ్రీ టి.దేవేందర్ గౌడ్:- అధ్యక్షా, రూ.1332 కోట్లు వచ్చాయని సభ్యులు చెప్పారు. బ్రేకప్ఏమిటో చెప్పమనండి. మేము కూడా వెతుక్కుంటాం. మరీ సిట్ నుండి స్టేట్‌కి వెళ్లినప్పుడు అంత ఫాస్ట్‌గా వెళ్లిపోతే ఎట్లా?

(అంతరాయం)

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- ఇది ఒకసారే వచ్చింది కాదు. 10 పర్యాయాల నుండి వచ్చింది. పేపర్స్ పంపించమంటే పంపిస్తాను. రూ.75.5 కోట్లు సి.ఎం.రిలీఫ్ ఫండ్ క్రింద వచ్చింది. హైటెక్ ముఖ్యమంత్రిగారు హైటెక్ స్పీడ్‌గా ఖర్చు చేయమని చెప్పినా ఆ డబ్బుని ఖర్చు చేయడం లేదు. మీరు ప్రజలను ఏ విధంగా ఆదుకొంటారు. ఆ డబ్బు అసలు ఖర్చు అయ్యిందా? లేదా? ఆ వివరాలు కూడా తెలియజేయమని కోరుతున్నాను. శ్రీ దేవేందర్‌గౌడ్ గారు వివరాలు అడిగారు. ఆయనకు ఈ పేపర్స్ పంపిస్తున్నాను. ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ కరణం రామచంద్రరావు (మెదక్):- అధ్యక్షా, సమయాభావం ఉన్నందున రెవిన్యూ మరియు ఎండోమెంట్ శాఖలకు సంబంధించి కొన్ని సూచనలను చేస్తాను. రెవిన్యూ శాఖ చాలా ముఖ్యమైనది. సామాన్య ప్రజలకు, గ్రామీణ ప్రాంతాలలో ఉండే నిరుపేదలందరికీ ఈ శాఖ చాలా ఉపయోగపడుతుంది. అలా ఆలోచన చేసే తెలంగాణాలో ఉర్దూలో ఒక సామెత ఉంది - "వక్త్ గుజారీ ఉమర్ గుజారీ". అంటే జాప్యం జరుగుతోందని అనడానికి నిదర్శనం. దానికి (శాఖను) చాలా ప్రక్షాళన చేసి సామాన్యుల యొక్క సమస్యలను శాశ్వతముగా పరిష్కరించాల్సిన బాధ్యత ఈ శాఖపై ఉంది. నిరుపేదలు ఈ శాఖ క్రింద వస్తారు. అస్సైన్‌మెంట్ ల్యాండ్, ల్యాండ్ సీలింగ్ భూములకు సంబంధించిన రికార్డులు ఈ శాఖలో ఉంటాయి. సర్వే సెటిల్‌మెంట్ మరియు ల్యాండ్ రికార్డులు ఈ శాఖకు అనుబంధముగా ఉంటాయి. ఈ విధంగా చూస్తుంటే నాలుగంచల విధానం కనిపిస్తుంది. ఒకటి గ్రామస్థాయిలో, రెండు మండల స్థాయిలో, మూడు రెవిన్యూ డివిజన్ స్థాయిలో, నాలుగు కలెక్టర్ స్థాయిలో ఉంటుంది. రాష్ట్ర స్థాయికి వస్తే అక్కడ నుండి కమీషనరేట్‌కి దాని తరువాత ప్రభుత్వానికి వస్తాయి. ఎవరైనా సామాన్యుడు అర్జీ పెట్టుకొంటే గ్రామ స్థాయి నుండి ప్రభుత్వ స్థాయికి రావడానికి ఎంత కాల పరిమితి ఉంటుందో చెప్పలేని పరిస్థితి ఉంది. కనుక దీనిని ప్రక్షాళన చేయాల్సిన పరిస్థితి ఉంది. కనుక ఈ విధానాన్ని ప్రక్షాళన చేసి జవాబుదారీ చేసి శాశ్వతపరిష్కారం చేసి సామాన్యుడికి అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేస్తున్నాను. నిరుపేదలు ఉండేది గ్రామ ప్రాంతాలలో అని చెప్పనక్కర లేదు. గ్రామాలలో అస్సైన్‌మెంట్ ల్యాండ్స్ ఉంటాయి. చిన్న కమతాలకు పట్టాదార్లు ఉంటారు. మనం ల్యాండ్ సీలింగ్ పెడితే పట్టాదార్లు పోయినా వారి రికార్డులు ఈనాడు లేని పరిస్థితులు గ్రామ స్థాయిలో

ఉన్నాయి. దీని వల్లనే గ్రామాలలో లేని తగాదాలకు మూలకరమైన పరిస్థితులు కనిపిస్తున్నాయి. పట్టాదారు పాస్ బుక్స్ సిస్టం ప్రవేశ పెట్టినప్పటికీ ఇంకా అవి అందని పరిస్థితులు ఉన్నాయి. సత్వరమే అన్ని గ్రామాలలో పట్టాదారు పాసు పుస్తకాలు ఇవ్వాల్సిన అవసరం ఉంది. పట్టాదారు పాస్ పుస్తకాలు, రికార్డ్ ఆఫ్ రైట్స్ పెట్టినా ఇప్పటి వరకు సక్రమంగా ఉండి సామాన్య రైతుకి పట్టాలు వచ్చే పరిస్థితి లేదు. గతంలో గ్రామీణ ప్రాంతాలలో పహాణీలు చేపాన్నిలు వేరుగా ఉండేవి. దాని క్రింద భూమి కల్టివేషన్ చేసే వ్యక్తి పేరు రికార్డులలో వచ్చేది. ఎవడెవడు కాస్తు చేస్తున్నాడో ఉండేది. పట్టేదారు పాస్ బుక్స్ వచ్చినాక కార్యక్రమాలు ఎంత తీవ్రమైనా రికార్డులు లేని పరిస్థితి వచ్చిందని చెప్పడం చాలా ఇబ్బంది కరమైన విషయమే. ఒక రైతుకి నాలుగైదు చోట్ల 10 ఎకరాల భూమి ఉంటే ఏ సర్వే నెంబరులో ఏ పంట పండిస్తున్నాడనే వివరం సరైన పద్ధతిలో దొరకని పరిస్థితులు ఈనాడు ఉన్నాయి. ఇదే తగాదాలకు మూలం ఔతోంది. రికార్డులు సరిగా మెయిన్‌టేన్ అయ్యేట్లు ఏ భూమిలో ఏ పంట ఉందనే మాదిరిగా దేని కింద పన్ను వేయాలి అనే మాదిరిగా ఆ రికార్డులు సరిగా ఉంటే పాస్ బుక్స్‌లో ఆ సిస్టం ఇన్‌కార్పోరేట్ అయ్యేట్లు చూడాల్సిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను. మండాలాలకు వెళితే సామాన్యులు, విద్యలేని వారు వారి భూముల సమస్యలు చెప్పుకోడానికి రెవిన్యూ ఆఫీసుకి వెళితే అక్కడ పనులు జరగవన్న పరిస్థితి వారు వస్తున్నారు. ఆత్మ విమర్శ చేసుకోవాల్సిన అవసరం లేదా? అన్ని విషయాలు గమనించి జవాబుదారీ వచ్చేట్లు చేస్తే బాగుంటుంది. అర్జీ ఇచ్చిన 15, నెల రోజులలోనే సమాధానం వచ్చే మాదిరిగా, ఆ సమస్యా పరిష్కరించేట్లు జవాబుదారీ పెట్టాలని విజ్ఞప్తి చేస్తున్నాను. మంత్రిగారు ఈ విషయమై ఆలోచించాలని కోరుతున్నాను. రెవిన్యూ సదస్సులను ఏర్పాటుచేశారు. కొంతవరకు ఇవి ఉపయోగకరంగానే ఉన్నాయి. రెవిన్యూ సదస్సుల్లో ఎన్ని ధరఖాస్తులు వచ్చాయి? ఎన్ని పరిష్కారమయ్యాయి ఇంకెన్ని సమస్యలు పరిష్కారించామన్న అంశాలు చర్చించబడతాయి కాబట్టి ఆ సదస్సుల్లో సమస్యలకు కొంత పరిష్కారం వస్తుంది అలా చేస్తున్నా పూర్తి ఫలితాలు మాత్రం రావడం లేదు. ల్యాండ్ సీలింగ్ విషయంలో ప్రభుత్వ భూములు, పట్టాలు చేసే విషయం వచ్చినప్పుడు చూస్తే ఇది నిరంతరంగా జరుగుతున్న ప్రక్రియ. సీలింగ్‌లో వచ్చిన భూమిని భూమిలేని నిరుపేదలకు ఇవ్వాలి. ఇవి సత్వర పరిష్కారం కావాలి.

1·50 మ· ఈ సమస్య ఎప్పటికప్పుడు పెరుగుతూనే వుంది. ఈ పరిస్థితిని దాటాలని తమ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. అందుకొరకు ఒక టైము బౌండు ప్రోగ్రాము పెట్టాలని, సర్‌ప్లస్ ల్యాండు ఎంతన్నది చూసేందుకు ఈనాడు అస్సైన్‌మెంట్ కమిటీలు పెట్టారు, అవి వున్ననప్పటికీ ఆశించిన మేరకు సమస్యలు పరిష్కారం చేసుకోలేక పోవడం శోచనీయం. రెవిన్యూ అర్జీలను, అస్సైన్‌మెంట్ కమిటీలద్వారా సత్వరం పరిష్కరించ వలసిన అవసరం ఎంతైనా వుందని మనవి చేస్తున్నాను. సంబంధిత మంత్రిగారు ఈ విషయాన్ని గమనించి టైమ్ బౌండు కార్యక్రమం ద్వారా సమస్యల కంక్లూడ్ చేయాల్సి వుందని తమ ద్వారా మనవి చేస్తున్నాను. పేదలకు యిచ్చే భూములు వ్యవసాయ యోగ్యమైనవి వుండటంలేదు. అస్సెస్‌మెంట్ కమిటీలు వున్నప్పటికీ ల్యాండును అస్సైన్ చేయడంలో అవకతవకలు జరగడం మూలంగా రైతులకు యిచ్చేటువంటి భూములు

వ్యవసాయ యోగ్యం కాక రైతులు పేదవారు నిష్ప్రయోజనకరమైన వ్యవసాయ భూములు పేదలకు అందేలా తగు చర్యలు తీసుకుని తగు కార్యక్రమాన్ని చేపట్టవలసిందిగా తమద్వారా విజ్ఞప్తిచేస్తున్నాను.

అప్పీల్ లెవల్స్ గమనించినట్లయితే, ఆర్.డి.ఓ. స్థాయిలో, రాష్ట్రస్థాయిలో కమీషనరేట్ స్థాయిలో, గ్రామీణ స్థాయిలో జరగవలసి వుంది. అయితే యిన్ని లెవల్స్‌లో కార్యక్రమం పూర్తి చేయబడాలంటే కాలయాపన బాగా జరుగుతోంది. సమస్యల సత్వర పరిష్కారానికి ఈ విధానం పనికిరాదని తమ ద్వారా విన్నవించుకుంటున్నాను. ఇదివరలో రెవిన్యూ భూములపై ఈలాంటి విమర్శ వుండేది. ఇప్పుడు ఛార్జ్‌వైజ్‌గా, ప్రతి దానికీ కమీషనరేట్స్ ఏర్పాటు చేయబడ్డాయి. అందువల్ల ప్రతి విషయంలోనూ ఆయా కమీషనరేట్స్‌కు ఏర్పాటు చేయబడ్డాయి. అందువల్ల ప్రతి విషయంలోనూ ఆయా కమీషనరేట్స్‌కు విషయాన్ని తెలుపుతూ లెటర్స్ రాయాలి. ముందుగా కమీషనరేట్‌కు అక్కడినుంచి మినిష్టరుకు తెలిపి సమస్య పరిష్కరించబడే సరికి చాలా కాలయాపన జరుగుతున్నది. అందువల్ల సమస్యలు సత్వర పరిష్కారం కావడంలేదు. చాలా అవరోధాలు ఏర్పడుతున్నాయి. ఇందుమూలంగా ఎటువంటి ప్రయోజనం కనపడటం లేదు. కనుక ఇవి సమస్యా పరిష్కారానికి అంత ఉపయుక్తం కాదని నా మనవి. కనుక ఈ విషయాలపై ప్రభుత్వం స్పందించి, తగు ఆలోచన చేసి సమస్యల పరిష్కారంలో జాప్యం జరుగకుండా చూడాలని తమ ద్వారా తెలియజేస్తున్నాను.

సర్వే సెటిల్‌మెంట్స్ విషయంలో భూముల తగాదాలు సహజంగా హద్దుల అతిక్రమణలవల్ల వస్తాయి. నిరుపేదలు తమకు తెలియక భూములలో పంటలు కాస్త ఎక్కువ తక్కువలుగా వేసుకోవడం జరుగుతోంది. అక్కడే లా అండ్ ఆర్డర్ దెబ్బతినే పరిస్థితి వస్తున్నది. కనుక ఈ పరిస్థితులను గమనించి తక్షణం రీ సెటిల్‌మెంట్ చేసి సమస్యలు పరిష్కరించాలని తమద్వారా తెలియజేస్తున్నాను.

గ్రామాలలో ఈ భూముల సెటిల్మెంట్ చేయాలంటే ప్రస్తుతం గ్రామాలలో సరిహద్దు సెటిల్మెంట్ మ్యాప్స్‌కూడా వుండటంలేదు. వాటికోసం జిల్లా ఆఫీసులలో రికార్డులు తనిఖీ చేయవలసి వస్తున్నది. చాలా గ్రామాలలో భూ వివరాలను తెలిపే ఈ మ్యాప్‌లు లేకపోవడం వల్ల తప్పనిసరిగా ఆయా మ్యాప్స్‌కోసం. ఎం.ఆర్.ఓ. ఆఫీసు, జిల్లా ల్యాండు సెటిల్మెంటు ఆఫీసులచుట్టూ తిరగవలసి వస్తున్నది. అలాకాకుండా ఆయా గ్రామాలలో ఈ మ్యాప్‌లు వుండేట్లయితే ఎప్పటికప్పుడు గ్రామాధికారి తానే సమస్యలను తీర్చే అవకాశం వుంటుంది. ఆ విధమైన ఏర్పాట్లు అస్సెస్‌మెంట్ కమిటీలు గ్రామాలలో ఏర్పాటు చేయాలని తమ ద్వారా మనవి చేస్తున్నాను. పట్టాదారు రికార్డులు ప్రతిగ్రామంలో వుండే ఏర్పాటు చేసేందుకు తక్షణ చర్యలు తీసుకోవలసిందిగా తమద్వారా కోరుతున్నాను. తద్వారా సమస్యా పరిష్కారానికి జాప్యం జరగదని తెలియజేస్తున్నాను. అందుకోసం సర్వేయర్స్ అవసరం ఎంతైనా వుంది. కనుక సర్వేయర్స్ లేక యిబ్బందులు పడుతున్న చోట్ల సమస్యా

పరిష్కారం ఇతోధిక కాలయాపనకు గురి అవుతున్నది. అలా జరగకుండా అవసరమైన పోస్టు సర్వేయర్స్‌ను అదనంగా నియమించి, ఆయా గ్రామాలలో అవసరమైన రికార్డులన్నిటినీ అవైలెబుల్‌గా వుండేట్లు ప్రజలకు ఉపయుక్తంగా వుండేట్లు చేయాలని తమ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ విషయాలను పునరాలోచన చేయవలసిందిగా తమద్వారా మనవిచేస్తున్నాను.

ఇక పింఛనుల పంపిణీలో కూడా గ్రామీణులు పలు అవస్థలు పడుతున్నారు. ఎవరికి, ఎంతెంత పెంక్షను వస్తున్నది. అసలక్కడ ఎంతమంది వృద్ధులు పెంక్షను పొందుతున్నారు? ఎంతమంది వితంతువులు పెంక్షను పొందుతున్నారన్న వివరాలు సక్రమంగా అందుబాటులో వుండటం లేదు. కనుక వాటి రికార్డులను ఏర్పాటు చేసి, ప్రజలకు అవి సత్వరం అందే విధంగా ఏర్పాటు చేయవలసిందిగా తమద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇకపోతే రిజిస్ట్రేషన్స్ విషయంలో జరుగుతున్న అవకతవకల గూర్చి తమకు తెలుసు. ఆ డిపార్టుమెంటులో జరుగుతున్న లీలలు వర్ణనాతీతం. ప్రభుత్వ భూములకు కూడా అలవోకగా రిజిస్ట్రేషన్స్ జరుపుతున్నారు. రిజిస్ట్రేషను జరిగిన భూమికే మళ్ళీ రిజిస్ట్రేషన్స్ జరగడం, అలాగే రిజిస్ట్రేషనుకు ఎంత ఖర్చు పెట్టవలసి వచ్చిందో అంత ఖర్చు రిజిస్ట్రేషనును చేయించుకునేందుకు ఖర్చుపెట్టవలసి వస్తున్న దృష్టాంతాలున్నాయి. ఇక్కడ సంస్కరణలు చేయవలసిన అవసరం ఎంతైనా వుంది. పట్టాదారు భూములను కూడా రిజిస్ట్రేషన్స్ చేయించుకోవడం జరుగుతున్నది. చట్ట విరుద్ధం అయినప్పటికీ ఈవిధానాలు అక్కడ కొనసాగుతున్నాయి. సరైన రికార్డులు ఆయా ఆఫీసులలో వుండకపోవడం కూడా యిందుకు మూలమవుతున్నాయి. కనుక ప్రతి గ్రామంలోను ల్యాండు సర్వే రికార్డులు వుండాలనీ, అప్పుడే భూమి బదలాయింపులు జరగవని తమద్వారా తెలియజేస్తున్నాను. ఈ విషయాలను సత్వరం పరిష్కరించే పునరాలోచన చేసి, అవకతవకలను నివారించాలని తమద్వారా మనవి చేస్తున్నాను. శాంతిభద్రతల పరిస్థితిలో మార్పులు రావడానికి సాధారణంగా భూతగాదాలు గ్రామాలలో కారణం అవుతున్నాయి. అక్కడ సరైన ల్యాండు రికార్డులు లభించకపోవడం ఒకకారణం కాగా, వారసత్వంగా వస్తున్న భూములు అన్నదమ్ములు పంచుకోవడానికి ఆయా ఆఫీసులలో సరైన రికార్డులు లభించక, వారు ఆ భూములను తమ తమ పేరిట రిజిస్ట్రేషను చేయించుకునే అవకాశం లేక కూడా వారు తగాదాలపాల్పడుతున్నారు. గ్రామాలలో శాంతిభద్రతల పరిస్థితి కొరవడుతున్నది. దీనిని కూడా ప్రభుత్వం వారు గమనించి తగు శ్రద్ధ వహించి, ఆయా ఆఫీసులలో రికార్డులు వుండేట్లు ఏర్పాటుచేసి, అవకతవకలను నివారించాలని తమద్వారా మనవి చేస్తున్నాను. అందుకోసం సర్వే మ్యాప్స్‌ను ప్రతిచోటా లభించేలా చూడాలని కోరుతున్నాను. అందుకోసం నూతన విధానాలను అనుసరించాలని కూడా మనవి చేసుకుంటున్నాను.

తండ్రి చనిపోయిన తరువాత వచ్చే ఆస్తి పంపకాలలో సరైన రికార్డులు లేకపోవడం మూలంగా కాలయాపన జరగడంతో అన్నదమ్ములు తగాదాపడే పరిస్థితులు నేడు చాలా చోట్ల మనకు కనపడుతున్నాయి. సర్వసాధారణంగా గ్రామాలలో ఈ పరిస్థితులు నెలకొని

వున్నాయి. కనుక ట్రైమ్ బౌండు ప్రోగ్రామును ఏర్పాటు చేసి చనిపోయిన వ్యక్తి వారసులకు ఆయా ఆస్తిపాస్తులు తక్షణం పంపకం జరిపే ఏర్పాటు చేయాలని కూడా తమద్వారా మనవి చేస్తున్నాను. అందుకు సంవత్సరం సంవత్సరం జమాబందీలు ఏర్పాటు చేసి అధికారులు సిఫారసుల మేరకు పట్టాలు అందజేయాలని తెలియజేస్తున్నాను. సంవత్సరాల తరబడి అనవాయితీ జరుగుతున్న పద్ధతులను తక్షణం మార్చి సమస్యలను ట్రైమ్ బౌండు పద్ధతి ప్రకారం పరిష్కరించాల్సిందనీ, వారసత్వ పట్టాలు ఎప్పటికప్పుడు సంబంధిత వారసులకు యిచ్చే ఏర్పాటు చేసి తగాదాలను పరిష్కరించాలని తమ ద్వారా మనవిచేస్తున్నాను. అలాంటి మార్పులు చేయడం ద్వారా ప్రభుత్వానికి మంచిపేరు వస్తుందని కూడా తెలియజేస్తున్నాను. రిజిస్ట్రేషన్‌కు సంబంధించి మరొక విషయం.
2.00 మ. డి.ఫామ్ పట్టాలు రిజిస్ట్రేషన్ కొరకు పోతే వారు కో-ఆపరేటివ్ సొసైటీలకు పంపించామని అంటున్నారు, అక్కడ నుండి రిజిస్ట్రేషన్ వారికి ఆ పట్టాలు రావు. ఈ ప్రాసెస్ ఆలస్యమవుతుంది కావున ఒక ట్రైమ్ బౌండ్ ప్రోగ్రామ్ పెట్టి రిజిస్ట్రేషన్ పూర్తిచేయాలి. అదేవిధంగా బలహీన వర్గాల గృహనిర్మాణ విషయంలో కూడా ఆలస్యం నివారించటానికి ఒక ట్రైమ్ బౌండ్ ప్రోగ్రామ్ పెట్టి ఈ కార్యక్రమాన్ని పూర్తిచేయాలి. ఇండ్ల స్థలాలకు సంబంధించి కూడా పట్టాలు ఇస్తున్నాము. ప్రైవేట్ ల్యాండ్ తీసుకొని అవసరమైన చోట ఇస్తున్నాము. అయితే దీని అమలులో చాలా ఇబ్బందులు వస్తున్నాయి. ఉదాహరణకు మా మెదక్ పట్టణంలో దాదాపు 8 సంవత్సరాల నుండి అక్కడి బీడీ కార్మికులకు భూములను ఇవ్వటానికి ప్రయత్నాలు చేస్తున్నాము, కరస్పాండెన్స్ నడుస్తుందేగాని ఇప్పటివరకూ భూములు ఇప్పించలేకపోయాయి. కలెక్టర్‌గారు చెప్పినప్పటికి పట్టాదారుకు కాంపెన్సేషన్ ఇవ్వడం, చట్టపరంగా సమస్యలు వస్తున్నాయి. అది ప్రభుత్వ భూమైనప్పటికీ ఇటువంటి ఇబ్బందులు ఎన్నో వస్తున్నాయి, స్వాతంత్ర్యం వచ్చి 50 సంవత్సరాలు అయినప్పటికీ పూర్వం ఏ పరిస్థితి ఉండేదో అదే పరిస్థితి నేలకొని ఉంది. వీటిని పరిష్కరించుటకు ఒక క్రమబద్ధీకరమైన కార్యక్రమం తీసుకోవాలి.

దేవాదాయ ధర్మాదాయ శాఖకు సంబంధించి, దేవాదాయ అభివృద్ధి కార్యక్రమాలు సర్వశ్రేయో నిధి ద్వారా చేస్తున్నాము. దీని క్రింద ధర్మ ప్రచారం జరగాలని, వేద పాఠశాలలు నడపాలని, అర్చకులకు సంబంధించిన కోర్సులు ప్రవేశపెట్టాలని నిబంధనలలో ఉన్నప్పటికి అతని మతానికి సంబంధించి వివరాలు అతనికి తెలుస్తాయి. ఉన్న డబ్బును సరైన పద్ధతిలో ఖర్చు పెట్టినచో ఒక అవగాహన ఏర్పడటమే కాకుండా అడ్వాంటేజస్ కూడా పొందవచ్చు. జీర్ణావస్థలో ఉన్న దేవాలయాలను, ప్రతి గ్రామంలో, పునరుద్ధరణ చేయాలి. ఇందుకు సర్వశ్రేయో నిధి నుండి డబ్బు తీసుకోవచ్చు. సర్వశేయో నిధి నుండి డబ్బు తీసి ప్రతి బలహీన వర్గాల కాలనీలో ఒక దేవాలయం నిర్మించాలి. కమర్షియల్ టెక్సెస్ విషయంలోగాని, ఆప్కాట్ విషయంలోగాని వివరాలు మాట్లాడటానికి సమయం లేదు. వీటిలో డబ్బు వచ్చే కార్యక్రమాలు చేపట్టాలి. మీరు సమయం కేటాయించినందుకు ధన్యవాదాలు తెలియచేసుకుంటున్నాను.

Chairman:- The House is adjourned to meet again at 9.00 A.M. on Tuesday, the 7th April, 1998.

(The House then adjourned at 2.03 P.M. to meet again at 9.00 A.M. on Tuesday, the 7th April, 1998).

---X---

| | | | | పేజీ నెం. |
|---|---|---|---|---|
| | అభ్యర్థన నెం. | XIX | – సాంకేతిక విద్య (ప్రతిపాదించబడినవి) | |
| 7. | అభ్యర్థన నెం. | VIII XLVI | – వాణిజ్య పన్నుల శాఖ నిర్వహణ. .. | 351 |
| | అభ్యర్థన నెం. | XLVI | – సర్వేలు – గణాంకాలు | |
| | అభ్యర్థన నెం. | V | – రెవిన్యూ మరియు జిల్లా పాలన. | |
| | అభ్యర్థన నెం. | VI | – స్టాంపులు, రిజిస్ట్రేషన్. | |
| | అభ్యర్థన నెం. | XXVIII | – సహాయం, పునరావాసం. | |
| | అభ్యర్థన నెం. | XXIX | – ప్రకృతి వైపరీత్యాల కారణంగా సహాయం. | |
| | అభ్యర్థన నెం. | XXX | – దేవాదాయ, ధర్మాదాయ శాఖ నిర్వహణ. | |
| | అభ్యర్థన నెం. | VII | – అబ్కారీ శాఖ నిర్వహణ. (చర్చకొనసాగింపు) | |

"Published under Rule 310 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly and printed at the Assembly Press, Public Gardens, Hyderabad."